ఈనాడు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

ఆదివారం 7 జనవరి 2018 పేజీలు 16



నెల్లూరు: వీఆర్‌సీ మైదానంలో శనివారం 'ఈనాడు' ఆటో షోను జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న జీఎస్టీ డిప్యూటీ కమిషనరు కృష్ణమోహన్‌రెడ్డి, చిత్రంలో నెల్లూరు యూనిట్ మేనేజరు వినోద్‌బాబు తదితరులు



కోడూరుపాడులో మంత్రులు, అధికారులు, నాయకులతో జన్మభూమి ప్రతిజ్ఞ చేయిస్తున్న సీఎం చంద్రబాబు



వెంకటాచలం: విశ్వవిద్యాలయంలో సీఎంకి సన్మానం



వెంకటాచలం : వీఎస్‌యూలో భవనాల ప్రారంభ పైలాన్‌ను ఆవిష్కరిస్తూ..



కోడూరుపాడులో అంగన్‌వాడీ పిల్లలతో..

సీఎం పర్యటన చిత్రాలు, వార్తలు (మధ్యపేజీల్లో)

5 కన్నీటి రాశులకు ఊరట



వివరాలు 2లో..

సంక్రాంతికి ప్రత్యేక ఆర్టీసీ బస్సులు.. 3

తరతరాల బంధం.. ఇగిరిపోని గంధం

- విహంగాల రాక .. పుడమికి ఏరువాక
- పక్షులు పిల్లలతో వెనుతిరిగితే ఇళ్లకు పంట చేరినట్లే
- ఆరాధ్య దైవాలుగా భావిస్తున్న రైతులు

దొరవారిసత్రం, న్యూస్‌టుడే

దొరవారిసత్రం మండలంలోని నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రానికి విచ్చేసే విహంగాలకు ఇక్కడి పుడమిపుత్రులకు విడదీయరాని బంధం ఉంది. ఏటా విహంగాల రాక మొదలైన తరువాతనే పొలం పనులు సాగించడం ఆనవాయితీగా మారింది. విహంగాల రాకతోనే ఏరువాక ప్రారంభమవుతుందన్నమాట.ఈ నెల 7 నుంచి పక్షుల పండగ ప్రారంభం అవుతున్న నేపథ్యంలో ఈ వివరాలపై 'న్యూస్‌టుడే' కథనం 2లో

5 కన్నీటి రాశులకు ఊరట

వాడుతున్న పంటలు ● సంరక్షణకు అదనంగా నీరు ఇవ్వాలని మంత్రి, కలెక్టర్ వినతి

విడుదలకు సీఎం హామీ ● 2.5 లక్షల ఎకరాలకు తీరనున్న దాహం ● రైతన్న గట్టెక్కినట్లే

వాడుతున్న ఆశలు చిగురించే భరోసా. నిన్నటి వరకు నీరు సక్రమంగా అందుతుందా అందదా .. వేసిన పంట దక్కుతుందా లేదా ..పెట్టుబడులకే మోసం వస్తుందేమోనని ఎక్కడో అనుమానం. వీటన్నింటికీ సమాధానం చెబుతూ జాలు వారిన మాట. అదే అన్నదాతలకు ఊరట.కరవు ముంగిట నిలిచిన రైతన్నకు ఐదు టీఎంసీల నీటి విడుదలకు కృషిచేస్తానని, ఒక్క ఎకరం కూడా ఎండటానికి వీల్లేదని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు.



ఈనాడు-నెల్లూరు

జిల్లాలో సాగునీటి సమస్య గురించి గణాంకాలతో సహా మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ముత్యాలరాజు సీఎంకు వివరించారు. శనివారం 'ఈనాడు'లో 'ఆదుకోకుంటే కన్నీటి రాశులే' శీర్షికతో రైతులకు ఎదురుకానున్న నీటి కష్టాలపై కథనం ప్రచురితమైంది. జిల్లా పర్యటనకు వచ్చిన ఆయన విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం కార్యక్రమాన్ని ముగించుకుని హెలికాప్టర్‌లో వస్తున్న సమయంలో ఇద్దరూ వివరించారు. అయిదు టీఎంసీల నీరు ఇస్తేనే ప్రస్తుతం ఉన్న పంటలు గట్టెక్కే అవకాశం ఉందని మంత్రి సోమిరెడ్డి చెప్పారు. దీనికి అనుగునంగా ఒక్క ఎకరాలో పంట నీరు లేకుండా దెబ్బతినటానికి వీల్లేదని.. ఎంత అవసరం ఉంటుందనే విషయమై వివరాలను ఇవ్వాలని సీఎం సూచించారు. విషయమై జలవనరుల శాఖ అధికారులతో చర్చించి అదనంగా నీరు ఇవ్వటానికి చర్యలు తీసుకుంటానని సీఎం హామీ ఇచ్చారు.

జిల్లాను కరవు ఉరుముతోంది. ఈశాన్య రుతుపవనాలు ముఖం చాటేశాయి. కీలక సమయంలో రైతులకు నీటి కష్టాలు మొదలయ్యాయి. ఇప్పుడు ఇలాంటి పరిస్థితి ఉంటే పంట చేతికి వచ్చే కీలక సమయంలో రైతులు రోడ్డెక్కినా పంట కాపాడుకోలేని దుస్థితి ఉంటుంది. ఎకరాలు దిగుబడి. లెక్కలో చూస్తే రూ.కోట్ల మొత్తం నష్టపోవాల్సి ఉంటుంది. రైతుకు కనీసం సాగు నీరు ఇవ్వకుంటే పరిస్థితి ఎలా? అనధికారిక ఆయకట్టు కట్టడి చేయకుండా అధికారులు కళ్లు మూసుకున్నారు. ఫలితాన్ని మాత్రం రైతులు మూటగట్టుకోవాల్సి వస్తోంది. జిల్లాలో సాగు పరిస్థితులపై ఎప్పటికప్పుడు హెచ్చరిస్తూ 'ఈనాడు' కథనాలను ప్రచురించింది. శనివారం జిల్లా పర్యటనకు వచ్చిన సీఎం దృష్టికి రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యను తీసుకెళ్లే విధంగా 'ఆదుకోకుంటే కన్నీటి రాశులే' శీర్షికన కథనాన్ని ప్రచురించింది. ఇదే తీరులో డిసెంబరు 13వ తేదీన విచ్చలవిడిగా నాట్లు వేస్తున్న వైనం. అందుబాటులో ఉన్న నీటి లభ్యత వివరిస్తూ 'నానాయకట్టడి లేదు' శీర్షికన కథనాన్ని ప్రచురించింది. రెండు కథనాల్లో జిల్లా రైతులు సాగునీటి కోసం ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించే ప్రస్తావన ఉంది. శనివారం జన్మభూమి కార్యక్రమంలో పాల్గొనటానికి వచ్చిన సీఎం దృష్టికి 'ఈనాడు'లో ప్రచురితమైన కథనం వివరాలను మంత్రి సోమిరెడ్డి తీసుకెళ్లారు. హెలికాప్టర్‌లో వస్తున్న సమయంలో సమస్య తీవ్రత గురించి వివరించారు.

నీరు లేకుంటే.. రూ.కోట్ల దిగుబడి నష్టం

జిల్లాలో వ్యవసాయశాఖ లెక్కల ప్రకారం ఇప్పటికీ వరి నాట్లు వేస్తూనే ఉన్నారు. ఒకవైపు నీటి సమస్య తీవ్రంగా ఉంటే.. మరోవైపు నాట్లు వేయకుండా రైతులను నియంత్రించలేని పరిస్థితి ఉంది. సాగునీటి సలహామండలి సమావేశంలో 4.92 లక్షల ఎకరాలకు మాత్రమే సాగు నీరు ఇవ్వటానికి ప్రణాళికలను తయారు చేశారు. అందుకు అనుగుణంగా నీటి విడుదల ప్రణాళికలను జలవనరుల శాఖ అధికారులు సిద్ధం చేశారు. జిల్లాలో సాగు విస్తీర్ణం అంచనాలకు మించి జరిగింది. ఒక్క కండలేరు జలాశయం కింద లక్ష ఎకరాలకు మెట్ట ప్రాంతంలో ఉన్న భూములకు ఆయకట్టు ఇవ్వాలని ప్రతిపాదిస్తే.. ఇప్పటికే 1.65 లక్షల వరకు సాగు చేశారు. అంటే నిర్దేశిత ప్రతిపాదన కంటే అదనంగా మరో 60 వేల ఎకరాలను రైతులు సాగు చేశారు. అంటే కనీసం ఆరు టీఎంసీల నీరు అవసరం ఉంటుంది.



మొత్తంగా డెల్టా, మెట్ట ప్రాంతాల్లో కలిపి సుమారు 2.5 లక్షల ఎకరాల్లో అదనంగా సాగు జరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

● ఎకరాకు సగటున 4 నుంచి 5 పుట్లు పండుతుందని అంచనా వేస్తున్నారు. ఈ లెక్కన అనధికారికంగా సాగు చేసిన 2.5 లక్షల ఎకరాల ద్వారా సుమారు 15 లక్షల పుట్ల ధాన్యం దిగుబడి వస్తుంది. పుట్టి ఎంత తక్కువ ధర పలికినా రూ. 12 వేల వరకు ఉంటుంది. ఈ లెక్కన మొత్తం దిగుబడి నష్టం ఎంత మేరకు ఉంటుందని భావిస్తున్నారు? అక్షరాలా రూ.1,500 కోట్ల వరకు ఉంటుంది. ఇందులో కొంత దిగుబడులు వచ్చాయని భావించినా సుమారు రూ.వెయ్యి కోట్ల వరకు దిగుబడి నష్టాలు రైతులు భరించాల్సి ఉంది. ఇంత పెద్ద మొత్తంలో దిగుబడి నష్టాలను రైతులు చవిచూడాల్సి ఉంటుంది. ఇదే సమయంలో రైతు పెట్టే పెట్టుబడులు కూడా నష్టపోయే అవకాశం ఉంది. ఎకరాలకు రైతు కనీసం రూ.20 వేల వరకు పెట్టుబడి ఉంటుంది.

● నవంబరు నెలలో జిల్లా సాధారణ వర్షపాతం 313.4 మి.మీలు నమోదు కావాల్సి ఉంటే.. కేవలం 210 మి.మీలు మాత్రమే కురిసింది.

● డిసెంబరు నెలలో 109.0 మి.మీల సాధారణ వర్షపాతం కురవాల్సి ఉంటే.. కేవలం 3.3 మి.మీలు మాత్రమే నమోదైంది.

● జనవరి నెల సాధారణ వర్షపాతం 14.2 మి.మీలు రావాల్సి ఉంటే.. ఇప్పటి వరకు చుక్క లేదు. ఇక కురిసే పరిస్థితి కూడా లేదు. కీలకమైన నవంబరు, డిసెంబరు నెలల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యం జిల్లాలో సాగుపై తీవ్ర ప్రభావం చూపింది.

● ప్రస్తుతం కండలేరులో డెడ్ స్టోరేజిలో నీరు ఉంది. సోమశిల రిజర్వాయర్‌లో 37.29 టీఎంసీల నీరు మాత్రమే మిగిలింది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటితో జిల్లాలో పూర్తి విస్తీర్ణానికి నీరు అందించే పరిస్థితి లేదు. జనవరి, ఫిబ్రవరి నెలలు కీలకంగా ఉన్నాయి. ఈ సమయంలో నీరు ఇస్తేనే రైతు ఇంటికి ధాన్యం రాశులు చేరటానికి ఆస్కారం ఉంది.



జనవరి 6న, డిసెంబరు 13న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనం

తరతరాల బంధం..ఇగిరిపోని గంధం





పరిసరాలను పరిశీలిస్తున్న పైలెట్ గూడబాతులు.. మడకలు కట్టి పొలం పనులు చేపడుతున్న రైతులు

దొరవారిసత్రం, న్యూస్‌టుడే

నేలపట్టు పరిసర ప్రాంతాలు ఆవాస నివాసాలకు అనువుగా ఉన్నాయా లేదా అనే విషయాన్ని పసిగట్టేందుకు కొన్ని పైలెట్ పక్షులు ముందుగా వచ్చి పరిశీలిస్తాయి. వీటి రాకను గమనించిన రైతులు సంతోషించి మూలన ఉన్న నాగలికి బూజు దులిపి ఏరువాకకు సిద్ధమవుతారు.

● పరిస్థితులు అనువుగా ఉండి తొలకరి పలకరిస్తే వలస పక్షుల రాక మొదలవుతుంది. ముందుగా నత్తగుల్ల కొంగలు వచ్చి చేరుతాయి. తరువాత తెల్లకంకణాయిలు, నీటికాకులు, గూడబాతులు వచ్చి చెరువులోని కడప చెట్లపై గూళ్లు కట్టుకునేందుకు చుట్టు పక్కల ఉన్న అటవీ ప్రాంతంలో ఎండు పుల్లలను సేకరించి గూళ్లు కట్టడం ప్రారంభిస్తాయి. అప్పుడే కురిసిన వర్షాలకు చుట్టుపక్కల గ్రామాల్లోని రైతులు పొలం దుక్కిదున్ని చదును చేసి విత్తనాలు చల్లడం ప్రారంభిస్తారు. పొలంలో విత్తనాలు మొలకెత్తే లోపు చెరువులోని విహంగాలు గూళ్లు కట్టి జతకడతాయి.



చెరువులోని కడప చెట్లపై గూళ్ల ఏర్పాటులో నత్తగుల్ల కొంగలు



పచ్చని పైరుతో నేలపట్టు పొలాలు

● కార్తీకమాసం రానే వస్తుంది. ఈ మాసంలో కారుమబ్బులు కమ్ముకుని కురుస్తున్న వర్షాలకు పక్షులు తడిచి ముద్దయిపోయి గుడ్లుపెట్టేందుకు సిద్ధమవుతాయి. పొలంలో నీరు నిలిచి భూమి లేత పైర్లతో ఆకుపచ్చరంగు అద్దుకున్నట్లుగా మారుతుంది. రైతులు పంటలకు అవసరమైన ఎరువులు అందించి చీడ పీడలను తొలగించే చర్యలు చేపడతారు.


● నవంబరు, డిసెంబరు మాసాల్లో పక్షులు గుడ్లుపెట్టి పొదిగితే చేనులో పంట చిరు పొట్టదశ నుంచి పొట్టదశకు చేరుకుంటుంది. జనవరి మొదటి వారంలో పక్షులు పిల్లలను చేస్తే వరి చేను కంకులను ఈనుతుంది.

● జనవరి మాసంలో విహంగాల వీక్షణకు వచ్చే సందర్శకులకు చెరువులోని చెట్లపై పిల్లలు కనువిందుచేస్తాయి. చెరువు ఆయకట్టులో వరిపైరు కంకులతో కళకళలాడుతూ దర్శనమిస్తోంది.

● ఫిబ్రవరి, మార్చి మాసాల్లో వసల పక్షులు తమ పిల్లలకు ఏగరడం, ఈతాడటం, చేపలను వేటాడం నేర్పి తమతో పాటు నేలపట్టును విడిచి విదేశాలకు ఎగిరిపోతాయి. రైతులు పండిన పంటను కోత కోసి కుప్ప వేసి నూర్చి ధాన్యాన్ని బస్తాలకు నింపి ఇంటికి చేర్చుతారు. మార్చి చివరికల్లా ధాన్యంతో రైతులు, పిల్లలతో కలిసి విహంగాలు నేలపట్టును విడిచి వెళ్లిపోతాయి. సెప్టెంబరు మాసంలో ప్రారంభమయ్యే ఈ ఇద్దరి ప్రయాణం మార్చితో ముగుస్తుంది.



పిల్లలకు ఆహారం అందిస్తున్న గూడబాతులు



కోతకు సిద్ధమవుతున్న వరి పైరు

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాము ధర: రూ. 2825
సవర ధర: రూ. 22,600
వెండి కిలో: రూ. 42,100
వెండి గ్రాము: రూ. 42.10

నిమ్మమార్కెట్ ధరలు

గూడూరు		
సన్నవి	రూ॥	500
పెద్దవి	రూ॥	1,000
పొదలకూరు		
సన్నవి	రూ॥	700
పెద్దవి	రూ॥	1000

వెంకాబ్ కోళ్ల ధరలు

బ్రాయిలర్ (రైతుధర)	79
రిటైల్	101
లేయర్	60
బ్రాయిలర్స్	146
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	167
లేయర్ మాంసం	102
నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్	
బ్రాయిలర్	90
లేయర్	60
బ్రాయిలర్స్	146
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	172
లేయర్ మాంసం	102

అవివాహితులకు సువర్ణావకాశం

నేడు ఈనాడు పెళ్లిపందిరి.నెట్ ● వధూవరుల ఉచిత రిజిస్ట్రేషన్ కార్యక్రమం

ఈనాడు పెళ్లిపందిరి.నెట్ ఆధ్వర్యంలో అవివాహితులైన అన్నికులాల యువతీ యువకుల కోసం ఉచితంగా రిజిస్ట్రేషన్లు చేసుకునే అవకాశం కల్పించడం జరిగింది. దీనిద్వారా వివాహ సంబంధాలు చూసుకోవడం మరింత సులభతరం అవుతుంది. ఆసక్తిగల యువతీ, యువకులు, తల్లిదండ్రులు వధూవరుల వివరాలు రిజిస్ట్రేషన్ చేసుకోవడంతో పాటు సందేహాలను నివృత్తి చేసుకోవటం కోసం ఆదివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఈ దిగువ చిరునామాను సంప్రదించవచ్చు.

చిరునామా: నెల్లూరు: పీఎస్ఆర్ ఎన్‌క్లేవ్, 2వ ఫ్లోర్, మాగుంట సుబ్బరామిరెడ్డి ఇంటి దగ్గర, అండర్‌బ్రిడ్జికి ముందు, మాగుంట లేవుట్, నెల్లూరు. ఫోన్‌నెం: 9704671294. వరుడు, వధువులకు సంబంధించిన కార్డుసైజు ఫొటో తప్పక వెంట తీసుకురావాలి. నిరంతరం ప్రత్యక్ష సేవలు మరియు సమాచారం కోరేవారికి నిర్ణీత రుసుముతో ప్యాకేజీలు కూడా లభ్యమవుతాయి.

నోట్ : ఆధార్‌కార్డు గానీ, పాస్‌పోర్టు, ఓటరు కార్డు లేక డ్రైవింగ్ లైసెన్స్ ఏదైనా తీసుకొని రావాలి.

ఈనాడు-ఈటీవీ ఆంధ్రప్రదేశ్ నిర్వహిస్తున్న ముత్యాల ముగ్గుల పోటీ జనవరి 5, 2018 విజేతలు

1. బి. రోహిత, గుర్రంగూడ, హైదరాబాద్; 2. డి. రామదుర్గ, గుంటూరు; 3. పి.ఎస్.వి.లక్ష్మి, రాజమహేంద్రవరం; 4. లక్ష్మి, ఒంగోలు; 5. ఎస్. భూలక్ష్మి, కొండ్రుపాడు, ఖమ్మం; 6. ఎం. లక్ష్మి, అనంతపురం; 7. ఆర్. ప్రవీణ, చిన్నవాల్తేరు, వైజాగ్; 8. వి. సునీత, విజయవాడ; 9. కె. అరుణ, నెల్లూరు; 10. ఎస్.రోజా, చిన గంట్యాడ, గాజువాక. విజేతల వివరాలు, ఫొటోలు ఈనాడు డాట్‌నెట్‌లో చూడవచ్చు.

శ్మశానానికి దారెక్కడ?



ఆ గ్రామంలో ఎవరైనా చనిపోతే అంత్యక్రియలు నిర్వహించాలంటే అవస్థలు తప్పవు. తోటపల్లిగూడూరు మండలం ముంగలదొరువు గ్రామంలో ఏళ్ల తరబడి ఈ సమస్యతో స్థానికులు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. శనివారం స్థానికంగా ఓ మహిళ మృతి చెందింది. స్థానికులు మృతదేహాన్ని శ్మశానానికి తీసుకెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది. శ్మశానానికి వెళ్లేందుకు దారి లేకపోవడంతో పచ్చటి పొలాల మధ్య మృతదేహాన్ని తీసుకెళ్లారు. శవాన్ని తమ పొలాల ద్వారా తీసుకెళ్లడానికి భూమి యజమాని అంగీకరించకపోతే పరిస్థితి మరింత దారుణం. శ్మశానానికి దారి కల్పించాలని ఎన్నిసార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

న్యూస్‌టుడే, ముంగలదొరువు (తోటపల్లిగూడూరు)

విస్తృతంగా ఏర్పాట్లు



విద్యుత్తు వెలుగుల్లో పండగ నిర్వహించే మైదానం

న్యూస్‌టుడే, సూళ్లూరుపేట


జిల్లాలోని పర్యటక ప్రాంతాలకు అంతర్జాతీయ గుర్తింపు తెచ్చేందుకు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న ఫ్లెమింగో ఫెస్టివల్‌కు విస్తృతంగా ఏర్పాట్లు చేశారు. పండగ ఆదివారం ప్రారంభమై మూడు రోజులపాటు జరగనుంది. పక్షుల పండగకు రాష్ట్రంలోని వివిధ జిల్లాలతోపాటు తమిళనాడు, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుంచి కూడా పర్యటకులు రానున్నారు. సూళ్లూరుపేట సమీపంలోని పులికాట్, నేలపట్టుకు ఏటా దేశ, విదేశాల నుంచి వివిధ జాతులకు చెందిన పక్షులు వస్తాయి. ఈ పక్షుల ప్రాధాన్యాన్ని అందరికీ తెలియజేసేందుకు ఫ్లెమింగో ఫెస్టివల్ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సదస్సులు నిర్వహించనున్నారు. పర్యటకుల కోసం సూళ్లూరుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ప్రభుత్వ, ప్రైవేటు స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. దాంతోపాటు సాయంత్రం వేళ వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి. వీటిల్లో కోలాటం, జానపద నృత్యాలు, పాటలు, హాస్య కార్యక్రమాలు, తదితర ఉంటాయి. అలాగే సినీ నటులు, మ్యూజిక్ డైరెక్టర్లు వచ్చి సందర్శకులను అలరించనున్నారు. జిల్లాలో తయారయ్యే వివిధరకాల వస్తువులు, ఆహార ఉత్పత్తులను పర్యటకులకు అందుబాటులో ఉంచేందుకు స్టాల్స్ ఏర్పాటు చేశారు. పర్యటకులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా కలెక్టర్ ఆధ్వర్యాన ప్రత్యేక కమిటీలను నియమించారు. వివిధ శాఖలకు చెందిన అధికారులను ఇన్‌ఛార్జిలుగా నియమించారు. పులికాట్ సరస్సులోనూ, నేలపట్టులో పక్షులను సందర్శకులు వీక్షించేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. పండగలో ప్రత్యేక ఆకర్షణగా భీమునివారిపాళెం ఓడరేవులో బోటు షికారు ఉండనుంది. ఇక్కడ సందర్శకుల కోసం ప్రత్యేకంగా 30 పడవలను సిద్ధంగా ఉంచారు.

ఇద్దరు మంత్రుల రాక

సూళ్లూరుపేటలో ఫ్లెమింగో ఫెస్టివల్ ప్రారంభ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు పొంగూరు నారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి రానున్నారు. అలాగే జిల్లాలోని పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు కూడా హాజరు కానున్నారు. శనివారం రాత్రికి పండగ ఏర్పాట్లను పూర్తి చేశారు.



జూనియర్ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన స్వాగత ద్వారం



స్టాళ్ల ఏర్పాటు



ప్రధాన రహదారిపై లైటింగ్

సంక్రాంతికి ప్రత్యేక ఆర్టీసీ బస్సులు

నెల్లూరు (రవాణా), న్యూస్‌టుడే: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రయాణికుల సౌకర్యార్థం ఏపీఎస్‌ఆర్టీసీ నెల్లూరు రీజియన్ నుంచి మొత్తం 230కు పైగా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామని ఆర్ఎం జి.రవివర్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో హైదరాబాద్‌కు 150, బెంగళూరుకు 60, చెన్నైకు 48, కడపకు 20 రాజంపేటకు 4 బస్సులను నడుపుతున్నామని పేర్కొన్నారు. ఈ బస్సులు ఈనెల 12వ తేదీ నుంచి 15వ తేదీ వరకు నడుస్తాయని వివరించారు. వీటిలో ప్రస్తుత ఛార్జీలపై 50 శాతం అదనంగా వసూలు చేస్తామని తెలిపారు. ప్రత్యేక బస్సులకు ఆన్‌లైన్, ఆర్టీసీ రిజర్వేషన్ కౌంటర్ల ద్వారా ముందస్తు రిజర్వేషన్ చేసుకోవచ్చని వివరించారు.

దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలు: సీపీఎం

విడవలూరు, న్యూస్‌టుడే: కేంద్రంలో భాజపా అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బతిందని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు వి.శ్రీనివాసరావు ఆరోపించారు. శనివారం విడవలూరులో జరిగిన 23వ సీపీఎం జిల్లా మహాసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో ఉందన్నారు. అదే సమయంలో చైనా ఆర్థికంగా గణనీయంగా బలపడిందని చెప్పారు. ఆర్థిక వ్యవస్థ కుదేలవుతున్న పరిస్థితుల్లో నిరుద్యోగం ఎక్కువైందన్నారు. భాజపా అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాదం పెట్రేగిపోయిందని, మైనారిటీలపై దాడులు ఎక్కువయ్యాయని తెలిపారు. పెద్దనోట్ల రద్దు, జీఎస్టీ వంటి నిర్ణయాలు పేదలకు శాపాలుగా మారాయని వాపోయారు. ఎన్నికల్లో ప్రజలకిచ్చిన వాగ్దానాలు నెరవేర్చకపోగా యుద్ధ వాతావరణాన్ని సష్టిస్తున్నారని విమర్శలు గుప్పించారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అలంబిస్తున్నాయని వాటిని ప్రజా పోరాటాలతో తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. పరిశ్రమాధిపతులకు కారు చౌకగా భూములు ఇచ్చిన ప్రభుత్వం నిరుపేదలకు ఒక్క సెంటు ఇవ్వలేదన్నారు. రైతు రుణాలు మాఫీ చేయలేదన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం, సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్ర రాజగోపాల్, కార్యవర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, మూలం రమేష్, పి.చంద్రమౌళి, పి.శ్రీరాములు, జె.వెంకమరాజు, రాష్ట్ర కమిటీ సభ్యుడు మిరియం వెంకటేశ్వర్లు, జక్కా వెంకయ్య, స్థానిక నేతలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కేంద్ర కమిటీ సభ్యుడు శ్రీనివాసరావు

కావలి

మద్దూరుపాడులో నేతల పర్యటన

మద్దూరుపాడు(కావలి), న్యూస్‌టుడే: పట్టణంలోని ఒకటోవార్డు పరిధిలో ఉన్న మద్దూరుపాడులో అందరికీ ఇళ్లు పథకంలో భాగంగా ఇళ్లు నిర్మిస్తున్న ప్రాంతాన్ని శనివారం రాజధాని నిర్మాణ సలహా కమిటీ సభ్యుడు బీద మస్తాన్‌రావు పరిశీలించారు. నిర్మాణాలకు సోమవారం మంత్రి నారా లోకేష్‌బాబు శంకుస్థాపన చేయనున్నారు. దీంతో ఇక్కడి ఏర్పాట్లను బీద మస్తాన్‌రావు పరిశీలించారు. పుర అధ్యక్షురాలు అలేఖ్య, పుర కమిషనర్ ఎ.వెంకటేశ్వర్లు, తెలుగు మహిళ జిల్లా ప్రధాన కార్యదర్శి పులి రజని, ఏఎంసీ మాజీ డైరెక్టర్ చక్రపాణి ఉన్నారు.

పోలేరమ్మ ఉత్సవానికి ఏర్పాట్లు

అల్లూరు, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన అల్లూరులోని పోలేరమ్మ అమ్మవారి ఉత్సవానికి భారీగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. అల్లూరుపేట గ్రామంలో ఈ నెల 9న అమ్మవారి ఉత్సవం చేయాలని నిర్ణయించారు. అల్లూరులో ఉత్సవం పూర్తికాగానే తరువాత మంగళవారం ఉత్సవం జరపుతారు. దీంతో విద్యుత్తు దీపాలతో అమ్మవారి ప్రతిమలు ఏర్పాటుచేస్తున్నారు.

ప్రజా సంక్షేమమే తెదేపా లక్ష్యం : బీద

కావలి, న్యూస్‌టుడే: ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడం దివంగత ఎన్టీఆర్ స్థాపించిన తెదేపాతోనే ప్రారంభమైందని బీద మస్తాన్‌రావు పేర్కొన్నారు. పట్టణంలోని పలు వార్డుల్లో శనివారం జరిగిన జన్మభూమి గ్రామసభల్లో బీద మస్తాన్‌రావు పాల్గొన్నారు. 24వ వార్డులో ఆయన మాట్లాడుతూ పదేళ్ల కాంగ్రెస్ పాలనలో ఇచ్చిన రేషన్ కార్డులు, పింఛన్లు, రుణాలు, పక్కాగృహాల కంటె మూడేళ్లలో ఐదింతలు తెదేపా ప్రభుత్వం అందించినట్లు చెప్పారు. మరోవైపు రాజధాని నిర్మాణం, నదుల అనుసంధానం, పోలవరం, తదితర ప్రాజెక్టుల నిర్మాణం, 24 గంటల విద్యుత్తు, రైతులకు ఉచిత విద్యుత్తు ఇలా చెప్పుకుంటూపోతే ఎన్నో పథకాలు అమలుచేస్తున్నారన్నారు. పట్టణంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి, మూడేళ్లలో జరిగిన అభివృద్ధిని చూడాలన్నారు. కార్యక్రమంలో పుర అధ్యక్షురాలు అలేఖ్య, తెదేపా పట్టణ కమిటీ అధ్యక్షులు అమరా వేదగిరిగుప్తా, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, నాయకులు ఆత్మకూరి బ్రహ్మయ్య, శేషారెడ్డి, కౌన్సిలర్లు రజని, అనూష, మృదుల, అయేషా, పుర కమిషనర్ ఎ.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. 27, 28 వార్డుల్లో స్థానిక వార్డు కౌన్సిలర్ శ్రీదేవిచౌదరి తదితరుల ఆధ్వర్యంలో జరిగాయి.





కావలి : 24వ వార్డులో ప్రతిజ్ఞ చేస్తున్న బీద, అలేఖ్య, అమరా, బాబురావు.. రుద్రకోటలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

సమస్యలు తీర్చడమే లక్ష్యం..

రుద్రకోట, పెదపట్టపుపాలెం(కావలి గ్రామీణం) : అన్ని వర్గాల ఆకాంక్షలకు అనుగుణంగా తెదేపా ప్రభుత్వం అధికార యంత్రాంగాన్ని మీ ముంగిటకు తీసుకొచ్చి సమస్యలను తీర్చే లక్ష్యంగా జన్మభూమి కార్యక్రమానికి రూపకల్పన చేశారని ఎంపీపీ పర్రి మహేశ్వరి పేర్కొన్నారు. శనివారం రుద్రకోట, పెదపట్టపుపాలెం గ్రామాల సర్పంచులు దేవళ్ల యానాదయ్య, నాగనగారి శ్రీనివాసులు అధ్యక్షతన జన్మభూమి కార్యక్రమం జరిగింది.

సమస్యలపై వాగ్వాదం : సమస్యల పరిష్కారంపై సభలో వైకాపా, తెదేపా నాయకుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఆరేళ్లుగా పింఛన్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని రుద్రకోటలో వైకాపా నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. తెదేపా నాయకులు మాట్లాడుతూ తెదేపా ప్రభుత్వం వచ్చి నాలుగేళ్లయిందని, అంతకుముందు ప్రభుత్వంలో తీసుకోకుండా ఏం చేస్తున్నారని అనడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం జరిగింది. అధికారుల చొరవతో సద్దుమణిగింది. గత జన్మభూమిలో వివిధ సమస్యలపై ఇచ్చిన అర్జీలకు ఇంతవరకు పరిష్కారం కాలేదని గ్రామస్థులు అధికారులను ప్ర శ్నించారు. పెదపట్టపుపాలెం గ్రామంలో కూడా జరిగిన జన్మభూమి కార్యక్రమంలో గత జన్మభూమిలో సమస్యలపై ఇచ్చిన అర్జీలకు ఇంత వరకు మోక్షం లేదని అధికారులను నిలదీశారు. మంజూరైన రేషన్‌కార్డులు, చంద్రన్న కానుకలు, ఉపకార వేతనాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో జ్యోతి, ఉప తహసీల్దారు సురేష్ బాబు, ఎంపీటీసీ సభ్యులు తుళ్ళూరు సామ్రాజ్యం, యాదగిరి, తెదేపా మండల ప్రధాన కార్యదర్శి ప్రళయ కావేరి భాస్కర్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

మనుబోలుపాడు, బోడగుడిపాడు(దగదర్తి) : మండలంలోని మనుబోలుపాడు, బోడగుడిపాడులో శనివారం జన్మభూమి గ్రామసభలు జరిగాయి. వీటిలో ప్రజల నుంచి సమస్యలపై వినతులు వెల్లువెత్తాయి. గతంలో ఇచ్చిన సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఆధికారుల వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కువగా రేషన్ కార్డులు, పింఛన్లు, ఆధార్‌లో తప్పుల సవరణ తదితర వాటిపై అర్జీలు అందాయి. కార్యక్రమంలో తహశీల్దార్ జయప్రకాష్ , ఎంపీడీఓ పరంధామయ్య, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కష్టకాలంలో ఊహించని ప్రగతి

ఎస్పీపాళెం,సీఆర్‌పాళెం(బిట్రగుంట) : పల్లెలను సైతం బాగుచేసేందుకు కంకణం కట్టిన అపర భగీరథుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర పర్యవేక్షక కమిటీ సభ్యురాలు కె.భవాని, బోగోలు మండల తెదేపా అధ్యక్షులు ఎం.నాగేశ్వరరావు, శ్రీప్రసన్నవెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ ఛైర్మన్ పి.రవీంద్రబాబు తదితరులు పేర్కొన్నారు. తమ ప్రసంగాలలో పేర్కొన్నారు. శనివారం ఎస్పీపాళెంలోని శ్రీకోదండరాముని ఆలయం వద్ద జన్మభూమి జరిగింది. ఎంపీడీవో శేషయ్య, మండల ప్రత్యేక అధికారి సుమలత తదితరులు మాట్లాడారు. వివిధ విభాగాల ఏఈలు శ్యాంసుందరరెడ్డి, వసంతరావు, సురేష్, డాక్టర్ సురేంద్రబాబు, ఈవోపీఆర్డీ మోహన్‌కుమార్, ఏపీఎం హరిబాబు, డీఆర్‌డీఏ జిల్లా ఏపీఎం సింహాద్రిరావు తదితరులు పాల్గొ పాల్గొన్నారు. అలాగే చెన్నారాయునిపాళెంలో తహశీల్దార్ హరిబాబు ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమం జరిగింది. గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. సర్పంచి వాదినాల సురేష్, జన్మభూమి కమిటీ సభ్యులు కోట వెంకారెడ్డి, నాగులవరం సింగిల్ విండో ఉపాధ్యక్షులు కుండూరు గోవిందు తదితరులు పాల్గొన్నారు.





మనుబోలుపాడు : మాట్లాడుతున్న తహశీల్దార్ జయప్రకాష్, ఎస్పీపాళెం : గర్భిణులను ఆశీర్వదిస్తున్న తహశీల్దార్ హరిబాబు

హమ్మయ్యా.. గుంతకు మోక్షం!

కావలి పట్టణం, న్యూస్‌టుడే: మంత్రి లోకేష్ పర్యటన ఉండడంతో పట్టణంలో ప్రమాదకరంగా ఉన్న గుంతకు మోక్షం కలిగింది. ఉదయగి రోడ్డు నుంచి పెద్దపవని వైపు వెళ్లే మినీబైపాస్ మలుపు వద్ద ఉన్న కల్వర్టు ధ్వంసమైంది. దీంతో పెద్ద గుంత ఏర్పడింది. ఇటుగా రాకపోకలకు సాగించే వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్య పలుమార్లు 'ఈనాడు'లో ప్రచురితమైంది. ఎట్టకేలకు సోమవారం మంత్రి నారా లోకేష్ పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసేందుకు వస్తున్నారు. పట్టణంలోని కావలి-ఉదయగిరి రోడ్డులో మినీ స్టేడియం వద్ద రూ.23 కోట్లు పురపాలక సంఘం నిధులతో రేపట్టే పనులకు శంకుస్థాపన చేస్తారు. ఈ స్టేడియం పక్కన నుంచే పెద్దపవని వైపు వెళ్లే మినీ బైపాస్‌రోడ్డు ఉంది. దీంతో అధికారులు గుంతను శనివారం పూర్తిచేశారు. హమ్మయ్యా మంత్రి రాకతోనైనా గుంత బాగుపడిందంటూ వాహనచోదుకుల, పాదచారులు అంటున్నారు.



పూడ్చిన గుంత

పరామర్శలు

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలోని బాలకృష్ణారెడ్డినగర్‌లోని భాజపా నాయకులు బండ్ల కల్లయ్య తల్లి మృతి చెందగా ఆయన్ను భాజపా రాష్ట్ర కార్యవర్గసభ్యులు కందుకూరి వెంకటసత్యనారాయణ పరామర్శించారు. ఆయన వెంట భాజపా రాష్ట్ర మహిళా మోర్చా కార్యవర్గసభ్యులు పత్తిపాటి వరలక్ష్మమ్మ, నాయకులు తాడిబోయిన శ్రీధర్, తదితరులు ఉన్నారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న దూదేకుల సంఘం ప్రాంతీయ ప్రధాన కార్యదర్శి షేక్ బాషాని బీద మస్తాన్‌రావు, పుర అధ్యక్షురాలు అలేఖ్య, తెదేపా పట్టణ కమిటీ అధ్యక్షులు అమరా వేదగిరిగుప్తా పరామర్శించారు.

లోక్ అదాలత్ సేవలను వినియోగించుకోండి

న్యాయవిభాగం, న్యూస్‌టుడే: ప్రతిఒక్కరూ లోక్ అదాలత్ సేవలను వినియోగించుకొని ఖర్చు, కాలయాపన లేని సత్వర న్యాయాన్ని పొందాలని కావలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ జానీబాషా పేర్కొన్నారు. పట్టణంలోని కోర్టులో శనివారం లోక్ అదాలత్ జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్‌లో ఇరు పార్టీల సమక్షంలో రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలన్నారు. కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు శ్రీదేవి, న్యాయవాదులు పాల్గొన్నారు.

మీరూ స్పందించండి

మీరు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై స్పందించండి. అధికార యంత్రాంగం దృష్టికి తీసుకువెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా సమస్యను ఫొటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా వివరించి వాట్సప్ ద్వారా మీ పేరుతో పంపడమే...

సంప్రదించవలసిన వాట్సప్ నెంబర్లు :

బోగోలు	: 9494295858
కావలి(పురపాలకం)	: 8500756423
కావలి(గ్రామీణం)	: 8008574974
దగదర్తి	: 9866132252
అల్లూరు	: 8008051666



సమస్య: మండల కేంద్రమైన దగదర్తిలోని పాతూరులో సిండికేట్ బ్యాంకు సమీపంలో విద్యుత్తు స్తంభానికి పిచ్చిమొక్కలు అల్లుకున్నాయి. ఇక్కడ వేసిన వీది. దీపం తరచూ కాలిపోతోంది. పిచ్చిమొక్కలను తొలగించి వీధి దీపం వెలిగించేలా చర్యలు తీసుకోగలరు.

– కిషోర్, దగదర్తి

సమాధానం: స్తంభం చుట్టూ పిచ్చి మొక్కలు తొలగించి వీధి దీపం ఏర్పాటు చేస్తాం. **– రవీంద్ర, పంచాయతీ కార్యదర్శి**



సమస్య: మండల కేంద్రమైన దగదర్తిలోని ఉన్నత పాఠశాల వద్ద ఉన్న ఆరోగ్య ఉపకేంద్రం భవనం శిథిలమైంది. పైగా ఆక్రమణలకు గురవుతోంది. ఇప్పటికే భవనానికి సంబంధించిన విలువైన వస్తువులు చోరీకి గురవుతున్నాయి. భవనాన్ని ఆక్రమణల పాలు కాకుండా చూసి, నూతన భవనం నిర్మించేలా చర్యలు తీసుకోవాలి. **– కృష్ణ, దగదర్తి**

సమాధానం: భవనం శిథిలావస్థకు చేరడంతో అద్దె భవనంలో ఉపకేంద్రాన్ని నడుపుతున్నాం. భవనం ఆక్రమణలు, నూతన భవనం నిర్మాణం గురించి ఉన్నతాధికారులకు తెలియజేసి చర్యలు తీసుకుంటాం.

– రవీంద్ర ఆరోగ్య కార్యకర్త



సమస్య: మండలంలోని శ్రీరామాపురం పంచాయతీలో మురుగునీరు వీధుల్లో నిలిచి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంలో పంచాయతీ పాలకవర్గం చర్యలు తీసుకొని వీధుల్లో ఉన్న మురుగునీటిని తొలగించాలి. దోమలు వ్యాప్తి చెందకుండా చర్యలు చేపట్టాలి.

– మదన్, శ్రీరామపురం

సమాధానం: శ్రీరామపురం వీధిలో నిలిచిన మురుగునీటిని పంచాయతీ కార్యదర్శికి చెప్పి తొలగిపంజేస్తాం. **– పరంధామయ్య, ఎంపీడీఓ**



సమస్య: మండల కేంద్రమైన దగదర్తిలోని మిక్స్‌డ్ కాలనీలో మురుగు కాలువ దెబ్బతింది. మురుగునీరు ఎక్కడిదక్కడే నిలిచిపోతోంది. దీంతో దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్నాం. **– విష్ణు, దగదర్తి**

సమాధానం: మిక్స్‌డ్ కాలనీలోని మురుగునీటి కాలువకు మరమ్మతులు చేయిస్తాం.

– రవీంద్ర, పంచాయతీ కార్యదర్శి

- న్యూస్‌టుడే, దగదర్తి

మధుమేహ వ్యాధిపై అవగాహన సదస్సు

కావలి పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని తుపాన్‌నగర్ శివాలయం వద్ద ఎస్ఎస్‌కె గ్లోబల్ డయాబెటిస్ కేంద్రం ఆధ్వర్యంలో శనివారం షుగర్ వ్యాధి, యోగాపై అవగాహన సదస్సు జరిగింది. వైద్యులు అఫీజ్ మాట్లాడుతూ షుగర్ వ్యాధిని అదుపులో ఉంచుకోవడం మనచేతుల్లోనే ఉందన్నారు. జీవన విధానం, ఒత్తిడితో కూడిన ఆలోచన, తీసుకునే ఆహారంలో లోపాలతోనే ఈ వ్యాధి వస్తుందన్నారు. 130 మందికిపైగా షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించారు.

కావలి

వైభవంగా అభయాంజనేయస్వామి ఉత్సవం

అల్లూరు, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన అల్లూరులోని తూర్పు వీధిలో అభయాంజనేయ స్వామి ఉత్సవం శనివారం వైభవంగా జరిగింది. ఉదయం నుంచి స్వామిని దర్శించుకొనేందుకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. రాత్రి పొద్దుపోయాక స్వామి వారికి ఉత్సవం నిర్వహించారు. స్వామి విగ్రహాన్ని పూలతో అలంకరించారు. ఆలయ పరిసరాలను విద్యుత్తు దీపాలతో సుందరంగా అలంకరించారు. అలయంలో పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

మానవ సేవే.. మాధవ సేవ



కావలి ప్రాంతీయ వైద్యశాలలో శిక్షణ తీసుకుంటున్న బాలికలు

స్ఫూర్తిదాయకంగా నర్సింగ్ విద్యార్థినులు

కావలి, కావలి పట్టణం, న్యూస్‌టుడే

చిన్ననాటి నుంచి వైద్య వృత్తిలో స్థిరపడాలని ఎంతోమంది కలలు కంటుంటారు. కానీ పేదరికంతో ఆ చదువులు చదవలేకపోతున్నారు. కానీ ఎంతోమంది పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారు నర్సింగ్ వృత్తిలో స్థిరపడి రోగులకు సేవలు చేస్తున్నారు. ఈ వృత్తిలో చేసే సేవతో ఎంతో సంతృప్తి లభిస్తుందని ఈకోర్సులో చేరే విద్యార్థినులు చెబుతున్నారు. పట్టణంలోని జవహర్‌భారతి కళాశాలలో నర్సింగ్ చేస్తున్న బాలికలు నెల రోజులపాటు కావలి ప్రాంతీయ వైద్యశాలలో శిక్షణ పొందారు. ప్రాంతీయ వైద్యశాలకు వచ్చే రోగులకు సేవలందించారు. నర్సింగ్ చేసి శిక్షణ పొందిన బాలికలు భవిష్యత్తులో ఏం కావాలనుకుంటున్నారు.. సేవలు ఎలా చేయాలనుకుంటున్నారో 'న్యూస్‌టుడే'కి వివరించారు.



ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని..

దగదర్తి మండలంలోని చెన్నూరు గ్రామానికి చెందిన నవ్య ప్రభుత్వం ఉద్యోగం సాధించాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. దీంతో పట్టుదలతో చదువుతోంది. అందుకే నర్సింగ్ వృత్తిని ఎంచుకున్నట్లు చెబుతోంది. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే పేద రోగులకు సేవలందిస్తానని చెబుతోంది.

- డి.నవ్య, చెన్నూరు

రోగులకు సేవ చేయాలనే..



మండల కేంద్రమైన అల్లూరుకు చెందిన ఎన్.మల్లిక ఆసుపత్రుల్లో పేదలు పడే బాధలు ప్రత్యక్షంగా చూసింది. వారికి అందే వైద్యం తీరులో నిర్లక్ష్యం చూసి చలించిపోయింది. దీంతో ఆసుపత్రికి వచ్చే పేద రోగులకు బాగా సేవ చేయాలనే ఆలోచన వచ్చింది. అందుకు నర్సింగ్ విద్య నేర్చుకోవాలనుకుంది. దీంతో జేబీలోని ఇంటర్మీడియట్‌లో నర్సింగ్ (ఎంపీహెచ్‌డబ్ల్యూఎఫ్) గ్రూపులో చేరి మొదటి సంవత్సరం చదువుతోంది. చదువులో భాగంగా నెల రోజులు కావలి ప్రాంతీయ వైద్యశాలలో రోగులకు సేవలందించడంతో ఎన్నో విషయాలు తెలుసుకున్నానని ఆమె చెబుతోంది.

ఎన్.మల్లిక, అల్లూరు

వైద్యం ఎలా చేయాలో నేర్చుకున్నా



రోగులకు వైద్యం ఏవిధంగా అందించాలో నెలరోజుల శిక్షణలో తెలుసుకున్నానని కావలి పట్టణానికి చెందిన ఎం.రోజా చెబుతోంది. ఇప్పటికే చదువుకుంటూ ఆశా కార్యకర్తగా పని చేస్తోంది. ఈమె కుటుంబం నివసించే ప్రాంతంలో ఎవరికి బాగా లేకపోయినా ఆసుపత్రికి తీసుకొచ్చి వైద్యం అందిస్తోంది. అయితే ఈచదువుతో ఆసుపత్రిలో రోగులకు ఎలా సేవలు చేయాలో తెలుసుకున్నానని చెబుతోంది.

ఎం.రోజా, కావలి పట్టణం

మంచి నర్సుగా పేరు తెచ్చుకుంటా



కావలి పట్టణంలోని వెంగళరావునగర్‌కు చెందిన షేక్ రేష్మ ఎంపీహెచ్‌డబ్ల్యూఎఫ్, బీఎస్సీ నర్సింగ్, జీఎన్ఎం, ఎంఎస్సీ నర్సింగ్ పూర్తి చేసింది. మంచి నర్సు కావాలనే లక్ష్యంతో ఉన్నట్లు చెబుతోంది. ఇందుకు చదువుతోపాటు ప్రాక్టికల్‌గా ప్రభుత్వ ఆసుపత్రుల్లో సేవలందించానని తెలిపింది.

షేక్ రేష్మ, వెంగళరావుగనర్, కావలి

నా కాళ్లపై నిలబడాలని



కావలి పట్టణానికి చెందిన వి.జ్యోతిక తల్లిదండ్రులు పేదలు. పై చదువులు చదివించే స్థోమత లేదు. దీంతో ప్రభుత్వ కళాశాలలో నర్సింగ్ కోర్సులో చేరింది. ఎప్పటికైనా ఉద్యోగం సాధించి తన కాళ్లపై తాను నిలబడాలనే తపనతో బాగా చదువుతోంది. నెలరోజులు ఆసుపత్రిలో పనిచేయడం ద్వారా వైద్య వృత్తి అంటే ఏమిటో తెలిసిందని ఆమె చెబుతోంది.

వి.జ్యోతిక, కావలి



థెరిసా స్ఫూర్తితో

సమాజంలో చాలా మంది సరైన వైద్యం అందక ఇబ్బందులు పడుతున్నారు. పేదలైతే ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. మదర్ థెరిసా ఇలాంటి అభాగ్యులను ఆదుకున్న తీరుతో స్ఫూర్తి పొందాను. అందుకే నర్సింగ్ వృత్తిని ఎంచుకున్నట్లు బి.నాగలక్ష్మి తెలియజేస్తోంది. ఆసుపత్రికి వచ్చే రోగులను ఆప్యాయంగా పలకరిస్తే సగం జబ్బు తగ్గుతుందని శిక్షణలో తెలుసుకున్నానని చెబుతోంది.

బి.నాగలక్ష్మి, కొత్తసత్రం

నర్సింగ్ వృత్తి అంటే ఇష్టం



కావలి మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన ఎస్.స్నేహకు నర్సు వృత్తి అంటే ఎంతో ఇష్టం. నా ఇష్టాన్ని మన్నించిన తల్లిదండ్రులు ఇతర చదువుల జోలికి వెళ్లకుండా నర్సింగ్ కోర్సులో చేర్పించారు. నెలరోజులు ప్రాంతీయ వైద్యశాలలో పనిచేయగా వైద్యం అందక పేదలు పడే బాధలు స్వయంగా గమనించాను. ఇష్టమైన రంగంలో ఉత్తమ సేవలందించి మంచి పేరు తెచ్చుకుంటానని స్నేహ తెలియజేస్తోంది. **- ఎస్.స్నేహ, సరిపురం, కావలి**



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

ఘనంగా జూనియర్ కళాశాల వార్షికోత్సవం

దగదర్తి, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన దగదర్తిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వారు పలు సినిమా పాటలకు వేసిన నృత్యాలు ఆహుతులను అలరించాయి. విద్యార్థుల హర్షధ్వానాల మధ్య హుషారుగా నృత్యాలు చేశారు. అంతకు ముందు కళాశాలలో జరిగిన సమావేశంలో ఇంటర్ విద్య ఆర్‌జేడీ పరంధామయ్య, డీవీఈఓ వెంకయ్య, ఆర్ఐఓ బాబూజాకబ్, డిప్యూటీ సెక్రటరీ సికిందర్ పాల్గొని విద్యార్థులకు సందేశం ఇచ్చారు. పలు క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగాయి. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం : ఎమ్మెల్యే

కావలి పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తుందని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. పట్టణంలోని 18వ వార్డు రామాలయం వద్ద శనివారం వైకాపా సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకటో తేదీ వృద్ధులకు అందాల్సిన పింఛన్లు ఇంతవరకు ఇవ్వలేదన్నారు. ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయడమే కాకుండా జన్మభూమి పేరుతో పింఛన్లు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ఎద్దేవా చేశారు. 18వ వార్డు వైకాపా ఇన్‌ఛార్జిగా షేక్ అబ్దుల్‌రహీమ్‌ను నియమించారు. వార్డులో ప్రజల సమస్యలను గుర్తించి ఎప్పటికప్పుడు వాటి పరిష్కారానికి కృషిచేయాలని తెలిపారు. కార్యక్రమంలో కనమర్లపూడి వెంకటనారాయణ, కౌన్సిలర్ రాజశేఖర్, జగదీశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కోవూరుపల్లి(బిట్రగుంట) : బోగోలు మండలంలోని కోవూరుపల్లిలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి శనివారం రాత్రి ఏర్పాటైన రచ్చబండ-పల్లెనిద్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజావిజ్ఞప్తులు స్వీకరించాక ఆయన మాట్లాడుతూ కోవూరుపల్లి పంచాయతీలో ప్రధాన సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని పేర్కొన్నారు. మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం దృష్టిపెట్టాలని లేకుంటే ఆందోళనకు దిగుతామన్నారు. కార్యక్రమంలో బోగోలు ఎంపీపీ పర్రి సులోచనమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు నాటకరాణి రమణమ్మ, జిల్లా, మండల నేతలు తదితరులు పాల్గొన్నారు.

కమనీయం.. ప్రసన్నుడి ఊంజల్ సేవ

కొండబిట్రగుంట (బిట్రగుంట), న్యూస్‌టుడే: బిలకూట క్షేత్రం కొండబిట్రగుంట శ్రీప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయలో శనివారం స్వామికి ఊంజల్ సేవ కమనీయంగా సాగింది. ఆలయ ప్రధాన అర్చకులు వేదగరి లక్ష్మీనరసింహాచార్యులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. మండపంలో భక్తిశ్రద్ధలతో దీపాలు వెలిగించిన మహిళా భక్తులు కార్యక్రమాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి డి.వెంకటేశ్వర్లు, ఆలయ కమిటీ, గ్రామపెద్దలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

EENADU CLASSIFIEDS

THE EENADU WAY CLASSIFIEDS

BIRTHDAY GREETINGS



BUSINESS SERVICES

BUSINESS OFFER

గొప్ప బిజినెస్ ఆఫర్: వాయ్ బాబు వాయ్ కంపెనీకి డిస్ట్రిబ్యూటర్స్ & టీస్టాల్స్ కొరకు సంప్రదించండి ✆ 93935 25252, 99855 55532, 70137 14142, 90141 42345.

PACKERS & MOVERS

Sri Sai Thirumala Pakers & Movers All over india. Mini Lorry Supplier specialist in House Hold Articles Paking & Shifting 100% care. ✆ 95509 93612

Rajesh International Packers & Movers. Household items shift with reasonable Rates, own vehicle with GPRS System. ✆ 90525 19561

BEAUTY / PERSONAL CARE

BEAUTY PARLOUR

మయూరి బ్యూటీ పార్లర్ (స్త్రీలకు) ట్రెజరీమిట్ట, నెల్లూరు. స్థాపితం : 1982, 35వ వార్షికోత్సవం. బ్యూటీషియన్ కోర్సులు, వెయిట్ రిడక్షన్ ట్రీట్‌మెంట్ డిస్కౌంట్‌తో ✆ 92464 33317, 93473 34224.

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు ఎన్నో రకాల బిజినెస్ ప్రకటనలు... B/W 3 లైన్ల ప్రకటన రూ. 275/- మాత్రమే

వివరాలకు..

నెల్లూరు 80085 13290, 80085 97618
గూడూరు 80087 09910
సూళ్ళూరుపేట 90007 66031
నాయుడుపేట 80085 10776
వెంకటగిరి 80087 09910
కావలి 80080 01790, 80087 09912
ఆత్మకూరు 80087 09727
ఉదయగిరి 80085 51256

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 600
Colour : రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

బుజ్జీస్ బ్యూటీ పార్లర్ Opp. సండేమార్కెట్ పొగతోట, నూతన విధానాలతో స్పెషల్ ట్రీట్మెంట్ కలదు. బ్రైడల్ మేకప్, హెయిర్ సెల్ మా ప్రత్యేకత. ✆ 2347011

EDUCATION

శ్రీ వెంకటేశ్వర ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫైర్ & సేఫ్టీ, ల్యాండ్ సర్వే, JCB, ప్రొక్లెయిన్, క్రేన్, ఫోర్క్ లిఫ్ట్, వెల్డింగ్, A/C మెకానిక్, ఆపరేటర్ ట్రైనింగ్ కోర్సు తర్వాత జాబ్ లభించును. హాస్టల్, ఫుడ్ కలదు. రైల్వేస్టేషన్ రోడ్, ఆంధ్రాబ్యాంక్ ATM పైన రాజమండ్రి. ✆ 99668 41177.

HOME TUTIONS

శ్రీచరణ్ IIT అకాడమీ. 1 to X, ఇంటర్, EAMCET, JEE, IIT, NEET & ఇంజనీరింగ్ subjectలకు మీ ఇంటి వద్ద/ మావద్ద సీనియర్లచే ర్యాంక్ గ్యారంటీ శిక్షణ. Cont: 99635 18004

FURNITURE & FURNISHING

FURNITURE FOR SALE



HOME NEEDS

A to Z వర్కర్స్ నెల్లూరు కార్పెంటర్స్, ప్లంబర్స్, పెయింటర్స్, ఎలక్ట్రీషియన్స్, బిల్డర్స్, డెకరేషన్స్, మెకానిక్స్, డెలివరి బాయ్స్ సప్లై చేయబడును. ✆ 96404 92884, 91824 93646




PROFESSIONAL SERVICES

ASTROLOGY

అగస్త్య నాడీ జ్యోతిషాలయం. తాళపత్ర గ్రంథములు చూసి చదువు, ఉద్యోగం, వివాహం, వ్యాపారం, సంతానము మరియు అన్ని చెప్పబడును. కె.విజయరామావన్ ✆ 90003 61409

REAL ESTATE



FLAT FOR SALE

గృహ ప్రవేశమునకు సిద్ధముగా ఆధునిక వసతులతో నిర్మించబడిన శ్రీ మాధవి హోమ్స్ అపార్ట్‌మెంట్ నందు 2BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. ✆ 98497 33711.

రూ.50 వేలకే నవ్యాంధ్ర రాజధాని అమరావతి నందు 1BHK 10 లక్షలు, 2BHK 14 లక్షలు, 15లక్షలు 18 లక్షలకే మీ సొంతం చేసుకోండి. ✆ 79979 93837, 97005 86161.


నెల్లూరు రైల్వేస్టేషన్‌కి 4KM దూరంలో గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న 2BHK 15 లక్షలకే లోన్ సౌకర్యంతో కలవు. సంప్రదించండి ✆ 97032 87999

నెల్లూరు పొదలకూరు రోడ్ కావేరి నగర్‌లో అధునాతనమైన పివిఆర్ ప్రైడ్ అపార్ట్‌మెంట్ నందు 2 బెడ్రూమ్ ఫ్లాట్స్ అమ్మకమునకు కలదు. 8500362799

రూ.15 లక్షలకే 1BHK, 18 లక్షలకే 2BHK ఫ్లాట్స్ రాజధాని అమరావతిలో 50 వేలు చెల్లించి ఫ్లాట్ బుక్ చేసుకోండి. ఈ ఆఫర్ జనవరి 15 వరకే. ✆ 89787 77223, 89788 80223.

చిల్డ్రన్స్‌పార్కు రాంజీనగర్ 5వ వీధి, శ్రీ చైతన్య స్కూల్ (హరిత స్కూల్) దగ్గర Pride Residency 4th ఫ్లోర్ 301, ఈస్ట్ ఫేస్, 1680 s.ft. 3 BHK ఫ్లాట్ అమ్మబడును. 93904 59935, 82478 38916

చిల్డ్రన్స్‌పార్క్ మెయిన్ రోడ్డులోని జగదీష్‌నగర్ నందు "పావని పినాకిల్" అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్స్ నెం. 516, 510 ఈస్ట్ ఫేసింగ్ ఫ్లాట్స్ అమ్మబడును. ✆ 92479 27971



HOUSE FOR SALE

Sale House 79 ankanams 5670 Sqft in Prime Commercial area near to Madras Bus stand Present Business Hub. ✆ 98669 95734.

నెల్లూరు మద్రాస్ బస్టాండ్ దగ్గర 79 అంకణాల స్థలంలో 5670 Sft కలిగిన కమర్షియల్ ఏరియాలో కట్టుబడిన ఇల్లు అమ్మకమునకు కలదు. ✆ 98669 95734.

LAND FOR SALE

అమరావతికి 2kmల దూరంలో మెయిన్‌రోడ్ ఫేస్ 12 ఎకరములు పొలం గుంటూరురోడ్‌లో అమ్మకమునకు కలదు. ✆ 93900 97114.

ఓజిలి జంక్షన్ సమీపంలో NH5 ఫేసింగ్ 2 ఎకరములు పొలం కలదు. కొనదలచిన వారు నేరుగా సంప్రదించండి : 92471 46656, 70367 40866.

నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం నందు 91 ఎకరాల జామాయిల్ తోట కలదు. ఏటువంటి వివాదాలులేని పట్టాభూమి. కొనదలచిన వారు నేరుగా సంప్రదించండి. ✆ 70976 49258

PLOT FOR SALE

నెల్లూరు రైల్వేస్టేషన్‌కి 7 km దూరంలో DTCP అప్రూవ్‌డ్ ప్లాట్స్ అమ్మబడును. అం॥ 35 వేలు మాత్రమే. లోన్ సౌకర్యం కలదు. 91214 52347

సంక్రాంతి ఆఫర్: నెల్లూరులో బాలాజీనగర్ నుండి 2KM దూరంలో ఇళ్ళ ప్రక్కన ప్రస్తుతం ఇల్లు కట్టుకొనుటకు ప్లాట్లు కలవు. 20, 25, 30 అం॥. అం॥ 31,000/-, 500 గ్రా వెండి ఫ్రీ. ✆ 90102 13107

సంక్రాంతి బంపర్ ఆఫర్: నెల్లూరు సిటీ, బాలాజీనగర్, పద్మావతి గ్రీన్ సిటీ దగ్గర 20, 30 అం॥ ప్లాట్లు కలవు. అం॥ 30 వేలు మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్ క్లియర్ టైటిల్. ✆ 99662 60969


నెల్లూరు Smart Cityకి ఎయిర్‌పోర్ట్ (దగదర్తి) మధ్యలో Nuda పరిధిలో NH.5 కి 1/2 KM దూరంలో Golden City లేఅవుట్ నందు ప్లాట్లు అమ్మకం జరుగుచున్నది. Ph : 98486 76963.

జొన్నవాడ రోడ్డు నవలాకుల దుర్గాదేవి ఆలయం తరువాత మెయిన్ రోడ్డు ఫేసింగ్ 37 అంకణముల ప్లాటు అమ్మబడును. అంకణం 60 వేలు. నో బ్రోకర్స్ : 92471 46656, 70367 40866.

శర వేగంగా అభివృద్ధి చెందుతున్న సూళ్ళూరుపేట, తడ మధ్యలో NH5 ఫేసింగ్ ప్లాట్లు కలవు. అంకణం 50 వేలు మాత్రమే. సంప్ర: ✆ 92471 46656, 70367 40866

జొన్నవాడ రోడ్డు పినాకిని ఎవెన్యూ పెన్నా రివర్ ఫేసింగ్ 60 అంకణముల ప్లాటు అమ్మబడును. అంకణం 30 వేలు మాత్రమే. సంప్ర : 92471 46656, 70367 40866.

జొన్నవాడ రోడ్డు బాబాయి డాబా వెనుక ప్లానెట్-9లో 30 అంకణముల ప్లాటు అమ్మబడును. సంప్ర : 92471 46656, 70367 40866.



TO-LET

నెల్లూరు మాగుంట లేఅవుట్ సెలబ్రేషన్స్ హోటల్ వెనుకవైపు పావని క్లాసిక్ అపార్ట్‌మెంట్ నందు
"3 BHK" with all Furnitures, A/c, TV, Fridge, Beds
తో డీలక్స్ ప్లాట్ అద్దెకు కలదు. సంప్రదించండి.
92464 20786

INDEPENDENT HOUSE / VILLA

హరనాథపురం శ్రీకృష్ణ ఎవెన్యూ హనుమాన్ బొమ్మ దగ్గర ప్లాట్ నెం. 93 ఇండిపెండెంట్ 2 BHK ఇల్లు మార్బుల్ ఫ్లోరింగ్ + కార్ పార్కింగ్‌తో అద్దెకు కలదు. 94456 20572

JOBS

Wanted Sales Executives for Aayu Copper Bottles. Exp in Home Appliances. CV to krishna_machiraju@yahoo.co.in ✆ 8096688198

నెల్లూరులోని ప్రముఖ ఆక్వాఫీడ్ ఫ్యాక్టరీ తరపున ఆక్వాఫీడ్ మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. మోటార్ బైక్ ఉండాలి ✆ 70133 32153, 97015 15664.

TATA ACEకి EICHER (6 Ton) లారీకి, డ్రైవర్లు కావలెను. అనుభవం, లైసెన్స్ బ్యాడ్జి కలిగి యుండవలెను. శ్రీ దుర్గ ఫుడ్స్ నవలాకుల గార్డెన్స్ 3వ మైలు దగ్గర, నెల్లూరు. ✆ 94929 33247, 94902 46506

హ హాస్పిటల్ నందు Work చేయుటకు Lady Receptionist With Computer Knowledge గల వారు & Lady Lab Technician కావలెను. విజయ మహల్ సెంటర్ హాస్పిటల్, పొగతోట, నెల్లూరు. ✆ 93984 41684.

అమెరికా వెళ్ళుటకు విజిటింగ్ వీసా కలిగిన మహిళ, ఇంట్లో పని, ఇద్దరు పిల్లలను చూసుకొనుటకు కావలెను. ఫోన్: 9652432483

కో-ఆపరేటివ్ సొసైటి నందు ఉద్యోగ అవకాశాలు కలవు. అ: 10-మాస్టర్ డిగ్రీ. Techno Finit Solutions, లక్ష్మీపురం, గుంటూరు. ✆ 90303 15618, 90303 15620.

నెల్లూరు సిటీలో మెక్డ్ యూత్ నందు బుక్‌కాల్ బోర్డర్లు పనిచేయుటకు పార్ట్‌టైమ్ వర్కర్లు కావలెను. సమయం: సా॥5 గం॥ నుండి 10 గం॥ వరకు మాత్రమే. జీతం: 200/- రోజుకి. Contact: 91004 29457, 99599 38008

AGRIBUSINESS

రొయ్యలు (ఒనామి) ఏకౌంట్ అయిన స్పాట్ క్యాష్‌కి కొనబడును. రైతులు, మీడియేటర్స్, మేత (Feed) కెమికల్స్ వ్యాపారస్తులకు పెట్టుబడి సౌకర్యం కలదు. 7306233333

MUSHROOMS

ఫ్రెష్ పుట్టగొడుగుల డీలర్‌షిప్. మష్రూమ్ పెంపకం ద్వారా రోజూ ఇంట్లో పనిచేస్తూ 10 వేలు ఆపై ఆదాయం. శిక్షణ ఇచ్చి మష్రూమ్ కొంటాం. విత్తనాలు లభించును. ✆ 9966158007.

AUTOMOTIVE

VEHICLES FOR SALE

Sale-A Brand New-2016 Model Eicher Body Type Bag Cement Vehicles-Reg. In Andhra Pradesh. Ct: 9912395688

TATA MARCOPOLO 42 Seaters School Buses 2010- 6,25,000/-. 2012- 8,75,000/-. 2013- 9,75,000/-. 2014- 11,00,000/-. 2015- Eicher Skyline 12,50,000/-. 75% Finance. ✆ 95333 31111.

1) Tata Indica CR4eV2 Good Condition, 2014 Model, White Colour, 2) Eicher Jumbo 20.16, Good & Excellent Condition are for Sale. Interest Person Can Send their Offer to prabirbanik@suguna foods.co.in Ph: 7680901127, 040-30923000

Mahindra Xylo Car, Model: 2015-November, Color: White, Yellow Board for Sale. Cost : 6,000,00/- ✆ 80088 76531.

55 సీటర్ నర్సింగ్ స్కూల్ బస్సు 2004 అమ్మబడును. ✆ 9885132577

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

Wanted Dealers for Automobile Equipment (for Mileage) Neoplatron India Pvt. Ltd. Contact Ph: 7337441146.

Wanted Distributors For New Andhra Coffee Industrial Leading in Hyderabad Since-25 Years ✆ 9394957575/ 9394930008

Wanted Distributors. ప్రముఖ కూల్‌డ్రింక్స్ పంపిణీ చేయుటకు పట్టణముల వారీగా/ ఏరియాల వారీగా డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. ✆ 8125787353, 9849777717.

BUSINESS OFFER

Work With Global Garner App In Your Home Town & Earn Monthly Income. Contact: 9100050814

Wanted Finance for well Established Organization in Hyderabad for Monthly Interest Basis ✆ 9581435689/ 9441395689.

Are You Looking for Investors to Develop your Business we will do Agents also Contact Call: 8838928406

శ్రీ అన్నపూర్ణ క్యాండిల్స్ ట్రైనింగ్ ఉచితం కొవ్వొత్తులు చేస్తూ రోజూ మంచి ఆదాయం. అమ్ము, మైనము మేమే ఇస్తాము. No Charges. 09791195576, 097908 52975.

శ్రీవారి క్యాండిల్స్: మైనపు వత్తులు తయారుచేసి రోజుకు 1,000/- దాకా సంపాదించుకోవచ్చు. అమ్ము, మైనము మేమే ఇచ్చెదము. క్యాండిల్స్ మేమే కొంటాము. TPT. ✆ 83743 75503, 97005 78299.

శ్రీమారుతి క్యాండిల్స్: మైనపు ఒత్తులు మీ ద్వారా తయారు చేయించి By Back తీసుకోబడును రోజుకి 2,700/- సంపాదించుకునే అవకాశం. సంప్ర: 73973 21499, 99401 39053.

మంచి ఆదాయం సంపాదించండి. కాగితం ప్లేట్లు/ కప్పులు తయారీ ద్వారా తిరిగి కొనుగోలు. ముడి పదార్థం ఉచితం. కొత్త సంవత్సరం డిస్కౌంట్ అందుబాటులో ఉంది. వారు ఎంటర్‌ప్రైజెస్. ✆ 85878 44784, 98991 08864.

సోయా మిల్క్, పన్నీర్ తయారీ ట్రైనింగ్ ఇవ్వబడును మరియు మిషనరీస్ సప్లై చేయబడును. సంప్ర: 73968 71871, 93947 71871. Web: www.hindustansoya.org

సొంతంగా ఫైర్ & సేఫ్టీ ఇన్‌స్టిట్యూట్ పెట్టాలనుకునేవారికి మంచి అవకాశం తక్కువ ధరకే ఫ్రాంచైజ్ లైసెన్స్, సపోర్ట్ ఇవ్వబడును. ✆ 9666696796 / 9666696085.

కాంట్రాక్టర్లకు శవపేటికల తో అమ్మబడును. BULK మరియు Drums శ్రీసిద్ధివినాయక రూరల్‌గోడౌన్స్ వేజెండ్ల తెనాలి గుంటూరు రోడ్. ✆ 98484 98629, 99516 03997.

అలోవెరా ప్రొడక్ట్ వ్యాపార అవకాశం. మీరు చేసుకునే వ్యాపారం/ ఉద్యోగం చేసుకుంటూ 2 నుండి 4 గం॥ పనిచేస్తూ సంపాదించే అవకాశం. పార్ట్ టైం/ ఫుల్ టైం. ✆ 86393 51653

EDUCATION

అందరికి ఉచితముగా బైబిలు ట్రైనింగ్ ఇవ్వబడును. స్త్రీలకు, పురుషులకు, దంపతులకు. ఉచితముగా సంప్రదించండి. ✆ 98481 20346.

ప్రధాన మంత్రి కౌశల్ కేంద్రం ద్వారా ఉచిత శిక్షణ. Java, Hardware and Networking, Logistics, Banking Course, Spoken English, Tailoring, Beautician. 76749 66102

DISTANCE EDUCATION

BNYS, BPT, B.Sc, MLT, DMLT, all Para Medical Cources and all Degrees & P.G 100% pass ✆ 89773 59598.

FINANCIAL SERVICES

FINANCIAL PLANNER

CIBIL Issue Clearance Is Possible Contact: FCS, 8977800014, 040-40020011. www.fortune-creditservices.com

HEALTH CARE

Dr.I.L.N. Reddy, MD (Neuro, Psy) (తాగుడు, గుట్కా మాన్పించబడును. నరముల బలహీనత, సెక్స్ బలహీనతలకు ప్రత్యేక చికిత్స) విజయ క్లినిక్, నెల్లూరు. ✆ 89780 78377

జుట్టు రాలుట, చుండ్రు, మంగు మచ్చలకు, కళ్ళకింద నలుపుకు పరిష్కారం. బ్యూటీ ప్రొడక్ట్స్ దొరకును. అన్నిరకాల ఆరోగ్య సమస్యలకు పరిష్కారం దొరకును. 96039 69275

CHEST PHYSICIAN

డా॥ ఎన్.సుబ్బారావు, M.D. (చెస్ట్) శ్వాసకోశవ్యాధుల నిపుణులు, వీడియోబ్రాంకోస్కోపి, Sleep Study (గురకవ్యాధి), RICU 24 గంటలు అత్యవసర కేసులు చూడబడును. రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కలదు. S.V. కంప్యూటరైజ్డ్ అలర్జీ & చెస్ట్ హాస్పిటల్, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి. ✆ 0877-2254208, Cell: 94414 86168.

INDUSTRY

MACHINERY FOR SALE

BEML-D-355 Dozer Fitter with Automatic Ripper Excellent Condition for Lease/ Sale Contact: 9908691735/ 8309724104.

PERSONAL INTEREST COURSES

MUSIC & DANCE CLASSES

కర్ణాటక, Lite Classical సంగీతం నేర్చుకోవాలా మీరు కాళీగా ఉన్న సమయంలో " Only Online Classes" చెప్పబడును. Whatsup Number on 99894 33219.

PEOPLE CARE


OLD AGE HOME

వీర వృద్ధుల ఆశ్రమం, వృద్ధాశ్రమం, వృద్ధవాతం, దీర్ఘకాలిక వ్యాధులు, కోమ స్థితి, అంతిమదశ వారికి ఆశ్రమంలో మెడికల్, ఫిజియో థెరపి సేవలు, మిని ధైపాస్, NLR. ✆ 0861-6521666, 95424 45666

More Classifieds on Page No. 7

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిము లతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU THE ఈ WAY CLASSIFIEDS



OLD AGE HOME

సత్యనారాయణ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవచేయుటకు ఆయా/ అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 96035 47766, 96035 87766.

విజయ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు ఆయా/ అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99121 73322, 99124 53322.

భవాని ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు ఆయా/ అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 99120 68855, 99121 08855.

అమరావతి ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్. వృద్ధులు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు ఆయా/ అటెండర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 97057 89955, 97058 69955.



హైదరాబాద్‌లో తుర్కాన్‌పేట్, గ్రీన్‌సిటీ, హయత్‌నగర్, కుంట్లూరు, పెద్దఅంబర్‌పేట్, కొహెడ, తుర్కయాంజాల్, మంగల పల్లిలలో ప్లాట్లు కొనబడును. ✆ 9849688626

విశాఖపట్నంలో ఇండ్లు / స్థలాలు / Flats కొనాలన్నా / అమ్మాలన్నా, అద్దెకు ఇవ్వాలన్నా / తీసుకోవాలన్నా కన్‌స్ట్రక్షన్ & ఇంటీరియర్ వర్క్స్ కొరకు సంప్ర. @ Sunil ✆ 7993034455.

FLAT FOR SALE

పడారుపల్లె వేమూరి రామమూర్తి ఫ్లాట్‌లలో బ్లాక్ నెం. 5, ఫ్లాట్‌నెం. 12 గల 50 అంకణముల ఫ్లాట్ అమ్మబడును. సంప్ర: పుట్టా సత్యనారాయణ. ✆ 9121478891, 8341968704.

మాగుంట లేఅవుట్ సరస్వతినగర్ నందు 986 s.ft. కలిగిన డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్ అమ్మబడును. లోను సౌకర్యం కలదు. కారు పార్కింగ్ లేదు. సంప్ర: 87128 22552

జేమ్స్‌గార్డెన్‌లో సుమ అపార్ట్‌మెంట్ 4th ఫ్లోర్‌లో flat No. 407 2 బెడ్‌రూమ్ ఫ్లాట్ (1205 s.ft.) అన్ని వసతులతో అమ్మబడును. 90144 40108, 94930 07119

పొదలకూరు రోడ్డు, లక్ష్మీనరసింహాపురం 2వ వీధిలో రోడ్డుకి 2వ ఇల్లు 18 అం॥లు (G+2) 15 అం॥ (G+2) విడిగా, కలిపిగాని అమ్మబడును. ✆ 89197 69167, 98851 19566

HOUSE FOR SALE

33 Anks House W/F in KPHB Colony. 25 Anks Plot 1000 Sft. New Flat at Nr. Saibaba Temple. Balaji Nagar ✆ 9885813044.

టెక్కెమిట్ట నలంద అపార్టుమెంట్ వెనుక 17 అం॥ స్థలంలో 15 అం॥ కట్టుబడి గల ఇల్లు అమ్మబడును. సంప్రదించండి : 99857 42397.

నెల్లూరు జిల్లా పొదలకూరు, సబ్ రిజిస్ట్రార్ వీధి నందు గల 35 1/2 అం॥ స్థలము అందులో గల ఇల్లు 9 1/2 అం॥ గ్రౌండ్ ఫ్లోరు, 10 1/2 అం॥ 1 వ ఫ్లోరు అమ్మబడును. ఇల్లు ఈస్ట్ ఫేసింగ్. రోడ్డు సౌత్ ఫేసింగ్. సంప్ర॥ 94405 69852, 93980 45320. (నో బ్రోకర్స్).

LAND FOR SALE

రాపూర్ నుంచి పెంచలకోన వెళ్ళే దారిలో ఎపూర్ నందు టోల్‌ప్లాజా దగ్గర NH Facing గల 22 ఎకరాల మామిడితోట అమ్మబడును. ఎకరం: 13 లక్షలు. 040 - 65553399.

తిరుపతి నుండి 7 Km అన్ని కార్ల షోరూంల దగ్గర & NH.18Aకు 295 మీటర్ల దూరంలో 1 ఎకరం (రెసిడెన్షియల్ & కమర్షియల్) చుట్టూ 33 అ॥ రోడ్‌తో అమ్మకం. 95739 97225, 85000 59810.

నెల్లూరు జిల్లా నాయుడుపేట, తుమ్మూరు గ్రామంలో 1.6 సెంట్లలో రైస్‌మిల్లు, 1.30 సెంట్లు ఖాళీస్థలం, నాయుడుపేటలో 263 చ.గ.లో ఖాళీస్థలం Axis Bank వారిచే వేలం/అమ్మకం. ✆ 94414 19181, 93931 82824.

PLOT FOR SALE

శంషాబాద్, షాద్‌నగర్, కొత్తూర్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, జడ్చర్ల, మహబూబ్‌నగర్ ప్రాంతాల్లో Open Lands, Plots అమ్మబడును/ కొనబడును. ✆ 98485 89182/ 93923 03122

హైదరాబాద్ పెద్దఅంబర్‌పేట్, హయత్‌నగర్, కొహెడ, జనచైతన్య, శ్రీమిత్ర, అ॥మెట్, బాటసింగారం, తుర్కయాంజాల్, శంషాబాద్‌లో ప్లాట్లు కొనబడును. ★ రవి 9347454990/ 9849454990

నెల్లూరు విజయమహల్ గేట్ నుంచి YSRCP ఆఫీసుకు తూర్పు వీధిలో 33 అంకణముల ప్లాటు అమ్మకమునకు కలదు. సంప్ర. ✆ 92913 51954

తుర్కాన్‌పేట్, మల్కాపూర్‌లోగల గ్రీన్‌సిటీ, శ్రీనివాస మురళీకృష్ణ, గణేష్ మిలీనియమ్ సిటీల్లో ప్లాట్లు కొనబడును. ✆ 9848838919, 9959965789/ 9849358555.

హైదరాబాద్‌లో గ్రీన్‌సిటీ లేఅవుట్ తుర్కాన్‌పేట్, మల్కాపూర్, పిగ్లిపూర్, బాటసింగారం, కోహెడ, తొర్రూర్, జనహర్షలో ప్లాట్లు కొనబడును. ✆ 9848797945/ 9393523941

నెల్లూరు జిల్లా, కొడవలూరు (మం), నార్త్‌రాజుపాళెం గ్రామములో జిల్లా పరిషత్ హైస్కూలు ప్రక్క సందులో పోస్టాఫీసు వెనుక గల 28 అంకణముల స్థలము అమ్మబడును. రిజిస్ట్రేషన్ కలదు. ✆ 94932 35889.

సంక్రాంతి బంఫర్ ఆఫర్, నగరవనం, స్పోర్ట్ విలేజ్, ఇండస్ట్రియల్ పార్క్, దగ్గర్లో 16 1/2 అం॥ ప్లాట్ : 1 లక్ష 69 వేలు. స్పాట్ రిజిస్ట్రేషన్‌పై 1/4 KG వెండి కొద్ది రోజులు మాత్రమే. ✆ 94915 02699.

మినిబైపాస్ రోడ్డు ఫేసింగ్ PWD ఆఫీసు, అన్నమయ్య సర్కిల్ మధ్య 125,150, 250 అం॥ల మా స్వంత స్థలములు అమ్మబడును. ✆ 72071 23477.

హరనాథపురం 2వ వీధిలో తూర్పు ఫేసింగ్‌గల 23 1/2 అం॥ల ప్లాట్ అమ్మబడును. అంక॥ 1,20,000/- నో బ్రోకర్స్. Cont: 94939 12572, 81858 82340

కాకుటూరు గ్రామం, చెముడుగుంట (JL నారాయణ వెంచర్) శ్రీనగర్ అవెన్యూ నందు ప్లాట్ నెం. 59 (25 అం॥లు) అమ్మబడును. ప్రతి ఆదివారం సైట్‌ను చూపించి తీసుకు వస్తాము. ✆ 99497 38485, 91003 00919

బంపర్ ఆఫర్: నెల్లూరు నవాబుపేట, FCI కాలనీలో 18 అం॥ 54 చ॥అ Rs. 21,00,000 లకు ఇళ్ళ మధ్యలో స్థలం అమ్మకమునకు కలదు. బ్యాంకు లోను సౌకర్యం కలదు. సంప్ర: 94938 30299

SHOP FOR SALE

నెల్లూరు కాపువీధి ఊర్వశి కాంప్లెక్స్‌లో 2 1/2 అం॥ల స్థలంలో 4 అం॥ల కట్టుబడి గల (గ్రౌండ్ + ఫస్ట్ ఫ్లోర్) షాపు 20 లక్షలకు అమ్మబడును. సంప్ర: 92913 51954.

LEASE

బాలాజీనగర్ మెయిన్‌రోడ్, మాగ్నా ప్రక్కన, గ్రౌండ్, 1st ఫ్లోర్ each 1700 s.ft. అన్ని వసతులు కలిగిన బిల్డింగ్ బ్యాంకులకు, ఆఫీసులకు, విద్యా సంస్థలకు లీజుకు. 99496 50274, 96033 99990


WANTED

ఇల్లు కావలెను. స్థలం కావలెను. కొనుగోలుకు నెల్లూరు టౌన్‌లో ఇల్లు లేదా స్థలం కావలెను. మంచి ఏరియాలో రీజనబుల్ రేటులో కావలెను. ✆ 94927 08070

హైద్రాబాద్, విజయవాడ హైవేపై తుర్కాన్‌పేట, మల్కాపూర్ గ్రామాలలో గల గ్రీన్‌సిటీ, గణేశ్ మిలీనియం సిటీ వెంచర్‌లలో ప్లాట్లు అమ్మదలచిన వారు సంప్రదించండి. వెంటనే రిజిస్ట్రేషన్. Ph: 9848040333

PROPERTY FOR SALE

పెద్దబజారు మెయిన్ రోడ్డులో 24 అంకణముల కమర్షియల్ బిల్డింగ్ అమ్మబడును. ✆ 98491 07576, 90329 09999.



కోవూరు, గాంధీపార్క్ సెంటర్ మెయిన్ రోడ్, తూర్పుపేస్. 30 అంక॥ కట్టబడిన కమర్షియల్ భవనం. బ్యాంకులకు, ఆఫీసులకు బాడుగకు ఇవ్వబడును. ✆ 97001 05090, 81792 53874.

నెల్లూరు మినిబైపాస్ Tdp ఆఫీసు వెనుక 6,600 చ॥అ॥ 3 ఫ్లోర్స్ బిల్డింగ్, ఒకొక్క ఫ్లోర్ 2,200 చ॥అ॥ కార్పొరేట్ విద్యా సంస్థలు / కమర్షియల్ ఆఫీస్‌లకు విడిగా కాని మొత్తంగా గాని బాడుగకు కలదు. ✆ 90000 80749, 92467 70749.

RTC మెయిన్ రోడ్డు, చిరంజీవి అపార్ట్‌మెంట్ వీధిలో, ఆఫీసులకు, గోడౌన్స్‌కి బాడుగకు ఇవ్వబడును. మరియు రన్నింగ్‌లో ఉన్న లేడీస్ హాస్టల్ లీజుకు ఇవ్వబడును. ✆ 99662 56008, 92464 37795

2 బెడ్‌రూమ్ అపార్ట్‌మెంట్ బాడుగకు : పొదలకూరు రోడ్డు, పద్మావతి సెంటర్ Opp: రామచంద్ర మిషన్, మాతృసాయి అపార్ట్‌మెంట్ నందు. ✆ 98493 99221.


నెల్లూరు, శాంతినగర్, మెయిన్‌రోడ్డులో డీసెంట్ హౌస్ అన్ని వసతులతో ఫ్యామిలీస్‌కి (15,000/-) ఇవ్వబడును & ఆఫీసులకు కూడా ఇవ్వబడును. ✆ 91779 27162, 97000 13757.

COMMERCIAL

1700 S.ft. 1st floor, Kay Kay Square (upstairs Kajaria Tiles Shop) Mini Bypass Road, Near Damro. Cell: 93471 00701, 83747 31616



Second hand buying A to Z సెకండ్ హ్యాండ్ వస్తువులు కొనబడును. ✆ 80191 93030, 96183 10239



Wanted young Enthusiastic computer professionals with MCA/ B.Tech/ MSC(comp) with good technical skills for creative work on youtube etc., Nature of work will be multitasking of works realated to computers & opportunity to learn rare skills needed for our hospital part time/ Full time/ housewives (work from home) can also contact. only passionate, willing to learn with right attitude & advancing their career along with earning are preferred. cont: Dr.Andal Lakshmi Fertility Clinic, Near S2 Cinema Theatres, Pogathota, Nellore. PH: 99088 54316, 0861-2328914

Wanted lady accountant with right attitude with knowledge of accounts & experience. Qualification: B.com/any degree with knowledge of computers and tally necessary. Salary according to skills & experience. Cont: Dr. Andal Lakshmi Fertility Clinic, Near S2 Cinema Theatres, Pogathota, Nellore. Ph: 99088 54316, 0861-2328914

Female (Personal Secretary) Good Looking, English, Hindi, Telugu Speak & Write Fluency, Computer, Social Media Knowledge Must. Sales Exectutives M/F. good Salary & Incentives. Contact with C.V. & Photograph. FUNPARK ✆ 88977 94307

Mars Pharma Pvt Ltd - area Sales Manager with relevant experience for H.Q Nellore send Resume to email Id hr@marspharma.com

Wanted good looking female receptionist for a reputed schools in Nellore & Rajahmundry. Salary 10K to 15K Cell: 77806 21124.

TITAN Wanted Sales Staff. Contact: World of Titan, Opp: Komala Vilas, Trunk Road, Nellore. Phone: 0861-2336005, 2359290

Wanted Civil Engineer Experienced in Building Construction to Work at "Vinjamor (Mandal)" for Gust House Construction. Interested Persons Nearby Area May Contact: 09591994050

Wanted Sr. Accountant minimum exp. 3 years & above. To work in Import & Export Company at Muthukur. ✆ 99668 00088, 72077 74888

Wanted Experienced Sales Manager / Boys/ Girls with Inter and Above @ Avatar (Toys & Gifts) 3rd Floor, M.G.B.mall, Nellore. ✆ 95423 41452

వృద్ధాశ్రమంలో మంచానవున్న వృద్ధులకు సేవ చేయుటకు ఆయాలు, స్త్రీ/పురుషులు కావలెను. ఉచిత వసతి+భోజనం. జీతం: 8 to 10 వేలు. ✆94936 36855, 89779 27555.

నాయీబ్రాహ్మణ కార్పొరేషన్‌కు రూ.298 కోట్లు: ఛైర్మన్

నాయుడుపేటపట్టణం, న్యూస్‌టుడే: తెదేపాప్రభుత్వం నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్‌కు 2017-18 ఏడాదికి రూ.298 కోట్లు కేటాయించిందని రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ జి.నాగేశ్వరరావు తెలిపారు. నాయుడుపేట ర.భ.అతిథిగృహంలో శనివారం ఆయన నాయీ బ్రాహ్మణులతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణుల అభివృద్ధికి తెదేపా ప్రభుత్వం కృషి చేస్తోందని, దీంతోపాటు రజక, విశ్వబ్రాహ్మణ, వడ్డెర, కల్లు తదితర వర్గాల అభివృద్ధికి కూడా 2017-18లో రూ. 395 కోట్లు సబ్సిడీ, రూ.395 కోట్ల బ్యాంకు రుణం కేటాయించిందని తెలిపారు. వృత్తిదారులు, వృత్తిరహితమైన వారు రుణాలు పొందవచ్చన్నారు. 11 నుంచి 15 మంది సంఘంగా ఏర్పడి రిజిస్ట్రేషన్, ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకుంటే రుణాలు మంజూరు అవుతాయన్నారు. జిల్లా నాయీ బ్రాహ్మణ సంక్షేమ సంఘంలోకి దేవాదాయ డిప్యూటీ కమిషనర్, లీడ్ బ్యాంకు మేనేజరును సభ్యులుగా చేర్చామన్నారు. జిల్లా కలెక్టరు ఛైర్మన్‌గా ప్రతిమూడు నెలలకొకసారి సమావేశాలు జరిపి నిధుల వినియోగంపై చర్చిస్తారన్నారు. పురపాలక సంఘాల్లోని ప్రతి పది దుకాణాలకు ఒకటి నాయీ బ్రాహ్మణులకు 50 శాతం తక్కువ అద్దెతో కేటాయించేలా ఆదేశాలు జారీ చేశారన్నారు. ఈ సందర్భంగా మండల తెదేపా అధ్యక్షుడు కామిరెడ్డి రాజారెడ్డి, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు రాజేష్, జిల్లా తెలుగు రైతు నాయకులు మధుసూదన్‌రెడ్డి, నాయీబ్రాహ్మణ సంక్షేమ సంస్థ కమిటీ సభ్యులు ధనంజయ ఛైర్మన్‌ను సన్మానించారు. కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ నాగేశ్వరరావును సన్మానిస్తున్న మండల తెదేపా అధ్యక్షుడు రాజారెడ్డి తదితరులు

గాయత్రి ఓల్డేజ్‌హోం విజయవాడలో ముసలివారికి సేవచేయుటకు స్త్రీ/ పు॥ 100 మంది వెంటనే కావలెను. వ: 20-50 సం. మంచి జీతం కలదు. భోజనం వసతి ఉచితం. ఏజెంట్లు కూడా కావలెను. మంచి కమీషన్. ✆ 97051 51122, 95531 71122, 97051 31122, 95429 61122.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం విజయవాడలో ముసలివారికి సేవచేయుటకు స్త్రీ/ పు॥ 100 మంది వెంటనే కావలెను. వ: 20-50 సం. మంచి జీతం+ భోజనం వసతి ఉచితం. ఏజెంట్లు కూడా కావలెను. మంచి కమీషన్. ✆ 95052 87788, 91330 91188, 99486 73322, 99486 93322.

రామకృష్ణ హోంహెల్త్‌కేర్ విజయవాడ కొరకు 100 మంది మార్కెటింగ్ సిబ్బంది స్త్రీ/పు OC/ BCలు మాత్రమే కావలెను. భోజనం, వసతి, మంచి జీతం కలదు. వ: 30-50 సం॥లు. చదువు: 10th to డిగ్రీ. ✆ 99631 91122, 99484 63322.

ప్రముఖ బ్రాండెడ్ ఐస్‌క్రీమ్ నందు పని చేయుటకు ఆసక్తిగల యువతీ యువకులు కావలెను. ✆ 79890 27935, 83418 60229

నెల్లూరు బాంబే కార్పొరేషన్ (ITC డిస్ట్రిబ్యూటర్స్) నందు పనిచేయుటకు డ్రైవర్స్, డెలివరిబాయ్స్, అనుభవం గల సేల్స్‌మెన్స్ కావలెను. ✆ 94933 55415, 96033 18832

మహేశ్వని మోటార్స్ (స్వరాజ్ ట్రాక్టర్) నెల్లూరు, కావలి బ్రాంచీల నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ (F) కావలెను. ✆ 0861-2341798, 76809 02249, 94407 65047.

మాగుంట లేఅవుట్‌లోని బట్టలషాపు నందు పనిచేయుటకు సేల్స్‌గర్ల్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 83176 77668.

మా షోరూమ్‌లో పనిచేయుటకు 25 సం॥ల లోపు వయస్సు గల సేల్స్‌మెన్స్, హెల్పర్స్ కావలెను. సంప్ర॥ పసుమర్తి శిల్క్స్, పణతులవారివీధి, నెల్లూరు. ✆ 0861-2328556

మేఘన బజాజ్ 3 వీలర్ ఆటో షోరూం కావలి, నెల్లూరు, గూడూరు, నాయుడుపేట బ్రాంచీలలో పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటీవ్స్ కావలెను. 2 వీలర్ తప్పనిసరి, లోకల్ వారికి ప్రాధాన్యత. నెల్లూరు షోరూంలో వాటర్‌వాష్ చేయుటకు సర్వీస్ బాయ్స్, హెల్పర్స్ కావలెను. ✆ 96039 99899, 81212 32626

లేడీ పేషంట్‌ని చూసుకొనుటకు ఒక లేడీ, సెక్యూరిటీ & లేబర్ పనికి భార్యభర్తలు, హోటల్‌లో పనిచేయుటకు అనుభవమున్న కెప్టన్స్, వెయిటర్స్ కావలెను. ✆ 76800 77930

SBI Life Insuranceకి అడ్వైజర్స్ కావలెను. నెలకు రూ.30,000/- సంపాదించే అవకాశం. ఉద్యోగ, విదేశీయాన సువర్ణవకాశం. అర్హత: ఇంటర్ / డిగ్రీ, వయస్సు: 30 సం॥పైబడి Stipend Rs. 1000X3 Months. ✆ 99898 08871

ప్రముఖ కార్పొరేట్ సంస్థ నందు పనిచేయుటకు ఫుల్ టైం (9 గం॥లు మాత్రమే). Qlf: 10th Pass. Sal: 8100/-(PF+ESI). ✆ 94945 85237

శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ నందు ఇంటర్నల్ ఆడిట్‌లో ఫీల్డ్ ఆఫీసర్‌గా పనిచేయుటకు యువకులు కావలెను. Age: 28 సం॥ అర్హత: డిగ్రీ. Place: నెల్లూరు. Audit Manager, U.Dorosanaiah. ✆ 90526 64672, 90100 03144

పనివారు కావలెను. హైదరాబాద్‌లో ఉండి ఇంటి, వంట పని వృద్ధుల సేవ పిల్లల పోషణకు స్త్రీలు కావలెను. ✆ 8019222989/ 040-48555762/ 763

హైదరాబాద్‌లోని ఇళ్ళల్లో 24 గం.లు వృద్ధులకు సేవచేయడాన్కి, పిల్లలను చూస్కోవడాన్కి 100 మంది ఆడ/మగవారు కావలెను. జీతం:10 వేలు. భోజనం+వసతి ఫ్రీ. ✆ 7032025222

నర్సులు కావలెను. హైద్రాబాదుకు దగ్గర్లోని అందమైన వృద్ధాశ్రమానికి ANM (8వేలు), GNM (10 వేలు), BSC (13 వేలు) కావలెను. వసతి, భోజనం ఉచితం రిటైర్డ్ నర్సులు కూడా సంప్ర: ✆ 9010922214.

Wanted T.S.I for Nandana Foods (Spices) minimum Experience required in This field. ✆ 94926 62624, nandanafoodsmanagement@gmail.com

సమతా హిందీ ప్రచారవిభాగ్‌కు జిల్లాలోని అన్ని ప్రాంతాలలో DHOగా చేయుటకు ఇంటర్ ఆపైన అభ్యర్థులు 73826 44910కు SMS/ samatahindi.webplus.net ఆన్‌లైన్‌లో అప్లై చేయగలరు. జీ: 9 వేలు+.

Hyd కోఠిలో లేడీస్ హాస్టల్‌కై లేడివార్డెన్, లేడికుక్, వాచ్‌మెన్ ఫ్యామిలి కావాలి. ఏజ్: 35సం॥లోపు. భోజనం + వసతి సౌకర్యం. ఆసక్తిగలవారు మాత్రమే సంప్ర: ✆ 7893218380

అగస్త్య పెరునూళ్ నాడి జ్యోతిష్యాలయం. తెలుగు - తమిళ్ రాయగలిగిన ట్రాన్స్‌లేటర్లు కావలెను. ✆ 90003 61409

నైట్ డ్యూటీ మరియు డే డ్యూటీ స్టాఫ్ (లేడీస్) ఉచిత వసతిలో ఉంటూ, ప్రముఖ హాస్పిటల్‌లో పనిచేయుటకు కావలెను. సండే మార్కెట్ దగ్గర, నెల్లూరు. 92474 74953

నెల్లూరు జిల్లాలో పని చేయుటకు క్రింది అభ్యర్థులు కావలెను. కంప్యూటర్ టీచర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, రికార్డ్ అసిస్టెంట్, అటెండర్స్, ANM (Nursing) కావలెను. జీతం 10,000 నుండి 15000 వరకు. ✆ 99632 87740

MAX LIFE కంపెనీలో పనిచేయుటకు యువకులు, గృహిణులు, రిటైర్డ్ పర్సన్స్ కావలెను. Age: 25 to 65 లోపు, Qly: 10th to Degree. జీతం: 20,000/- 93470 33063, 99854 16172

ఫిజియోథెరపిస్ట్ (లేడీస్) కావలెను. కస్తూరిబా హాస్పిటల్, సండే మార్కెట్ దగ్గర, పొగతోట, నెల్లూరు. సంప్రదించండి Cell: 98490 50345.

మద్రాస్ బస్టాండ్ దగ్గర మా ఆఫీసులో పనిచేయుటకు లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. జీతం : 5 వేలు -7 వేలు. నెల్లూరు నగరం వారికి మాత్రమే. ✆ 93467 08090.

గూడూరులోని Nelcast Companyలో పనిచేయుటకు 200 మంది స్త్రీ + పురుషులు కావలెను. జీతం : 10,000 + వసతి కలదు. సంప్ర: Vasundhara Services. ✆ 83746 99751.

డ్రైవర్ (ఓనర్స్ దగ్గర పనిచేసినవారు మాత్రమే) కావలెను. కస్తూరిబా హాస్పిటల్, సండే మార్కెట్ దగ్గర, పొగతోట, నెల్లూరు. సంప్రదించండి : 94402 78181.

అన్ని మండలాల వారీగా GSS కంపెనీ నందు ఉద్యోగ అవకాశాలు కలవు. సంప్రదించగలరు. Cont: 94404 48055

నెల్లూరు VRC సర్కిల్ వద్ద ఉన్న కార్పొరేట్ స్కూల్ నందు పని చేయుటకు PROలు (M/F), టెలికాలర్స్, రిసెప్షనిస్ట్ వెంటనే కావలెను. 99666 67562, 88866 75051

MARKETING / SALES

సేల్స్ ఏజెంట్స్ కావలెను. ఆధునికంగా మన సంస్కృతిని కాపాడుకుందాం అన్ని శుభకార్యాలకు వేద ఆశీర్వచనాన్ని మీ సందేశంతో పాటు వీడియోద్వారా పంపించండి. FB/ వాట్సాప్‌లో షేర్‌చేసుకొండి. Ph: 9701763388

FACULTY / TEACHERS

Wanted Teacher for teaching Computers in reputed School with relevent experience & excellent communication skills. ✆ 90001 57181, 96033 99990. Send your resume to Correspondent@avenuesschools.com

Wanted Primary Primary Teachers and Teachers in biology, Telugu & Social for High School. Biology teachers for a reputed Institution in Nellore. ✆ 80748 97787

SECURITY GUARDS

AN ISO సర్టిఫైడ్ కంపెనీ ఆంధ్రప్రదేశ్ శ్రీసిటీ తడ నందు పనిచేయుటకు SO, ASO & సెక్యూరిటీగార్డ్స్ కావలెను. డ్యూటీ 8 గంటలు, భోజనం ఫ్రీ. నెట్ జీతం: SG Rs. 10,400/- సం॥ Action & Protection Security Forces, Survey No. 30/5A, 31/9, No.H1, NH-5, Guru Raghavendra Complex 1st Floor, TADA, SPSR Nellore Dist AP- 524401 ✆ 9010320486/ 9959529922



గోవా, కర్ణాటక 20 క్షేత్రాల యాత్ర జనవరి 19న జనవరి 29న శిరిడి+ 5 జ్యోతిర్లింగాలతో 21 క్షేత్రాలు, శివరాత్రికి రామేశ్వరం+ 30 క్షే॥ ఫిబ్రవరి 8న. ✆ 98662 46466.

తే: 20-01-18ది నెల్లూరు నుండి హైటెక్ బస్సు ప్రయాణం 5రో॥ వైజాగ్, అరకు, బుర్రా గుహలు, పాపికొండలు, దోకిపర్రు, మోపిదేవి, అన్నవరం, సింహాచలం మొ॥ ✆ 94942 85654, 94406 91243.

ఉజ్జయిని, సోమనాథ్ వగైరా: 18-3-2018 10 రోజులు ★ జైపూర్, మౌంట్‌అబూ వగైరా 10-4-2018 10 రోజులు నామా బాలసుబ్రహ్మణ్యం ✆ 99856 66123

చార్‌ధామ్ యాత్ర (1) 5.5.18 (2) 18.5.18 కేదార్‌నాథ్, బద్రీనాథ్, గంగోత్రి, యమునోత్రి, ఢిల్లీ సిటీ టూరు - 16 రో॥ 1 కి 18,995. అమర్‌నాథ్ యాత్ర 3.7.18 17 రో॥ 1కి 20,495. ✆ 98111 96863/ 64

1/2 & 20/2 గంగా సాగర్ + కామాఖ్యా 6/2 & 6/3 కాశి 2/3 & 30/3 రామేశ్వరం 19/2 & 10/4 పంచ ద్వారా॥ 20/2 & 6/3 దివ్యదేశ॥ 5/2 & 13/3 కేరళ+శబరి 26/4 & 10/5 చార్‌ధాం. 19/2 రాజస్థాన్. సాయిచరణ్. ✆ 93983 36779.

బొల్లినేని టూర్స్ రైలు ప్రయాణం 27-4-18 ముక్తినాథ్, నేపాల్ యాత్ర టిక్కెట్ 1కి 14,500/-, 16-2-18 మరియు 16-5-18 తేదీలలో పంచద్వారకలు, 4 జ్యోతిర్లింగములు టిక్కెట్ 1కి 16,500/-, 14-6-18 మరియు 29-6-18 తేదీలలో అమర్‌నాథ్ యాత్ర టిక్కెట్ 1కి 13,500/-, 18-7-18 3 శక్తి పీఠములు (గిరిజాదేవి, ఖామాక్యదేవి, శృంకలాదేవి) మరియు వైద్యనాథ్ కలకత్తా 12 రోజుల యాత్ర టిక్కెట్ 1కి 13,500/- సంప్ర: 9490543882, 9985287882.

షిర్డీ కాశీ యాత్రలు 26.4.19 (2+2) బస్సు 8 రో॥ 18 క్షే॥ రామప్పగుడి, భీమశంకర్ 7900/-. A/C 10,900/- కాశీయాత్ర రైలు 9 రో॥ 3 రో॥ కాశీలో నిద్ర 10,500/- శ్రీ సరస్వతి ట్రావెల్స్ 99494 17238

సింహపురిలో చంద్రహాసం!

జిల్లాలో విజయవంతమైన సీఎం పర్యటన



హాజరైన నగర కార్పొరేటర్లు తదితరులు



జ్ఞాపిక అందజేస్తున్న జిల్లా నాయకులు



భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న జిల్లా ఎస్పీ రామకృష్ణ



జిల్లా ప్రగతి పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ముఖ్యులు

నెల్లూరు(హరనాథపురం), న్యూస్‌టుడే: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జిల్లా పర్యటన విజయవంతమైంది.. ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా జిల్లా అధికారయంత్రాంగంతో పాటు పోలీసు యంత్రాంగం పటిష్ఠమైన చర్యలు చేపట్టింది. జిల్లా తెలుగుదేశం శ్రేణులు కూడా అన్ని ఏర్పాట్లు చేశారు. జిల్లా మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఇన్‌ఛార్జులు, నాయకులు దగ్గరుండి సీఎం పర్యటన విజయవంతం అయ్యేలా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నారు. నెల్లూరు నగరం, గ్రామీణం నియోజకవర్గాలతోపాటు కోవూరు, సర్వేపల్లి, నియోజకవర్గాల నుంచి పెద్ద ఎత్తున జన సమీకరణ చేశారు. అంగన్‌వాడీలు, పొదుపు మహిళలు, కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు కోడూరుపాడులో ఏర్పాటు చేసిన జన్మభూమి-మాఊరు గ్రామ సభతోపాటు విక్రమసింహపురి యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన సభకూ హాజరయ్యారు. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం చంద్రబాబునాయుడు రేణిగుంట విమానాశ్రయం నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి వెంకటాచలం మండలం, కాకుటూరులోని విక్రమసింహపురి విశ్వవిద్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన హెలీప్యాడ్‌కు శనివారం మధ్యాహ్నం చేరుకున్నారు. మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పొంగూరు నారాయణతోపాటు జిల్లా కలెక్టరు రేవు ముత్యాలరాజులు పుష్పగుచ్ఛాలతో ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం వీఎస్‌యూ నూతన భవనాలను ప్రారంభించారు. తర్వాత విద్యార్థులతో ముఖాముఖీలో పాల్గొన్నారు. అనంతరం బహిరంగ సభలో ప్రసంగించారు. తర్వాత అక్కడి నుంచి 2.05 గంటలకు హెలికాప్టర్‌లో బయలుదేరి నెల్లూరు కోడూరుపాడు చేరుకున్నారు. అక్కడ ఇన్‌ఛార్జి మంత్రి ఎన్. అమర్‌నాథ్‌రెడ్డి, మంత్రులు సోమిరెడ్డి, పొంగూరులతోపాటు నెల్లూరు గ్రామీణం ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు బీద రవిచంద్ర, ముఖ్యనేతలు ఆయనకు స్వాగతం పలికారు. అభిమానులు, నాయకులు పులమాలలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. అక్కడి నుంచి చంద్రబాబునాయుడు సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను పరిశీలించారు. ఐసీడీఎస్, డీఆర్‌డీఏ, ఎస్సీ, ఎస్టీ, బీసీ తదితర కార్పొరేషన్‌ల అధికారులు పలు ప్రభుత్వ పథకాలు, రుణాల ద్వారా అందించిన వాహనాలను ప్రదర్శనకు ఉంచారు. ఆ తర్వాత 3 గంటలకు జన్మభూమి-మాఊరు సభకు చేరుకున్నారు. ఆ సభలో సుదీర్ఘంగా ఒక గంటా, యాభై నిమిషాలు మాట్లాడారు. ఇప్పటికే జిల్లాకు కేటాయించిన ప్రభుత్వ పక్కా ఇళ్లతోపాటు గ్రామీణం నియోజకవర్గంలో అదనంగా మరో రెండు వేల ఇళ్లు, రింగ్‌రోడ్డు ఇన్‌ఛార్జి ఆదాల కోరడంతో అందుకు ముఖ్యమంత్రి సమ్మతించారు. నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి కొండాయపాళెంగేటు వద్ద రైల్వే ఫ్లైవోవర్ నిర్మాణానికి రూ. 45కోట్లతో అంచనాలు తయారు చేయించామని ఆయా నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇచ్చారు. జిల్లా గ్రంథాలయ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ కిలారి వెంకటస్వామినాయుడు గ్రంథాలయాల సమస్యలపై వినతిపత్రం ఇచ్చారు. దోర్నాల హరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఎమ్మెల్యేలు పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, పాశం సునీల్‌కుమార్, బొల్లినేని రామారావు, ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షురాలు తాళ్లపాక అనురాధ, ఇన్‌ఛార్జులు ఆనం రామనారాయణరెడ్డి, ముంగమూరు శ్రీధర్‌కృష్ణారెడ్డి, బీద మస్తాన్‌రావు, పరసారత్నం, , జడ్పీ ఫ్లోర్‌లీడర్ వేనాటి రామచంద్రారెడ్డి, డీసీసీబీ ఛైర్మన్ ధనుంజయరెడ్డి, జేసీ ఏఎండీ ఇంతియాజ్, జేసీ-2 వెంకటసుబ్బారెడ్డి, ఇతర ప్రభుత్వ అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేతల వినతులు
భారీగా జన సమీకరణ





సీఎంను సత్కరిస్తున్న వీసీ వీరయ్య తదితరులు



సీఎంకు జిల్లా పరిస్థితులు వివరిస్తున్న కలెక్టర్



సీఎంతో సమస్యలపై చర్చిస్తున్న ఆదాల, కోటంరెడ్డి



మంత్రులు నారాయణ, సోమిరెడ్డి మాజీ మంత్రి ఆనం



ముందే వచ్చిన సంక్రాంతి



పొదుపు మహిళలకు బ్యాంకు లింకేజీ రుణాలను అందజేస్తూ..

కోడూరుపాడు(నెల్లూరు గ్రామీణం, వైద్యం), న్యూస్‌టుడే : పల్లె లోగిళ్లు సంక్రాంతి శోభను సంతరించుకున్నాయి.. డూడూ బసవన్నలు రంకెలేశారు.. తోలు బొమ్మల ఆటలు మనసు దోచాయ్.. వీధి బాగోతాలు వినోదాన్ని పంచాయి.. పండర భజనలు మనస్సును ఉల్లాస పరచాయి.. తీన్‌మార్ వాయిద్యాలు హుషారెత్తించాయి.. కీలు గుర్రాలు నాట్యమాడాయి.. అంగన్‌వాడీ చిన్నారులు సోదమ్మ వేషధారణలో ఆకట్టుకున్నారు.. హరిదాసులు దీవెనలిచ్చారు.. సంప్రదాయ క్రీడలు ఆకట్టుకున్నాయి.. పల్లెల్లో సంక్రాంతి సంబరాల గొప్పతనం. సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడ్డాయి.. నెల్లూరు గ్రామీణ మండలం కోడూరుపాడులో శనివారం నిర్వహించిన 5వ విడత జన్మభూమి- మాఊరు కార్యక్రమంలో భాగంగా సంక్రాంతి సంబరాలను ఏర్పాటు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రదర్శనలను తిలకించి ఆనందం వ్యక్తం చేశారు. ఎంపీడీవో వసుమతి ఆధ్వర్యంలో కొనసాగిన ఈ కళాజాతాల ప్రదర్శనను సీఎం అభినందించారు.



వీఎస్‌యూ అభివృద్ధికి రూ.50కోట్లు

కాకుటూరు(వెంకటాచలం), న్యూస్‌టుడే: పేదరికాన్ని శాశ్వతంగా నిర్మూలించాలంటే విద్య ఒక్కటే ఏకైక మార్గమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. సంపద కన్నా తెలివితేటలు ముఖ్యమన్నారు. వెంకటాచలం మండలంలోని కాకుటూరు వద్ద రూ.26కోట్లతో నూతనంగా నిర్మించిన విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ భవన సముదాయాలను శనివారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రపంచం వినూత్న ఆలోచనలతో ముందుకు వెళుతోందని, దీంతో ఎప్పటికప్పుడు ఊహించిన పరిణామాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. పిల్లలు, విద్యార్థులు కొత్త విషయాలను ఆహ్వానించి వాటిపై అధ్యయనం చేయటంతోపాటు వినూత్నంగా ఆలోచనలు చేయాలన్నారు. ప్రతి విద్యార్థి చదువును భారంగా కాకుండా ఇష్టంగా చదవాలన్నారు. రాష్ట్రాన్ని విద్యాహబ్‌గా, నాలెడ్జ్ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అమెరికాలోని సిలికాన్ వ్యాలీలో అత్యధికంగా ఉండేది మన తెలుగువారే కావటం గర్వకారణమన్నారు. ఉద్యోగం, విద్య, పనులతోపాటు ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై కూడా దృష్టి కూడా పెట్టాలన్నారు. నిత్యం అరగంట పాటు వ్యాయామం చేస్తే వారి ఆరోగ్యం బాగుండటంతోపాటు ప్రభుత్వానికి కూడా కొంత వరకు ఖర్చు తగ్గుతుందని సమత్కరించారు. వీఎస్‌యూ అభివృద్ధికి రూ. 50కోట్లు మంజూరు చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. ఈనిధులు విడుదల, ఖర్చులపై నివేదిక తయారు చేసేందుకు అనుభవజ్ఞులైన కమిటీని నియమించనున్నట్లు వెల్లడించారు. నెల్లూరులో తెలివి తేటలకు కొదవ లేదని, జిల్లా వాసులు ప్రపంచ వ్యాప్తంగా అన్ని చోట్ల ఉన్నారని ప్రసంచించారు. పెన్న, సంగం బ్యారేజిలు ఉండటంతో నెల్లూరులో నీరు పుష్కలంగా అందుబాటులో ఉందని, దీంతో నాగరికత కూడా పెరిగిందని చెప్పారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ రాజధాని, పెట్టుబడులు, ఉపాధి అన్ని వనరులు తెలంగాణాకు వదలి పెట్టి వట్టి చేతులతో ఇక్కడికి వచ్చామన్నారు. ముఖ్యమంత్రికి దేశ, ప్రపంచ స్థాయిలో గుర్తింపు ఉండటంతో రాష్ట్రాన్ని గాడిలో పెట్టారని కొనియాడారు. ఉపకులపతి వీరయ్య మాట్లాడుతూ వీఎస్‌యూ ఏర్పాటైన తొమ్మిదేళ్లలో గణనీయమైన ప్రగతి సాధించిందన్నారు. ప్రారంభంలో ఆరు పీజీ కోర్సులు మాత్రమే ఉండగా ప్రస్తుతం 19 పీజీ కోర్సులతోపాటు, మూడు డిప్లమో కోర్సులు కూడా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈసందర్భంగా వీఎస్‌యూ తరుపున వీసీ, రిజిస్ట్రార్‌లు, అధ్యాపకులు ముఖ్యమంత్రిని సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రేవు ముత్యాలరాజు, నెల్లూరు నగర మేయర్ అబ్దుల్ అజీజ్, రాజధాని ప్రాంత అభివృద్ధి కమిటి సభ్యులు బీద మస్తాన్‌రావు, శాసన మండలి సభ్యులు వాకాటి నారాయణరెడ్డి, వీఎస్‌యూ రిజిస్ట్రార్ చంద్రయ్య, పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులతో ముఖాముఖీ

కాకుటూరు(వెంకటాచలం), న్యూస్‌టుడే: కాకుటూరులో శనివారం విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ నూతన భవనాల ప్రారంభోత్సవానికి వచ్చిన సీఎం చంద్రబాబు నాయుడు తన ప్రసంగానికి ముందు విద్యార్థులతో కొద్ది సేపు ముఖాముఖి నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు ప్రభుత్వ పనితీరు, ముఖ్యమంత్రి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, విద్యాభివృద్ధికి అమలు చేస్తున్న పథకాలపై మాట్లాడారు.

ఆక్వారంగంలో మంచి అవకాశాలు

శాంతి రోమి, మెరైన్ బయాలజీ, విద్యార్థిని



ఆక్వా రంగానికి మీరిస్తున్న చేయూత మరిచిపోలేం. విద్యార్థులకు ఆక్వా రంగంలో విస్తృత అవకాశాలు లభిస్తున్నాయి. ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రజలకు అవసరమైన అన్ని పథకాలు అమలు చేస్తున్నారు. పేదలు కోసం ప్రవేశ పెట్టిన పథకాలు బాగున్నాయి. గొప్ప సమర్థత, దూరదృష్టి కలిగిన వ్యక్తి మీరు. మిమ్మల్ని నేరుగా చూడటం అదృష్టం. మిమ్మల్ని ఆదర్శంగా తీసుకుని సమాజానికి నావంతు సేవ చేస్తా.

ప్రభుత్వ కళాశాలల్లో సౌకర్యాలు

మనోజ్ఞ, డీకేడబ్ల్యూ కళాశాల విద్యార్థిని



నెల్లూరులోని డీకేడబ్ల్యూ ప్రభుత్వ కళాశాలలో చదువుతున్నా. ప్రభుత్వ కళాశాలల్లోనూ ప్రభుత్వం కార్పొరేట్ కళాశాలలకు దీటుగా సౌకర్యాలు కల్పించారు. మీరు పెట్టిన బయోమెట్రిక్ విధానంతో మాకెంతో లాభిస్తోంది. అన్ని రంగాలపై విస్తృత అనుభవం ఉన్న మీరు విద్యార్థుల కోసం మంచి పథకాలు అమలు చేస్తున్నారు. విద్యా పథకాలను వినియోగించుకుని మరింత బాగా చదువుకుంటాం.

విద్యార్థినులందరికీ సైకిళ్లు ఇవ్వాలి

స్వప్న, డీకేడబ్ల్యూ కళాశాల విద్యార్థిని



పాఠశాలల విద్యార్థినిలకు మధ్యాహ్న భోజనం, సైకిల్‌లు అందజేసి పేద విద్యార్థులను ఆదుకున్నారు. మీ సైకిళ్ల ప్రభుత్వం తరుపున అందరు విద్యార్థినిలకు అందజేయాలి. అందరి విద్యార్థినిలకు సైకిల్ పథకం అమలు చేస్తే ఎప్పటికి గుర్తుండిపోతారు. మీరు ప్రవేశపెట్టిన డిజిటల్ తరగతులు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి.

ఆదర్శ ముఖ్యమంత్రిగా పేరు : మహబూబ్, వీఎస్‌యూ విద్యార్థి

రాష్ట్ర ప్రగతికి మీరు చేస్తున్న కృషి ప్రశంసనీయం. నదుల అనుసంధానానికి అపర భగీరథుడిలా పని చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ అలగ్జెండర్‌లా పోరాడుతున్నారు. ఓడరేవులు, విమానాశ్రయాలు, సోలార్ సిస్టం అభివృద్ధికి ఎంతగానో పాటు పడుతున్నారు. ఆదర్శ ముఖ్యమంత్రిగా పని చేస్తున్నారు.

వీఎస్‌యూ అభివృద్ధికి సహకారం

గాయత్రి, వీఎస్‌యూ రీసెర్చ్ స్కాలర్

మంచి కార్యక్రమాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నారు. విద్యార్థుల కోసం కూడా ప్రత్యేక పథకాలు అమలు చేస్తున్నారు. రాష్ట్రాన్ని విద్యాహబ్‌గా చేయాలన్న లక్ష్యంతో అనంతపురం లాంటి వెనుకబడిన జిల్లాలోనూ మంచి విద్యాసంస్థలను ఏర్పాటు చేశారు. వీఎస్‌యూను జాతీయ విశ్వవిద్యాలయంగా గుర్తించి ఆమేరకు నిధులు కేటాయించి అభివృద్ధి చేసేందుకు చొరవ తీసుకోవాలి.

కోడూరుపాడుపై వరాల జల్లు

నెల్లూరు గ్రామీణం, వైద్యం, హరనాథపురం, న్యూస్‌టుడే : ఎంతోకాలంగా కోడూరుపాడు ప్రజలు ఎదురు చూస్తున్న ఇళ్ల స్థలాలు, పక్కా గృహాలు సమస్య తీరనుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో 2 వేల ఇళ్ల స్థలాలు, పక్కా గృహాలను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. జాతీయ రహదారి నుంచి కోడూరుపాడు విద్యుత్తు సబ్‌స్టేషన్ వరకూ లింకు రోడ్డు, కొత్తకాలనీ నుంచి పల్లిపాడు వరకూ బైపాస్‌రోడ్డును మంజూరు చేశారు.

ప్రత్యేక ఆకర్షణగా స్టాల్స్ : ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ఏర్పాటు చేసిన స్టాల్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మత్స్యశాఖ తరపున పీతలు, చేపలు, రొయ్యల పెంపకం, వ్యవసాయశాఖ తరపున చంద్రన్న రైతు క్షేత్రం, జెన్‌కో, ఇఫ్‌కో, కృష్ణపట్నం పోర్టు, గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఆత్మగౌరవం దీక్ష, గమేషా కంపెనీ ఇలా పలు స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. వీటిని సీఎం సందర్శించారు.



సీఎంకి జ్ఞాపికను అందజేస్తున్న డీసీసీబీ బ్యాంకు చైర్మన్ తదితరులు



నమూనా ఇళ్లను పరిశీలిస్తున్న సీఎం

బింబా బిజ్జా అండమాన్‌లో సాహసాలు 4



హాయ్! బుజ్జీ!!

బాబోయ్... బాంబ్ సైక్లోన్!



అమెరికాని బాంబ్ సైక్లోన్ భయపెట్టేస్తోంది. అట్లాంటిక్ సముద్రం నుంచి తీరం వైపు దూసుకొస్తున్న ఈ తుపాను బీభత్సానికి భారీగా మంచుకురుస్తోంది. ఇళ్లు... రోడ్లు... చెట్లు ఇలా ఎక్కడ చూసినా మంచే కనిపిస్తోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న మంచుతో మంచు మేటలు పేరుకుపోయాయి. మైనస్ డిగ్రీల్లో ఉష్ణోగ్రతలు కొనసాగడంతో చుక్క నీరు కనిపించడం లేదు. ఎక్కడికక్కడ మంచు కొండలే. చలి తీవ్రతకు జనజీవనం పూర్తిగా స్తంభించింది. భారీ హిమపాతం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. అత్యవసర పరిస్థితి ప్రకటించారు.

◆ మంచు తుపాన్ అంటే ఏంటసలు?

తుపాన్ అంటే తెలుసుగా... సముద్రంలో ఉన్నట్టుండి అల్పపీడన ప్రాంతం ఏర్పడుతుంది. అంటే అక్కడ గాలి పీడనం తక్కువగా ఉంటుందన్నమాట. దీంతో చుట్టూ ఉన్న గాలి ఆ ప్రాంతంలోకి వేగంగా చొరబడి సుడులు తిరుగుతుంది. ఆ వేగంగా తిరిగే సుడుల్నే తుపాను అంటారు. ఈ తుపాను నీటి మీద నుంచి నేలమీదకు ఎక్కడాన్నే 'తుపాను తీరం దాటడం' అంటారు. ఆ సమయంలో వేగంగా వీచే చల్లగాలుల వల్ల వర్షం కురుస్తుంది. ఇదంతా మనకు తెలిసిందే. అయితే అమెరికాలో ఇప్పుడు చలికాలం. సాధారణంగానే మైనస్ డిగ్రీల్లో ఉష్ణోగ్రత ఉంటుంది. అలాంటప్పుడు ఈ తుపాను ప్రభావం వల్ల పై నుంచి వర్షం కురిస్తే చినుకులు గాల్లోనే మంచుగా మారతాయి. ఇదే మంచు తుపాన్.

◆ 'బాంబ్ సైక్లోన్' అంటే?

ఉన్నట్టుండి వాతావరణంలో వచ్చిన మార్పుల వల్ల ఒక్కసారిగా వచ్చే పెను తుపాన్లనే 'బాంబ్ సైక్లోన్లు' అంటారు.

◆ దీని వేగాన్ని ఎలా లెక్కిస్తారు?

గాలిలో ఉండే పీడనాన్ని మిల్లీబార్లలో కొలుస్తారు. ఒక ప్రాంతంలో ఉండే గాలి పీడనం గంటకు ఒక మిల్లీబార్‌కి పడిపోతే తుపాన్ నేత్రం ఏర్పడుతుంది. అలాంటి పరిస్థితుల్లో పుట్టే తుపాన్లను బాంబ్ సైక్లోన్లు అంటుంటారు. దీని ప్రభావం వల్ల ఏర్పడే గాలుల వేగం దాదాపుగా గంటకు 130 కిలోమీటర్లు ఉంటుంది.

◆ బాంబ్ అనే పదం ఎందుకు వచ్చింది?

1980ల నుంచి ఈ పదం ఎక్కువగా వాడుకలో ఉంది. బాంబ్ అంటే పేలుతుందని కాదు. అంతటి శక్తిమంతమైన తుపాన్ అన్న మాట.

◆ ఏ కాలంలో ఎక్కువగా వస్తుంటాయి?

అట్లాంటిక్, పసిఫిక్ సముద్రాల్లో... శీతకాలం సమయంలో ఈ తుపాన్లు ఎక్కువగా పుడుతుంటాయి. చాలా అరుదుగా వేసవి కాలంలోనూ వస్తాయి.

ఆణిముత్యం

ఉన్నత లక్ష్యాల్ని సాధించే
క్రమంలో తాత్కాలిక ఆనందాల్ని
దూరం చేసుకోవాల్సిందే
– సిసిరో

సుడోకు

ఈ సుడోకును 1 నుంచి 9 వరకు అంకెలతో నింపాలి. ప్రతి అడ్డు, నిలువు వరుసల్లోనూ, 3x3 చదరాల్లోనూ అన్ని అంకెలూ ఉండాలి. ఏదీ రెండుసార్లు రాకూడదు.

3	6		7		1		5	
	7	4						9
		8						
	5		4	3		1		
			2	7	8			
		9		6	5		4	
						5		
8						9	3	
	1		9		3		6	4

నేర్చుకుందాం!

ఆంగ్లంలో చాలా పదాల్లో సైలెంట్ లెటర్స్ ఉంటాయి. తెలియక మనం వాటిని తప్పుగా పలికేస్తుంటాం. వాటి సరైన ఉచ్చారణ తెలుసుకుంటే సరి.

Wednesday - వెన్స్‌డే
Campaign - కేంపైన్

ట్రాక్టరు ముందు చక్రాలు చిన్నగా ఉంటాయేం?

ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: ట్రాక్టరు ముందు చక్రాలు చిన్నగా, వెనుక చక్రాలు పెద్దగా ఎందుకుంటాయి?

– **పి.గోవిందరెడ్డి,** ఇంటర్, బద్వేల్, కడపజిల్లా



జవాబు: పొలాల్లో ఉండే నేల అంతా సమానంగా, దృఢంగా ఉండదు. కాబట్టి ఏ వాహనాన్ని నడిపే డ్రైవర్ అయినా అక్కడ ఎక్కువ చోదక శక్తిని(స్టీరింగ్ ఎఫర్ట్)ని పెట్టాల్సి ఉంటుంది.

ట్రాక్టర్ల ముందుండే చక్రాలు వాహనం స్థిరంగా ఉండడానికి, సులభంగా నడపడానికి మాత్రమే అలా అమర్చి ఉంటాయి. అంతే కాకుండా వాటి అమరిక డ్రైవర్ పొలాన్నంతా క్షుణ్ణంగా చూడటానికి వీలుగా ఉంటుంది. కానీ వెనుక ఉండే చక్రాలు పొలం యొక్క నేలను గట్టిగా పట్టి ఉంచేటట్లుగా ఉండాలి. అందుకే దాని వెనక చక్రాల ఉపరితల వైశాల్యం ఎక్కువగా ఉండి వాటి కదలికల వల్ల ఏర్పడే గాలి ఒత్తిడి తక్కువగా ఉంటుంది. దీంతో టైర్లకు, నేలకు మధ్య కావలసినంత స్పర్శావైశాల్యం(కాంటాక్ట్ ఏరియా), ఘర్షణ ఏర్పడతాయి. బురద పొలాల్లో చోదకశక్తిని ఎక్కువ చేయడానికి ఇవి ఎంతో అవసరం.

ట్రాక్టరు వెనుక చక్రాలు కూడా తక్కువ వ్యాసం, తక్కువ ఉపరితల వైశాల్యం (వెడల్పు)తో ఉంటే దాని బరువు వల్ల అది బురద పొలాల్లో దిగబడి, ఇరుక్కుపోతుంది. అందుకే ఈ ఏర్పాటు.

– **ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు,** హైదరాబాద్


జవాబు: సుడోకు

3	6	2	7	9	1	4	5	8
5	7	4	6	8	2	3	1	9
1	9	8	3	5	4	2	7	6
6	5	7	4	3	9	1	8	2
4	3	1	2	7	8	6	9	5
2	8	9	1	6	5	7	4	3
9	4	3	8	1	6	5	2	7
8	2	6	5	4	7	9	3	1
7	1	5	9	2	3	8	6	4

మా చిరునామా:
హాయ్‌బుజ్జీ విభాగం,
ఈనాడు కార్యాలయం,
రామోజీ ఫిలింసిటీ,
హైదరాబాద్ - 501 512
email:
hb.eenadu@gmail.com

చూడండి చెయ్యండి

పక్షుల్ని చూడడం అంటే మనకు బోలెడు ఇష్టం...
వాటికి గింజలేస్తూ ఆడుకోవడమంటే ఇంకానూ...
అవి మన పెరట్లోకే వచ్చి సందడి చేయాలంటే?
మనం బర్డ్ ఫీడర్ చేసి పెట్టేస్తే సరి...
ఎలాగో చూసేసి చటుక్కున చేసేద్దాం!



చేసేద్దాం.. బర్డ్ ఫీడర్!



కావాల్సిన వస్తువులు: 1.ఖాళీ ప్లాస్టిక్ బాటిల్ 2.కత్తెర 3.దారం 4.రంగులు 5. జిగురు 6.గింజలు



1. ముందుగా ఖాళీ బాటిల్‌ని చిత్రంలో చూపించినట్లుగా కత్తిరించుకోవాలి. తర్వాత వాటికి కావల్సిన రంగులు అద్దుకుని సిద్ధం చేసుకోవాలి.



2. బాటిల్ పైభాగాన్ని పై కప్పుగా, కింద భాగాన్ని మట్టుగా పెట్టుకునేలా తయారు చేసుకోవాలి. బాటిల్ మూత భాగానికి రంధ్రం చేసి దారాన్నో, తీగనో బయటకి వేలాడదీసేందుకు వీలుగా ఏర్పాటు చేసుకోవాలి.



3. చివరిగా ఆ రెండు భాగాల్ని అతికించి జిగురు ఆరిపోయాక అందులో గింజలు వేసి బాల్కనీలోనో, చెట్టు కొమ్మకో వేలాడదీసి కాసిన్ని గింజలేస్తే సరి. ఇలాంటిదే ఇంకోదాంట్లో నీళ్లు పోసి పక్కనే ఉంచితే చిన్న చిన్న పక్షులు మన ఇంటి దగ్గర సందడి చేయాల్సిందే మరి.

చుట్టాలొచ్చారు.. పండగ చేద్దాం!



పులికాట్ సరస్సు

నేటి నుంచి పక్షుల పండగ

తడ, న్యూస్‌టుడే

దేశంలోనే రెండవ అతిపెద్ద ఉప్పునీటి సరస్సుగా పులికాట్ సరస్సుకు గుర్తింపు ఉంది. ఇటు పర్యాటక ప్రదేశంగానే కాకుండా అటు అపార మత్స్య సంపదకు పుట్టినిల్లుగా మారింది. పులికాట్‌కు ప్రళయకావేరి అన్న పేరు కూడా ఉంది. సరస్సుకు పెద్ద ఎత్తున విదేశీ వలస పక్షుల రాక పెరగడంతో వాటి రక్షణ కోసం ప్రభుత్వం 1976లో పులికాట్ సరస్సును వన్యప్రాణి సంరక్షణ కేంద్రంగా గుర్తించింది. సూళ్లూరుపేటలో డివిజన్ కేంద్రాన్ని ఏర్పాటుచేశారు. **ఈనెల 7 నుంచి మూడు రోజులపాటు** నిర్వహించే పక్షుల పండగ నేపథ్యంలో 'న్యూస్‌టుడే' కథనం.

ఖనిజ సంపదకు పెట్టింది పేరు

పులికాట్ సరస్సు పలు రకాల మత్స్యసంపద తోపాటు ఖనిజ సంపదకు పెట్టింది పేరు. సరస్సు భూగర్భంలో సున్నపు గుల్ల(లైమ్‌షెల్), ఎన్నో రకాల ఆల్చిప్పలు, సిలికా, జిప్సం వంటి ఖనిజాలు లభిస్తాయి. సరస్సు నీటితో కొన్నివేల టన్నుల ఉప్పును పలువురు రైతులు సాగుచేసి జీవనం సాగిస్తున్నారు. పులికాట్ సరస్సు తీరం వెంబడి దాదాపు 70 గ్రామాలు వరకు ఉన్నాయి. జిల్లా పరిధిలో వాకాడు, చిట్టమూరు, దొరవారిసత్రం, సూళ్లూరుపేట, తడ మండలాలతోపాటు తమిళనాడు పరిధిలోని పల్లవర్‌కాడు వరకు సరస్సు నిడివి ఉంది. ప్రధానంగా మొయ్య, కోలాసు, మధుకండ, జెల్ల, ఈనిజెల్ల, కొడువా, కుత్తువ, తెనంగా వంటి చేప రకాలతోపాటు పీతలు, తెల్ల రొయ్య, టైగర్ రొయ్య సరస్సులో సమృద్ధిగా లభిస్తాయి.


మూసుకుపోయిన రాయదొరువు ముఖద్వారం


సరస్సులో మత్స్య సంపద తరలిస్తున్న మత్స్యకారులు

పర్యాటకానికి అనువైన ప్రదేశం

పులికాట్ సరస్సు పర్యాటకానికి అనువుగా ఉండడంతో స్వదేశీ దర్శన్ కింద ఈప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు దాదాపు రూ.30 కోట్లు దాకా కేంద్ర ప్రభుత్వం వెచ్చించింది. తేలికపాటి అలలు మాత్రమే ఉండే ఈ సరస్సులో బోటుషికారు జరిపేందుకు భద్రతతో కూడిన ప్రదేశంగా ఉన్నట్లు అధికారులు భావించారు. సరస్సు మధ్యలో ఉన్న ఇరకం, వేనాడు దీవులు కూడా పర్యాటక ప్రాంతాలుగా గుర్తించారు. .

శ్రీహరికోటకు పెట్టని కోట

భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోటకు పులికాట్ సరస్సు పెట్టనికోటగా రక్షణ కల్పిస్తోంది. శ్రీహరికోటకు తూర్పున బంగాళాఖాతం ఉండగా, పడమర వైపున పులికాట్ సరస్సు రక్షణగా నిలుస్తోంది. సరస్సు పొడవునా రేయిం బవళ్లు పరోక్ష రక్షకులుగా మత్స్యకారులు శ్రీహరికోటను కాపాడుకునేందుకు తమవంతు సహకారం అందిస్తున్నారు.

మసక బారుతున్న నాటి వైభవం

పులికాట్ సరస్సు అభివృద్ధికి నోచుకోకపోవడంతో క్రమంగా నాటి వైభవాన్ని కోల్పోతోంది. 1995 వరకు సరస్సుకు వాకాడు మండలం పూడి రాయదొరువు, కొండూరుపాళెం, తడ మండలం ఇరకం దీవి సమీపంలో పులింజేరి కుప్పం, తమిళనాడు పరిధిలోని పల్లవర్‌కాడు వద్ద ముఖద్వారాలు ఉండేవి. కాలక్రమేణా వరదలు, తుపాన్ల కారణంగా ముఖద్వారాలన్నీ మూసుకుపోయాయి. తమిళనాడు లోని పల్లవర్‌కాడు ముఖద్వారం మాత్రమే మిగిలింది.

వలస పక్షుల ఆహార భాండాగారం

పులికాట్ సరస్సుకు దేశవిదేశాల నుంచి దాదాపు 50 రకాల బాతు జాతి, కొంగజాతి పక్షులు వలస వస్తుంటాయి. శీతల దేశాల్లో సరస్సు గడ్డకట్టుకుపోవడంతో వేల కి.మీల మేర ప్రయాణించేసి పులికాట్ సరస్సుకు ఏటా వస్తుంటాయి. కొన్ని లక్షల సంఖ్యలో వలస వచ్చే పక్షులకు ఆహారానికి ఎటువంటి కొరత లేకుండా ఆహార భాండాగారంగా సరస్సు అక్కున చేర్చుకుంటోంది. సరస్సులో 1-2 అడుగుల మేర లోతులో పక్షులు చేపలు, రొయ్యలు, నత్తగుల్లలు, వానపాములు, చిన్నపాటి పురుగులను వేటాడి ఆహారాన్ని సంపాదించుకుంటాయి.

మా బాధలివీ.. తీరిస్తే అదే పది వేలు

న్యూస్‌టుడే, సూళ్లూరుపేట

మేము వచ్చామంటే అందరికీ ఆనందమే. మా పేరుతో ఏటా సూళ్లూరుపేట వేదికగా అటకానితిప్ప, నేలపట్టు, భీమునివారిపాళెంలో పండగ నిర్వహిస్తున్నారు. ఈనెల 7నుంచి రూ.3 కోట్లతో రాష్ట్రస్థాయి ఫ్లెమింగో ఫెస్టివల్‌ను నిర్వహించనున్నారు. ఈ దఫా పండగను అంబరాన్ని అంటేలా చేసేందుకు ప్రభుత్వ యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. మేము ఎక్కడి నుంచో ఈ ప్రాంతానికి వచ్చి మిమ్మల్ని కనువిందు చేస్తున్నాం. అయితే మా ఈతి బాధల గురించి ఎవరూ ఆలోచించడం లేదు.

ఏటా పక్షుల పండగకు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు వస్తున్నారు.. వెళ్తున్నారు. ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి సుదూర ప్రాంతాల నుంచి సింహపురి సీమకు వలస వస్తున్నాం. పిడికెడు పొట్టకోసం మేము ఎన్నో ఒడుదొడుకులు తట్టుకుని వెదురుపట్టు, నేలపట్టు, పులికాట్‌కు వస్తున్నాం. ఈ ప్రాంతాల్లో మాకు ఎవరూ ఎలాంటి హాని చేయతలపెట్టరు. గతేడు మాకు సరిపడ వర్షం పడకపోవడంతో మేము మీ ప్రాంతానికి రాలేకపోయాం. కారణం వర్షం లేకుంటే మాకు ఆహారం లభించదు. గతంలోనూ అరకొర వర్షాలు కురిసినా మా ప్రయాణాన్ని ఆపక ఇక్కడకు వచ్చి ఉన్న ఆహారంతోనే సర్దుకుపోయాం.

- ఈసారి మేము ఊహించిన దానికన్నా వర్షాలు కురిశాయి. మేము ఇక్కడకు వెతుక్కుంటూ వచ్చాం.
- అయితేనేం మాకు సరిపడ ఆహారం, సౌకర్యాలు లేవు. మేము సేద తీరే నేలపట్టు కట్టపై వాహనాలు చక్కర్లు కొట్టాయి. ఇది కాస్తా మా జీవనానికి ఇబ్బంది కల్గించాయి. దీంతోపాటు అక్కడ మేము వచ్చిన తర్వాత వివిధ రకాల పనులు చేయడం ప్రారంభించారు.
- ఆ శబ్దాలతో మా ఉనికికి ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంది. మాతోపాటు పులికాట్ సరస్సులో చేపల వేట మత్స్యకారులను శ్రీహరికోట రహదారికి ఇరువైపులా రాకుండా చేశారు.
- వారు మా పక్క ఉంటే మాకు కొండంత అండ.. అలాంటి స్నేహితులను మాతో కలవనీయకుండా చర్యలు చేపట్టారు. నేలపట్టు, పులికాట్ పూడికతో నిండిపోయింది. మాకు సరిపడ నీరు నిల్వ ఉండటం లేదు.
- మా పేరుతో ఓ ప్రభుత్వ శాఖను పులికాట్ ప్రాంతంలో ఏర్పాటు చేసినా.. వారివల్లే మాకు ఉనికికి ప్రమాదం ఏర్పతోంది. వారి వికృత చేష్టలతో నేలపట్టులో ఉండకలేకపోతున్నాం. పులికాట్‌లో మా ఆహారాన్ని ఇతర ప్రాంతాలకు తరలించేస్తున్నారు..

- మీకు ప్రియాతి ప్రియమైన వలసపక్షులు



పులికాట్‌కు వచ్చే ముఖ్య అతిథులు

పులికాట్ సరస్సుకు, నేలపట్టుకు ఏటా అక్టోబరు మాసంలో 215 రకాల వలస పక్షులు వస్తుంటాయి. ఇందులో ముఖ్యమైనవి సముద్రపు రామచిలుక(ఫ్లెమింగో), ఫెలికాన్ (గూడబాతు), ఎర్రకాళ్ల కొంగ, నారాయణ పక్షి, తెల్ల కంకణాలు, నత్తగుల్లకొంగ, నీటి కాకి, చుక్కమూతి కొంగ, బుడగ కోడి, సముద్రపు కాకి తెలియని వారు ఉండరు. పులికాట్‌కు 215 రకాల పక్షులు వచ్చినా వీటిల్లో వలస పక్షులు కేవలం 89 మాత్రమే. తొమ్మిది రకాలు మాత్రమే సంతానోత్పత్తి చేస్తాయి.


గూడబాతు(ఫెలికాన్)

గూడబాతు పక్షుల్లోనే రారాజు. నేలపట్టులోని కడప చెట్లపై ఉండే ఈ పక్షి విన్యాసాలను దగ్గరకెళ్లి వీక్షించాల్సిందే. ఇది తన పిల్లలకు ఆహారం అందించే దృశ్యం ఆకట్టుకుంటోంది. నేలపట్టుకు సుదూరంలో ఉండే పులికాట్‌కు ఈ పక్షి ఆహారం కోసం వెళ్లి తన ఆకలిని తీర్చుకుంటోంది. గొంతుకింద వేలాడుతున్న సంచి లాంటి భాగంలో ఆహారాన్ని దాచుకుని ఈ పక్షులు తమ పిల్లలకు అందిస్తుంటాయి.


ఎర్రకాళ్ల కొంగ

అందాల ఫ్లెమింగో

పక్షుల పండగకు తన పేరును జత చేసిన ఫ్లెమింగో సోయగాలను పులికాట్‌లో కళ్లారా వీక్షించాల్సిందే. సరాగాలు పోయే ఈ సముద్రపు రామచిలుక(ఫ్లెమింగో) పక్షి జాతిలోని ప్రత్యేకమైనదిగా వన్యప్రాణి విభాగం వారు చెబుతుంటారు. వంపు తిరిగిన పొడవాటి మెడ, చిలక ముక్కు, ఈ పక్షుల ప్రత్యేకత.


గూడబాతు

సంతానోత్పత్తి పరిశీలిస్తే...

- **సముద్రపు రామచిలుక(ఫ్లెమింగో) : సంతానోత్పత్తిని సైబీరియాలోనూ, గుజరాత్‌లోని రాణాఫ్‌కచ్‌లోను చేస్తోంది. ఈపక్షి పులికాట్ తీరం వెంబడి కనిపిస్తోంది.**
- **సముద్రపు కాకి(ఇండియన్ షేక్) : రెండు పిల్లలు**
- **బుడగకోడి(దేవ్‌చిక్) : మూడు పిల్లలు**
- **చుక్కమూతి కొంగ(స్పాట్ బిల్లన్) : మూడు పిల్లలు**
- **నీటి కాకి : రెండు పిల్లలు**
- **గూడబాతు(గ్రేఫెలికాన్) : మూడు పిల్లలు**
- **నారాయణపక్షి(గ్రేహెరెన్) : మూడు పిల్లలు**
- **ఎర్రకాళ్ల కొంగ : రెండు పిల్లలు**
- **నత్తగుల్ల కొంగ(ఏషియాన్ ఓపెన్ బిల్డ్ స్టాక్) : మూడు పిల్లలు**



నేడు 5కె రన్

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: 'జన్మభూమి-మాఊరు', పక్షుల పండుగను పురస్కరించుకొని ఆదివారం ఉదయం 6 గంటలకు నెల్లూరు నగరంలో 5కె రన్ నిర్వహిస్తున్నట్లు జేసీ ఏఎండీ ఇంతియాజ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక ఏబీఎం కాంపౌండ్ నుంచి ఈ రన్ బయలుదేరి కనకమహాల్ సెంటర్, గాంధీబొమ్మ, వీఆర్సీ సెంటర్, ఆర్టీసీ మీదుగా కేవీఆర్ పెట్రోలుబంకు, కొండాయపాలెం గేటు దాటి ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం వరకు చేరుకుంటుందని తెలిపారు. అనంతరం అక్కడే సమావేశం జరుగుతుందని, ఈ రన్‌లో నగర ప్రజలు, విద్యార్థులు, యువత, మహిళలు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

బాలుడిపై వరాహం దాడి

నాయుడుపేటపట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట నగర పంచాయతీ ఆర్ముగంనగర్‌లో శనివారం బాలుడిపై వరాహం దాడి చేసి గాయపరిచింది. స్థానిక ఏఎల్‌సీఎం ఉన్నత పాఠశాల వద్ద ఇతర ప్రాంతాలకు చెందిన సంచార జీవులు చేరుకుని టెంట్లు వేసుకుని భిక్షాటన చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఉదయం ఓ బాలుడు (10) అక్కడ ఆడుకుంటుండగా పెద్ద పంది చేరుకుని కాళ్లు పట్టుకుని దాడి చేసింది. దీంతో అతను అరవడంతో పెద్దలు చేరుకుని పందిని తరిమారు. బాలుడికి రెండు కాళ్లకు గాయాలయ్యాయి. ఆర్ముగంనగర్‌లోని ఓ పాకలో పందులను పెంచుతున్నారు. దీంతో ఇక్కడి స్థానికులపై పందులు దాడులకు దిగుతున్నాయి. మహిళలు పలుమార్లు అధికారులకు తెలిపినా పట్టించుకోలేదు. దాడి చేసే వరకూ వస్తే తప్ప స్పందించడం లేదు. ఈ సంఘటన తెలుసుకున్న ఇన్‌ఛార్జి కమిషనర్ ఉమామహేశ్వరరావు చేరుకుని బాలుడి పెద్దలతో మాట్లాడారు. పందులను కాల్చేవేయాలని సిబ్బందిని ఏర్పాటు చేశారు. పందుల సంచారంతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



గాయపడిన బాలుడు

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం.. వృత్తి విద్యలో రాణించడానికి శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతం ఎలా ఆచరించాలి? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్యకావ్యం) 11-00: జబర్దస్త్ (కామెడీ షో రిపీట్).

మధ్యాహ్నం

12-00: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్) 12-30: ఢీ-10 (సుప్రీం డాన్స్ షో) (రిపీట్), 2-00: సండే సూపర్‌హిట్ సినిమా: కత్తిపట్టి శక్తిచాటిన కాకతీయ ధీరవనిత వీరగాథ రుద్రమదేవి (అనుష్క, అల్లు అర్జున్, రానా)

సాయంత్రం

04-30: పుష్పకవిమానం ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం... నటుడు రంగనాథ్, శారద నటించిన జమీందారు గారి అమ్మాయి చిత్ర విశేషాలు. 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్).

రాత్రి

07-00: స్వరాభిషేకం: సుమధుర స్వరకర్తలు అందించిన అపురూప గీతాలతో... 09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతాతీయగా యువగళాల స్వరసమరం. 10-30: స్పెషల్ సీరియల్: పిల్ల 11-00: స్పెషల్ మూవీ: మాధురి (అబ్బాస్, మాధురి)

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్

12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా

01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్

02:00 పటాస్ పంచెస్ రిపీట్

03:00 క్రిరాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్

05:00 సండే కామెడీ మూవీ.. 'నువ్విలా'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్

08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్

09:30 నా షో నా ఇష్టం రిపీట్

10:30 సినిమా చూపిస్త మావ రిపీట్

11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

★ సద్గురు సన్నిధిలో (ఉ. 6:00)

★ మానస (ఉ. 6:30, 7:00, 10:00, 10:30, 11:00)

★ సైజ్ జీరో (ఉ. 7:30)

★ అమృతం (ఉ. 8:00, మ. 12:00, 1:00, సా. 6:00, రా. 8:00)

★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 12:30, 01:30, సా. 06:30, రా. 8:30)

★ ఆరోగ్యమస్తు (ఉ. 9:00, మ. 2:00, రా. 7:00, 9:00, 10:00)

★ డా.ఈటీవి (ఉ. 09:30, మ. 2:30, 3:30, రా. 7:30, 9:30, 10:30)

★ అందరికి ఆరోగ్యం (మ. 3:00)

★ అమృతం చిరుధాన్యాల స్పెషల్ (రా. 11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: నోట్‌బుక్ (రాజీవ్, గాయత్రి) 10-00: మార్నింగ్ షో: పేదరాశి పెద్దమ్మకథ (కాంతారావు) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: మంగమ్మగారి మనవడు (బాలకృష్ణ, సుహాసిని) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: నిన్ను కలిశాక (సంతోష్‌సామ్రాట్, ప్రీతిబాజ్‌పాయ్), రాత్రి: 7-00: ఫస్ట్ షో: అంతులేనికథ (జయప్రద, రజనీకాంత్, కమల్‌హాసన్) 10-00: అపురూపచిత్రాలు : హరనాథ్, జయలలిత నటించిన భక్తిరసచిత్రం 'శ్రీరామకథ' విశేషాలు

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, ఉ.8:30 వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్) - పార్సీ కట్‌లెట్ & చికెన్ కోకోనట్ మిల్క్ బనానా ఫ్లవర్, ఉ.9.30: గోరు ముద్దలు - మిక్స్‌డ్ దాల్ మిల్లెట్ కిచిడి, ఉ.9.45: మమ్మీస్ కిచెన్ - చిల్లీ చీజ్ ఫ్రైస్, ఉ.11.00: బాబాయ్ హోటల్ - చెట్టినాడ్ ఎగ్ కర్రీ & చెట్టినాడ్ ఎగ్ దోస, ఉ.11.30, సా.4.30: షాహీ దక్కని - పత్రానీ మచ్చి & దివానీ షోర్బా, మ.12.00, రా.8.30: సూపర్ భీమ్ - గేమ్ షో, మ.1.00, సా.5.30: అతిథి - మీ ఇంటింటి నేస్తం, మ.1.30, రా.10.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.2.00: చోటా షెఫ్ - టమాటో అటుకులు, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - శెనగపప్పు పాయసం & శెనగపిండి పూరీలు, మ.2.45: పదండి విందుకు - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్‌డ్ వెజ్ సాగూ, మ.3.30: కారాలు, పొడులు - ఉసిరి కారం & రాగి తీపి అట్టు పొడి, రా.7.30: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - వంకాయ బజ్జీ, రా.7.45: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - బ్రొకోలి సూప్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 0, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **ఆత్మవిశ్వాసమే ఆయుధం**, 01-00 ఈటీవీ 360 0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **అమ్మ బరువు బిడ్డకు భారమే**, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ మరియమ్మ పేజియమ్మన్ కాళి అమ్మన్ దేవస్థానం, పాలక్కాడ్, కేరళ, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: **అమీన్ సాయానీ**, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ (రి), 09 -00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **ఆత్మవిశ్వాసమే ఆయుధం**, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర, శ్రీ ముక్కైశివాలయం, పాలక్కాడ్, కేరళ, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **అమ్మ బరువు బిడ్డకు భారమే**, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: **అమీన్ సాయానీ**, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఏ ఛానల్లో ఏముంది.. 07-01-2018

SVBC: **ఉదయం:** 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 భాస్కరం భువనేశ్వరం, 11-30 స్పెషల్ న్యూస్ - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 కోణార్క్ స్పెషల్, 05-00 లైవ్ ఎస్.డి సేవ + స్పెషల్ న్యూస్ + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు + అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 అద్భుత ఆలయాలు - కుక్కి సుబ్రహ్మణ్యస్వామి, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీ రామ రసవాహిని శ్రీ సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీగణేశ సహస్రం, 6-30 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 అర్చన, 7-30 శ్రీ కనకధారస్తోత్రం, 8-00 పుణ్యక్షేత్రం, 8-30 వారఫలం, 9-30 ధర్మక్షేత్రం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం.. జీవననాదం, 04-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనకధారస్తోత్రం, 5-30 శ్రీగణేశసహస్రం, 06-00 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 భక్తివిశేషాలు 7-30 వేదం..జీవననాదం, 8-00 స్వరార్చన, 9-00 వారఫలం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు 11-00 గోదామృతం.

జీ తెలుగు: **ఉదయం:** 06-30 టెలీషాపింగ్, 07-00 జీటీయమ్- టెలీషాపింగ్, 07-30 ఓం కారం, 08-00 డా. సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: కందిరీగ, **మధ్యాహ్నం:** 12-30 సినిమా: లౌక్యం, 03-30 సినిమా: ఆనందోబ్రహ్మ, **సాయంత్రం:** 06-00 సినిమా: దువ్వాడ జగన్నాథం, **రాత్రి:** 09-00 సూపర్ సీరియల్ ఛాంపియన్‌షిప్ సీజన్-2 (రిపీట్), 10-00 గోల్డ్‌రష్ (రిపీట్), 11-00 పోలీస్ డైరీ.

మా: **ఉదయం:** 06-30 మ్యూజిక్ బాక్స్, 07-00 ఫిల్మ్ బేస్ట్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: మిర్చి, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: ఎటో వెళ్లిపోయింది మనసు, 03-00 సినిమా: S/o సత్యమూర్తి, **సాయంత్రం:** 06-00 సినిమా: నిన్నుకోరి, 09-00 సినిమా: జులాయి.

జెమిని: **ఉదయం:** 06-00 జెమిని కొత్త పాటలు, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 సెల్ఫీ రాజా స్వీటీ రాణి, 08-30 సినిమా: బ్లేడ్ బాబ్జి, 11-30 సినిమా: రాధా, **మధ్యాహ్నం:** 02-30 సినిమా: లెజెండ్, **సాయంత్రం:** 05-30 సినిమా: కాటమరాయుడు, **రాత్రి:** 08-30 ఫిదా మీ ఫేవరేట్ స్టార్‌తో, 09-30 బ్లాక్‌బస్టర్, 10–30 సినిమా: మురారి.

HBO: ఉదయం: 06-00 లైసెన్స్ టు వెడ్, 07-27 గ్రీన్ లాంథర్న్, 09-30 స్టోర్క్స్, 11-00 టవర్ ఆఫ్ డెత్, మధ్యాహ్నం: 12-42 300: రైజ్ ఆఫ్ యాన్ ఎంపైర్, 02-24 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్, సాయంత్రం: 05-06 సల్లీ, 06-56 వార్ డాగ్స్, రాత్రి: 08-59 ట్రిబుల్ ఎక్స్: రిటర్న్ ఆఫ్ జాండర్ కేజ్, 10-51 స్నాక్స్: ది గ్రేటర్ గుడ్.


Star Movies: **ఉదయం:** 06-16 పిక్సెల్స్, 08-04 ది ఇన్‌క్రెడిబుల్స్, 10-23 కార్స్, **మధ్యాహ్నం:** 12-43 టర్బో, 02-36 జతుర : ఎ స్పేస్ అడ్వెంచర్, **సాయంత్రం:** 04-42 ఫ్రోజెన్, **రాత్రి:** 06-48 రైజ్ ఆఫ్ ది ప్లానెట్ ఆఫ్ ది ఏప్స్, 09-00 కుంగ్ ఫూ హాజల్, 11-08 ప్రెడేటర్.

Sony PIX: ఉదయం: 06-00 ది క్రానికల్ ఆఫ్ నార్నియా: ది లయన్, ది విచ్ అండ్ ది వార్డ్‌రోబ్, 08-50 మాన్‌స్టర్ హౌజ్, 10-49 ది ఇన్‌క్రెడిబుల్ హల్క్, **మధ్యాహ్నం:** 01-16 కెప్టెన్ అమెరికా: ది వింటర్ సోల్జర్, **సాయంత్రం:** 04-17 రాంబో: ఫస్ట్ బ్లడ్ పార్ట్-2, 06-21 అపోకలిప్టో, **రాత్రి:** 09-00 మిస్టర్ బీన్స్ హాలిడే, 10-55 2 ఫాస్ట్ 2 ఫ్యూరియస్.

మల్లెలో అధిక దిగుబడికి చర్యలు

మల్లె పూలలో నాణ్యమైన దిగుబడి రావాలంటే మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని ఉద్యానశాఖ విశ్రాంత సంయుక్త సంచాలకుడు వేంపల్లి లక్ష్మిరెడ్డి సూచించారు.

కొమ్మ కత్తిరింపులు: పూలు పూసే రెమ్మల (కొమ్మలు)ను ఎక్కువ సంఖ్యలో పొందేందుకు, తద్వారా అధిక పూల దిగుబడి పొందేందుకు కొమ్మల కత్తిరింపులు తప్పక చేయాలి. కత్తిరింపులు చేసే ముందు మల్లె తోటలకు నవంబరు నుంచి నీరు పారించకుండా మొక్కలను నీటిఎద్దడికి గురిచేసి, వాడబెట్టి ఆకులు రాలే విధంగా చేయాలి. లీటరు నీటికి 3 గ్రాముల పెంటాక్లోరిఫినాల్ లేదా 3 గ్రాములు పొటాషియం అయొడైడ్ మొక్కలపై పిచికారి చేస్తే ఆకులు రాలతాయి. జనవరి మొదటి పక్షం నుంచి ఐదేళ్ల వయస్సు లోపు ఉన్న మల్లె తోటల్లో కొమ్మలను భూమి నుంచి రెండు అడుగులు ఉంచి మిగిలిన భాగాన్ని కత్తిరించాలి.



తవ్వకాలు: కొమ్మల కత్తిరింపులు చేసిన తరువాత తేలికపాటి తడినిచ్చి నేల మెత్తబడేలా చేయాలి. భూమి ఆరిన తరువాత మొక్కల చుట్టూ 30 సెం.మీ. వదిలి నేలను 15 సెం.మీ. లోతుకు తవ్వి వారం రోజులు ఎండనివ్వాలి. తేలిక తడి ఇచ్చి తేమ ఆరిన వెంటనే చెట్ల వరుసల మధ్యలో దున్ని కూడా కలుపు పోయేటట్లు చేయవచ్చు. పూలు పూసినప్పటి నుంచి పూల కోతలు ముగింపు వరకు కనీసం నాలుగైదుసార్లు తవ్వకాలు చేయాలి.

ఎరువులు: అవసరాన్ని మించి ఎరువులు ముఖ్యంగా నత్రజని ఎరువులు వేస్తే శాఖీయ పెరుగుదల ఎక్కువై పూల దిగుబడి తగ్గుతుంది. కత్తిరింపులు చేసిన తరువాత చేసే మొదటి తవ్వకం అయ్యాక వారం రోజులకు ఒక్కో చెట్టుకు 10కిలోల పశువులఎరువు, 500 గ్రాములు వేప లేదా ఆముదం పిండి, 200 గ్రాములు అమ్మోనియంసల్ఫేట్, 200 గ్రాములు సింగిల్ సూపర్‌ఫాస్ఫేట్, 75 గ్రాములు మ్యూరేట్‌ఆఫ్‌పొటాష్ గాడిలో వేసి మట్టితో మూసి వెంటనే నీటి తడివ్వాలి. ఒక దఫా పూసిన పూలను 10 రోజుల వరకు కోయాల్సి ఉంటుంది. ఇలా కోయడం పూర్తయిన తరువాత 10 రోజులు నీరు పారించకుండా కొద్దిగా వాడబెట్టి, తవ్వి చెట్టుకు 100 గ్రాములు సింగిల్ సూపర్‌ఫాస్ఫేట్, 100గ్రా. అమ్మోనియంసల్ఫేట్, 50 గ్రాములు మ్యూరేట్ ఆఫ్‌పొటాష్ గాడిలో వేసి మట్టితో కప్పి నీరు పారించాలి. ఈ విధంగా పూత దిగుబడి ఆగిపోయే లోపల నాలుగుసార్లు రసాయన ఎరువులు వేయాలి.

– న్యూస్‌టుడే, ఒంటిమిట్ట

వ్యవసాయ పరిజ్ఞానం-క్విజ్

1. **భారతదేశంలో పత్తి పండించే నల్లరేగడి నేలలు ఏ సమూహం క్రిందకు వస్తాయి?**
   ఎ) అల్లూవియల్ సమూహం
   బి) లాటరైట్ సమూహం
   సి) చెర్నోజెమ్ సమూహం
   డి) ఏ సమూహం క్రిందకు రావు - ప్రత్యేకమైనవి
2. **క్రింద తెల్పిన మొక్కల్లో కొమ్మ కత్తిరింపుల వల్ల వ్యాప్తి లోకి వచ్చేవి ఏవి?**
   ఎ) అరటి బి) కనకాంబరం
   సి) ద్రాక్ష - కార్నేషన్
   డి) మామిడి, పనస, సపోట
3. **తెలంగాణ ప్రాంతంలో అడ్సాలి చెరకు నాటుకు అనువైన సమయం ఏది?**
   ఎ) ఆగష్టు నుండి సెప్టెంబరు వరకు బి) జనవరి నుండి మార్చి వరకు సి) డిసెంబరు నుండి జనవరి వరకు డి) జూన్ మొదటి వారం నుండి జులై ఆఖరు వరకు
4. **ప్రతి సంవత్సరం ఆపిల్‌బేర్ చెట్లకు కొమ్మ కత్తిరింపులు ఎప్పుడు చేయాలి?**
   ఎ) జనవరి మాసంలో బి) తొలకరి వర్షాలకు ముందు జూన్ లో
   సి) కొమ్మ కత్తిరింపులు చేయరాదు
   డి) ఏప్రిల్ మాసం
5. **రబీ లేదా వేసవి పంటగా కృష్ణా - గోదావరి డెల్టా మరియు ఉత్తర కోస్తా ప్రాంతంలో నువ్వులు విత్తుటకు అనువైన సమయం ఏది?**
   ఎ) డిసెంబరు రెండవ పక్షం నుండి జనవరి పదిహేను వరకు బి) జనవరి రెండు, మూడు వారాలు సి) జనవరి రెండవ పక్షం నుండి ఫిబ్రవరి మొదటి పక్షం వరకు డి) జనవరి - ఫిబ్రవరి
6. **కందలో పక్వదశను గుర్తించడం ఎలా?**
   ఎ) ఆకులు పసుపుపచ్చ రంగులోకి మారి నేలపై పడిపోతాయి బి) వేర్లు దుంప నుండి పైకి వస్తాయి
   సి) ప్రక్క కొమ్మలు వస్తాయి
   డి) ఆకులు తెల్లగా మారిపోతాయి
7. **ఖరీఫ్‌సీజన్‌లో బూడిద గుమ్మడి విత్తుటకు అనువైనసమయం ఏది?**
   ఎ) మే-జూన్ మొదటి వారము
   బి) ఆగష్టు ఆఖరు వారం నుండి సెప్టెంబరు మొదటి వారం వరకు
   సి) జూన్ నుండి ఆగష్టు రెండో వారము వరకు డి) వర్షారంభం నుండి చలి మొదలయ్యే వరకు, జూన్ నుండి అక్టోబరు
8. **కార్కోరస్ కాప్సులారిస్ (జెఆర్‌సి–4444, జెఆర్‌సి–321) కార్కోరస్ ఒలిటోరియస్ (జెఆర్‌ఓ–632) అనునవి ఏ పంట రకాలు?**
   ఎ) సంకర వరి బి) సంకర పత్తి
   సి) గోగు డి) జనుము

సమాధానాలు:
1) సి 2) సి 3) ఎ 4) డి 5) ఎ 6) ఎ 7) సి 8) డి

–కూర్పు: **గొంటుముక్కల రామయ్య,** కర్నూలు

రాపత్తు ఉత్సవంలో ఊరేగిన రంగనాథుడు

సాంస్కృతికం, న్యూస్‌టుడే: రంగనాథస్వామి దేవస్థానంలో జరగుతున్న రాపత్తు ఉత్సవాలలో భాగంగా శనివారం రాత్రి స్వామివారు వైకుంఠ ద్వారంలో భక్తుల పూజలు అందుకున్నారు. కమనీయంగా రంగనాథునికి ఊంజల్‌సేవ నిర్వహించారు. ఆతర్వాత స్వామివారు రాపత్తు మండపంలో ప్రదక్షిణ ఉత్సవంలో ఊరేగారు. దేవస్థానం ప్రథమతీర్థ స్థలాచార్య పురుషులు తిరుమల వింజమూరు నరసింహాచార్యులు తిరుప్పావై ప్రవచనంలో తిరుప్పావై వ్రత విశిష్టతను భక్తులకు వివరించారు. నందకిశోర్ ఉభయ కర్తగా వ్యవహరించారు. ధర్మకర్తల మండలి ఛైర్మన్ మంచికంటి సుధాకర్‌రావు ఈవో జనార్ధనరెడ్డి పర్యవేక్షణలో ప్రధానార్చకులు కిడాంబి జగన్నాథాచారులు ఉత్సవాన్ని జరిపించారు. కార్యక్రమంలో ధర్మకర్తలు రంగాచారి వెంకటేష్, బక్కమంతల వెంకయ్యయాదవ్, కాకరపర్తి జగన్మోహనరావు పాల్గొన్నారు. రాపత్తు పదో రోజు ఆదివారం జరిగే ఉత్సవంతో వైకుంఠ ద్వారంలో రంగనాథుని దర్శనం ముగుస్తుంది.

ధనుర్మాస వేడుకల్లో గోదాదేవి దర్శనం

ధనుర్మాస వేడుకలలో భాగంగా మూలాపేటలోని శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థానంలో గోదాదేవి ఊంజల్‌సేవలో భక్తులకు దర్శనమిచ్చారు. మహిళలు గోదాదేవి సన్నిధిలో దీపాలను వెలిగించారు. దేవస్థానం ప్రధానార్చకులు శ్రీనివాస అయ్యంగార్ తిరుప్పావై పాశుర ప్రవచనాన్ని భక్తులకు ఉపదేశించారు. అధిక సంఖ్యలో హాజరైన భక్తులు వేడుకలను తిలకించారు. రాపత్తు వేడుకల్లో భాగంగా వేణుగోపాలుడు రుక్మిణీ సత్యభామ సమేతంగా ఉత్సవంలో ఊరేగుతూ భక్తులకు కనువిందు చేశారు. ధర్మకర్తలు, మేనేజర్ కృష్ణ పర్యవేక్షణలో కార్యక్రమం జరిగింది.



వైకుంఠ ద్వారంలో నుంచి విచ్చేస్తున్న రంగనాథుడు

నెల్లూరులో జనవరి 21న బలిజ వధూవరుల వివాహ పరిచయ వేదిక

దుగరాజపట్నం పోర్టుపై తెదేపా నిర్లక్ష్యం

నాయుడుపేటపట్టణం, న్యూస్‌టుడే: నెల్లూరు జిల్లాలో దుగరాజపట్నం పోర్టు విషయంలో తెదేపా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, దీనిపై ఉద్యమిస్తామని భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి అన్నారు. నాయుడుపేటలోని సీనియర్ భాజపా నాయకుడు రంగినేని కృష్ణయ్య నివాసంలో శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం విభజన చట్టం ప్రకారం రూ. 7088 కోట్లతో పనులు మొదలుపెట్టాలని అనుమతులు ఇచ్చిందని, అయితే రాష్ట్ర ప్రభుత్వం దుగరాజపట్నం పోర్టు విషయంలో భూసేకరణ చేపట్టకుండా సమస్యలను అధిగమించే చర్యలు తీసుకోకుండా



మాట్లాడుతున్న సురేష్‌రెడ్డి

కాలయాపన చేస్తోందని ధ్వజమెత్తారు. ఈ పోర్టుపై 2013లో పార్లమెంటులో చట్టం చేశారని, రాజ్యాంగపరంగా పోర్టు ఇక్కడ ఏర్పాటు చేయడం మన హక్కు అన్నారు. నిరుద్యోగులకు వరమైన పోర్టు నిర్మాణానికి కార్యాచరణ చేపట్టలేదన్నారు. ఇక్కడి అవసరాలు అభివృద్ధిని ప్రతిబింబించేలా పోర్టు నిర్మాణం జరగాలన్నారు. ముత్తుకూరులోని కృష్ణపట్నం పోర్టుకు 12 వేల ఎకరాలను కేటాయించారని, అక్కడ ఒక్క కొత్త కంపెనీ రాలేదన్నారు. రాష్ట్రంలో ఎన్ని పోర్టులు ఉన్నా దుగరాజపట్నం పోర్టుకు సంబంధం లేదన్నారు. తెదేపా అధికారంలోకి వచ్చాక ఈ జిల్లాలో ఒక్క కంపెనీ కూడా పెట్టలేదని విమర్శించారు. దీనిపై ఈనెల 10 ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతామన్నారు. తెదేపా నాయకులు కేంద్ర ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలని కోరారు. మరుగుదొడ్ల నుంచి పింఛన్లు, ఉపాధి హామీ కేంద్రం కేటాయించినవే అని, అన్నారు. పంటలు ఎండుతున్నాయని, వెంటనే తెలుగుగంగ జలాలు విడుదల చేయాలని కోరారు. సమావేశంలో భాజపా రాష్ట్ర కోపరేటివ్ సెల్ కన్వీనరు అమరావతి రామయ్య, పట్టణ ఇన్‌ఛార్జి శివప్రసాద్‌శర్మ, నాయకులు కె.సుబ్రమణ్యంరాజు, రవి, జయరాంనాగరాజు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటమే గెలుపునకు పునాది : ఎమ్మెల్యే

కావలి, కావలి పట్టణం, న్యూస్‌టుడే: ఏరంగంలో అయినా గెలుపు ఓటములు సహజమని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. కావలి పట్టణంలోని విట్స్ కళాశాలలో జరుగుతున్న డీఆర్ మెమోరియల్ 16 సంవత్సరాల లోపు జాతీయ టెన్నిస్ పోటీలు శనివారంతో ముగిశాయి. బహుమతి ప్రదానోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఫైనల్ పోరు తిలకించారు. గెలుపొందిన క్రీడాకారులకు షీల్డ్‌లు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటమి గెలుపుకు పునాది లాంటిదన్నారు. రాజకీయాల్లో ఉన్నానని గతంలో ఓటమిని చవిచూశానన్నారు. అయినా నిరుత్సాహపడకుండా గెలుపు కోసం కృషిచేశానని సూచించారు. విద్యాధర్‌కుమార్‌రెడ్డి, సి.లక్ష్మీనరసింహారెడ్డి, టోర్నమెంటు డైరెక్టర్ లిఖిత్‌రెడ్డి, వినయ్‌కుమార్‌రెడ్డి, రామకృష్ణ కావలిలో జాతీయ స్థాయిలో టెన్నిస్ పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. అబ్బాయిలకు ధీటుగా అమ్మాయిలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఇది ఎంతో శుభపరిణామన్నారు. విశ్వోదయ రెక్టార్ వినయ్‌కుమార్‌రెడ్డి, టోర్నమెంటు కార్యనిర్వాహణాధికారి అనుమలశెట్టి రామకృష్ణ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో టోర్నమెంటు ఛీఫ్ రెఫరీ సోమ్‌నాథ్, విజయ్‌శంకర్‌రెడ్డి, పీడీలు ఆర్.మాల్యాద్రి, ప్రసాద్‌రెడ్డి, అంపైర్లు జోసఫ్, షరీఫ్, మహేష్, మణికంఠ, ఏడుకొండలు, భాస్కర్ పాల్గొన్నారు.

ఫైనల్స్‌లో నువ్వా... నేనా



ఫైనల్స్‌లో విజేతలుగా నిలిచిన భూపతి, లక్ష్మీసాహితీరెడ్డిలకు షీల్డ్ అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి

బాలురు, బాలికల సింగిల్స్ పోటీలు నువ్వా...నేనా అన్న రీతిలో సాగాయి. కోర్టు చుట్టూ యువత, విద్యార్థులు, నాయకులు, క్రీడాభిమానులు ఆసక్తిగా తిలకించారు. బాలికల సింగిల్స్ ఫైనల్స్ మ్యాచ్‌లో లక్ష్మీసాహితీరెడ్డి (పులివెందుల), సంస్కృతి(తెలంగాణ) మధ్య పోటీ ఆసక్తి రేపింది. లక్ష్మీసాహితీరెడ్డి 6-2, 6-3 తేడాతో సంస్కృతిని ఓడించింది. అలాగే బాలుర సింగిల్స్ ఫైనల్స్‌లో భూపతి శక్తివేల్(తమిళనాడు) 6-3, 6-1 తేడాతో మోహిత్(గుజరాత్)ను ఓడించాడు.

జాతీయస్థాయికి పొదలకూరు ప్రయోగం

పొదలకూరు, న్యూస్‌టుడే: పొదలకూరు జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు తయారు చేసిన సైన్సు ప్రయోగ పరీక్ష జాతీయస్థాయికి ఎంపికయ్యింది. ఈ ప్రయోగాన్ని తయారుచేసి ప్రదర్శించి భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు సుధాకర్‌ను పలువురు అభినందించారు. ఈనెల మూడు నుంచి ఐదు వరకు నెల్లూరులో రాష్ట్రస్థాయిలో జరిగిన జవహర్‌లాల్ నెహ్రూ సైన్సు ఎగ్జిబిషన్ (వైజ్ఞానిక ప్రదర్శన)లో తక్కువ ఖర్చుతో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిస్తూ రూపొందించిన మినీ ప్రయోగశాల కిట్ పలువురి మన్ననలు పొంది జాతీయస్థాయికి ఎంపికయ్యిందని ఉపాధ్యాయుడు సుధాకర్ తెలిపారు. జిల్లా నుంచి జాతీయస్థాయికి ఎంపికయిన నాలుగు ప్రయోగాల్లో పొదలకూరుకు చెందింది ఒకటి కావడం విశేషం. ఈ ప్రయోగాన్ని రూపొందించిన సుధాకర్‌ను పురపాలకశాఖ మంత్రి నారాయణ, జిల్లా విద్యాశాఖ అధికారి స్యామ్యూల్, పొదలకూరు ఎంఈవో బాలకృష్ణారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయిని జాయిస్‌జూలియా, ఏఎంవో అబ్దుల్‌హమీద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.



ప్రయోగ ఫలితాలు వివరిస్తున్న సైన్సు ఉపాధ్యాయుడు సుధాకర్

పక్షుల పండగ విజయవంతానికి ర్యాలీ

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే : సూళ్లూరుపేట వేదికగా నేలపట్టు, అటకానితిప్ప, భీమునివారిపాళెంలో ఆదివారం నుంచి మూడురోజుల పాటు జరిగే ఫ్లెమింగో ఫెస్టివల్ విజయవంతానికి పిలుపునిస్తూ శనివారం సూళ్లూరుపేటలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల వద్ద పండగ ఛైర్మన్ డాక్టర్ పరసారత్నం, ఛైర్‌పర్సన్ నూలేటి విజయలక్ష్మి, ఆర్డీవో శీనానాయక్, చెంగాళమ్మ ఆలయ ఛైర్మన్ ముప్పాళ్ల వెంకటేశ్వరరెడ్డి, తదితరులు జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి ఆర్టీసీ బస్టాండు మీదుగా ప్రధాన రహదారిలో వినాయకగుడి వరకు సాగింది. పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల విద్యార్థులు, ఉపాధ్యాయులు ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ తిరుమూరు పట్టాభిరెడ్డి, పర్యటక జిల్లా మేనేజర్ నాగభూషణం, చెంగాళమ్మ పాలక మండలి సభ్యుడు ఆకుతోట రమేష్, దళిత నేతలు ఆవల ప్రసాద్‌రావు, బూదూరు వెంకటేశ్వర్లు, ఏడీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రబోతు సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న పరసా, నూలేటి, ఆర్డీవో, తదితరులు

పోలీసులకు జీఎస్ఈ రివార్డులు

జిల్లా ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ

నెల్లూరు (వీఆర్సీ సెంటరు), న్యూస్‌టుడే: రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన విజయవంతం కావడంతో పోలీసులకు జిల్లా ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ గుడ్ సర్వీస్ ఎంట్రీ(జీఎస్ఈ) రివార్డులు ప్రకటించారు. 'జిల్లా పోలీసులపై అపవాదు తొలగిపోయేలా.. క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేశారు.. ఇదే స్ఫూర్తితో మున్ముందు రాణించాలి.' అంటూ కొనియాడారు. సీఎం జిల్లా పర్యటన సందర్భంగా పోలీసులు నిర్వహించిన బందోబస్తు విషయంపై ఎస్పీ పోలీసులతో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేశారని పోలీసులకు కితాబిచ్చారు. పర్యటన ముగిసిన అనంతరం పోలీసు అధికారులు, సిబ్బందితో ఆయన ముఖాముఖి నిర్వహించారు. జిల్లా పోలీసు యంత్రాంగం పనితీరులో మార్పులు వచ్చాయని, సీఎం పర్యటన విజయవంతం చేయడంలో ఎంతో నిబద్ధతతో పనిచేశారని కొనియాడారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు, బందోబస్తు నిర్వహణపై సీఎం సంతృప్తి వ్యక్తం చేస్తూ అభినందించారని ఎస్పీ తెలిపారు. అధికారులు, సిబ్బందికి గుడ్ సర్వీస్ ఎంట్రీ (జీఎస్ఈ) రివార్డులను ప్రకటించారు.



పోలీసులతో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ

గూడూరు నిమ్మ మార్కెట్‌కు మూడు రోజులు సెలవులు

నెల్లటూరు (గూడూరుగ్రామీణం), న్యూస్‌టుడే : గూడూరు నిమ్మ మార్కెట్‌కు సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఈనెల 14, 15, 16వ తేదీల్లో సెలవులు ఇస్తున్నట్లుగా గూడూరు నిమ్మ మార్కెట్ అధ్యక్షుడు తలమంచి సిద్దారెడ్డి తెలిపారు. గూడూరు సమీపంలోని నెల్లటూరు ప్రాంతంలోని బాలాజీ లెమన్ మార్కెట్‌లో శనివారం నిమ్మకాయల దుకాణదారులు, వ్యాపారులు, రైతులు సమష్టి చర్చించి నిర్ణయాన్ని తీసుకున్నారు. ప్రతి ఏటా నిమ్మమార్కెట్‌కు సంక్రాంతి సెలవులను ఇవ్వడంతో ఆ ఏడాది కూడా నిమ్మ మార్కెట్‌కు సెలవులను ఇచ్చారు. ఈ క్రమంలో సంక్రాంతి పండుగ రోజుల సందర్భంగా పెద్దపండగ, కనుమ, ఏడాది పండగకు నిమ్మమార్కెట్ సెలవుకావడంతో రైతులు నిమ్మకాయలను తీసుకురావద్దని కోరారు. వ్యాపారులు, రైతులు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిమ్మ మార్కెట్ అసోసియేషన్ ప్రతినిధులు పెంచలనాయుడు, బిల్లు పెంచలయ్య, వెంకటసుబ్బానాయుడు, రామానాయుడు, సుధాకర్‌రెడ్డి, వై. రమణారెడ్డి, రమణయ్యనాయుడు, ఇతర కమిటీ సభ్యులు ఉన్నారు.



భారత విదేశాంగ శాఖ నూతన కార్యదర్శిగా విజయ్ కేశవ్ గోఖలే నియమితులయ్యారు. 2018 జనవరి 28 న పదవీ విరమణ పొందనున్న ఎస్. జై శంకర్ స్థానంలో ఈయన బాధ్యతలు చేపడతారు. 2017 లో భారత్-చైనా నడుమ డోక్లామ్‌లో 73 రోజులపాటు చోటు చేసుకున్న సైనిక ప్రతిష్టంభనను చర్చల ద్వారా పరిష్కరించడంలో కీలకపాత్ర పోషించిన విజయ్ ఈ పదవిలో రెండేళ్ల పాటు ఉంటారు.

ప్రతిభ

పౌరసత్వం పొందిన తొలి రోబో..?

కరెంట్ అఫైర్స్

1. 2018 జనవరి 1 న ఏ రెండు దేశాలు ఆయా దేశాల్లోని అణుకేంద్రాలు, వాటికి సంబంధించిన సమాచారాన్ని పరస్పరం మార్పిడి చేసుకున్నాయి? (ఈ రెండు దేశాల్లోని అణుకేంద్రాలపై పరస్పర దాడుల నిషేధ ఒప్పందం 1988 డిసెంబరు 31 న జరగ్గా, 1991 జనవరి 27 నుంచి అమల్లోకి వచ్చింది. దీని ప్రకారం ప్రతి ఏడాదీ జనవరి 1 న అణుకేంద్రాలు, సంబంధిత అంశాల సమాచారాన్ని మార్చుకుంటారు.)
   ఎ) ఉత్తర కొరియా - దక్షిణ కొరియా
   బి) ఇజ్రాయెల్ - పాలస్తీనా
   సి) ఇరాన్ - ఇరాక్ డి) భారత్ - పాకిస్థాన్

2. దేశ ప్రజలకు ఇచ్చిన నూతన సంవత్సర సందేశంలో 'అణ్వాయుధాలు ప్రయోగించే మీట ఎల్లప్పుడూ నా టేబుల్ పైనే ఉంటుంది' అని వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన వ్యక్తి ఎవరు?
   ఎ) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్
   బి) ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్
   సి) ఇరాన్ అధ్యక్షుడు హసన్ రౌహానీ
   డి) దక్షిణ కొరియా అధ్యక్షుడు మూన్‌జేఇన్

3. భారత్, మొజాంబిక్‌లలో లభ్యమయ్యే బొగ్గు నుంచి మిథనాల్ తయారీకి ఉన్న అవకాశాలపై అధ్యయనానికి కేంద్ర ఉక్కుశాఖ ఎవరి నేతృత్వంలో టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది? (ఇది 60 రోజుల్లోపు నివేదిక అందించాల్సి ఉంటుంది).
   ఎ) నీతి ఆయోగ్ సభ్యుడు వి.కె. సారస్వత్
   బి) విశాఖ ఉక్కు సీఎండీ పి. మధుసూదన్
   సి) పారిశ్రామికవేత్త సజ్జన్ జిందాల్
   డి) రిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీ

4. ప్రకృతి సేద్యంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారుగా ఇటీవల ఎవరు నియమితులయ్యారు? (2017 డిసెంబరు 31 నుంచి తొమ్మిది రోజులపాటు గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సమీపంలో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు.)
   ఎ) రాజేంద్రసింగ్ బి) సుభాష్ పాలేకర్
   సి) బిందేశ్వర్ పాఠక్ డి) ఎం.ఎస్. స్వామినాథన్

5. 29 వ విజయవాడ పుస్తక మహోత్సవాన్ని 2018 జనవరి 1 న విజయవాడ స్వరాజ్య మైదానంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎవరితో కలిసి ప్రారంభించారు? (మాతృభాషను కాపాడుకునేందుకు 2018 ని 'తెలుగు భాష పరిరక్షణ' సంవత్సరంగా ఈ సందర్భంగా చంద్రబాబు ప్రకటించారు.)
   ఎ) నరేంద్ర మోదీ బి) ఎం. వెంకయ్యనాయుడు
   సి) రామ్‌నాథ్ కోవింద్ డి) సుష్మా స్వరాజ్


6. ప్రతిష్ఠాత్మక దేశవాళీ క్రికెట్ ఛాంపియన్‌షిప్ రంజీ ట్రోఫీని 2018 జనవరి 1 న ఏ జట్టు నెగ్గింది? (ఇండోర్‌లో జరిగిన ఫైనల్లో 9 వికెట్ల తేడాతో ఏడుసార్లు రంజీ ఛాంపియన్ దిల్లీపై ఘనవిజయం సాధించింది. ఈ జట్టు ఈ ట్రోఫీ గెలవడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ జట్టు కెప్టెన్‌గా ఫైజ్ ఫజల్ వ్యవహరించాడు.)
   ఎ) బరోడా బి) బెంగాల్ సి) ఝార్ఖండ్ డి) విదర్భ



జైరాం ఠాకూర్ హిమాచల్‌ప్రదేశ్ 14 వ ముఖ్యమంత్రిగా 2017 డిసెంబరు 27 న ప్రమాణ స్వీకారం చేశారు. సిమ్లాలోని ప్రసిద్ధ రిడ్జి మైదానంలో ఈ కార్యక్రమం జరిగింది. గవర్నర్ ఆచార్య దేవవ్రత్ తొలుత ముఖ్యమంత్రితో, ఆ తర్వాత 11 మంది మంత్రులతో ప్రమాణం చేయించారు. ప్రధాని నరేంద్ర మోదీ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

7. 78 వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనను (నుమాయిష్ - 2018) 2018 జనవరి 1 న హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఎవరు ప్రారంభించారు?
   ఎ) తెలంగాణ ఉపముఖ్యమంత్రి మహమూద్ అలీ
   బి) తెలంగాణ ఆర్థికమంత్రి, ఎగ్జిబిషన్ సొసైటీ అధ్యక్షుడు ఈటల రాజేందర్
   సి) తెలంగాణ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి
   డి) పై ముగ్గురూ

8. ఏ రాష్ట్రంలోని ఉత్తర కాశీ జిల్లాలోని మట్లి అనే గ్రామంలో ఐటీబీపీ అధికారులు, వారి కుటుంబ సభ్యులతో కలసి హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ 2017 డిసెంబరు 31 న నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్నారు? (చైనాకు సరిహద్దున ఉన్న నెలాంగ్ లోయలో 11,700 అడుగుల ఎత్తున ఉన్న ఈ ప్రాంతంలో ఉష్ణోగ్రతలు మైనస్ 15 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోతుంటాయి. ఇక్కడ పర్యటించిన తొలి హోంమంత్రిగా రాజ్‌నాథ్ వార్తల్లో నిలిచారు)



   ఎ) జమ్మూ కశ్మీర్ బి) హిమాచల్ ప్రదేశ్
   సి) సిక్కిం డి) ఉత్తరాఖండ్

9. ఆంధ్రప్రదేశ్ నూతన డీజీపీగా ఎం. మాలకొండయ్య మంగళగిరిలోని ఏపీ పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏ రోజున బాధ్యతలు తీసుకున్నారు? (ఎన్. సాంబశివ రావు స్థానంలో ఈయన బాధ్యతలు స్వీకరించారు.)
   ఎ) 2017 డిసెంబరు 30 బి) 2017 డిసెంబరు 31
   సి) 2018 జనవరి 1 డి) 2018 జనవరి 2

10. ఆకర్షణీయ నగరాల కార్యక్రమం కింద 60 నగరాలకు విడుదల చేసిన రూ. 9,860 కోట్లలో ఎంత శాతం మేర మాత్రమే ఖర్చయినట్లు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ వెల్లడించింది?
   ఎ) 7% బి) 17% సి) 27% డి) 37%

11. ఇటీవల ఏ ఐఐటీలో నిర్వహించిన టెక్‌ఫెస్ట్ 2017 లో ప్రపంచంలోనే మొదటి పౌరసత్వం పొందిన రోబో 'సోఫియా' ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది? (సోఫియా తొలిసారిగా మన దేశానికి వచ్చింది. అత్యాధునిక పరిజ్ఞానం, కృత్రిమ మేధస్సును ఉపయోగించి హాంకాంగ్‌లోని హన్సన్ రోబోటిక్స్ లిమిటెడ్ సంస్థ తయారు చేసిన సోఫియాకు సౌదీ అరేబియా పౌరసత్వం ప్రసాదించింది).
   ఎ) ఐఐటీ మద్రాస్ బి) ఐఐటీ ఖరగ్‌పూర్
   సి) ఐఐటీ బాంబే డి) ఐఐటీ కాన్పూర్

12. తెలంగాణలో 2016 లో పోలిస్తే 2017 లో నేరాలు ఎంత శాతం పెరిగినట్లు డీజీపీ ఎం. మహేందర్ రెడ్డి వెల్లడించారు?
   ఎ) 10.93% బి) 12.93%
   సి) 14.93% డి) 16.93%

13. అధికార పత్రాలను సభలో ప్రవేశపెట్టేటప్పుడు 'అర్థిస్తున్నా' (ఐ బెగ్) అనే పదాన్ని వాడొద్దంటూ ఇటీవల ఎవరు కేంద్ర మంత్రులకు సూచించారు?
   ఎ) రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్
   బి) లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్
   సి) రాజ్యసభ ఛైర్మన్ ఎం. వెంకయ్య నాయుడు
   డి) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

మీ అభిప్రాయాలు పంపాల్సిన మెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net

14. దివ్యాంగులను సాధారణ వ్యక్తులు వివాహం చేసుకుంటే ప్రస్తుతం ఇస్తున్న రూ. 50 వేల ప్రోత్సాహాన్ని తెలంగాణ ప్రభుత్వం ఎంతకు పెంచింది?
   ఎ) రూ. 75 వేలు బి) రూ. లక్ష
   సి) రూ. 1.5 లక్షలు డి) రూ. 2 లక్షలు

15. తెలంగాణ ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం 2018 జనవరి 2 న ఏర్పాటు చేసింది. దీనికి ఛైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు? (ఛైర్మన్‌తో పాటు అయిదుగురు సభ్యులుగా నియమితులయ్యారు)
   ఎ) బోయిళ్ల విద్యాసాగర్ బి) చిలకమర్రి నర్సింహ
   సి) ఎర్రోళ్ల శ్రీనివాస్ డి) సుంకపాక దేవయ్య

16. ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించ తలపెట్టిన 105 వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ సమావేశాలను అనివార్య కారణాల వల్ల రద్దు చేసిన ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్ (ఇస్కో) తిరిగి వాటిని 2018 మార్చిలో ఏ నగరంలో నిర్వహించాలని నిర్ణయించింది?
   ఎ) ఇంఫాల్ బి) ఇటానగర్
   సి) కోహిమా డి) గువహటి

17. ప్రస్తుతం అమెరికాలో కొనసాగుతున్న గూగుల్ ఎక్స్ తొలిసారిగా అమెరికా వెలుపల భారత్‌లోని ఏ నగరంలో తమ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది? (విప్లవాత్మక పరిజ్ఞానాలను అందుబాటులోకి తేవాలనే ప్రధాన లక్ష్యంతో ఈ సంస్థ పరిశోధనలు చేస్తుంటుంది. ఇప్పటికే ఈ సంస్థ ప్రాజెక్ట్ లూన్, ప్రాజెక్ట్ మకాని, ప్రాజెక్ట్ వింగ్, ప్రాజెక్ట్ ఫాగ్‌హార్న్ పేరిట పలు పరిశోధనలు చేపట్టింది.)
   ఎ) ముంబయి బి) బెంగళూరు
   సి) విశాఖపట్నం డి) హైదరాబాద్

18. 2016 తో పోలిస్తే 2017 లో ఆంధ్రప్రదేశ్‌లో నేరాలు ఎంత శాతం పెరిగినట్లు 2017 వార్షిక నేరగణాంక నివేదిక వెల్లడించింది?
   ఎ) 12.73% బి) 16.73%
   సి) 20.73% డి) 24.73%

19. 2017 డిసెంబరు 25 న దేశంలోనే తొలి ఏసీ సబర్బన్ రైలును ఏ నగరంలోని బొరివిలి - చర్చిగేట్ స్టేషన్ల మధ్య ప్రారంభించారు?
   ఎ) దిల్లీ బి) బెంగళూరు
   సి) చెన్నై డి) ముంబయి

20. 15 ఏళ్ల తర్వాత రాజ్యసభలో ఏ రోజున ప్రశ్నోత్తరాల సమయంలో ప్రశ్నోత్తరాల జాబితాలోని అన్ని ప్రశ్నలు అడిగే అవకాశం దక్కింది? (చివరిసారి 2002 లో జరిగిన 197 వ సమావేశంలో ప్రశ్నోత్తరాల జాబితాలోని అన్ని ప్రశ్నలను సభలో ప్రస్తావించే అవకాశం దక్కింది. అప్పట్లో ప్రశ్నలు వేసిన 20 మందిలో 10 మంది హాజరుకాకపోవడంతో అది సాధ్యమైంది. కానీ తాజాగా సభలో కొందరు సభ్యులు హాజరు కాకపోయినా వారి స్థానంలో మరికొందరికి అవకాశం కల్పించి మొత్తం 18 మందితో మాట్లాడించారు.)
   ఎ) 2018 జనవరి 1 బి) 2018 జనవరి 2
   సి) 2018 జనవరి 3 డి) 2018 జనవరి 4

జవాబులు

1–డి	6–డి	11–సి	16–ఎ
2–బి	7–డి	12–బి	17–సి
3–ఎ	8–డి	13–సి	18–డి
4–బి	9–బి	14–బి	19–డి
5–బి	10–ఎ	15–సి	20–బి



రచయిత
సీహెచ్. కృష్ణప్రసాద్
విషయ నిపుణులు

వ్యవసాయానికి నిరంతర ఉచిత విద్యుత్

- తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 23 లక్షల వ్యవసాయ పంపు సెట్లకు 24 గంటలపాటు నిరంతరాయంగా నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించే కార్యక్రమాన్ని 2017 డిసెంబరు 31 అర్ధరాత్రి 12 : 01 గంటలకు ప్రారంభించారు.
- 2014 జూన్ 2 న తెలంగాణ అవతరించే నాటికి రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 6,573 మెగావాట్లు. 2018 జనవరి 1 నాటికి అందుబాటులోకి వచ్చిన విద్యుత్ 14,913 యూనిట్లు.
- వ్యవసాయానికి 24 గంటల సరఫరా చేయడంతోపాటు రాష్ట్రంలోని అన్ని రంగాలకు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి గడిచిన మూడున్నరేళ్ల కాలంలో విద్యుత్ సంస్థలు రూ. 12,316 కోట్ల వ్యయంతో పంపిణీ, సరఫరా వ్యవస్థలను పటిష్ఠం చేశాయి. 514 కొత్త సబ్‌స్టేషన్లు, 1724 కొత్త పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు, 19,514 కిలోమీటర్ల కొత్త లైన్లు నిర్మించాయి.
- ఆర్థిక ప్రగతికి సూచికగా పేర్కొనే తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ రాష్ట్రం దేశ సగటును మించింది. తెలంగాణ ఏర్పడే నాటికి తలసరి విద్యుత్ వినియోగం 1200 యూనిట్లు. నేడు 1505 కు పెరిగింది.
- తెలంగాణ విద్యుత్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ మంత్రి జి. జగదీష్ రెడ్డి. తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్‌కో సీఎండీ దేవులపల్లి ప్రభాకరరావు.

అయిదో విడత 'జన్మభూమి - మా ఊరు'

- 5 వ విడత 'జన్మభూమి - మా ఊరు' కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకాశం జిల్లా దర్శిలో 2018 జనవరి 2 న ప్రారంభించారు. జనవరి 11 వరకూ ఈ కార్యక్రమం కొనసాగుతుంది.
- జన్మభూమి కార్యక్రమాన్ని గతంలో కంటే భిన్నంగా రోజుకో అంశం చొప్పున 9 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు.
- మొదటి రోజు సంక్షేమం - సంతృప్తి, రెండో రోజు ఆరోగ్యం - ఆనందం, మూడో రోజు స్వచ్ఛాంధ్రప్రదేశ్, నాలుగో రోజు విద్య - వికాసం, అయిదో రోజు మౌలిక సదుపాయాలు, ఆరో రోజు సహజ వనరులు - అభివృద్ధి, ఏడో రోజు వ్యవసాయ, అనుబంధ రంగాల అభివృద్ధి, ఎనిమిదో రోజు సుపరిపాలన - టెక్నాలజీ వినియోగం, తొమ్మిదో రోజు విజన్ స్వర్ణాంధ్రప్రదేశ్ - పేదరికంపై గెలుపు అనే అంశాల పేరిట 'జన్మభూమి - మా ఊరు'ను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కార్యక్రమం చివరి రోజు జనవరి 11 న 'ఆనంద లహరి'ని నిర్వహించాలని నిర్ణయించింది.
- ఈ ఏడాది ఉగాది నుంచి పెళ్లికానుక పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ప్రకటించారు. ఎస్సీలకు రూ. 50 వేలు, ఎస్టీలకు రూ. 40 వేలు, బీసీలకు రూ. 30 వేలు చొప్పున పెళ్లి సమయంలో వారి ఖాతాల్లో జమ చేస్తామని ముఖ్యమంత్రి తన ప్రసంగంలో పేర్కొన్నారు. 2018 లో రాష్ట్రంలో లక్ష పెళ్లిళ్లకు సాయం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు.
- పాఠశాల విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా రూ. 1617 కోట్లతో ఉపకార వేతనాలు అందిస్తున్నామని, కొత్తగా 1.50 లక్షల మందికి రేషన్ కార్డులు అందిస్తున్నామని, 19 లక్షల ఇళ్ల నిర్మాణం జరుగుతోందని సీఎం తన ప్రసంగంలో వెల్లడించారు.
- రాష్ట్రవ్యాప్తంగా 5 వేల వర్చువల్ తరగతులు ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా చంద్రబాబు తెలిపారు.

Ajay Viswanaduni

Q: Sir, we are chatting in English as per our knowledge. But while talking to others (Directly) in English, the flow is missing. So how to resolve this one?

A: What is important is practice. The more you speak in English wrongly or rightly, without any fear of making mistakes, your English will improve. Don't be afraid of making mistakes; through mistakes we learn. Avoid fear. Whenever you have an opportunity, speak only in English. Language is mostly a matter of practice. Secondly, listen to English news telecasts every day. Read the newspaper every day. This will help you a lot.

Sanyasirao

Q: Sir, I want to know about tenses. How can we find out whether it is a present, past or future?

A: Am, is, are, verbs like go (with I, we, you and they) and goes (with he, she and it), do, does, have, has, verbs beginning with have / has are all present tense forms.

Was / were, verbs like went, sang, liked, did, had, verbs beginning with had are all past tense forms.

All verbs beginning with shall / will are future tense forms.

ప్రతిభ

స్పోకెన్ ఇంగ్లిష్ పాత సంచికల కోసం చూడండి.. www.eenadupratibha.net

SPOKEN ENGLISH
ఆంగ్లభాషణ 973

'Leaps and bounds' means...?



P.V. Madhu

Q: Dear Educator, please clarify the following doubts of English grammar.

i) Does communication mean good speaking skills ONLY? or ALSO includes good skills of reading, writing, expressing, listening, smiling, friendly & encouraging nodding?

A: Communication skills mean, not only good speaking skills, but also communicating your ideas in writing too, and sometimes by signs and gestures. It also includes listening skills.

Q: i) Leaps and bounds ii) Far and wide - వీటికి అర్థం ఏమిటి?

A: i) Make progress very quickly

ii) Over a large area. Eg: His name spread far and wide.

K. Eswaraiah, Guntakal

Q: Sir, please translate the following sentences into Telugu.

1. What is the aim of the land for run.
2. Then what should be the choice for India.
3. I am going fight to the last.
4. I will stick that last.
5. Get tuffs get going.
6. Hard to be parted form.
7. The law is what matters.
8. Father figure. 9. Hands in gloves
10. Get yourself tested
11. He can't see wood for the trees.
12. He took me off to the school.

A: 1) దీని సందర్భం తెలిస్తే తప్ప అర్థం తెలియదు.

2) అప్పుడు భారత్ దేన్ని ఎంచుకోవాలి?

3) చివరిదాకా పోరాడతాను.

4) దాన్ని నేను చివర అంటిస్తాను.

5) ఇది 'Get tough, get going' = 'నిక్కచ్చిగా ఉండి పని కానివ్వు', కానీ సందర్భం తెలిస్తే తప్ప దీని అర్థం సరిగా చెప్పలేం.

6) విడిపోవడం కష్టంగా ఉంటుంది.

7) చట్టం ముఖ్యం. 8) తండ్రిలాంటి వాడు

9) ఒకరితో ఒకరు చేతులు కలపడం, మంచి/ చెడు చేసేందుకు

10) పరీక్ష చేయించుకో

11) చిన్నచిన్న విషయాలను మాత్రమే అర్థం చేసుకుని, పెద్ద విషయాలు పట్టించుకోకపోవడం

12) నన్నతడు బడికి తీసుకెళ్లాడు.

Q: Sir, please translate the following into English.

1. ఈ సిమెంటులో జీవం ఉంది.
2. ఆడపిల్ల చదువు అవనికి వెలుగు.
3. ప్రకృతి వ్యవసాయం (సుభాష్ పాలేకర్ అనే శాస్త్రవేత్త దీని గురించి ప్రచారం చేస్తుంటారు)
4. ఒక్కడే, మంజునాథుడొక్కడే.
5. కల్లంలో కన్నీటి వాన. 6. వాస్తవంలోకి వెలుగు కల.
7. కత్తులు దూసిన పుంజులు 8. రాజకీయ క్రినీడలు.
9. నాన్నకు ప్రేమతో 10. చెమటలు పట్టించాడు.
11. నేను వాళ్లతో అగ్రిమెంట్ రాయించుకున్నాను.
12. నౌకను నావికా దళాధికారి జల ప్రవేశం చేయించారు.

A: 1) This cement has life in it.

2) A woman's education lights up the world.

3) Agriculture without the use of fertilizers / Organic agriculture.

4) There is only one god, that is Manjunath.

5) Rain of tears in the agricultural field.

6) I don't understand the meaning of it. Perhaps the translation is, 'The dream of light in reality'.

7) No correct translation for it.

8) Political shadows

9) To dad with love

10) He made me sweat with fear

11) I had them write the agreement.

12) The navy chief launched the ship.

VOCABULARY



1. Passionate = Showing or caused by strong feelings (భావోద్వేగంతో ఉన్న).

Eg: The speaker made a passionate request to the listeners not to yield to corruption.

★ Passionate X Apathetic / indifferent (శ్రద్ధ లేని/ అనాసక్తిగా ఉన్న).

Eg: Some leaders are apathetic/indifferent to people's welfare.

2. Sumptuous = Expensive and of high quality (చాలా ఖరీదైన/ ఉత్తమ శ్రేణికి చెందిన)

Eg: They served us a sumptuous meal.

★ Sumptuous X Economical (పొదుపైన).

Eg: In spite of their wealth, they are very economical.

3. Scandal = An immoral action causing public anger (ప్రజలకు కోపం కలిగించే అవినీతికరమైన పని).

Eg: Most of our ministers are involved in scandals.

★ Scandal X honour (గౌరవం)

4. Degraded = Show disrespect to someone (ఎవరినైనా కించపరిచే).

Eg: Because of his corrupt practices he has been degraded from his respectable position.

★ Degraded X Elevate / promote (ఎత్తయిన స్థానంలో ఉంచు/ ఉన్నతీకరించు).

Eg: Because of his honesty he has been elevated to a higher position.

5. Antidote = A medicine which acts against poison (విషానికి విరుగుడు).

Eg: This will act as an antidote to the poison she has taken.

★ Antidote X venom / poison. (విషం)

Eg: He has taken poison to commit suicide.

G. Nageswara Rao

Q: Most of the times while listening English news/ conversation on radio, I have observed, 'I would say' or 'I would recommend' what is the meaning of 'I would' in the context?

A: 1) Here, 'would' means wish. I would say = I wish to say.

Q: a) Minister said last year he would construct a club in the town, but not yet constructed.

b) Minister said last year he will construct a club in the town, but not yet constructed.

- Which sentence is correct?


A: Yes, if the work is not completed till now, we can use will, but would is always better. 'I will say' refers to the future = I am going to say in future.

Syed Azeez

Q: Sir, please explain correct usage of this words: Could, would, has, had, been, might, should, have.

A: 'Could' expresses ability to do something in the past. Eg: I could understand what he said yesterday = I was able to understand what he said yesterday. However, 'could' means to be able to do something in the past, but did not do it.

'Would' is often used as the past tense of will. Eg: He says he will do it (Present tense). He said he would do it (in the past). Would has other meanings too. 'Would' sometimes means 'wish'. Eg: I would (wish) rather go than stay here. 'Would' also means preference. It has other meanings too.



'Has' means to own / possess something, and 'has' is always used with he, she and it, whereas 'have' is used with I, we, you, and they. Eg: a) He/ she has a lot of property. Eg: b) The car (it) has four wheels. 'Had' is the past form of have/ has. They had a lot of property (in the past). He had a car (in the past).

'Been' is not used independently. It is used as, have been, has been, and had been. I/ we/ you/ they have been, and he/ she/ it has been means that I/ we/ you/ they have been, and he/she/it has been at some place or in some position starting from sometime in the past and are there till now or even now.

'Should' = must. He should do it = He must do it (duty / compulsion / necessity).

Srinu Saibaba

Q: Sir, please let me know the meaning of the following words.

i) Somebody else ii) Someone else

iii) In some way or the other

iv) In spite of (eg: In spite of initiate stringent action on corruption somebody else are catching somewhere else).

A: i) Somebody else = ii) someone else = some other person. Eg: He did not do it, but somebody else/ someone else did it.

iii) In some way or the other = in any way.

iv) In spite of = despite. (though / but).

Eg: In spite of his wealth, he does not spend much = He is rich, but he does not spend much.

★ Though very strict action is taken, some people continue to be corrupt.

Kantipudi Kameswara Rao

Q: Respected sir, please let me know whether the following sentence is correct or not.

He saw a young lady of no more than 17.

A: The sentence is correct, though he saw a young lady of not more than 17 is better. However, till the age of 18, girls are called girls and not ladies.



Writer

- M. Suresan

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to:
pratibhadesk@eenadu.net

మేఘాలలో తేలిపొమ్మన్నది..

అట్టహాసంగా 'ఈనాడు' ఆటో షో

నెల్లూరు (రవాణా), న్యూస్‌టుడే: కుర్రకారు రయ్యిమంటూ విహరించే బైక్‌లు, యువతులు, మహిళలను ఆకట్టుకునే మోపెడ్లు, ఇంటిల్లిపాది విహారయాత్రలకు వీలుగా ఉండే పలు కంపెనీల కార్లు.. ఇవన్నీ ఒకే వేదికపైకి వచ్చాయి. నగరంలోని వీఆర్సీ మైదానంలో శనివారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆటో షో నగరవాసులకు ఇట్టే కట్టిపడేసింది. ఆదివారంతో ముగియనున్న ఈ ఆటో షోలో సీఎంఆర్ షాపింగ్ మాల్ ఆటో షోకు వచ్చిన వారిలో ప్రతిరోజు పదిమందిని ఎంపిక చేసి బహుమతులు అందజేయడం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఆదివారం రాత్రి 8 గంటల వరకు ఈ ఆటోషో జరగనుంది.

యువత, మహిళలకు అందరికీ ఉపయోగపడే వాహనాలను 'ఈనాడు ఆటో షో' ద్వారా ఒకే వేదికపై తీసుకురావడం ఎంతో అభినందనీయమని జీఎస్టీ డిప్యూటీ కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. శనివారం నగరంలోని వీఆర్సీ మైదానంలో 'ఈనాడు' ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రెండు రోజుల ఆటోషోను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలను కొనుగోలు చేయాలంటే అన్ని షోరూంలకు వెళ్లాల్సి ఉంటుందని, అవి ఎక్కడెక్కడో ఉంటాయని తెలిపారు. ఒక్కో వాహనం వివ



ద్విచక్ర వాహనంపై జీఎస్టీ డిప్యూటీ కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి

రాలు తెలుసుకోవాలంటే ప్రతి ఒక్కరూ అన్ని షోరూంలకు వెళ్లాల్సి ఉంటుందని, మారిన నేటి పరుగుల జీవనంలో ఇది ఎంతో కష్టతరమన్నారు. ఈ సమస్యలు గుర్తించిన 'ఈనాడు' అన్ని రకాల ద్విచక్ర వాహనాలు, కార్లు, మొదలైన అన్ని రకాల వాహనాలను ఒకే వేదికపైకి తీసుకురావడం ఆనందదాయకమన్నారు. వాహనాల కొనుగోలుదారుల అవసరార్థం అన్ని రకాల ఫైనాన్స్ కంపెనీలను ఇక్కడకు ఆహ్వానించడం శుభపరిణామమన్నారు. ఒకే వేదికపైకి అన్ని రకాల వాహనాలు ఉండటంతో వినియోగదారు తనకు కావాల్సిన వాహనం వివరాలను పూర్తిగా తెలుసుకొని అవగాహనకు రావొచ్చన్నారు. సంక్రాంతి పండుగ వేళలో వాహనాలు కొనుగోలు చేయాలనుకునే వారికి 'ఈనాడు' ఆటో షో మంచి వేదికన్నారు. ఈ సందర్భంగా ఆయన పలు కొత్త వాహనాలను నడిపారు. 'ఈనాడు' నెల్లూరు యూనిట్ మేనేజర్ వినోద్‌బాబు మాట్లాడుతూ తెలుగు వారికి ఎంతో ముఖ్యమైన పండుగ సంక్రాంతికి ప్రతి ఒక్కరూ ఏదో ఒక కొత్త వాహనం కొనుగోలు చేయాలన్న ఆశతో ఉంటారని, వారికి అందుబాటులో ఉండేలా అన్ని రకాల వాహనాలను ఒకే వేదికపైకి తీసుకొచ్చేలా ఈ ఆటో షో ఏర్పాటు చేశామన్నారు. శని, ఆదివారాల్లో ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు జరిగే ఈ ఆటో షోను ప్రతి ఒక్కరూ సందర్శించాలని సూచించారు. షోకు వచ్చే వారిలో ప్రతి రోజు పది మందిని డ్రా ద్వారా ఎంపిక చేసి సీఎంఆర్ ద్వారా బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు. భార్గవి ఆటోమొబైల్స్ అధినేత నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే పని చేయడంలో 'ఈనాడు' ఎప్పుడూ ముందుంటుందన్నారు. ఈ షో ద్వారా ప్రజలకు అన్ని వాహనాల పూర్తి సమాచారం తెలియడంతో పాటు ఫైనాన్స్ ఇచ్చే సంస్థల విషయాలు తెలుసుకోవచ్చన్నారు.

ఆకట్టుకున్న ద్విచక్ర వాహనాలు, కార్లు : ఆటో షోలో అన్ని రకాల ఆటో మొబైల్ కంపెనీలు ఏర్పాటు చేసిన స్టాళ్లు వినియోగదారులను ఆకట్టుకున్నాయి. వాహనాల వివరాలు, వాటి ప్రత్యేకతలు తెలుసుకునేందుకు పోటీ పడ్డారు. ముఖ్యంగా మహిళలు మెచ్చే వాహనాలు, కార్లు, వాటి సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలుసుకున్నారు. వివిధ రకాల మోడళ్లు చూడముచ్చటగా ఉండటం, అత్యధిక మైలేజినిచ్చే వాహనాల వివరాలు, కార్లలో డీజిల్, పెట్రోలు వినియోగానికి మధ్య తేడాలపై అవగాహన పెంచుకున్నారు. యువ



ద్విచక్ర వాహనం కొనుగోలు చేస్తున్న వినియోగదారు

తను 150 సీసీ నుంచి 350 సీసీల బైక్‌లు ఆకర్షించగా.. కుటుంబికులను కార్లు కట్టి పడేశాయి. ముఖ్యంగా కార్లలోని ఇంటీరియర్ సీటింగ్, ఆటో గేర్, బ్యాక్ మిర్రర్, సేఫ్టీ బెలూన్లు, ఇలా అన్నీ సదుపాయాల విషయాలను తెలుసుకునేందుకు ఈ ఆటో షో ఎంతో ఉపయోగ పడిందని వినియోగదారులు సంతృప్తి వ్యక్తం చేశారు.

సీఎంఆర్ డ్రాలో విజేతలు వీరే..

ఆటోషోను సందర్శించిన వినియోగదారుల్లో పది మందిని సీఎంఆర్ డ్రా నిర్వహించి విజేతలకు బహుమతులు పంపిణీ చేసింది. లో ఎంపిక చేశారు. వీరిలో కె.సుమన్(నెల్లూరు), ఎం.సురేష్‌రెడ్డి (నెల్లూరు), షేక్ ఇస్మాయేల్ (నెల్లూరు), ఎస్.రవీంద్రరాజు (చేజర్ల), ఎస్‌డీ ఖాజామొహిద్దీన్ (నెల్లూరు), ఏవీఎస్.మాన్విత (కావలి), ఎస్‌డీ రబీనా (నెల్లూరు), ఐ.వి.రమేష్‌రెడ్డి (నెల్లూరు), వెన్నమ్మ (నెల్లూరు), కె.దిలీప్ విజేతలుగా నిలిచారు.

కార్ల పూర్తి వివరాలు తెలుసుకున్నాం

– అనిల్‌కుమార్, విజయలక్ష్మి దంపతులు, పొదలకూరు రోడ్డు, నెల్లూరు



ఈనాడు ఆటో షో ద్వారా మేం ఎప్పటి నుంచో తెలుసుకోవాలనుకున్న కార్ల వివరాలను తెలుసుకున్నాం. కార్లు కొనుగోలు చేయాలనుకునే వారికి పూర్తిగా వివారాలు తెలియవు. ప్రకటనలను చూసి గందరగోళానికి గురయ్యే పరిస్థితి. అన్ని కంపెనీలకు చెందిన వాహనాలు ఒకే వేదికలో ఉంచడం శుభపరిణామం.

350 సీసీ బైక్‌లు ఎంతో బాగున్నాయి

–అల్లాబక్ష్, బాలాజీనగర్



రోజురోజుకు మార్కెట్లో వస్తున్న మోడళ్లను చూస్తున్నాం తప్ప ఏది కొనుగోలు చేయాలో అర్థం కాని పరిస్థితి. నగరంలో 'ఈనాడు' ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆటో షో ద్వారా అన్ని రకాల మోడళ్ల బైక్‌ల వివరాలు తెలుసుకున్నాం. మాలాంటి వారికి ఈ వేదిక ఎంతో ఉపయోగం.



ఆటోషోలో వినియోగదారుల సందడి

క్రీడా పోటీలు ప్రారంభం

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే : ఫ్లెమింగో ఫెస్టివల్‌ను పురస్కరించుకుని శనివారం జిల్లాస్థాయి క్రీడాపోటీలు సూళ్లూరుపేట జూనియర్ కళాశాల మైదానంలో ప్రారంభమయ్యాయి. పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కబడ్డీ, వాలీబాల్, ఖోఖో నిర్వహించారు. అలాగే మహిళలకు టెన్నికాయిట్, వాలీ



వాలీబాల్ పోటీలు ఆడుతున్న క్రీడాకారులు

బాల్, ఖోఖో పోటీలు జరుగుతున్నాయి. పోటీలు నాలుగు రోజుల పాటు జరగనున్నాయి. విజేతలకు ఫ్లెమింగో ఫెస్టివల్ ముగింపు రోజు బహుమతులు అందజేయనున్నారు. పోటీలను జిల్లా క్రీడాభివృద్ధి సంస్థ ఆధ్వర్యాన నిర్వహిస్తున్నారు. క్రీడలను తిలకించేందుకు పలు ప్రాంతాల నుంచి ప్రేక్షకులు తరలివచ్చారు.

తొలి యూనిట్‌లో 650 మెగావాట్ల ఉత్పత్తి

నేలటూరు(ముత్తుకూరు): నేలటూరులోని శ్రీదామోదరం సంజీవయ్య థర్మల్ కేంద్రం తొలి యూనిట్‌లో శనివారం 650 మెగావాట్ల విద్యుదుత్పత్తి జరిగింది. ప్లాంటును వెలిగించిన 24 గంటల్లో దశలవారీగా ఉత్పత్తిని పెంచారు.

చిన్నారిపై తాత అసభ్య ప్రవర్తన

కోట : మండలంలోని ఓ ప్రాంతంలో మూడేళ్ల చిన్నారిపై స్వయానా తాత శనివారం అసభ్యంగా ప్రవర్తిస్తుండడంతో గుర్తించిన స్థానికులు దేహశుద్ధి చేశారు. మద్యం మత్తులో ఉన్న తాత ఇంట్లో ఉన్న మనుమరాలితో వికృత చేష్టలు చేస్తుండడంపై స్థానికులు ఆగ్రహించారు. ఈ విషయమై ఎస్సై నారాయణరెడ్డిని 'న్యూస్‌టుడే' వివరణ కోరగా తమకు ఫిర్యాదు అందలేదన్నారు.

ఆత్మకూరు

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో రాష్ట్రంలో మొదటి స్థానం

ఆత్మకూరు, న్యూస్‌టుడే : ఆత్మకూరు పురపాలకం స్వచ్ఛ సర్వేక్షణ్ పోటీలో మూడవ తరగతి పురపాలకాల్లో మొదటి స్థానంలో నిలిచింది. రాష్ట్రంలోని అన్ని విభాగాల పురపాలకాల్లో ఆత్మకూరు 10వ స్థానంలో నిలిచింది. ఇప్పటికే స్వచ్ఛ భారత్‌లో జిల్లాలో అగ్రస్థానంలో నిలిచిన విషయం తెలిసిందే. స్వచ్ఛసర్వేక్షణ్ పోటీలో పాల్గొంటున్న పురపాలకాల్లో స్వతంత్ర సంస్థ పురసేవల స్థాయిని లెక్కించింది. ఇందులో ఆత్మకూరు అగ్రస్థానంలో నిలచింది.

పుర సేవలు సజావుగా అందేలా కృషి : ఛైర్‌పర్సన్



చంద్రన్న బీమా బాండ్లు అందజేస్తున్న ఛైర్‌పర్సన్

ఆత్మకూరు, న్యూస్‌టుడే : పురపాలక సేవలు సజావుగా అందేలా కృషి చేస్తున్నట్లు ఆత్మకూరు పురపాలక ఛైర్‌పర్సన్ రాగి వనమ్మ తెలిపారు. టెక్కే ఉర్దూ ప్రాథమిక పాఠశాలలో పురపాలక 16, 17 వార్డుల కౌన్సిలర్లు ఖాదర్‌బాషా, షేక్ రజియాల ఆధ్వర్యంలో జన్మభూమి మావూరు సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు పురపాలకం ద్వారా మేలైన సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. పురపాలకానికి ప్రతిరోజు తాగునీటిని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ చెత్త సేకరణ చేస్తున్నట్లు పేర్కొన్నారు. చెత్తను పురపాలక వాహనాలకు మాత్రమే అందజేయాలని సూచించారు. అర్హులందరికి ఇళ్లు నిర్మించి ఇస్తున్నట్లు తెలిపారు. లేని వారు, దరఖాస్తు చేసుకోనివారు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో పురపాలక వైస్ ఛైర్మన్ చంద్రారెడ్డి, పట్టణ తెదేపా అధ్యక్షుడు డాక్టర్ ఆదిశేషయ్య, మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు వెంకటసుబ్బానాయుడు, కౌన్సిలర్ ఖాదర్‌బాషా మాట్లాడారు. మాజీమంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరు అభివృద్ధి చెందిన తీరును వివరించారు. పురపాలక ఏఈ ప్రసాద్, టీపీవో దేవేందర్, ఇతర అధికారులు మాట్లాడారు. జన్మభూమి ప్రాధాన్య అంశాలు వివరించారు. రేషన్ కార్డులు, చంద్రన్న బీమా బాండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజలు, ఉపాధ్యాయులు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

తరగతి గదులు పూర్తిచేయించాలి



మర్రిపాడులో మాట్లాడుతున్న విద్యార్థి

మర్రిపాడు(సంగం) : ప్రభుత్వ బడిలో చదువుతున్నాం, ప్రైవేటు పాఠశాలకు వెళ్లడం లేదు.. అయితే మేం చదువుకునేందుకు తరగతి గదులు లేవు ఇప్పటికైనా తమకు గదులు నిర్మించాలని సంగం మండలం మర్రిపాడు గ్రామానికి చెందిన ప్రాథమిక పాఠశాల విద్యార్థులు శనివారం కోరారు. ఇక్కడ గ్రామసర్పంచి మాల్యాద్రి అధ్యక్షతన జరిగిన గ్రామసభకు ప్రాథమిక పాఠశాల విద్యార్థులు హాజరయ్యారు. జన్మభూమి కార్యక్రమం గురించి, స్వచ్ఛభారత్ గురించి మాట్లాడారు. వీటితో పాటు వీరు తమ గ్రామంలో ప్రైవేటు పాఠశాలలు లేవని, ఇక్కడి నుంచి ఎవరూ ప్రైవేటు పాఠశాలకు వెళ్లడం లేదని, అందరూ ప్రభుత్వ బడిలో చదువుకుంటున్నారని తెలిపారు. తమ బడిలో తగినన్ని గదులు లేవని, గదుల నిర్మాణం మధ్యలో ఆపివేశారని, వెంటనే పూర్తిచేసి తమకు కేటాయించాలని కోరారు. అధికారులు ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామన్నారు. తహశీల్దారు షఫీమాలిక్, ఇతర అధికారులు హాజరయ్యారు. వెంగారెడ్డిపాళెంలో జరిగిన జన్మభూమి గ్రామసభలో శిశువులకు అన్నప్రాసన కార్యక్రమం జరిగింది. ఎంపీడీవో రఫీఖాన్ పలువురు శిశువులకు అన్నప్రాసన చేయించారు. ఉపసర్పంచి కొండయ్య, జన్మభూమి కమిటీ సభ్యులు ఆనం ప్రసాద్‌రెడ్డి, వీఆర్వో రామకృష్ణారెడ్డి తదితరులు హాజరయ్యారు.

ప్రజాసంక్షేమమే లక్ష్యం

చేజర్ల : జన్మభూమి కార్యక్రమం ద్వారా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువవుతాయని ప్రజలు ఆదాయాన్ని పెంచుకొనేందుకు వెసులుబాటు కలుగుతుందని తహశీల్దారు ఎస్ఎం హమీద్ అన్నారు. చేజర్ల మండలం కొలపనాయుడుపల్లిలో శనివారం నిర్వహించిన జన్మభూమి మావూరు కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, ఆత్మగౌరవం, విద్యాభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా రైతు రుణమాఫీ పత్రాలు, పెట్టుబడి రాయితీ, చంద్రన్న సంక్రాంతి కానుకలు, రేషనుకార్డులు అందజేశారు. శాఖల వారీగా అధికారులు పథకాల గురించి వివరించారు. నెర్నూరు, ఎనమదల గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. ఎంపీడీవో మాణిక్యం, సర్పంచులు పెంచలమ్మ, రత్నమ్మ, మండల అధికారులు పాల్గొన్నారు.

ముందస్తు సంక్రాంతి శోభ

బండారుపల్లి(ఆత్మకూరు గ్రామీణం) : ప్రస్తుతం ఐదో విడత జన్మభూమి-మావూరు రోజువారి కార్యక్రమాలలో భాగంగా నిర్వహించే వివిధ పోటీలలో గ్రామాల్లో ముందస్తు సంక్రాంతి శోభలు కన్పిస్తున్నాయి. గ్రామాల్లో పిల్లలకు, యువకులకు, స్త్రీలకు, పురుషులకు పలు పోటీలు నిర్వహించి అనంతరం బహుమతులు ప్రదానం చేస్తున్నారు. గ్రామస్థాయి అధికారులు, జన్మభూమి కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు ప్రజల్లో అవగాహన కల్పించి వారు ఉత్సాహంగా ఈ పోటీలలో పాల్గొనేలా చేస్తున్నారు. బండారుపల్లి గ్రామంలో శనివారం విద్యార్థులకు గోళీల ఆటలు, స్కిప్పింగ్, పాటల పోటీలు, వయోజనులకు కబడ్డీ పోటీలు, మహిళలకు రంగువల్లులు, మ్యూజికల్ ఛైర్స్ తదితర పోటీలు నిర్వహించారు. దీంతో గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. అనంతరం పోటీలలో పాల్గొన్న విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. బండారుపల్లి గ్రామ సర్పంచి కోసేపల్లి భాగ్యమ్మ, జన్మభూమి కమిటీ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నజీర్ బాషా, ఇతర ఉపాధ్యాయులు, గ్రామ కార్యదర్శి పల్లవోలు భాస్కర్, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.



ముగ్గులు వేస్తున్న మహిళలు

మర్రిపాడులో..

మర్రిపాడు : మర్రిపాడు మండలం చిలకపాడు, అల్లంపాడు, భీమవరంలలో శనివారం జన్మభూమి-మావూరు గ్రామసభలు నిర్వహించారు. వచ్చిన ప్రజలు పింఛన్లు, ఆధార్, రేషన్ కార్డులు లేని వారు, పేర్ల నమోదులో తప్పులున్న వారు అధికారులకు అర్జీల రూపంలో విన్నవించారు. వాటిని సరిచేయాలని కోరారు. రెవెన్యూ సమస్యల గురించి అధికారులకు విన్నవించారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. చంద్రన్న కానుకలు, రేషన్ కార్డులు పంపిణీ చేశారు. వైద్య శిబిరాలు నిర్వహించారు. తహశీల్దారు పద్మావతి, ఎంపీడీవో చంద్రశేఖర్, డాక్టర్ కిషోర్, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పలు శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనే ప్రభుత్వ లక్ష్యం

మురగళ్ల(ఆత్మకూరు గ్రామీణం) : ప్రజలందరికీ మౌలిక సదుపాయాలు సమకూర్చడమే ప్రభుత్వ లక్ష్యం అని మురగళ్ల నోడల్ అధికారి యు.వెంకట్రావ్ తెలిపారు. గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన జన్మభూమి-మావూరు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్రామంలో స్వచ్ఛభారత్, ఆత్మగౌరవంపై ర్యాలీ నిర్వహించారు. ఐసీడీఎస్ అధికారులు పిల్లలకు పుట్టిన రోజు సందర్భంగా కేక్‌లను కోయించారు. అన్నప్రాసనలు చేయించారు. గర్భిణులకు సీమంతాలు చేసి, వారికి సారెలను ఇచ్చారు. రంగువల్లుల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. గ్రామ సర్పంచి టి.సునీత, ఎంపీటీసీ సభ్యులు పెంచలనరసయ్య, ప్రత్యేక అధికారి ఎస్.రవిశంకర్, ఇన్‌ఛార్జ్ ఎంపీడీవో కె. శ్రీనివాసరావు, హౌసింగ్ ఏఈ శాంతకుమార్, నీటిపారుదల ఏఈ రమేష్, ఏఎస్‌డబ్ల్యువో షేక్ ఖాజావలి, మహిమలూరు వైద్యాధికారి డాక్టర్ గోపినాథ్, వెటర్నరి వైద్యులు ప్రసాద్, వ్యవసాయ విస్తరణ అధికారి స్వప్న, గ్రామపెద్దలు, తెదేపా అభిమానులు, జన్మభూమి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు గ్రామీణం : దేపూరు గ్రామంలో అధికారులు జన్మభూమి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. స్వచ్ఛభారత్, ఆత్మగౌరవం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈవోపీఆర్‌డీ కె.చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల్లో అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తుందని తెలిపారు. గ్రామంలో ఆటల పోటీలు నిర్వహించారు. గర్భిణులకు సీమంతాలు చేశారు. మహిళలకు రంగువల్లుల పోటీలను నిర్వహించి ప్రత్యేక బహుమతులు పంపిణీ చేశారు. దేపూరు గ్రామంలో నూతనంగా మంజూరైన 32 రేషన్ కార్డుల ధ్రువపత్రాలను కొన్నింటిని అధికారులు పంపిణీ చేశారు. సర్పంచి చిన్న లక్ష్మయ్య, పంచాయతీరాజ్ ఏఈ తిరుమలయ్య, సాక్షారభారత్ మండల సమన్వయకర్త బ్రహ్మయ్య, ఉద్యాన శాఖ అధికారిణి లక్ష్మి, వీఆర్వో హజరత్తయ్య, ఐసీడీఎస్ అధికారులు, జన్మభూమి కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.





ఆదూరుపల్లి కూడలిలో నడిరోడ్డుపై ఉన్న గొయ్యి.. గొయ్యిలో నింపిన కాంక్రీట్

చేజర్ల మండలం ఆదూరుపల్లి కూడలిలో వాహనదారులకు ప్రమాదకరంగా ఉన్న గొయ్యిపై 'ఈనాడు' వాట్సాప్ చిత్రానికి స్పందించిన పంచాయతీ పాలకవర్గం ఆ గొయ్యిని సిమెంట్ కాంక్రీట్‌తో నింపి పూడ్చివేసింది. దీంతో వాహనదారులకు ఇబ్బందులు తీరనున్నాయి.

-న్యూస్‌టుడే, చేజర్ల

ముంబయి రహదారిపై మురుగు నీటి గుంత



సమస్య : నెల్లూరు-ముంబయి జాతీయ రహదారిపై మురుగునీటితో ఇబ్బందులు అధికంగా ఉన్నాయి. ఈ రహదారి పక్కనే ఉన్న డ్రెయిన్ పూడిపోయినందున డ్రెయిన్‌లో వెళ్లాల్సిన మురుగు నీరు వెలుపలకు వస్తుంది. ఫలితంగా బీఎస్ఎన్ఎల్ కార్యాలయం నుంచి గ్రోమోర్ కేంద్రం వరకు మురుగు నీరు చేరి ప్రజలకు ఇబ్బందికరంగా ఉంది. మురుగునీటితో రహదారిపై గోతులు ఏర్పడ్డాయి.
-వెంకటేశ్వర్లు, సంగం

సమాధానం : ఇక్కడ డ్రెయిన్ పూడిక తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. డ్రెయిన్ ఆక్రమణదారులకు నోటీసులు ఇచ్చాం. త్వరలో పూడిక తొలగిస్తాం. **-ఉదయ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి**

-న్యూస్‌టుడే, సంగం

మహిళా విద్యకు మార్గదర్శి సావిత్రిబాయి

చేజర్ల, న్యూస్‌టుడే : మహిళా సమానత్వం, విద్యాభివృద్ధికి సావిత్రిబాయి పూలే మార్గదర్శి అని ఐక్య ఉపాధ్యాయ రాష్ట్ర మహిళా కార్యదర్శి బి.శ్రీదేవి అన్నారు. సావిత్రిబాయి జయంత్యుత్సవాలను పురస్కరించుకొని చేజర్ల మండలంలోని సీనియర్, ఉత్తమ మహిళా ఉపాధ్యాయులకు శనివారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మండలంలో మహిళా ఉపాధ్యాయుల కృషితో ఆదర్శంగా రూపుదిద్దుకొన్న పాఠశాల గురించి సంఘనాయకులు వివరించారు. ఈ సందర్భంగా పద్మావతమ్మ(చిత్తలూరు), కె. శిరీష(వావిలేరు), పుణ్యవతి,(వావిలేరు ఎస్సీకాలనీ), మాధవి(మాముడూరు), రాధమ్మ(నడిగడ్డ అగ్రహారం), కామేశ్వరమ్మ(ఏటూరు), లతామహేశ్వరి(ఆదూరుపల్లి), షకీల, అపర్ణ(చేజర్ల ఉన్నత పాఠశాల), గిరిజమ్మ(ఆదూరుపల్లి ఉన్నత పాఠశాల), రాములమ్మ(తూర్పుపల్లి ఉన్నత పాఠశాల), ప్రసూన(మాముడూరు ఉన్నత పాఠశాల)లను సన్మానించారు. మహిళా ఉపాధ్యాయుల కృషిని ఎంఈవో కళాధర్ ప్రశంసించారు. జడ్పీటీసీ సభ్యురాలు సల్మాషిరీన్, యూటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవిబాబు, మండల నాయకులు ఎ.సుబ్రహ్మణ్యం, వెంకటకృష్ణారెడ్డి, రమణయ్య, బుజ్జయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మహిళా ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య నాయకులు

ఆత్మకూరు

క్రమబద్ధీకరణ పట్టాల పంపిణీ

ఆత్మకూరు, న్యూస్‌టుడే : ఆత్మకూరు పురపాలకంలో ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకొన్నవారికి జాయింట్ కలెక్టర్ ఇంతియాజ్ పట్టాలను పంపిణీ చేశారు. ఆత్మకూరు పురపాలకంలో 750 మంది పెట్టుకొన్న క్రమబద్ధీకరణ దరఖాస్తులు పరిశీలించి అర్హమైనవిగా తేల్చారు. వాటిలో 450 మందికి శనివారం నెల్లూరులో పట్టాలను అందజేశారు. తహశీల్దారు సుబ్బయ్య, కమిషనర్ శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

బాలలు.. క్రీడాజ్యోతులు

పలు పోటీల్లో విజయాలు

గ్రామీణ బాలలు.. రెక్కాడితేగాని డొక్కాడని కూలీల ఇంట పుట్టి క్రీడల్లో మేటిగా నిలుస్తున్నారు. తల్లిదండ్రులకు, చదువుకుంటున్న పాఠశాలలకు పేరు తెస్తున్నారు. సరైన క్రీడా ప్రాంగణాలు, పరికరాలు, దుస్తులు లేకున్నా తమ నైపుణ్యానికి అవేవి అడ్డు కాదని నిరూపిస్తూ ప్రతి పోటీలో తమదైన శైలిలో ఆడుతూ వ్యాయామ ఉపాధ్యాయులు నేర్పిన మెలకువలతో విజేతలై వస్తున్నారు. ఆటల్లో వీరి ఆసక్తిని గుర్తించిన గ్రామస్థులు, ఉపాధ్యాయులు ఆర్థికంగా చేయూతనందిస్తూ భుజం తట్టి ప్రోత్సహిస్తున్నారు. దాంతో పోటీల్లో పతకాల పంట పండిస్తున్నారు. జిల్లాలోనే రేవూరు పాఠశాల నుంచి విద్యార్థినులు జాతీయ స్థాయి సెపక్‌తక్రా ఆటల్లో గుర్తింపు తెచ్చుకున్నారు.

న్యూస్‌టుడే, సోమశిల

గత నెలలో ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన 96వ గ్రిగ్స్‌లో అనంతసాగరం మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పలు ఆటల్లో పతకాలు సాధించారు. రేవూరు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు హ్యాండ్‌బాల్, త్రోబాల్, కబడ్డీ, రెజ్లింగ్‌లో సత్తా చాటారు. అథ్లెటిక్స్‌లో వెంకటకృష్ణయ్య ఛాంపియన్ షిప్ సాధించారు. రెజ్లింగ్‌లో స్వరాజ్, శ్రీను విజేతలుగా నిలవగా, అథ్లెటిక్స్‌లో బహు కిరణ్, సెపక్‌తక్రాలో రేవతి, పూజిత, హైజంప్‌లో హర్షవర్ధన్ విజేతలుగా నిలిచి పాఠశాలకు మంచి గుర్తింపు తెచ్చారు.

- మండలంలోని సోమశిల గురుకులానికి చెందిన విద్యార్థులూ గ్రిగ్స్ పోటీలలో పతకాలు సాధించారు. కబడ్డీ పోటీల్లో విజేతలుగా నిలిచారు. ఉప్పలపాడు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు బాలవెంకయ్య, గణేష్, నరేష్, విజయ, శంకర్, వెంకటేష్, కల్యాణ్, హేమంత్ జూనియర్ వాలీబాల్ విభాగంలో గుర్తింపు తెచ్చారు. సోమశిల జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు వాలీబాల్ పోటీల్లో ప్రథమ స్థానం సాధించారు. ఉదయ్‌కిరణ్, శ్రీకాంత్, నాగబాబు, లక్ష్మి జట్టు ఆటలో నైపుణ్యం ప్రదర్శించారు.




గ్రిగ్స్‌లో విజేతలైన ఉప్పలపాడు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు




రేవూరు విద్యార్థులను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయుడు

ప్రత్యేక శిక్షణ : రేవతి, రేవూరు




సెపక్‌తక్రా ఆటలో మంచి నైపుణ్యం ప్రదర్శిస్తున్నాం. పాఠశాలలో చదువులతోపాటు ఆటలకూ ప్రాధాన్యం ఉంది. దాంతో గల్లీ నుంచి దిల్లీ వరకు జరిగే ఆటల్లో పాల్గొని పతకాలు తెస్తున్నాం. సెపక్‌తక్రా కోసం వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రత్యేకంగా బాలికలకు శిక్షణ ఇస్తున్నారు. దాంతో ఆటలో మెలకువలు నేర్చుకుని మెరుగైన ప్రతిభ చూపుతున్నాం. మా ప్రతిభను గుర్తించి అధికారులు ప్రోత్సహిస్తే రేవూరు పాఠశాలకు గుర్తింపు తెస్తాం.

అథ్లెటిక్స్‌లో పతకాలు — హర్షవర్ధన్, రేవూరు




అథ్లెటిక్స్‌లో పతకాల పంట పండిస్తున్నాం. సరైన ఆట స్థలం, క్రీడా పరికరాలు అందుబాటులో ఉంటే ఆటల్లో మరింత ప్రతిభ చూపుతాం. హైజంప్, లాంగ్‌జంప్‌తోపాటు పరుగుపందెంలో పతకాలు సాధించాం. వ్యాయామ ఉపాధ్యాయునితోపాటు ప్రధానోపాధ్యాయుని తోడ్పాటు కారణంగా ఆటల్లో రాణిస్తున్నాం.

ఉపాధ్యాయుల ప్రోత్సాహంతోనే — పూజిత



ఆటల్లో మెరుగైన ప్రతిభ చూపేందుకు ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉంది. ఆట స్థలం చదును చేయించడంతోపాటు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం, ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు ఆర్థికంగా చేయూత ఇవ్వడంలో ఉపాధ్యాయులతోపాటు గ్రామస్థుల కృషి ఎంతో ఉంది. దాంతో పేద విద్యార్థులు సైతం ఆటల్లో పతకాలు సాధిస్తున్నారు. ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తే మంచి ఫలితాలు సాధిస్తాం.


పాఠశాలకు గుర్తింపు — వెంకటకృష్ణ



గ్రిగ్స్ పోటీల్లో అథ్లెటిక్స్ విభాగంలో పాఠశాలకు గుర్తింపు తెచ్చాం. పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు హ్యాండ్‌బాల్, త్రోబాల్, రెజ్లింగ్‌లో మెరుగైన ప్రతిభ చూపారు. బాలికలు సెపక్‌తక్రాలో సత్తా చాటుతున్నారు. ఆటల్లో మెరుగైన ప్రతిభ చూపుతున్న విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఏర్పాటు చేసి ప్రోత్సాహం అందిస్తే మరిన్ని పతకాలు సాధిస్తాం

వాలీబాల్‌లో మరింత ప్రతిభ

–ఉదయ్‌కిరణ్, సోమశిల



గ్రిగ్స్‌లో నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో సోమశిల పాఠశాల నుంచి మెరుగైన ప్రతిభ చూపాం. వ్యాయామ ఉపాధ్యాయుడు నేర్పిన మెలకువలు పాటించడంతో ఆటపై పట్టు సాధించాం. పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కుల లక్ష్యంతోపాటు ఆటల్లో సత్తా చాటుతూ వాలీబాల్‌లో ప్రథమ స్థానం సంపాదించాం.

ఎస్‌డబ్ల్యూఎఫ్ ధర్నా

ఆత్మకూరు గ్రామీణం, న్యూస్‌టుడే : మోటారు వెహికల్ చట్ట సవరణకు నిరసనగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎస్‌డబ్ల్యుఎఫ్ కార్మికసంఘం నాయకులు ఆత్మకూరు డిపో ముందు ధర్నా చేశారు. డిపో ముందు శనివారం నిర్వహించిన కార్యక్రమంలో కార్యదర్శి మహ్మదాలి మాట్లాడుతూ ఎం.వి చట్ట సవరణ బిల్లులను కేంద్రప్రభుత్వం రాజ్యసభలో ఆమోదానికి పెట్టనున్నదని తెలిపారు. ఈ బిల్లు చట్టరూపం దాల్చితే ఆర్టీసీ కనుమరుగు అవుతుందని తెలిపారు. అనంతరం డిపో మేనేజర్‌కు మెమోరాండం ఇచ్చారు. నాయకులు పఠాన్ హయాత్ బాష, పెంచలరావు, శ్రీనివాసులు, ఏఎల్‌పీ రాజు, జి.వెంగళరావు తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న ఆర్టీసీ కార్మికులు

ఆత్మకూరులో క్రీడల పోటీలు

ఆత్మకూరు, న్యూస్‌టుడే : వివేకానంద జయంతి ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 9, 10, 11, 12 తేదీలలో క్రీడల పోటీలు నిర్వహిస్తున్నట్లు భాజపా పట్టణ అధ్యక్షుడు కరటంపాటి సుధాకర్ తెలిపారు. 100, 200, 400, 800 మీటర్ల పరుగు, షాట్‌పుట్, డిస్క్‌త్రో, జావలిన్‌త్రో, హైజంప్, లాంగ్‌జంప్, ట్రిపుల్‌జంప్, కబడ్డీ, ఫుట్‌బాల్ తదితర క్రీడల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగల యువతీయువకులు తమ పేర్లు నమోదు చేయించుకోవాలని సూచించారు. వివరాలకు 9951683848, 8466075880లను సంప్రదించాలని సూచించారు.

చేయి చేయి కలిపారు.. అంధకారాన్ని తొలగించారు

ఆ దళితవాడ అంధకారంలో మగ్గుతుంది. దానికి వెలుతురు అందించాలనే స్పృహ ఎవరిలో లేదు. దీంతో దళితవాడకు చెందిన యువకులే మేము సైతం అంటూ ముందుకు కదిలారు. ఫలితంగా అక్కడ చీకటి తొలగింది. వెలుతురు నిండింది. సంగం మండలం మర్రిపాడు గ్రామంలో ఈ ఘటన చోటు చేసుకుంది.

న్యూస్‌టుడే, సంగం

మర్రిపాడు గ్రామం దళితవాడతో ప్రారంభమవుతుంది. ఈ గ్రామానికి ప్రారంభంలోనే ఉన్న ఈ దళితవాడలో వంద కుటుంబాలకు చెందిన ప్రజలు నివసిస్తున్నారు. ఇక్కడ మౌలిక వసతులు లేవు. సిమెంటు రహదారులు లేవు. మురుగు నీటి కాలువలు లేవు. విద్యుత్తు స్తంభాలున్నాయి. వాటికి వీధి దీపాలు ఉన్నాయి. వెలిగి ఎన్నాళ్లో అయింది. ప్రజలు చీకట్లో మగ్గుతున్నారు. వీధి దీపాలు ఏర్పాటు చేయాల్సిన గ్రామపంచాయతీ పాలకవర్గం పట్టించుకోలేదు. ఎన్నోసార్లు దళితవాడ ప్రజలు పంచాయతీ పెద్దలకు, అధికారులకు తమ గోడు తెలిపారు. వీధి దీపాలు వేయించాలని కోరారు. అయినా స్పందించిన వారు లేరు. ఫలితంగా రాత్రిపూట ఇక్కడ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతుండేవారు.

మేము సైతం అంటూ : చివరకు ఇక్కడ పరిస్థితులు మార్చాలని, చీకటిని పారదోలి వెలుగులు నింపాలని దళితవాడకు చెందిన యువకులు సంకల్పించారు. అందరితో మాట్లాడారు. మన దళితవాడలో చీకటిని మనమే తొలగించుకోవాలనుకున్నారు. అందరూ కలిసి విరాళాలు వేసుకున్నారు. విద్యుత్తు దీపాలు కొనుగోలు చేశారు. ఇక్కడ ఉన్న 50 విద్యుత్తు స్తంభాలకు 50 దీపాలను అమర్చారు. ఫలితంగా చీకట్లు తొలిగాయి. ప్రజల ఇబ్బందులు తొలిగాయి. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తమ దళితవాడకు మౌలిక వసతులు కల్పించాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు.



వీధి దీపాలు ఏర్పాటు చేసుకుంటున్న దళితవాడ వాసులు.. వెలుగుతున్న వీధి దీపం

డిస్క్‌త్రోలో ప్రతిభ చూపిన పవిత్ర

తరుణవాయి(సంగం), న్యూస్‌టుడే : సంగం మండలం తరుణవాయి జి.ప.ఉన్నత పాఠశాల విద్యార్థి ఎ.పవిత్ర డిస్క్‌త్రోలో ప్రతిభ చూపింది. ఆత్మకూరులో జరిగిన గ్రిగ్ పోటీల్లో సీనియర్ బాలికల విభాగంలో పవిత్ర ప్రథమస్థానం సాధించింది. తరుణవాయిలోని ఉన్నత పాఠశాలలో పవిత్రను ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, వ్యాయామ ఉపాధ్యాయురాలు శ్రీదేవి, ఇతర ఉపాధ్యాయులు శనివారం అభినందించారు. మరిన్ని విజయాలు సాధించాలని కోరారు.



పవిత్రను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయులు

నేడు ఆత్మకూరులో 5కే రన్

ఆత్మకూరు గ్రామీణం, న్యూస్‌టుడే : ఐదో విడత జన్మభూమి సందర్భంగా ఆత్మకూరులో 5 కిలోమీటర్ల పరుగుపందెం నిర్వహించనున్నట్లు ఆత్మకూరు ఎంఈవో షేక్ నజీర్ బాషా తెలిపారు. ఆయన మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో ఆదివారం ఉదయం 7 గంటలకు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి 5కే పరుగు పందెం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ పరుగు పాఠశాల నుంచి పట్టణంలోని మేదరమెట్ట, సత్రం సెంటర్, బీఎస్సార్ సెంటర్ మీదుగా నెల్లూరుపాళెం కూడలి వద్ద ముగుస్తుందని తెలిపారు. కార్యక్రమానికి మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల ఉన్నత అధికారులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ 5కే పరుగు పందానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, యువకులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

మధ్యవర్తులను ఆశ్రయించవద్దు : ఎస్సై

అనంతసాగరం(సోమశిల), న్యూస్‌టుడే : అనంతసాగరం పోలీసుస్టేషన్ పరిధిలోని కేసుల్లో మధ్యవర్తులను ఆశ్రయించకుండా నేరుగా పోలీసుస్టేషన్‌కు వస్తే బాధితులకు న్యాయం చేస్తామని ఎస్సై రఘునాథరావు తెలిపారు. కేసుల్లో న్యాయం చేస్తామని మధ్యవర్తులు రంగప్రవేశం చేయటంతో బాధితులు నష్టపోతున్నట్లు చెప్పారు. యువత చట్టాలను గౌరవించాలని అన్నారు.

అభయాంజనేయ స్వామికి ఆకుపూజ

సంగం, న్యూస్‌టుడే : సంగంలోని అభయాంజనేయస్వామి ఆలయంలో ధనుర్మాస పూజల సందర్భంగా శనివారం ఆంజనేయస్వామికి ఆకుపూజ కార్యక్రమం జరిగింది. అర్చకులు మహేష్ స్వామి వారికి పూజలు చేశారు. తమలపాకులతో స్వామివారి మూలవిరాట్‌ని అలంకరించారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేసి, నైవేద్యాలు సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



ఆంజనేయ స్వామికి పూజ చేస్తున్న దృశ్యం

విద్యార్థులకు ఉపకరణాల పంపిణీ

ఆత్మకూరు, న్యూస్‌టుడే : చేజర్ల వీరయ్య సేవలు స్ఫూర్తిదాయకమని మురగళ్ల తెదేపా నాయకులు శ్రీనివాసులు నాయుడు అన్నారు. ఆత్మకూరు మండలం మురగళ్లకు చెందిన చేజర్ల వీరయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు చేజర్ల కృష్ణయ్య విద్యార్థులకు నోటుపుస్తకాలు, ఉపకరణాలు పంపిణీ చేశారు. వీరయ్య 25వ వర్ధంతి సందర్భంగా మురగళ్ల ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఈ కార్యక్రమం చేపట్టారు. ప్రధానోపాధ్యాయులు సీతారామశాస్త్రి, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



ఉపకరణాలు పంపిణీ చేస్తున్న హెచ్‌ఎం, దాతలు

గూడూరు

నేడు చిల్లకూరులో 5కే రన్

చిల్లకూరు, న్యూస్‌టుడే: చిల్లకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి జాతీయ రహదారి కూడలి వరకు ఆదివారం 5కే రన్ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో యన్. విజయేంద్రకుమార్ తెలిపారు. కార్యక్రమం ఉదయం 6.30 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ దేవసేన

అభివృద్ధి పథంలో ప్రతి పల్లె : ఎమ్మెల్యే

పారిచర్ల(గూడూరుగ్రామీణం), న్యూస్‌టుడే : గతంలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి పనులు ప్రస్తుతం తెదేపా ప్రభుత్వం అన్ని రంగాల ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు దరిచేర్చుతూ ఉందని గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ తెలిపారు. గూడూరు మండలం పారిచర్ల గ్రామంలో డీటీ శైలకుమారి ఆధ్వర్యంలో శనివారం జన్మభూమి మావూరు కార్యక్రమాన్ని నిర్వహించారు. సమావేశంలో తొలుత జన్మభూమి మావూరు ప్రతిజ్ఞను అందరూ చేశారు. అనంతరం ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ మాట్లాడుతూ ప్రజల ముందుకు ప్రభుత్వం వచ్చి సమస్యలను పరిష్కరించేందుకు తెదేపా ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు నాయుడు 5వ విడత జన్మభూమి మావూరు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పార్టీలతో పని లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరి ప్రభుత్వ సంక్షేమ పథకం చేరాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వం చెప్పింది చేస్తుందని దీనికి అందరు రుణపడి ఉండాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరి రేషన్‌కార్డు, పింఛన్, ఇళ్లు మంజూరు చేసేలా, ఎవరైనా అనారోగ్యంతో బాధపడుతుంటే సీఎం సహాయనిధి నుంచి నగదును మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. పారిచర్ల గ్రామంలోని రోడ్ల అబివృద్ధికి రూ. 20 లక్షలను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం గర్భిణులకు సీమంతం నిర్వహంచారు. సీఎం సహాయ నిధి మంజూరైన చెక్కులు, రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు పద్మ, వైస్ ఎంపీపీ శ్రావణి, ఏవో నాగమోహన్, ఎంఈవో సూర్యనారాయణ, హౌసింగ్ ఏఈ చంద్రశేఖర్‌రాజు, సర్పంచి వెంకటేశ్వర్లురాజు, తెదేపా గూడూరు మండలఅధ్యక్షుడు వెంకటేశ్వర్లురాజు, నాయకులు భాస్కర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రామయ్య, మల్లికార్జున్‌రెడ్డి, నాగరాజు, శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు, తెదేపా నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సునీల్‌కుమార్



మహిళలకు సీమంతాలు చేస్తున్న జడ్పీటీసీ సభ్యురాలు పద్మ

సంక్షేమ పథకాల అమలుకు ప్రత్యేక కార్యాచరణ

గూడూరుగ్రామీణం, న్యూస్‌టుడే : తెదేపా ప్రభుత్వంలోనే పేద ప్రజల సంక్షేమ పథకాలను అమలు చేయడానికి ప్రత్యేక కార్యాచరణ ఏర్పాటు చేశామని గూడూరు మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొనక దేవసేన తెలిపారు. గూడూరు పురపాలక సంఘం పరిధిలోని చిల్లకూరుశేషమ్మ పాఠశాలలో శనివారం 15, 16, 17 తదితర వార్డుల్లో జన్మభూమి మావూరు కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి నిర్వహించారు. తొలుత జన్మభూమి మావూరు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న జన్మభూమి కార్యక్రమంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను దరి చేర్చడమే లక్ష్యంగా అధికారులు అందరూ కృషి చేస్తున్నారని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పట్టణంలోని ప్రతి పేదవాడికి హౌస్ ఫర్ ఆల్ పథకం కింద ఇళ్లు మంజూరు, అర్హులైన వారికి రేషన్ కార్డులు, పింఛన్లు, రుణాలు తదితర వాటిని ప్రభుత్వం ప్రజల వద్దకే చేరేలా చూస్తుందని సూచించారు. సంక్రాతి కానుకలను పంపిణీ చేసి, గర్భిణులకు సీమంతం చేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సీడీపీవో ఉమామహేశ్వరీ, కౌన్సిలర్లు పావని, విజయమ్మ, పులిమి శ్రీనివాసులు, శ్రీదేవి, షంషీర్, ఆస్మా, రాజేశ్వరమ్మ, భానుప్రకాష్, భారతి, మురళీకృష్ణ, రమేష్, కల్పన, డాక్టర్ జెట్టి రమేష్, వివిధ శాఖల అధికారులు, తెదేపా నాయకులు ఉన్నారు.



కోట : వెంకన్నపాళెంలో సామూహిక సీమంతాలు నిర్వహిస్తున్న దృశ్యం

అర్జీల స్వీకరణ

వెంకన్నపాళెం, గూడలి (కోట), న్యూస్‌టుడే : కోట మండలం గూడలి, వెంకన్నపాళెం గ్రామాల్లో శనివారం జన్మభూమి - మాఊరు నిర్వహించారు. వెంకన్నపాళెంలో తహశీల్దారు రాజ్యలక్ష్మి, అధికారులు ప్రజలు వద్ద నుంచి అర్జీలు స్వీకరించారు. వెంకన్నపాళెంలో పొదుపు సంఘంలో జరిగిన నిధులు స్వాహాపై న్యాయం చేయాలని అధికారులకు వినతులు చేశారు. పలు సమస్యలు వివరించారు. మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యాన గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. చిన్న పిల్లలకు అన్న ప్రాసనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు మధుసూదనరావు, సర్పంచి విజయలక్ష్మి, పలువురు ప్రజా ప్రతినిధులు, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు. గూడలిలో జరిగిన జన్మభూమిలో ప్రజలు వద్ద నుంచి అధికారులు అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

జన్మభూమి సభలతో పేదలకు ఫలాలు

దుగరాజపట్నం, తిరుమూరు (వాకాడు), న్యూస్‌టుడే : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేపట్టిన జన్మభూమి - మా ఊరు గ్రామసభల ద్వారా పేదలకు రేషన్‌కార్డులు, పింఛన్లు వంటి ఫలాలు అందుతున్నాయని తెదేపా వాకాడు మండల ప్రధాన కార్యదర్శి దుగరాజపట్నం సర్పంచి దోసకాయల కృష్ణమూర్తి అన్నారు. శనివారం మండలంలోని దుగరాజపట్నం, తిరుమూరు గ్రామాల్లో ఐదో విడత జన్మభూమి గ్రామసభలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని పేదలకు ప్రభుత్వం పక్కా గృహాలు మంజూరు చేసిందని వాటిని త్వరితగతిన నిర్మాణాలు చేపట్టాలన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులు భారతమాత, జాతీయ నాయకుల వేషధారణలతో వేసిన నృత్యాలు అలరించాయి. ప్రజలకు చంద్రన్న కానుకలు, రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ముగ్గుల పోటీలు జరిగాయి. అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు, పోషకాహార పదార్థాల ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లావణ్య, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

పరిష్కారం కానున్న సమస్యలు : గ్రామాల్లో జరుగుతున్న జన్మభూమి - మా ఊరు కార్యక్రమాలతో పల్లెల్లో నెలకొన్న పలు సమస్యలు పరిష్కారం అవుతున్నాయని తెలుగు యువత వాకాడు మండలం అధ్యక్షుడు కుంచం దయాకర్ అన్నారు. శనివారం జరిగిన జన్మభూమి సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం సామూహిక సీమంతాలు, బాలామృతం పంపిణీ కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రమీలారాణి, ఏఈ పీఆర్ కృష్ణబాబు, ఎంఈవో బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు నృత్య ప్రదర్శనలు, మహిళల ముగ్గుల పోటీలు జరిగాయి.





వాకాడు : దుగరాజపట్నంలో భారతమాత వేషధారణలో ఉన్న చిన్నారిని అభినందిస్తున్న సర్పంచి, తహసీల్దార్.. తిరుమూరులో సామూహిక సీమంతాల్లో పాల్గొన్న దయాకర్





చిల్లకూరు : సమస్యను అధికారులకు విన్నవిస్తున్న నెలబల్లిరెట్టపల్లి యువకులు.. కమ్మవారిపాలెంలో గర్భిణులను ఆశీర్వదిస్తున్న తెదేపా నాయకులు

సమస్యల వెల్లువ

నెలబల్లిరెట్టపల్లి, కమ్మవారిపాలెం, తొణుకుమాల (చిల్లకూరు), న్యూస్‌టుడే : మండలంలోని నెలబల్లిరెట్టపల్లి, కమ్మవారిపాలెం, తొణుకుమాల గ్రామాల్లో శనివారం అధికారులు నిర్వహించిన 'జన్మభూమి-మాఊరు' గ్రామసభల్లో సమస్యలు వెల్లువెత్తాయి. అర్హత కల్గిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలు అందుతాయని నాయకులు, అధికారులు ప్రకటిస్తున్నా క్షేత్రస్థాయిలో అవి అమలుకు నోచుకోవడంలేదని ప్రజలు పెదవి విరిచారు. మండలంలోని నెలబల్లిరెట్టపల్లిలో ఎంపీడీవో ఎన్. విజయేంద్ర కుమార్ ఆధ్వర్యాన నిర్వహించిన గ్రామసభలో యువకులు పాల్గొని క్రీడా ప్రాంగణానికి స్థలం కేటాయించాలని విన్నవించారు. ఆటస్థలం లేకపోవడంతో యువత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. గ్రామం మధ్యలో ఉన్న కోనేరులో నీరు నిల్వచేరి దోమలకు ఆవాసంగా మారిందని, తద్వారా వ్యాధులు ప్రబలుతున్నాయని అధికారుల దృష్టికి తెచ్చారు. కోనేరును అభివృద్ధిచేసేందుకు చొరవ చూపాలని కోరారు. స్థానిక సర్పంచి అన్నం రెడ్డి సునీతమ్మ, తెదేపా నాయకులు శ్రీనివాసులురెడ్డి, రమేష్ రెడ్డి పాల్గొన్నారు. కమ్మవారిపాలెంలో వ్యవసాయాధికారి ఇ. వెంకటరమణ నేతృత్వాన గ్రామ సభను నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను, అభివృద్ధికోసం నిర్దేశించుకున్న లక్ష్యాలను ప్రజలకు తెలియజేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యాన గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. తెదేపా చిల్లకూరు మండల అధ్యక్షుడు జానకిరామిరెడ్డి, స్థానిక, ఓడూరు సర్పంచులు కలిచేటి సుమతి, పి. శ్రీరామచంద్రయ్య, వల్లిపేడు ఎంపీటీసీ సభ్యుడు దొడ్ల నాగరాజు, నాయకులు పట్టాభిరెడ్డి, ప్రభాకర్, శ్రీనివాసులురెడ్డి, పచ్చా వెంకటేశ్వర్లునాయుడు తదితరులు గర్భిణులకు పసుపు, కుంకుమ, పూలు పండ్లు ఇచ్చి ఆశీర్వదించారు. తొణుకుమాలలో తహశీల్దార్ కేవీ రమణయ్య ఆధ్వర్యాన జన్మభూమి-మాఊరు గ్రామసభను నిర్వహించి ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. పలువురు ప్రజాప్రతినిధులు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

నిరుపేద వృద్ధులకు శాశ్వత సాయం : ఎంపీపీ

ఉప్పలమర్తి(చిట్టమూరు), న్యూస్‌టుడే : నిరుపేద వృద్ధులకు శాశ్వతంగా గుర్తుండి పోయేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందని వృద్ధులను పెద్ద కొడుకులాగా నెలనెల ఆదుకుంటున్నారని ఎంపీపీ మంజుల అభిప్రాయం వ్యక్తం చేశారు. శనివారం ఉప్పలమర్తి, మెట్టు గ్రామ పంచాయతీల్లో సర్పంచులు మురళి, అంకమ్మల అధ్యక్షతన జన్మభూమి మాఊరు గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీల్లో ఇప్పటివరకు చేసిన అబివృద్ధి పనులపై వివరించారు. ప్రభుత్వం కష్టాల్లో ఉన్నప్పటికి నెలనెల వృద్ధులు వికలాంగులకు పింఛన్లు, కల్యాణ లక్ష్మి పథకం పేరిట ఎస్సీ, ఎస్టీ, బీసీల పిల్లలకు పెళ్లికానుకలు చంద్రన్నబీమా, చంద్రన్న కానుకలు, దివ్యదర్శనయాత్రల పేరుతో పుణ్యక్షేత్రాలు పర్యటనలువంటి కార్యక్రమాలు తెదేపా ప్రభుత్వం నిర్వహిస్తోందని తెలిపారు. ఎన్టీఆర్ వైద్య సేవ పథకం పేరిట పేదలకు ఆరోగ్య భద్రత కల్పిస్తామన్నారు. గ్రామాల్లో సాగునీటి సమస్యలపై అధికారులకు ఫిర్యాదులు చేశారు. ఎంపీడీవో సురేష్‌బాబు, తహసీల్దార్ చంద్రశేఖర్, తెదేపా చిట్టమూరు మండల అధ్యక్షుడు కిషోర్‌నాయుడు, ప్రధాన కార్యదర్శి చిన్నారావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు బలరామయ్య, శ్రీనివాసులురెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు పద్మమ్మ, అన్ని శాఖల అధికారులు నాయకులు జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గూడూరు

విద్యార్థులకు ప్రతిభా పోటీలు

తిన్నెలపూడి(కోట), న్యూస్‌టుడే: కోట మండలం తిన్నెలపూడి ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. విజేతలకు జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో బహుమతులు అందజేస్తామని ప్రధానోపాధ్యాయుడు విజయభాస్కర్ తెలిపారు.

సీఎం దృష్టికి గంగజలాల సరఫరా సమస్య

గూడూరుగ్రామీణం, న్యూస్‌టుడే : గూడూరు నియోజకవర్గంలోని సుమారు 50 వేల ఎకరాల్లో వరి పంటను రైతులు సాగు చేస్తున్నారు, అయితే ప్రస్తుతం సాగునీరు లేక తీవ్ర ఇబ్బందుల్లో అన్నదాతలు ఉన్నారని సీఎం చంద్రబాబునాయుడుకు గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ శనివారం విన్నవించారు. నెల్లూరులో జరిగిన జన్మభూమి మావూరు కార్యక్రమానికి సీఎం రావడంతో ఎమ్మెల్యే జిల్లాకు చెందిన మంత్రులు నారాయణ, సోమిరెడ్డితో కలిసి సీఎంను కలిశారు. ప్రస్తుతం తెలుగు గంగ జలాలు గూడూరు నియోజకవర్గంలో చెరువులకు సాగునీటికి సరఫరా చేయాల్సి ఉన్నా అనేక కారణాలతో ఇంకా సాగునీటికి ఇవ్వకపోవడంతో అధికంగా పంటలు ఎండుముఖం పట్టేదశలో ఉన్నాయని, గూడూరు నియోజకవర్గంలోని చెరువులకు, స్వర్ణముఖీ బ్యారేజికి నీటిని ఇచ్చి ఆదుకోవాని ఎమ్మెల్యే సీఎంను కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని పలువురు నాయకులు ఉన్నారు.

మీరూ స్పందించండి

మీరు ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై స్పందించండి. అధికార యంత్రాంగం దృష్టికి తీసుకువెళ్లేందుకు 'ఈనాడు' వేదికగా నిలుస్తుంది. మీరు చేయాల్సిందల్లా సమస్యను ఫోటో తీసి, పరిస్థితిని క్లుప్తంగా వివరించి వాట్సప్ ద్వారా మీ పేరుతో పంపడమే

వాట్సప్ నెంబర్లు

గూడూరు గ్రామీణం : 93944 50128	గూడూరు పట్టణం : 85002 02046
కోట : 80085 73959	చిల్లకూరు : 80085 73958
వాకాడు : 94407 30794	చిట్టమూరు : 94418 63089



ప్రశ్న: కోట అడ్డరోడ్డు సమీపంలోని ఆర్టీసీ బస్సు షెల్టరు సమీపంలో రోడ్డు గుంతలు పడి అధ్వానంగా మారింది. వర్షం వస్తే ప్రయాణికులు బస్సు షెల్టరులోకి వెళ్లాలంటే ఇబ్బందే. ర.భ అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలి. **- కనకరావు, కోట**

సమాధానం: ప్రతిపాదనలు పంపి మరమ్మతులు చేయిస్తాం. - చంద్రశేఖరరెడ్డి, ర.భ ఏఈ

ప్రశ్న: శ్యాంసుందరపురంలోని చేతి పంపు పదేళ్ల కింద పాడైపోయింది. అప్పటి నుంచి మరమ్మతులు చేయలేదు. ఆత్యవసర పరిస్థితుల్లో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు స్పందించి చేతిపంపునకు మరమ్మతులు చేయాలి. - సుబ్బయ్య, శ్యాంసుందరపురం

సమాధానం: పరిశీలించి అవసరం మేరకు మరమ్మతులు చేస్తాం **- భావనారాయణ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ**





ప్రశ్న: విద్యానగర్‌లోని ర.భ రోడ్డు గుంతలమయమై అధ్వానంగా ఉంది. రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరమ్మతులు చేయాలి. **- గాంధీ, కోట**

సమాధానం: త్వరలోనే మరమ్మతులు చేయిస్తాం. **- కుమార్. ర.భ డీఈ**



ప్రశ్న: కొత్తపాళెం సమీపంలోని చల్లకాలువ వంతెన పక్కనే భూగర్భ అంతర్జాల తీగలు వేసేందుకు గుంతలు తవ్వారు. నెల రోజులుగా అలాగే ఉంచేశారు. పూడ్చలేదు. వాహనాలు గుంతల్లో పడి ప్రమాదానికి గురవుతున్నాయి. గుంతలు పూడ్చి ప్రమాదాలను నివారించాలి

- బాబురావు, కొత్తపాళెం

సమాధానం: గుంతలను పూడ్చివేస్తాం. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూస్తాం. **- చంద్రశేఖరరెడ్డి, ఏఈ**

- కోట, విద్యానగర్, కొత్తపాళెం(కోట), న్యూస్‌టుడే

వ్యక్తిత్వ వికాసం ముఖ్యం



జ్యోతి వెలిగిస్తున్న జనార్దన్‌రెడ్డి

గూడూరుగ్రామీణం, న్యూస్‌టుడే : ప్రతి విద్యార్థికి చదువులో మార్కులు, ర్యాంకుల ఎంత ముఖ్యమో అంతే వ్యక్తిత్వ వికాసం ముఖ్యమని గూడూరు పట్టణానికి చెందిన డాక్టర్ జనార్దన్‌రెడ్డి తెలిపారు. గూడూరు పట్టణంలోని డీఎన్‌ఆర్ కమ్యూనిటీ హాల్‌లో రోటరీ క్లబ్, ఇన్నర్ వీల్ క్లబ్ సంయుక్తంగా రోటరీ కల్చరల్ ఫెస్టివల్‌ను ప్రారంభ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షుడు పసుపులేటి మునిరాజా మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటుగా సంగీతం, సాహిత్యం, నాట్యం తదితర రంగాల్లో కూడా అభిరుచి పెంచుకొని ఉన్నతంగా రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు ప్రభ, రోటరీ క్లబ్ ప్రతినిధులు బాలకృష్ణంరాజు, మునిగిరీష్, శ్రీకాంత్‌రెడ్డి, డాక్టర్ రోహిణి, దశరథరామిరెడ్డి, నాగేంద్రప్రసాదు, సుందర రామిరెడ్డి, జానకిరామిరెడ్డి, విష్ణువందన తదితరులు ఉన్నారు.

కాళ్లు లేకుండా జన్మించిన లేగదూడ



నాలుగు కాళ్లు లేకుండా జన్మించిన లేగదూడ

కల్లూరు(వాకాడు), న్యూస్‌టుడే : వాకాడు మండలం కల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలోని పల్లిపాలెం గ్రామంలో రైతు గండవరం వెంకటేశ్వర్లు నివాసంలో శనివారం ఉదయం ఓ గేదెకు నాలుగు కాళ్లు లేని ఓ లేగదూడ జన్మనిచ్చింది. అయితే ఆ లేగదూడను బాలిరెడ్డిపాలెం పశు వైద్యాధికారి ఉదయ చైతన్య పరీక్షలు జరిపి ఇలా జన్యుపరంగా జన్మిస్తుంటాయని చెప్పారు. ప్రస్తుతం లేగదూడ ఆరోగ్యంగా ఉంది. ఈ వింత దూడను చుట్టుపక్కల ప్రజలు ఆసక్తిగా చూశారు.


నిరాశ్రయులకు సేవ చేయడం ప్రశంసనీయం

మాళవ్యానగర్ (గూడూరుగ్రామీణం), న్యూస్‌టుడే : సమాజంలో నిరాశ్రయులైన వృద్ధులకు, దివ్యాంగులకు చలికాలంలో దుప్పట్లు పంపిణీ చేయడం అభినందనీయమని గూడూరు రెండో పట్టణ ఎస్ఐ నరేష్ తెలిపారు. గూడూరు రెండో పట్టణంలోని మాళవ్యానగర్ ప్రాంతంలో స్ఫూర్తి సేవా సంస్థ ఆధ్వర్యంలో సుమారు 1000 దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం రాత్రి చేపట్టారు. ఈసందర్భంగా ఆ సంస్థ ప్రతినిధి బాలకృష్ణంరాజు, బాలరాజు తదితరులు మాట్లాడుతూ గూడూరు పట్టణంలో ప్రతి ఏటా చలికాలంలో సంస్థ ద్వారా దుప్పట్లను, దుస్తులను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం చలి తీవ్రత అధికంగా ఉండటంతో గూడూరు పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డు, పాతబస్‌స్టాండ్, ఆర్టీసీ డిపో ప్రాంతం, చర్చివీధి, వివిధ ప్రాంతాల్లోని నిరాశ్రయులకు సంస్థ సభ్యులు శనివారం రాత్రి విస్తృతంగా తిరిగి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు లక్ష్మీనారాయణరాజు, గోవిందరాజు, పురుషోత్తం రాజు, దామోదర్‌రాజు, వివేక్‌రాజు, నర్సరాజు, చంద్రరాజు, శ్రీనివాసులురాజు, జయరామరాజు, నారాయణరాజు, సుధాకర్‌రాజు తదితరులు ఉన్నారు.

సమస్యలపై అర్జీదారుల వినతులు

అయ్యవారిపాళెం, పోటుపాళెం (గూడూరుగ్రామీణం), న్యూస్‌టుడే : గూడూరు మండలం అయ్యవారిపాళెం గ్రామంలో ఇన్‌ఛార్జి ఎంపీడీవో కరిముల్లా, పోటుపాళెం గ్రామంలో ఇన్‌ఛార్జి ఈవోపీఆర్డీ శశిఇంద్రాణి ఆధ్వర్యంలో జన్మభూమి మావూరు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. తొలుత జన్మభూమి ప్రతిజ్ఞను అధికారులు ప్రజలతో చేయించారు. అనంతరం వివిధ సమస్యలపై అర్జీదారులు సమస్యనలు అర్జీలను అధికారలకు సమర్పించి పరిష్కరించాలని కోరారు. ప్రధానంగా రేషన్‌కార్డులు, పింఛన్లు, ఇళ్లు, రుణాలు, ఇతర సంక్షేమ పథకాలను మంజూరు చేయాలని అధికారులకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, తెదేపా నాయకులు ఉన్నారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ఆదివారం గూడూరు పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ మైదానంలో 5కె రన్‌ను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కరిముల్లా తెలిపారు.

ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



కోట, న్యూస్‌టుడే: కోటలోని ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని శుద్ధి చేశారు. మూలవిరాట్‌కు విశిష్ట అలంకరణలు చేశారు. అర్చకుల వేద మంత్రాలతో సహస్రనామ పూజలు జరిపారు. సామూహిక హనుమానుచాలీసా పారాయణం నిర్వహించారు. ప్రసాదాలను పంచిపెట్టారు.

కోటలో పూజలందుకుంటున్న ఆంజనేయస్వామి

నేటి తరం యువతకు వివేకానందుడు స్ఫూర్తి



గెలుపొందిన వారికి బహుమతులను ఇస్తున్న ఛైర్‌పర్సన్, ఏబీవీపీ నాయకులు


గూడూరుగ్రామీణం, న్యూస్‌టుడే : నేటి తరం యువత దేశంలో సంస్కృతి, సంప్రదాయలను కచ్చితంగా తెలుసుకుని, స్వామి వివేకానందుని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని గూడూరు పురపాలక ఛైర్‌పర్సన్ పొనక దేవసేన అన్నారు. గూడూరు పట్టణంలోని డీఆర్‌డబ్ల్యూ కళాశాలలో ఏబీవీపీ ఆధ్వర్యంలో వివేకానందుని యువజనోత్సవాలు, సంక్రాంతి సంబరాలను సంబంధించిన ముగ్గుల, ఇతర ఆటలు, పాట నృత్యపోటీలను వస్త్ర అలంకరణ, పోటీలను నిర్వహించి శనివారం బహుమతి ప్రదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఛైర్‌పర్సన్ దేవసేన మాట్లాడుతూ అంతరించిపోతున్న సంస్కృతి సంప్రదాయలను ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించడం దేశభక్తిని చాటుతుందన్నారు. సంక్రాంతి ఆవశ్యకత, గొప్పదనం గురించి నేటి తరం యువత తెలుసుకోని ఆచార సంప్రదాయలను కాపాలని కోరారు. అనంతరం వివిధ విభాగాల్లో గెలుపొందని విద్యార్థినులకు బహుమతి ప్రదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జున్, డీఆర్‌డబ్ల్యూ కళాశాల ప్రిన్సిపల్ భారతిలక్ష్మి, కౌన్సిలర్ శివకుమార్, ఏబీవీపీ నాయకులు మనోజ్‌కుమార్, దొరబాబు, చిన్నా, కోటయ్య, సూర్య, సుమంత్, రాజ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

14 నుంచి కబడ్డీ పోటీలు

గుమ్మళ్లదిబ్బ(చిల్లకూరు), న్యూస్‌టుడే: మండలంలోని తమ్మినపట్నం పంచాయతీ పరిధిలోని గుమ్మళ్లదిబ్బ గ్రామంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 14, 15వ తేదీల్లో మహాలక్ష్మమ్మ కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటనలో తెలిపారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు భోజన వసతి కల్పిస్తామని పేర్కొన్నారు. మొదటి నాలుగు స్థానాల్లో నిలిచిన విజేతలకు నగదు బహుమతులను ప్రదానం చేస్తామని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఒకరోజు ముందు గుమ్మళ్లదిబ్బ యువతను సంప్రదించాలని కోరారు.

బాధితులకు పరామర్శ

విద్యానగర్(కోట), న్యూస్‌టుడే: కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బీకేఆర్ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం జరిగిన దాడిలో గాయపడి కోట ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఉద్యోగులను శనివారం ఏఐటీయూసీ నాయకులు కాలేషా, అంకయ్య పరామర్శించారు. ఉద్యోగులపై జరిగిన దాడిని వారు ఖండించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెత్తనం కోసం ఉద్యోగులపై ప్రతాపం చూపడం దారుణమన్నారు. దాడులు చేయించిన సూత్రధారులపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.



కోట

అరుణ : ఒక్క క్షణం

రామ్‌రాజ్ : స్పైడర్

ఆర్ఆర్‌టి : ఎంసీఏ

లోక్‌అదాలత్‌లో నాలుగు కేసుల పరిష్కారం

కోవూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని సబ్ కోర్టులో శనివారం సీనియర్ సివిల్ జడ్జి గీత అధ్యక్షతన జూనియర్ సివిల్ జడ్జి రాధారాణి ఆధ్వర్యంలో జరిగిన లోక్‌అదాలత్‌లో నాలుగు సివిల్ కేసులు పరిష్కారమయ్యాయి. సభ్యులుగా రాంబాబు, ఉమాశంకర్‌రెడ్డి వ్యవహరించారు.

14 నుంచి 16 వరకు సంక్రాంతి సంబరాలు

లేగుంటపాడు(కోవూరు(గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని లేగుంటపాడు గ్రామంలో ఈనెల 14 నుంచి 16 వరకు సంక్రాంతి సంబరాలు జరుగుతాయని ప్రగతి యువకేంద్రం అధ్యక్షులు జి జ.తులసీరాంరెడ్డి, అర్వభూమి బ్రదర్స్, చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ ఏ దశరథరామిరెడ్డి, వివేకానంద యువజన సంఘం అధ్యక్షులు మారం రెడ్డి వంశీధర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బాలికలకు, సీనియర్స్ బాలురకు పోటీలు జరుగుతాయని మొదటి బహుమతిగా రూ.8,000 ప్రకటించారు.

గ్రామాల్లో వసతుల కల్పనకు కృషి: ఎమ్మెల్యే



రైతు రుణమాఫీ పత్రాన్ని అందిస్తున్న ఎమ్మెల్యే పోలంరెడ్డి

చౌకచర్ల(విడవలూరు),న్యూస్‌టుడే: గ్రామాల్లో వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. శనివారం చౌకచర్లలో ఎంపీటీసీ కొమ్మిరెడ్డి మురళీకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన జన్మభూమి గ్రామసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు అభివృద్ధిని విస్మరించాయని ఆరోపించారు. తెదేపా అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ఆత్మగౌరవ దీక్ష చేశారు. గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. 2019 కల్లా గ్రామంలో సిమెంట్ రోడ్లు వేస్తామన్నారు. అనంతరం ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. రుణమాఫీ పత్రాలు అందజేశారు. పాత పింఛన్ పద్ధతిని కొనసాగించాలని ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకి వినతిపత్రమిచ్చారు. కార్యక్రమంలో కోవూరు ఏఎంసీ ఛైర్మన్ భానురెడ్డి, ఎంపీడీవో నాగరాజు, ఎంపీపీ అలివేలమ్మ, తెదేపా మండలాధ్యక్షుడు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, ఈస్టర్న్ ఛానల్ డీసీ ఛైర్మన్ పాశం శ్రీహరిరెడ్డి, వైస్‌ఛైర్మన్ సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అర్జీకి పరిష్కారం

నరసాపురం(ఇందుకూరుపేట) : జన్మభూమిలో ఇచ్చే ప్రతి అర్జీకి పరిష్కారం ఉంటుందని ఎంపీడీవో వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం నరసాపురంలో జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్‌కార్డులు, పింఛన్లు, ఇళ్ల సమస్యలతోపాటు గ్రామంలో వివిధ సమస్యలు ప్రజలు తెలిపారని వాటిని పరిష్కరిస్తామన్నారు. నరసాపురంలో సిమెంటు రోడ్లు సక్రమంగా వేయలేదని గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. గుత్తేదారుపై చర్యలు తీసుకొని బిల్లులు ఆపాలని డిమాండ్ చేశారు. కొమరికలో తహశీల్దారు మధుసూదన్‌రావు ఆధ్వర్యంలో జన్మభూమి- మావూరు కార్యక్రమం జరిగింది. గంగపట్నం గ్రామంలో ఎంపీడీవో వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జన్మభూమి- మావూరు కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో సర్పంచి రాజమ్మ, ఎంపీటీసీలు లక్ష్మమ్మ, మమత, హరిత, నాయకులు పాల్గొన్నారు.

రంగు చేపల పెంపకంతో మహిళలకు ఆర్థిక భరోసా

గంగవరం(కోవూరు(గ్రామీణం) : మహిళా సంఘాలు రంగు చేపల పెంపకం చేపడితే ఆర్థిక భరోసా కలుగుతుందని మత్స్య శాఖ కమిషనర్ కె. శంకరనాయక్ తెలిపారు. మండలంలోని గంగవరంలో శనివారం జరిగిన జన్మభూమి సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నెలకు రూ.30 వేలు సంపాదించుకోవచ్చని సబ్సిడీ ఇస్తామన్నారు. జడ్పీటీసీ సభ్యులు చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి మాట్లాడుతూ ఫైబర్ కేబుల్ నెట్ ద్వారా ప్రతి ఇల్లూ ఒక విజ్ఞాన కేంద్రమవుతుందన్నారు. జొన్నవాడ ఆలయ కమిటీ సభ్యులు శింగారెడ్డి లక్ష్మీనరసారెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి గ్రామం కోసం ప్రత్యేకంగా రికార్డు స్థాయిలో నిధులు మంజూరు చేశారన్నారు. రామచంద్రాపురం కాలనీకి విద్యుత్తు దీపాలు, శ్రీనివాసపురం కాలనీలో అంగన్‌వాడీ భవనాలు నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో జాలిరెడ్డి, ఇన్‌ఛార్జి ఎంపీపీ శ్రీకర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు లక్ష్మీకుమారి, సర్పంచి రమణమ్మ, పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, వీఆర్వో జయరాజ్, ఉపసర్పంచి తిరుపతిరెడ్డి, మండల తెదేపా కార్యదర్శి అజగంటి రమణయ్య, ఎస్సీ సెల్ నాయకులు తలారిబాబు, గ్రామ తెదేపా అధ్యక్షుడు మన్నేపల్లి నాగేంద్రబాబ తదితరులు పాల్గొన్నారు.

పథకాలపై అవగాహన అవసరం

పంచేడు(బుచ్చిరెడ్డిపాళెం): ప్రభుత్వ పథకాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఎంపీడీవో పి.సుజాత పేర్కొన్నారు. శనివారం పంచేడులో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డి నిర్మించుకొని తప్పనిసరిగా వాడుకోవాలన్నారు. హరిజనవాడలో మురుగునీటి కాలువ పూడిక తీసి కాంక్రీటు గోడలు నిర్మించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచి శ్రీపతి రమణమ్మ, జన్మభూమి కమిటీ అధ్యక్షులు బొమ్మా సుబ్బారెడ్డి, తెలుగు యువత ప్రచార సారథి బి.పెంచలరెడ్డి, నాయకులు పాల్గొన్నారు. వవ్వేరులో శనివారం జన్మభూమి మావూరు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దారు రవీంద్రబాబు మాట్లాడుతూ గ్రామంలో వసతుల కల్పనకు అన్నీ ఏర్పాట్లు తీసుకుంటున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచి శేషమ్మ, ఎంపీటీసీ సభ్యులు పర్వీన్, అధికారులు పాల్గొన్నారు.

రేషన్ కార్డుల పంపిణీ

గండవరం(కొడవలూరు) : మండలంలోని గండవరంలోని శ్రీవేణుగోపాల స్వామి ఆలయం సమీపంలో జన్మభూమి గ్రామసభలో డిప్యూటీ తహశీల్దారు ఇంతియాజ్ అర్హులైన పేదలకు కొత్త రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సర్పంచి అడపాల మోహనకృష్ణ మాట్లాడుతూ గ్రామంలో వసతుల కల్పనకు ఎమ్మెల్యే సహకారం అందించారన్నారు. పీఆర్ ఏఈ ప్రసాద్, గృహనిర్మాణ శాఖ ఏఈ ముక్తార్ బాషా, ఉపాధ్యాయులు సుధాకర్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో బీసీ సెల్ జిల్లా నాయకులు నాశం ప్రసాద్, వైద్యులు రామకృష్ణ, వీఆర్వో శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఉపాధ్యాయులు సుధాకర్

నేడు దంపూరులో ఎమ్మెల్యే పర్యటన

విడవలూరు : ఆదివారం దంపూరులో జరిగే జన్మభూమి గ్రామసభలో ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పాల్గొంటారని తెదేపా మండలాధ్యక్షుడు బెజవాడ వంశీకృష్ణారెడ్డి శనివారం తెలిపారు.

రేపు యల్లాయపాళెంలో..

యల్లాయపాళెం(కొడవలూరు) : మండలంలోని యల్లాయపాళెంలో సోమవారం జన్మభూమి గ్రామ సభలో ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పాల్గొంటారని తెదేపా మండలాధ్యక్షులు కోటంరెడ్డి అమరేంద్రరెడ్డి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్తరేషన్ కార్డులను పంపిణీ చేస్తారని పేర్కొన్నారు.



గంగవరం : రుణవిముక్తి పత్రాలు పంపిణీ చేస్తున్న మత్స్య శాఖ కమిషనర్ శంకర్‌నాయక్, జడ్పీటీసీ సభ్యుడు చేజర్ల



పంచేడులో సీమంతాలు నిర్వహిస్తున్న ఎంపీడీవో సుజాత

బుచ్చి విద్యార్థుల ప్రతిభ

బుచ్చిరెడ్డిపాళెం,న్యూస్‌టుడే: మండల కేంద్రమైన బుచ్చిరెడ్డిపాళెంలోని విశ్వభారతి పాఠశాలకు చెందిన విద్యార్థులు సూళ్లూరుపేటలో ఫ్లెమింగో ఫెస్టివల్ సందర్భంగా నిర్వహించిన పలు పోటీల్లో బహుమతులు సాధించారని ఆ పాఠశాల కరస్పాండెంట్ మస్తాన్‌సాహెబ్ తెలిపారు. శనివారం వీరిని అభినందించారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన బి.హారిక, షేక్ నర్సీన్, ఎం.కార్తీక్, ఎం.మేఘన, ఎం.ప్రవల్లిక, ఎం.దీపిక, కె.సాయిధనుష్, డివి.ధనుష్ అభినందించారు.



ఎస్-2 : స్క్రీన్-1 హలో (11.50, 3.00, 6.35, 10.00), **స్క్రీన్-2 -** మిడిల్‌క్లాస్ అబ్బాయ్ (11.55, 3.10, 6.55, 10.10), **స్క్రీన్-3 -** జుమాన్‌జీ వెల్‌కమ్‌టు (10.00, 12.35, 3.35, 6.55, 10.20), **సిరి-1** 2 కంట్రీస్ (11.55, 3.10, 6.55, 10.10), **సిరి-2** మిడిల్‌క్లాస్ అబ్బాయ్ (12.05, 3.05, 7.05, 10.10), **లీలామహల్ -** 2 కంట్రీస్ (11.45, 3.15, 6.45, 10.10), **అర్చన-** ఒక్కక్షణం (11.50, 3.15, 6.50, 10.10), **నర్తకి -** ప్రోజెక్స్-z (11.45, 3.00, 6.45, 10.00), **ది సినిమా (ఎంజీబి) : స్క్రీన్-1** - 2 కంట్రీస్ (12.00, 10.00), హలో (3.25, 6.50), **స్క్రీన్-2 -** జుమాన్‌జీ వెల్‌కమ్‌టు (ఇంగ్లీషు -7.00, తెలుగు - 10.15), టైగర్‌జిందాహై (11.55, 3.20), **స్క్రీన్-3 -** టు కంట్రీస్ (6.40), హలో (12.10, 10.15), జుమాన్‌జీ వెల్‌కమ్‌టు (3.10), **స్క్రీన్- 4** మిడిల్ క్లాస్ అబ్బాయ్ (12.15, 3.25, 6.55, 10.10), **స్క్రీన్- 5** ఒక్కక్షణం (12.05, 3.20, 6.45, 10.05)

కోవూరు

మైథిలి- ఒక్కక్షణం

శ్రీనివాస- ఎంసీఏ

బుచ్చిరెడ్డిపాళెం

రాజ్‌కిషోర్.. ఎంసీఏ

జమీలామహల్.. హలో

నాజ్.. ఎంసీఏ

విద్యార్థి కాలుపై ఎక్కిన బస్సు

నెల్లూరు (వీఆర్సీ సెంటరు), న్యూస్‌టుడే : డ్రైవరు నిర్లక్ష్యం, అతివేగం కారణంగా బస్సు కింద పడి విద్యార్థికి గాయాలైన సంఘటన నగరంలో చోటు చేసుకుంది. కోవూరుకు చెందిన లోకేష్ నగరంలోని కృష్ణచైతన్య కళాశాలలో చదువుతున్నాడు. కళాశాల నుంచి ఇంటికెళ్లేందుకు వీఆర్సీ కూడలిలో బస్సు ఎక్కాడు. బస్సులో రద్దీ ఎక్కువగా ఉండటంతో ప్రవేశ ద్వారం వద్ద నిలిచాడు. బోసుబొమ్మ వద్దకు రాగా బస్సు డ్రైవరు వేగంగా మలుపు తిప్పడంతో ఫుట్‌పాత్‌పై నిల్చొన్న వృద్ధురాలు రోడ్డుపై పడిపోతుండగా, ఆమెను కాపాడే ప్రయత్నంలో లోకేష్ కింద పడిపోయాడు. ఈ విషయాన్ని డ్రైవరు పట్టించుకోకుండా బస్సు నడపడంతో వెనక చక్రాలు కుడి కాలుపై ఎక్కాయి. స్థానికుల సాయంతో లోకేష్‌ను బొల్లినేని ఆసుపత్రిలో చేర్పించారు.

ఎమ్మెల్యే పరామర్శ

రేగడిచెలిక(కొడవలూరు),న్యూస్‌టుడే: మండలంలోని రేగడిచెలిక గ్రామానికి చెందిన తెదేపా నాయకులు మోటుపల్లి వెంకటేశ్వర్లు తల్లి పిచ్చమ్మ(60) ఇటీవల మృతిచెందారు. దీంతో ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి శనివారం ఆయన గృహానికి వెళ్లి పరామర్శించారు. కుటుంబ సభ్యులకు సంతాపాన్ని తెలిపారు. ఎంపీపీ నల్లావుల వెంకమ్మ, మాజీ జడ్పీటీసీ సభ్యులు నల్లావుల శ్రీనివాసులు యాదవ్ దంపతులను కూడా ఆయన పరామర్శించారు. ఆయన వెంట తెదేపా మండలాధ్యక్షులు కోటంరెడ్డి అమరేంద్రరెడ్డి తదితరులు ఉన్నారు.

కోవూరు : పట్టణంలోని కాపువీధికి చెందిన నీటి సంఘాల మాజీ అధ్యక్షుడు, వైకాపా నాయకుడు నీలపురెడ్డి దశరథరామిరెడ్డి అనారోగ్య కారణాలతో ఇటీవల మృతి చెందగా ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి శనివారం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట తెదేపా నాయకులు పలువురు ఉన్నారు.

అనుమానాస్పదంగా మహిళ మృతి

గంగపట్నం(ఇందుకూరుపేట), న్యూస్‌టుడే: గిరిజన మహిళ అనుమానాస్పదస్థితిలో మృతిచెందిన సంఘటన మండలంలోని గంగపట్నం పల్లిపాళెంలో శనివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గంగపట్నంలోని పల్లిపాళెం ప్రాంతానికి చెందిన కొవరగిరి ముత్యాలయ్య, వెంకటరమణమ్మ రెండు సంవత్సరాలుగా కలసి ఉంటున్నారు. గతంలో ఒక మహిళ ముత్యాలయ్య వద్ద నుంచి వెళ్లిపోవడంతో రెండేళ్లుగా వీరిద్దరూ సహజీవనం సాగిస్తున్నారు. రోజూ వీరు చేపలు పట్టు కొని విక్రయిస్తున్నారు. ఇద్దరూ కలిసి మద్యం సేవిస్తుంటారు. ఎప్పటిలాగే శుక్రవారం రాత్రి ఇద్దరూ మద్యం సేవించారు. ఏమైందో తెలియదు. శనివారం ఉదయం వెంకటరమణమ్మ మరుగుదొడ్డిలో పడి మృతిచెంది ఉండడాన్ని స్థానికులు గుర్తించారు. ఆమె ఒంటిపై ఎటువంటి గాయాలు లేవు. దీంతో అనుమానాస్పద మృతి కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బలరామిరెడ్డి తెలిపారు.



వెంకటరమణమ్మ మృతదేహం

కోవూరు

నేడు రక్తదాన శిబిరం

బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన బుచ్చిరెడ్డిపాళెంలోని డీఎల్ ఎన్ఆర్ ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం జరుగుతుందని ఆ అసోసియేషన్ అధ్యక్షులు రమణారెడ్డి, ఉపాధ్యక్షులు పోశంరెడ్డి రమేష్‌రెడ్డిలు సంయుక్తగా శనివారం తెలిపారు. ఈ శిబిరంలో యువత పాల్గొని రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.

విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు అందజేత

యల్లాయపాళెం(కొడవలూరు) : యల్లాయపాళెం జడ్పీహెచ్ఎస్‌లో గత ఏడాది సెప్టెంబర్‌లో నిర్వహించిన దక్షిణ భారత హిందీ ప్రచారసభ పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీప్రసూన, హిందీ భాషా ఉపాధ్యాయులు నాగభూషణం శనివారం ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈసందర్భంగా వీరు మాట్లాడుతూ వచ్చే ఫిబ్రవరిలో జరగబోయే పరీక్షలకు ఎవరైనా పదోతరగతి చదివి ఇంటి వద్ద ఉన్న వారు పరీక్షలకు హాజరు కావచ్చని తెలిపారు. తద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు పొందే అవకాశం ఉందన్నారు.

చిట్టి చేతులు.. గట్టి ప్రయోగాలు

చెల్లాయపాళెం(బుచ్చిరెడ్డిపాళెం), న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు వినూత్న ప్రయోగాలకు రూపకల్పన చేస్తున్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను పదును పెడుతున్నారు. వారితో చిన్న చిన్న ప్రయోగాలు చేయిస్తున్నారు. సులభతరంగా బోధన ఉండేందుకు వివిధ పరికరాలను తయారు చేయడంలో చిన్నారులు ముందున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతన్నప్పటికీ తమలో నైపుణ్యానికి కొదవలేదని నిరూపిస్తున్నారు. అలాగే మండలంలోని చెల్లాయపాళెం విద్యార్థులు తక్కువ ఖర్చుతో టీచింగ్ మెటీరియల్ తయారు చేసి అభినందనలు అందుకుంటున్నారు. బుచ్చిరెడ్డిపాళెం గ్రామానికి కూతవేటు దూరంలో చెల్లాయపాళెం గ్రామం ఉంది. గ్రామంలో సుమారు 2400 మంది జనాభా, 1600 మంది ఓటర్లు ఉన్నారు. ఈ పంచాయతీ పరిధిలో వడ్డెపాళెం,పల్లెపాళెం,చింతోపు తదితర మజరా కాలనీలు ఉన్నాయి.

ప్రతిభావంతులు చెల్లాయపాళెం చిన్నారులు



ప్రయోగాలు చేసిన విద్యార్థులను అభినందిస్తున్న ఎమ్మెల్యే పోలంరెడ్డి

ఈ గ్రామంలో మూడు ప్రాథమిక పాఠశాలలు ఉన్నాయి. వీటిల్లో 120 మంది విద్యార్థులు ఉన్నారు. ఈ పాఠశాలల్లో చదివే చిన్నారులు అంతా పేదవారే. తల్లిదండ్రులు పనులకు వెళ్లి తమ బిడ్డలను చదిస్తున్నారు. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఉపాధ్యాయులు వారిని తీర్చిదిద్దుతున్నారు.





పదచక్రం.. కూడికలను తెలియజేసే చక్రం

ఉపాధ్యాయుల ప్రేరణతో..

ప్రధానోపాధ్యాయులు ఎస్.తిరుపతయ్య, ఉపాధ్యాయులు పోట్లూరు సుబ్బారావు, అహ్మద్‌బాషా, నరసింహులు పిల్లలకు సైన్స్ పట్ల అవగాహన కల్పించి ప్రోత్సహిస్తున్నారు. వారిలో సృజనాత్మక ఆలోచనలు పెంపొందించి ప్రయోగాలు చేయిస్తున్నారు. జన్మభూమి కార్యక్రమంలో ఈ చిన్నారులు తయారు చేసిన వివిధ ఆకృతులు ప్రదర్శించగా ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పరిశీలించి చిన్నారుల ప్రతిభను కొనియాడారు. సులభంగా సబ్జెక్టును అర్థం చేసుకోవడానికి 25 మంది విద్యార్థులు వీటిని తయారు చేశారు. వీటిలో తెలుగు పదాలను అర్థవంతంగా తెలుసుకోవడానికి పదచక్రం, స్థాన విలువలు తయారు చేసే పరికరం, కూడికలు తెలుసుకోవడానికి తయారు చేసిన చక్రం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ ప్రదర్శనలో మొత్తం 25 రకాల అభ్యసన సామగ్రిని ఉ ంచారు.


పాఠాలను సులభంగా అర్థం చేసుకోవచ్చు



రొండ్ల సృష్టి, 5వ తరగతి

మొదట్లో ఉపాధ్యాయులు చెప్పే లెక్కలు, కొన్ని ఆంగ్ల పదాలు కొంచెం కష్టంగా ఉండేవి. అట్టపెట్టెలతో వివిధ సామగ్రిని ఉపాధ్యాయుల సూచనలతో తయారు చేశాం. వీటి ద్వారా పదాలు, కూడికలు తెలుసుకోవడం బాగుంది. చాలా సులభంగా అర్థం అవుతున్నాయి.

ఆలోచనా విధానం పెరుగుతోంది



తేజస్విని, 4వ తరగతి

తెలుగు,గణితం, ఆంగ్లం ,సైన్స్ సబ్జెక్టులకు సంబంధించి చాలా పరికరాలను అందరం కలసి తయారు చేశాం. ఉపాధ్యాయుల సలహాలు తీసుకున్నాం. తయారు చేసేటప్పుడు మాకు కొత్త ఆలోచనలు వచ్చాయి. ఈ పరికరాలను మరో కోణంలో చేయాలని ఉపాధ్యాయులు చెబుతున్నారు. ఆ విధంగా కొన్ని చేశాం. వీటిని తరచూ చేస్తుంటే ఆలోచనా విధానం మారుతోంది.

పావురాళ్లను దొంగిలించిన కేసులో ముగ్గురి అరెస్టు

కోవూరు, న్యూస్‌టుడే: కొడవలూరు మండలంలోని నార్తురాజుపాళేనికి చెందిన పవన్ కల్యాణ్, నరహరి, లాజర్ లను శనివారం అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు ఎస్సై వెంకట్రావు తెలిపారు. ఈనెల 3వ తేదీన కోవూరు సమీపంలోని గుమ్మళ్లదిబ్బలో శ్రీకాంత్‌కు చెందిన పావురాళ్లను దొంగిలించిన కేసులో వీరు నిందితులని వివరించారు.

జొన్నవాడలో లక్ష కుంకుమార్చన పూజలు

జొన్నవాడ(బుచ్చిరెడ్డిపాళెం),న్యూస్‌టుడే: మండలంలోని జొన్నవాడ గ్రామంలో ఉన్న శ్రీ మల్లికార్జున సమేత కామాక్షితాయి అమ్మ వారి ఆలయంలో శనివారం లక్ష కుంకుమార్చన పూజలు వైభవంగా జరిగాయి. 20 అర్చకులు ఈ పూజల్లో పాల్గొని పూజలు చేశారు. హైదరాబాద్‌కు చెందిన భాస్కర్‌నాయుడు, కౌసల్య దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ పుట్టా లక్ష్మీసుబ్రమణ్యం నాయుడు, పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న భక్తులు

క్రీడల్లో నైపుణ్యం సాధించాలి

బుచ్చిరెడ్డిపాళెం,న్యూస్‌టుడే: విద్యతో పాటు విద్యార్థులు క్రీడల్లో నైపుణ్యం సాధించాలని ఎంఈవో దిలీప్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం వివేకానంద పాఠశాలలో జరిగిన స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసిక వికాసం కలుగుతుందన్నారు. అంతర్జాతీయ వెటరన్ అథ్లెటిక్, రేబాల పీఈటీ రామచంద్రను సన్మానించారు. కార్యక్రమంలో ఆ పాఠశాల కరస్పాండెంట్ ప్రతాప్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు సుభాషిణి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంఈవో దిలీప్‌కుమార్

ఆటలతో శారీరక,మానసిక ఆరోగ్యం

నార్తురాజుపాళెం(కొడవలూరు), న్యూస్‌టుడే: ఆటలతో విద్యార్థుల్లో శారీరక, మానసిక ఆరోగ్యం కలుగుతుందని ఎంఈవో వసంత కుమారి తెలిపారు. మండలంలోని నార్తురాజుపాళెం జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం జరిగిన మండల స్థాయి ఆటల పోటీలను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.జయరాజ్ ప్రారంభించారు. పోటీలకు మండలంలోని అన్ని పాఠశాలలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. కబడ్డీ పోటీల్లో మండలంలోని యల్లాయపాళెం జట్టు విన్నర్స్‌గా పెయ్యలపాళెం జట్టు రన్నర్స్‌గా నిలిచారు. వాలీబాల్ పోటీల్లో కొడవలూరు జట్టు విన్నర్స్‌గా, పెయ్యలపాళెం జట్టు రన్నర్స్‌గా నిలిచారని ఎంఈవో వసంతకుమారి తెలిపారు. ఆటల పోటీలకు న్యాయనిర్ణేతలుగా యల్లాయపాళెం, గండవరం, కొడవలూరు జడ్పీ ఉన్నత పాఠశాలల పీడీలు వెంకటేశ్వర్లు, వరప్రసాద్, ఎంవీ శేషయ్య వ్యవహరించారు.



పోటీలను ప్రారంభిస్తున్న హెచ్ఎం జయరాజ్, పక్కన ఎంఈవో వసంతకుమారి

11 నుంచి బ్యాడ్మింటన్ టోర్నీ

జగదేవిపేట(ఇందుకూరుపేట), న్యూస్‌టుడే: మండలంలోని జగదేవిపేటలో ఈనెల 11 నుంచి 13 వరకూ బీఎన్ఆర్ బ్యాడ్మింటన్ పోటీలు జరుగుతాయని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. విజేతలకు మొదటి బహుమతిగా రూ.10116, రెండో బహుమతిగా రూ.7116, మూడో బహుమతిగా రూ.5,116 అందజేస్తామని వివరించారు. ఈనెల 9 సాయంత్రం నాలుగు గంటల లోపు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు రాజేష్ 7093585386, చంద్రారెడ్డి 9492000456నెంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు.

సీఎం సభకు తరలిన తెదేపా శ్రేణులు

నార్తురాజుపాళెం(కొడవలూరు), న్యూస్‌టుడే: నెల్లూరు మండలంలోని కోడూరుపాడులో జన్మభూమి గ్రామసభకు సీఎం చంద్రబాబునాయుడు పాల్గొనడంతో కొడవలూరు మండల తెదేపా అధ్యక్షులు కోటంరెడ్డి అమరేంద్రరెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు శనివారం మోటార్ సైకిళ్లపై బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా అమరేంద్రరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారన్నారు. ఆయన ప్రజల నుంచి వస్తున్న సమస్యలను నేరుగా తెలుసుకోవడమేగాక వాటిని వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారన్నారు. దీంతో ప్రజల్లో తెదేపాకు విశేష ఆదరణ లభిస్తుందన్నారు. మరో సారి రాష్ట్రంలో తెదేపా రావడం ఖాయమన్నారు. కోవూరులో ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి చేస్తున్న అభివృద్ధితో ప్రజలు ఆయనపట్ల ఎంతో ఆదరాభిమానాలు చూపుతున్నారన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు నాశిన ప్రసాద్, మాగుంట సతీష్‌రెడ్డి, జేమ్స్.గోపి పాల్గొన్నారు.



సీఎం సభకు వెళుతున్న తెదేపా నాయకులు

ఆర్భాటానికే జన్మభూమి

విడవలూరు,న్యూస్‌టుడే: అధికార ఆర్భాటంగా జన్మభూమి-మాఊరు కార్యక్రమం తెదేపా ప్రభుత్వం నిర్వహిస్తుందే కానీ సమస్యలు పరిష్కారం కావడం లేదని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు వి.శ్రీనివాసరావు ఆరోపించారు. శనివారం విడవలూరులో సాయికల్యాణ మండపంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయనగరంలో జరిగిన జన్మభూమి గ్రామసభలో సమస్యలు తెలిపేందుకు వచ్చిన దళితులపై తెదేపా నాయకులు దాడులు చేయడం దారుణమన్నారు. దాడులకు పాల్పడిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. జన్మభూమి కమిటీలతో సంక్షేమ ఫలాలు తెదేపా నాయకులకే అందిస్తున్నారన్నారు. ఈ కమిటీలను రద్దు చేయాలన్నారు. మహారాష్ట్రలో దళితులు, రైతులపై భాజపా దాడులు నిర్వహించి ఒకరి మృతికి కారణమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏప్రిల్‌లో హైదరాబాద్‌లో అఖిల భారత మహాసభలు నిర్వహించి ఉద్యమ కార్యచరణ చేస్తామని తెలిపారు. జిల్లా కార్యదర్శి చంద్ర రాజగోపాల్ మాట్లాడుతూ సంగం బ్యారేజి, నెల్లూరు బ్యారేజి ఇంతవరకు పూర్తి చేయని చంద్రబాబు కృష్ణా నీరు నెల్లూరుకు తీసుకొస్తారని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కార్మికుల పట్ల ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే 10 వేల మందికి ఉపాధినిచ్చే కోవూరు షుగర్ ఫ్యాక్టరీని తెరిపించాలన్నారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి తుళ్లూరు గోపాల్ పాల్గొన్నారు.

కోలాహలంగా సీపీఎం ప్రదర్శన: మహాసభల్లో భాగంగా శనివారం భారీ ప్రదర్శన నిర్వహించారు. డప్పు వాయిద్యాలు, ఎర్రజెండాలు నడుమ ర్యాలీ నిర్వహించారు. నినాదాలు చేస్తూ హోరెత్తించారు. తొలుత ఉద్యమ నేత పుచ్చలపల్లి సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బహిరంగ సభ నిర్వహించారు. ఈ ర్యాలీలో కేంద్ర కమిటీ సభ్యులు వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.మధు, జిల్లా కార్యదర్శి చంద్ర రాజగోపాల్, సీనియర్ నాయకులు జక్కా వెంకయ్య, జొన్నలగడ్డ వెంకమరాజు, మిరియం వెంకటేశ్వర్లు, జిల్లాకార్యవర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు,పి.శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు. స్థానిక నాయకులు తుళ్లూరు గోపాల్, ఖాదర్‌మస్తాన్, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.



గ్రామంలో ప్రదర్శన నిర్వహిస్తున్న కార్యకర్తలు

గాలంకి తిరుపాలు జ్యోతితో తరలిన సీపీఎం శ్రేణులు

యల్లాయపాళెం (కొడవలూరు) : కమ్యూనిస్టు పార్టీ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య సొంత మండలమైన విడవలూరులో శనివారం ప్రారంభమైన సీపీఎం జిల్లా మహాసభలకు మండలంలోని యల్లాయపాళెం గ్రామం నుంచి భారీగా కార్యకర్తలు తరలి వెళ్లారు. అమరవీరుడు గాలంకి తిరుపాలు స్థూపం వద్దకు పెద్ద ఎత్తున సీపీఎం కార్యకర్తలు చేరుకొన్నారు. సీనియర్ నాయకులు వడ్లపూడి రాగయ్య తిరుపాలు స్థూపానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు భూలోకం కాంతారావు మాట్లాడుతూ యల్లాయపాళెంలో 1979లో జరిగిన మిగులు భూముల పోరాటంలో గాలంకి తిరుపాలు పోలీసు కాల్పుల్లో అమరుడయ్యారని గుర్తుచేశారు. ఆయన ఆశయాల సాధనకు సీపీఎం కట్టుబడి ఉందన్నారు. తిరుపాలు తల్లి గాలంకి శేషమ్మ జ్యోతి వెలిగించి సీపీఎం నేత భూలోకం కాంతారావుకు అందించారు. ఆయన జ్యోతితో ర్యాలీగా వెళ్లారు. వందలాది కార్యకర్తలు ఆటోల్లో తరలివెళ్లారు.

నెల్లూరు

టెట్‌కు ఉచిత శిక్షణ

నెల్లూరు(వైద్యం), న్యూస్‌టుడే: నగరంలోని వీఆర్సీ సెంటర్‌లో ఉన్న శ్రీనివాస స్టడీ సర్కిల్‌లో ప్రైవేట్ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టెట్ పరీక్షకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు కేవీకే విశ్వమోహన్ ప్రకటనలో తెలిపారు. ఆదివారం నుంచి రెండో బ్యాచ్‌ను ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

2కే రన్‌కు విశేష స్పందన

నెల్లూరు (క్రీడా విభాగం), న్యూస్‌టుడే: ఓవెల్ పాఠశాల ఆధ్వర్యంలో శనివారం నగరంలో 2కే పరుగు నిర్వహించారు. స్థానిక ఏసీ క్రీడా మైదానం నుంచి ప్రారంభమైన ఈ పరుగు స్వర్ణాల చెరువు వరకు సాగింది. ఈ పరుగులో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం ఫుడ్ మేళా, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్, వాలీబాల్, మ్యూజికల్ ఛైర్స్, కైట్స్ ఫ్లయింగ్, రంగోళి, అంత్యాక్షరి, జామ్, కపుల్‌వాక్, తదితర పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఓవెల్ స్కూలు ప్రిన్సిపల్ ఆర్.వేణు, సీఈవో ప్రమీల, మీనాక్షి, వైస్ ప్రిన్సిపల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ.. ఆటపాటల బడి!



నెట్ ద్వారా రాష్ట్రపతి మాటామంతీకి నిరీక్షిస్తున్న కల్పన

ఆహ్లాదకర వాతావరణం.. ఆటపాటలతో బోధన.. గోడలపై చిన్నారులను ఆకట్టుకునే చిత్రాలు.. పౌష్టికాహారం.. సకల వసతులతో నెల్లూరు గొల్లవీధిలోని అంగన్‌వాడీ ప్రీస్కూల్ ఆదర్శంగా నిలుస్తుంది. బడికి వెళ్లాలంటేనే పిల్లలు మారం చేస్తారు. అలాంటి వారిని ఈ పాఠశాల ఆకర్షిస్తుంది. మూడు నుంచి అయిదేళ్లలోపు చిన్నారులు ప్రీస్కూల్‌కు ఆసక్తిగా వస్తుండటం గమనార్హం. ఉత్తమ బోధనకుగాను ఈ పాఠశాలకు చెందిన టీచర్ కల్పన రాష్ట్రపతితో మాటామంతికి ఎంపిక కావడం విశేషం. పాఠశాల నిర్వహణ, బోధన విధానం, తదితరాలపై న్యూస్‌టుడే కథనం.

నాణ్యమైన బోధన, పిల్లలను ఆకర్షిస్తున్న ప్రీస్కూల్

న్యూస్‌టుడే, నెల్లూరు (సంక్షేమం)

అంగన్‌వాడీ కేంద్రాల విలీనంలో భాగంగా గొల్లవీధిలోని నగరపాలక సంస్థ పాఠశాలకు చెందిన భవనంలో నాలుగు కేంద్రాలను కలిపి ఫిబ్రవరి 2, 2017న ప్రీస్కూల్‌ను ప్రారంభించారు. పాఠశాలను ఆధునికీకరించారు. వివిధ బొమ్మలు, పద్యాలు, పిల్లలను ఆకర్షించేలా గోడలపై రంగులతో చిత్రాలు వేయించారు. వివిధ రకాల గుర్తులు, చిహ్నాలు, పిల్లలకు సులువుగా అర్థమయ్యేలా చిత్రాలను వేయించారు. అంతేకాదు పిల్లలు కూర్చునేందుకు కుర్చీలు, టేబుళ్లను సమకూర్చారు. కార్పొరేట్ పాఠశాలకు ఏమాత్రం తగ్గకుండా ప్రీస్కూల్‌ను తీర్చిదిద్దారు. దాతల సహకారంతో పిల్లలకు సమవస్త్రాలు ఇప్పించారు. పెద్ద పెద్ద పాఠశాలల్లో బోధన తరహా రంగు రంగుల పుస్తకాలను పిల్లలకు అందజేశారు. దీంతో రంగనాయకులపేట, ముస్లింవీధి, పెద్దతోట ప్రాంతాల నుంచి ఎక్కువ మంది తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రీస్కూల్‌లో చేర్పించారు.



బోధిస్తున్న టీచరు

నాణ్యమైన బోధన : గొల్లవీధి అంగన్‌వాడీ కేంద్రాలు రెండు, పెద్దతోటలోని రెండు అంగన్‌వాడీ కేంద్రాలను కలిపి ప్రీస్కూల్‌ను ఏర్పాటు చేశారు. ఇక్కడ నలుగురు టీచర్లు, సహాయకులు పని చేస్తున్నారు. మూడు నుంచి ఐదేళ్ల వయస్సు వరకు మొత్తం 75 మంది విద్యార్థులున్నారు. వీరిలో బాలికలు 35, బాలురు 40 మంది ఉన్నారు. పిల్లలను వయస్సు వారీగా విభజించి నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ వరకు అంగన్‌వాడీ టీచర్లు బోధిస్తున్నారు. ఆంగ్ల బోధన, తదితర అంశాలపై టీచర్లకు నారాయణ సంస్థ కన్సల్టెన్సీల ద్వారా శిక్షణ ఇప్పించారు. కేంద్రంలో జిల్లాలోనే మొదటి సారి ఏపీ ఫైబర్ నెట్ ఏర్పాటు చేయడం విశేషం. పిల్లలకు ఎల్ఈడీ తెరలపై బోధన, ఆటపాటలతో విద్య అందిస్తున్నారు.



కేంద్రంలో ఫైబర్ నెట్.. బోధన కోసం వివిధ రకాల బొమ్మలు

ప్రథమ పౌరుడితో మాటామంతీకి ఎంపిక

ఇక్కడ అంగన్‌వాడీ టీచర్లు అందిస్తున్న బోధనలకు గుర్తింపుగా టీచర్ కల్పన రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తో మాటామంతికి ఎంపికయ్యారు. అదేవిధంగా శనివారం కోడూరుపాడులో జన్మభూమికి హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబుతో నెట్ ద్వారా మాట్లాడేందుకు ఈ కేంద్రం టీచర్లనే ఎంపిక చేయడం విశేషం. జిల్లాలోనే అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీస్కూల్ ముందంజలో ఉందని ఐసీడీఎస్ అధికారులు ప్రకటించారు. కాగా రాష్ట్రపతితో మాట్లాడేందుకు తమ కేంద్రం ఎంపికైనా అవకాశం రాకపోవడంతో టీచర్లు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

పౌష్టికాహారం పంపిణీ

ప్రీస్కూల్‌లో నాణ్యమైన బోధనతోపాటు గర్భిణులకు, బాలింతలకు 7 నెలల నుంచి మూడేళ్ల వరకు పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నారు. ప్రీస్కూల్ పరిధిలో 25 మంది గర్భిణులు, 30 మంది బాలింతలు పౌష్టికాహారం పొందుతున్నారు. వీరికి ఎంటీఎఫ్ పాలు 200 మిల్లీలీటర్లు, మధ్యాహ్న భోజనం, గుడ్డు ఇస్తున్నారు. 7 నుంచి 3 సంవత్సరాల పిల్లలు కేంద్రం పరిధిలో 250 మంది ఉన్నారు. వీరికి బాల అమృతం, వారానికి రెండు గుడ్లు అందిస్తున్నారు. వీరితోపాటు పాఠశాలకు వచ్చే 3 నుంచి అయిదేళ్ల చిన్నారులకు మధ్యాహ్న భోజనం, వారానికి నాలుగు గుడ్లు ఇస్తున్నారు. పాఠశాలలో పిల్లలు మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత కాసేపు నిద్రపుచ్చి బోధన అందిస్తున్నారు.

నాణ్యమైన విద్యనందిస్తున్నాం

– కల్పన, అంగన్‌వాడీ కార్యకర్త

ప్రీస్కూల్‌ను పిల్లలను ఆకర్షించేలా సుందరంగా తీర్చిదిద్దాం. పిల్లలు ఎంతో ఉత్సాహంతో వస్తున్నారు. వీరికి ఆట వస్తువులు, బొమ్మలు అందించి సులువుగా అర్థమయ్యేలా బోధన చేస్తున్నాం. ఇందుకు కన్సల్టెన్సీల ద్వారా శిక్షణ పొందాం. ఎక్కువ మంది పిల్లలు క్రమం తప్పకుండా కేంద్రానికి వస్తున్నారు.

వీఎస్‌యూ అభివృద్ధి ప్రదాత చంద్రబాబు

టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు

నెల్లూరు(హరనాథపురం), న్యూస్‌టుడే : ఎలాంటి ఆదరణకు నోచుకోకుండా గత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో మరుగునపడిన విక్రమ సింహపురి యూనివర్సిటీ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చొరవతో జిల్లా విద్యార్థులకు కల్పవృక్షంగా మారిందని టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కాకర్ల తిరుమలనాయుడు తెలిపారు. వీఎస్‌యూ పరిపాలన భవనం, పూర్తిస్థాయి తరగతి గదులు, హాస్టళ్లు, ప్రహరీ నిర్మాణంలో రాజీ లేకుండా విద్యార్థులకు పూర్తిస్థాయి వసతులు అందుబాటులోకి వచ్చాయని, చంద్రబాబునాయుడు వీఎస్‌యూ అభివృద్ధి ప్రదాత అని కొనియాడారు. శనివారం వీఎస్‌యూ భవనాలను ప్రారంభించిన ముఖ్యమంత్రిని జిల్లా టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గజమాలతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడారు. వర్సిటీ అభివృద్ధికి, స్థానికంగా ఎదురైన సమస్యలను మంత్రి సోమిరెడ్డి చొరవతో పరిష్కరించారని, విద్యార్థులతో ముఖాముఖి ఏర్పాటుచేయడం అభినందనీయమని, అలాగే వర్సిటీ అభివృద్ధికి నిధులు మంజూరు చేయించేందుకు మంత్రి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ అమ్మృల్లా, నాయకులు లింగారెడ్డి, చైతన్యరెడ్డి, నూతేటి ప్రమోద్, వంశీకృష్ణ, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ దేశాభివృద్ధికి పాటుపడాలి

స్టోన్‌హౌస్‌పేట, న్యూస్‌టుడే: స్వదేశీ వస్తువులనే వినియోగిస్తూ దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని స్వదేశీ జాగరణ్ మంచ్ రాష్ట్ర ప్రాంత యూత్ కన్వీనర్ ఎం.కృష్ణారెడ్డి తెలిపారు. శనివారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోని యువశక్తిని పూర్తిగా వినియోగించుటకు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు అందేలా చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆ మంచ్ సభ్యులు పాల్గొన్నారు.

మాకాని వెంకట్రావు కన్నుమూత

నెల్లూరు, జడ్పీ, న్యూస్‌టుడే: నిరుపేదలు.. అభాగ్యులు అందరూ పెద్దాయన అని పిలుచుకునే మాకాని వెంకట్రావు కన్నుమూశారు. శనివారం తెల్లవారుజామున గురునిలయానికి వచ్చిన భక్తులు, శిష్యులతో మాట్లాడుతూనే నేలపై ఒరిగిపోయారు. విషయం తెలుసుకున్న ఆయన కుమారుడు గోపి, శిష్యులు మురళి, బాలాజీ, శ్రీధర్, పలువురు భక్తులు 108లో జయభారత్ హాస్పిటల్‌కు తరలించారు. వైద్యులు పరీక్షలు చేసి మృతిచెందారని నిర్ధారించారు. ఆయన మరణవార్త తెలుసుకున్న భక్తులు నెల్లూరు నగరంలోని మూలపేట బ్రాహ్మణవీధిలో ఉన్న ఆయన నివాసానికి తరలి వచ్చారు. ఆదివారం అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ఇప్పటికే మహారాష్ట్ర, ఒడిశా, చెన్నై నుంచి కాక రాష్ట్రంలోని అనేక జిల్లాల నుంచి భక్తులు గురునిలయం చేరుకున్నారు. ఆయన కోరిక మేరకు గొలగమూడిలోని ఆశ్రమానికి దగ్గరగా ఆయన్ను సమాధి చేయనున్నారు.



మాకాని వెంకట్రావు

నగరంలో ఈనాడు

- ఉదయం 6.30 గంటలకు క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో బోసుబొమ్మ సెంటర్ నుంచి ఏసీ స్టేడియం వరకు 5కే రన్ ప్రారంభం.
- ఉదయం 8 గంటలకు బాలాజీనగర్ శ్రీ త్యాగరాజ కల్యాణ మండపంలో త్యాగరాజ ఆరాధనోత్సవాలలో భాగంగా స్వామివారి నగరోత్సవం. ఉదయం నుంచి సాయంత్రం వరకు సంగీత విద్వాంసులు, ఔత్సాహిక గాయకులచే త్యాగరాజ కీర్తనల కచేరీలు జరుగుతాయి.
- ఉదయం 10 గంటలకు స్టోన్‌హౌస్‌పేట తడికల బజారులోని ఆర్ఎస్ఆర్ స్కూల్‌లో చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు.
- మధ్యాహ్నం 3 గంటలకు మద్రాసు బస్టాండు నుంచి నగర బ్రాహ్మణ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ. మధ్యాహ్నం 4 గంటలకు స్టోన్‌హౌస్‌పేట పప్పులవీధిలోని గురుదత్తాత్రేయ మఠంలో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగుతుంది.
- సాయంత్రం 6 గంటల నుంచి జన్మభూమి- మా ఊరు కార్యక్రమాలలో భాగంగా పాత జిల్లా పరిషత్ కార్యాలయంలో సాంస్కృతిక కార్యక్రమాలు.
- సాయంత్రం 6 గంటలకు రంగనాయకులపేటలోని శ్రీ రంగనాథస్వామి దేవస్థానంలో జరుగుతున్న రాపత్తు ఉత్సవాలలో వైకుంఠ ద్వారంలో స్వామివారి దర్శనం.
- సాయంత్రం 6 గంటలకు మూలాపేటలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానంలో ధనుర్మాస వేడుకలలో గోదాదేవికి ఊంజల్‌సేవ, దీపోత్సవం, తిరుప్పావై పాశుర ప్రవచనం. అధ్యయనోత్సవాల రాపత్తు వేడుకలలో వేణుగోపాలస్వామి ఉత్సవం.
- సాయంత్రం 6 గంటల నుంచి టౌన్‌హాల్‌లో మనం ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రముఖ సినీ దర్శకులు కేఎస్ఆర్ దాస్ జీవిత సాఫల్య పురస్కారం ప్రముఖ సినీ దర్శకుడు రేలంగి నరసింహారావుకు ప్రదానం. **- సాంస్కృతికం, న్యూస్‌టుడే**

తెరపై ఈనాడు



ఎస్-2 : స్క్రీన్-I ఇన్‌సైడ్స్ ది లాస్ట్ కీ (10.10), జుమాన్‌జీ వెల్‌కమ్‌టు జంగల్ (7.10), జుమాన్‌జీ వెల్‌కమ్‌టు జంగల్ (12.25, 3.35 తెలుగు) **స్క్రీన్-2** - మిడిల్‌క్లాస్ అబ్బాయ్ (11.55, 3.10, 6.55, 10.10), **స్క్రీన్-3** - హలో (11.50, 3.00, 6.35, 9.50) **సిరి-I** టు కంట్రీస్ (11.55, 3.10, 6.55, 10.10), **సిరి-2** మిడిల్‌క్లాస్ అబ్బాయ్ (12.05, 3.05, 7.05, 10.10), **లీలామహల్** - ఇన్‌సైడ్స్ ది లాస్ట్ కీ (12.00, 3.10, 6.55, 10.00), **అర్చన-** ఒక్కక్షణం (11.50, 3.15, 6.50, 10.10), **నర్తకి** - ప్రోజెక్స్-z (11.45, 3.00, 6.45, 10.00), **ది సినిమా (ఎంజీబి) : స్క్రీన్-I** - ఇన్‌సైడ్స్ ది లాస్ట్ కీ (6.50), జుమాన్‌జీ వెల్‌కమ్‌టు జంగల్ (12.00, 3.25, 10.00) **స్క్రీన్-2** - ఒక్కక్షణం (12.00, 3.20, 10.05), పిచ్ ఫర్ ఫెక్ట్ -3 (ఇ॥ 6.40), **స్క్రీన్-3** - హలో (12.10, 3.10 6.40), టైగర్ జిందాహై (10.15) **స్క్రీన్- 4** అమెజాన్ అడ్వేన్చర్ (12.00, 3.25), ఇన్‌సైడ్స్ ది లాస్ట్ కీ (10.15), టైగర్ జిందాహై (6.45) **స్క్రీన్- 5** మిడిల్ క్లాస్ అబ్బాయ్ (12.05, 3.20, 6.45, 10.05)

అమ్మ ఫర్నీచర్ ఎక్స్‌పో ప్రారంభం

వ్యవసాయం, న్యూస్‌టుడే: నెల్లూరు మినీబైపాస్ రోడ్డు, జీపీఆర్ కల్యాణ మండపంలో శనివారం ఏర్పాటు చేసిన అమ్మ ఫర్నిచర్ ఇంటర్నేషనల్ ఎక్స్‌పో-2018ను ఆ సంస్థ అధినేత గడ్డం సుధాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్స్‌పోను ఈనెల 9వతేదీ వరకు నిర్వహిస్తున్నామన్నారు. ఈ ప్రదర్శనలో అంతర్జాతీయ స్థాయి నాణ్యతతో కూడిన వివిధ దేశాల అత్యాధునిక ఫర్నిచర్‌ను నగర వాసులకు అందుబాటులో ఉంచామన్నారు. డబుల్ కాట్ మంచాలు, ఆఫీస్ ఫర్నిచర్, సోఫాలు, డైనింగ్ టేబుళ్లు, కిడ్స్ ఫర్నిచర్‌ను 35 శాతం డిస్కౌంట్‌పై అందిస్తున్నామన్నారు. అదేవిధంగా లక్కీడిప్‌లో స్కూటరు బహుమతిగా ఇస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో గడ్డం సుమన్‌రెడ్డి, గడ్డం సుజన్‌రెడ్డి పాల్గొన్నారు.



ప్రదర్శనను ప్రారంభిస్తున్న ఆ సంస్థ అధినేత గడ్డం సుధాకర్‌రెడ్డి, తదితరులు

నెల్లూరు

'మత్స్యకారులకు ఇచ్చిన హామీలు మరిచారు'

నెల్లూరు(ఇరిగేషన్), న్యూస్‌టుడే: మత్స్యకారుల మనోభావాలను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు దెబ్బతీశారని ఆ సంఘం నాయకులు చెంచగారి ముత్యాలయ్య, కొమరి ప్రభాకర్ అన్నారు. శనివారం నెల్లూరు వైకాపా జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పలువురు నాయకులు చంద్రబాబు ఎన్నికల సమయంలో మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేరుస్తామని ప్రకటించారు.. కానీ నేటికి అది అమలు చేయలేదని తక్షణం మత్స్యకారులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

అదిగో.. అల్లదిగో అనర్థం!

నెల్లూరు నగరం దర్గామిట్ట ఇరుకళల పరమేశ్వరి ఆలయానికి వెళ్లే మార్గంలో ఎండిపోయి చెదలు పట్టిన భారీ వృక్షం ప్రమాదకరంగా ఉంది. ఈ మినీ బైపాస్ రోడ్లో నిత్యం వదలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ చెట్టు ఏక్షణాన విరిగి పడుతుందోనని స్థానికులు, వాహనదారులు హడలిపోతున్నారు. దీని వెంబడే విద్యుత్తు తీగలు పదుల సంఖ్యలో ఉన్నాయి. వృక్షం కూలితే విద్యుత్తు తీగలు తెగిపడి ఘోర ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ఇప్పటికైనా వృక్షాన్ని కార్పొరేషన్ అధికారులు అనర్థం జరగకముందే జాగ్రత్తగా తొలగించేలా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, వ్యవసాయం



రోడ్డు పక్కనే ప్రమాదకరంగా ఎండిపోయి విరిగేందుకు సిద్ధంగా భారీ వృక్షం.. సమీపంలో పదుల సంఖ్యలో విద్యుత్తు తీగలు.. మొదలు నుంచి పైవరకు డొల్లగా మారిన వృక్షం

నిధులు కేటాయించాలని వినతి

నెల్లూరు(వైద్యం), న్యూస్‌టుడే: రాష్ట్రంలో దూదేకుల ఫెడరేషన్‌కు నిధులు కేటాయించాలని కోరుతూ ముఖ్యమంత్రికి వినతి పత్రాన్ని అందించినట్లు ఏపీ దూదేకుల బీసీ ముస్లిం సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సలీమ్ ప్రకటనలో తెలిపారు. గతంలో కేటాయించిన రూ.2 కోట్ల నిధులు రాష్ట్రంలోని 25 లక్షల మందికి సరిపోవని, మళ్లీ ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని విన్నవించామన్నారు. జిల్లాలో 1050 మందితో 70 సొసైటీలు ఉన్నాయని, వాటికి ఛైర్మన్‌లు, డైరెక్టర్ పదవులు లేవని పేర్కొన్నారు. నామినేటెడ్ పదవుల్లో జనాభా ఆధారంగా తమ కులానికి అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మీరాసాహెబ్, నిర్వహణ కార్యదర్శి ఖాదర్‌బాష పాల్గొన్నారు.

వివేకానందుని అడుగు జాడల్లో యువత నడవాలి



విజేతలకు బహుమతి అందజేస్తున్న ఏబీవీపీ నాయకులు

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: యువత వివేకానందుని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని జీవీఆర్ఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. శనివారం నగరంలోని జీవీఆర్ఆర్ కళాశాలలో ఏబీవీపీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలన్నారు. పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి భరత్‌బాబు, ఆర్ఎస్ఎస్ ప్రముఖ్ సావర్కర్, సతీష్, విష్ణు, వెంకటేష్ పాల్గొన్నారు.

నగదు ప్రోత్సాహకాలకు దరఖాస్తుల ఆహ్వానం

సాంస్కృతికం, న్యూస్‌టుడే: తిప్పరాజు వెంకటసుబ్బయ్య సత్రం ఆధ్వర్యంలో ప్రతిభావంతులైన పేద బ్రాహ్మణ విద్యార్థులకు అందించే నగదు ప్రోత్సాహకాలకు అర్హులు దరఖాస్తులు సమర్పించాలని సత్రం మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ పీఎస్ఆర్‌కే మూర్తి ప్రకటనలో తెలిపారు. 2017-18 విద్యా సంవత్సరంలో ఇంటర్ ఆపైన చదివే పేద విద్యార్థులు ఈ నెల 25లోగా దరఖాస్తులను అవసరమైన ధ్రువపత్రాలతో ట్రంకురోడ్డులోని టీవీఎస్ సత్రంలో లేదా పోస్టు ద్వారా పంపాలన్నారు. దరఖాస్తులు సత్రం కార్యాలయంలో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల లోపు తీసుకోవచ్చని తెలిపారు.

అలరించిన పౌరాణిక పద్య నాటకాలు

కవి, చిత్రకారుడు డాక్టర్ శివకుమార్‌కు ఆత్మీయ పురస్కారం ప్రదానం



పౌరాణిక పద్య నాటకంలో సన్నివేశం.. డాక్టర్ శివకుమార్‌ను సన్మానిస్తున్న ముఖ్య అతిథులు

సాంస్కృతికం, న్యూస్‌టుడే: స్థానిక టౌన్‌హాల్‌లో శనివారం రాత్రి ప్రదర్శించిన పౌరాణిక పద్య నాటకాలు ప్రేక్షకులను విశేషంగా అలరించాయి. ప్రముఖ హార్మోనిస్టు పేరిశెట్ల రమణయ్య సంస్మరణార్థం కల్లూరు సుధాకర్ పర్యవేక్షణలో పద్యనాటక ప్రదర్శనలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రముఖ చిత్రకారుడు, కవి డాక్టర్ శివకుమార్‌కు ఆత్మీయ పురస్కారాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు కర్నాటి ఆంజనేయరెడ్డి, పద్యనాటక కళాకారుల సంఘ అధ్యక్షుడు పిన్ను గంగాధర్‌రెడ్డి, కవి బిరుదవోలు రామిరెడ్డి, పవిత్ర ఛారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు గాలి కిరణ్‌కుమార్, అభినవ ఘంటసాల పాటూరు శ్రీనివాసులు, చెన్నై ఆసుపత్రుల సమాచార కేంద్రం నిర్వాహకులు ఎస్.వి.రమేష్‌బాబు, రాఘవనాయుడు పాల్గొని మాట్లాడారు. పద్యనాటక కళాకారులను ప్రోత్సహించేందుకు, ప్రేక్షకులను అలరించేందుకు ప్రదర్శనలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా గయోపాఖ్యానం (యుద్ధ సన్నివేశం), సత్యహరిశ్చంద్ర (వారణాసి సన్నివేశం), బాలనాగమ్మ (ఉద్యానవన సన్నివేశం), చింతామణి (కనువిప్పు సన్నివేశం), సత్యహరిశ్చంద్ర (కాటి సీను)లను ప్రదర్శించారు. కళాకారులు తమ నటనతో మెప్పించి ప్రేక్షకుల కరతాళ ధ్వనులను ప్రశంసలుగా అందుకున్నారు. అధిక సంఖ్యలో పద్యనాటక అభిమానులు పాల్గొని ప్రదర్శనలను తిలకించారు.

గ్రిగ్స్ పోటీల్లో ఆర్ఎస్ఆర్ విద్యార్థులకు పతకాలు



పతకాలు సాధించిన ఆర్ఎస్ఆర్ విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

నెల్లూర(విద్య), న్యూస్‌టుడే: ఇటీవల జిల్లాస్థాయిలో జరిగిన 96వ గ్రిగ్స్ మెమోరియల్ పోటీల్లో స్టోన్ హౌస్‌పేట ఆర్ఎస్ఆర్ నగర పాలక సంస్థ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. విద్యార్థులను శనివారం ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధుసూదన్ మాట్లాడుతూ ఖోఖో, పరుగు, అథ్లెటిక్స్‌లో విద్యార్థులు పతకాలు సాధించారని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామమూర్తి, శేఖర్ పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ



నిరాశ్రయులకు దుప్పట్లు ఇస్తున్న నాయకులు

నెల్లూరు (వీఆర్సీ సెంటరు), న్యూస్‌టుడే : రోడ్డు పక్కనే నిద్రించే నిరాశ్రయులైన పేదలకు హెల్పింగ్ హ్యాండ్స్ ఇన్ యూత్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. నగరంలోని ఆత్మకూరు బస్టాండు, గాంధీబొమ్మ, ములుమూడి బస్టాండు, కనకమహల్, కపాడిపాళెం, తదితర ప్రాంతాల్లో యాచకులు, అనాథలకు దుప్పట్లు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు ఎస్‌కే ఇర్ఫాన్, భారతి ఆక్సా ఇన్సూరెన్సు మేనేజరు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి సంప్రదాయాలను గౌరవించాలి



నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: విద్యార్థులు మన సంస్కృతి సంప్రదాయాలను గౌరవించాలని నేతాజీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. శనివారం నగరంలోని నేతాజీ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలను సంప్రదాయ నృత్యాలతో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు చిన్నారులకు మన సంస్కృతిని తెలియపరచాలని కోరారు. అనంతరం విద్యార్థులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో డైరెక్టర్ నరేంద్రరెడ్డి, పాఠశాల అధ్యక్షురాలు వేదవతి, ప్రిన్సిపల్ వాణి, నరసింహారావు పాల్గొన్నారు.

ముందస్తు సంక్రాంతి సంబరాల్లో నృత్యం చేస్తున్న చిన్నారులు

విద్యార్థి కాలుపై ఎక్కిన బస్సు

నెల్లూరు (వీఆర్సీ సెంటరు), న్యూస్‌టుడే : డ్రైవరు నిర్లక్ష్యం, అతివేగం కారణంగా బస్సు కింద పడి విద్యార్థికి తీవ్ర గాయాలైన సంఘటన నగరంలో చోటు చేసుకుంది. ట్రాఫిక్ పోలీసుల కథనం మేరకు.. కోవూరుకు చెందిన లోకేష్ నగరంలోని కృష్ణచైతన్య కళాశాలలో చదువుతున్నాడు. కళాశాల నుంచి ఇంటికెళ్లేందుకు వీఆర్సీ కూడలిలో కోమిట్ల టౌన్ బస్సు ఎక్కాడు. బస్సులో రద్దీ ఎక్కువగా ఉండటంతో ప్రవేశ ద్వారం వద్ద నిలిచాడు. బోసుబొమ్మ వద్దకు రాగా బస్సు డ్రైవరు నిర్లక్ష్యంగా, అతి వేగంగా మలుపు తిప్పడంతో ఫుట్‌పాత్‌పై నిల్చొన్న వృద్ధురాలు రోడ్డుపై పడిపోతుండగా, ఆమెను కాపాడే ప్రయత్నంలో లోకేష్ కిందపడిపోయాడు. ఈ విషయాన్ని డ్రైవరు పట్టించుకోకుండా బస్సు నడపడంతో వెనక చక్రాలు కుడికాలుపై ఎక్కాయి. దీంతో కాలు నుజ్జునుజ్జయి రక్తగాయాలయ్యాయి. స్థానికుల సాయంతో లోకేష్‌ను బొల్లినేని ఆసుపత్రిలో చేర్పించారు. కేసు నమోదు చేసిన ట్రాఫిక్ ఏఎస్సై రమణరావు దర్యాప్తు చేస్తున్నారు.

నేడు 5కే రన్

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: 'జన్మభూమి-మాఊరు', పక్షుల పండుగను పురస్కరించుకొని ఆదివారం ఉదయం 6 గంటలకు నెల్లూరు నగరంలో 5కె రన్ నిర్వహిస్తున్నట్లు జేసీ ఏఎండీ ఇంతియాజ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక ఏబీఎం కాంపౌండ్ నుంచి ఈ రన్ బయలుదేరి కనకమహల్ సెంటర్, గాంధీబొమ్మ, వీఆర్సీ సెంటర్, ఆర్టీసీ మీదుగా కేవీఆర్ పెట్రోలుబంకు, కొండాయపాలెం గేటు దాటి ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం వరకు చేరుకుంటుందని తెలిపారు. అనంతరం అక్కడే సమావేశం జరుగుతుందని, ఈ రన్‌లో నగర ప్రజలు, విద్యార్థులు, యువత, మహిళలు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

బాలుడిపై వరాహం దాడి

నాయుడుపేటపట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట నగర పంచాయతీ ఆర్ముగంనగర్‌లో శనివారం బాలుడిపై వరాహం దాడి చేసి గాయపరిచింది. స్థానిక ఏఎల్‌సీఎం ఉన్నత పాఠశాల వద్ద ఇతర ప్రాంతాలకు చెందిన సంచార జీవులు చేరుకుని టెంట్లు వేసుకుని భిక్షాటన చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఉదయం ఓ బాలుడు (10) అక్కడ ఆడుకుంటుండగా పెద్ద పంది చేరుకుని కాళ్లు పట్టుకుని దాడి చేసింది. దీంతో అతను అరవడంతో పెద్దలు చేరుకుని పందిని తరిమారు. బాలుడికి రెండు కాళ్లకు గాయాలయ్యాయి. ఆర్ముగంనగర్‌లోని ఓ పాకలో పందులను పెంచుతున్నారు. దీంతో ఇక్కడి స్థానికులపై పందులు దాడులకు దిగుతున్నాయి. మహిళలు పలుమార్లు అధికారులకు తెలిపినా పట్టించుకోలేదు. దాడి చేసే వరకూ వస్తే తప్ప స్పందించడం లేదు. ఈ సంఘటన తెలుసుకున్న ఇన్‌ఛార్జి కమిషనర్ ఉమామహేశ్వరరావు చేరుకుని బాలుడి పెద్దలతో మాట్లాడారు. పందులను కాల్చేవేయాలని సిబ్బందిని ఏర్పాటు చేశారు. పందుల సంచారంతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



గాయపడిన బాలుడు



ఎమ్మార్పీఎస్ నాయకుల నుంచి వినతి పత్రం తీసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

'ఎస్సీ వర్గీకరణకు గతంలోనే కాంగ్రెస్ తీర్మానం'

నెల్లూరు (సంక్షేమం), న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణకు గతంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిందని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటరావు యాదవ్, పీసీసీ అధికార ప్రతినిధి కనకట్ల రఘురామ్ ముదిరాజ్ పేర్కొన్నారు. నెల్లూరులో ఎమ్మార్పీఎస్ నాయకులు ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలపాలని కోరుతూ శనివారం కాంగ్రెస్ నాయకులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పట్లో ఎన్నికలు రావడం వల్ల వర్గీకరణ బిల్లు ఆగిపోయిందన్నారు. ఎస్సీ వర్గీకరణ చేస్తే మాదిగలు ఆర్థికంగా, విద్యాపరంగా, రాజకీయంగా, ఉద్యోగపరంగా అభివృద్ధి సాధిస్తారన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మందా పెంచలయ్య మాదిగ పాల్గొన్నారు.

శుభమస్తు కారు విజేత అరుణ

తిరుపతి(భవానీనగర్), న్యూస్‌టుడే: వస్త్ర ప్రపంచంలో శుభమస్తు షాపింగ్‌మాల్ నూతన అధ్యాయం సృష్టించిందని వక్తలు కొనియాడారు. శనివారం తిరుపతి వివిమహల్ రోడ్డులోని శుభమస్తు షాపింగ్‌మాల్‌లో ప్రతిరోజూ పట్టుచీర డ్రాతోపాటు 5 వారాలకు 5 కార్లలో 4వ వారం బంపర్‌డ్రా కార్యక్రమాన్ని నిర్వహించారు. డ్రాలో రైల్వేకోడూరుకు చెందిన జీ అరుణ కారు, తిరుపతికి చెందిన పి.జోత్స్న పట్టుచీరను గెలుచుకున్నారు. కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా విచ్చేసిన తిరుపతి అడిషనల్ ఎస్పీ ఎంవీఎస్ స్వామి, ఈఎస్ఐసీ డిప్యూటీ డైరెక్టర్ కేఆర్ రవికుమార్, కృష్ణతేజ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ చదలవాడ సుచరిత, తితిదే పాలకమండలి మాజీ సభ్యులు భానుప్రకాష్‌రెడ్డి పాల్గొని విజేతలను డ్రా లో ఎంపిక చేయగా పీఆర్వో దొమ్మరాజు సురేష్ ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బయ్యా శ్రీనివాసులు, బయ్యా రవికుమార్ ఆధ్వర్యంలో శుభమస్తు షాపింగ్‌మాల్ నాణ్యమైన వస్త్రాలను సామాన్యులకు అందుబాటు ధరలతో అందించడం చరిత్ర అన్నారు. సంక్రాంతికి అందించే బంపర్ ఆఫర్లను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



తిరుపతి శుభమస్తు షోరూమ్‌లో డ్రా తీస్తున్న భానుప్రకాష్ రెడ్డి, చదలవాడ సుచరిత, ఎంవీఎస్.స్వామి, కేఆర్ రవికుమార్

బంగారు నెక్లెస్ విజేత సుదీక్ష

వ్యవసాయం, న్యూస్‌టుడే: నెల్లూరు నగరంలోని కందుకూరి షాపింగ్‌మాల్‌లో క్రిస్మస్, నూతన సంవత్సర, సంక్రాంతి సందర్భంగా శనివారం నిర్వహించిన నాల్గవ వారం లక్కీ డ్రాను నెల్లూరు నగర మేయర్ అబ్దుల్ అజీజ్ తీసి సుదీక్షను విజేతను ప్రకటించారు. అలాగే గత వారం విజేతకు బంగారు నెక్లెస్‌ను బహుమతిగా ఇచ్చారు. సరికొత్త స్టాక్ వచ్చిందని, అన్నీ విభాగాల్లో హోల్‌సేల్ ధరలకే వస్త్రాలను అందిస్తున్నామని షాపింగ్‌మాల్ అధినేత ఐవీ విజయభాస్కర్ అన్నారు. ఒక చీర ధరకే మూడుచీరలు, ఒక ప్యాంటు ధరకే మూడు ప్యాంట్లు, ఒక షర్ట్ ధరకే మూడు షర్టులు, ఒక చుడీధార్ ధరకే మూడు చూడీధార్‌లు అందిస్తున్నామని ఆయన వివరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు రాజానాయుడు, వహీద, షంషుద్దీన్ పాల్గొన్నారు.



నాలుగో వారం బంగారు నెక్లెస్ విజేతను ప్రకటిస్తున్న నగర మేయర్ అబ్దుల్ అజీజ్

పరిచయ వేదికలతో వివాహాల నిర్వహణ సులభం

సాంస్కృతికం, న్యూస్‌టుడే: వధూవరుల పరిచయ వేదికలతో వివాహాల నిర్వహణ సులభం అవుతుందని రెడ్డి వధూవరుల వివాహ పరిచయ వేదిక సంస్థ అధ్యక్షుడు అమరావతి కృష్ణారెడ్డి అన్నారు. స్థానిక టౌన్‌హాల్‌లోని జూనియర్ రేబాల లక్ష్మీనరసారెడ్డి స్మారక భవనంలో శనివారం రెడ్డి వివాహ పరిచయ వేదిక జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వధూవరుల తల్లిదండ్రుల సౌలభ్యం కోసం ఉచితంగా పరిచయ వేదికను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. పెళ్లిళ్ల నిర్వహణలో మధ్యవర్తులను నమ్మి మోసపోకుండా ఉండాలనే ఉద్దేశంతో 8వ దఫా ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో 50 మంది తమ పిల్లల ఫొటోలు, బయోడేటాతో పాల్గొన్నారు. పెనుశిల డ్రైవింగ్ స్కూల్ నిర్వాహకులు బండి శ్రీనివాసులురెడ్డి, గళం రవీంద్రారెడ్డి, ప్రసాద్‌రెడ్డి, లక్ష్మీరెడ్డి, చంద్రారెడ్డి, పార్థసారథిరెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి పర్యవేక్షణలో కార్యక్రమం జరిగింది.



మాట్లాడుతున్న సంస్థ అధ్యక్షుడు అమరావతి కృష్ణారెడ్డి

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం.. వృత్తి విద్యలో రాణించడానికి శ్రీ సత్యనారాయణ స్వామి వారి వ్రతం ఎలా ఆచరించాలి? 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్యకావ్యం) 11-00: జబర్దస్త్ (కామెడీ షో రిపీట్).

మధ్యాహ్నం

12-00: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్) 12-30: ఢీ-10 (సుప్రీం డాన్స్ షో) (రిపీట్), 2-00: సండే సూపర్‌హిట్ సినిమా: కత్తిపట్టి శక్తిచాటిన కాకతీయ ధీరవనిత వీరగాథ రుద్రమదేవి (అనుష్క, అల్లు అర్జున్, రానా)

సాయంత్రం

04-30: పుష్పకవిమానం ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం... నటుడు రంగనాథ్, శారద నటించిన జమీందారు గారి అమ్మాయి చిత్ర విశేషాలు. 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్).

రాత్రి

07-00: స్వరాభిషేకం: సుమధుర స్వరకర్తలు అందించిన అపురూప గీతాలతో... 09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతాతీయగా యువగళాల స్వరసమరం. 10-30: స్పెషల్ సీరియల్: పిల్ల 11-00: స్పెషల్ మూవీ: మాధురి (అబ్బాస్, మాధురి)

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00	పోవే..పోరా రిపీట్
12:00	ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00	ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00	పటాస్ పంచెస్ రిపీట్
03:00	కిర్రాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం

04:00	పటాస్ రిపీట్
05:00	సండే కామెడీ మూవీ.. 'నువ్విలా'

రాత్రి

07:30	పటాస్ పంచెస్ రిపీట్
08:30	ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30	నా షో నా ఇష్టం రిపీట్
10:30	సినిమా చూపిస్త మావ రిపీట్
11:30	పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ సద్గురు సన్నిధిలో (ఉ. 6:00)
- ★ మానస (ఉ. 6:30, 7:00, 10:00, 10:30, 11:00)
- ★ సైజ్ జీరో (ఉ. 7:30)
- ★ అమృతం (ఉ. 8:00, మ. 12:00, 1:00, సా. 6:00, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 12:30, 01:30, సా. 06:30, రా. 8:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ. 9:00, మ. 2:00, రా. 7:00, 9:00, 10:00)
- ★ డా.ఈటీవీ (ఉ. 09:30, మ. 2:30, 3:30, రా. 7:30, 9:30, 10:30)
- ★ అందరికి ఆరోగ్యం (మ. 3:00)
- ★ అమృతం చిరుధాన్యాల స్పెషల్ (రా. 11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: టెలీషాపింగ్, 7-00: సన్‌రైజ్ సినిమా: నోట్‌బుక్ (రాజీవ్, గాయత్రి) 10-00: మార్నింగ్ షో: పేదరాశి పెద్దమ్మకథ (కాంతారావు) మధ్యాహ్నం: 1-00: మాట్నీ: మంగమ్మగారి మనవడు (బాలకృష్ణ, సుహాసిని) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: నిన్ను కలిశాక (సంతోష్‌సామ్రాట్, ప్రీతిబాజ్‌పాయ్), రాత్రి: 7-00: ఫస్ట్ షో: అంతులేనికథ (జయప్రద, రజనీకాంత్, కమల్‌హాసన్) 10-00: అపురూపచిత్రాలు : హరనాథ్, జయలలిత నటించిన భక్తిరసచిత్రం 'శ్రీరామకథ' విశేషాలు

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలీ చెనా ముల్లంగి పరాటా & మష్రూమ్ మఫిన్స్, ఉ.8:30 వావ్ ఏమి రుచి (పార్సీ క్యూసైన్) - పార్సీ కట్‌లెట్ & చికెన్ కోకోనట్ మిల్క్ బనానా ఫ్లవర్, ఉ.9.30: గోరు ముద్దలు - మిక్స్డ్ దాల్ మిల్లెట్ కిచిడి, ఉ.9.45: మమ్మీస్ కిచెన్ - చిల్లీ చీజ్ ఫ్రైస్, ఉ.11.00: బాబాయ్ హోటల్ - చెట్టినాడ్ ఎగ్ కర్రీ & చెట్టినాడ్ ఎగ్ దోస, ఉ.11.30, సా.4.30: షాహీ దక్కని - పత్రానీ మచ్చి & దివానీ షోర్బా, మ.12.00, రా.8.30: సూపర్ భీమ్ - గేమ్ షో, మ.1.00, సా.5.30: అతిథి - మీ ఇంటింటి నేస్తం, మ.1.30, రా.10.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.2.00: చోటా షెఫ్ - టమాటో అటుకులు, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - శెనగపప్పు పాయసం & శెనగపిండి పూరీలు, మ.2.45: పదండి విందుకు - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15: టేస్ట్ ఆఫ్ ఇండియా (కర్ణాటక క్యూసైన్) - మిక్స్డ్ వెజ్ సాగూ, మ.3.30: కారాలు, పొడులు - ఉసిరి కారం & రాగి తీపి అట్టు పొడి, రా.7.30: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - వంకాయ బజ్జీ, రా.7.45: డైట్ మెనూ (మైగ్రేన్ నివారణకు) - బ్రొకోలి సూప్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో - కాబూలిచెనా బొరుగుల ఉప్మా & పచ్చిమిర్చి మొక్కజొన్న మఫిన్స్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 0, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **ఆత్మవిశ్వాసమే ఆయుధం**, 01-00 ఈటీవీ 360 0, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **అమ్మ బరువు బిడ్డకు భారమే**, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ మరియమ్మ పేజియమ్మన్ కాళి అమ్మన్ దేవస్థానం, పాలక్కాడ్, కేరళ, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: **ఆమీన్ సాయానీ**, 09-30 **యువ**, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ (రి), 09 -00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **ఆత్మవిశ్వాసమే ఆయుధం**, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర, శ్రీ ముక్కైశివాలయం, పాలక్కాడ్, కేరళ, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **అమ్మ బరువు బిడ్డకు భారమే**, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: **ఆమీన్ సాయానీ**, 09-30 **యువ**, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఏ ఛానల్లో ఏముంది.. 07-01-2018

SVBC: **ఉదయం:** 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 భాస్కరం భువనేశ్వరం, 11-30 స్పెషల్ న్యూస్ - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 కోణార్క్ స్పెషల్, 05-00 లైవ్ ఎస్.డి సేవ + స్పెషల్ న్యూస్ + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 లైవ్ అధ్యయనోత్సవాలు + అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 అద్భుత ఆలయాలు - కుక్కి సుబ్రహ్మణ్యస్వామి, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 శ్రీ రామ రసవాహిని శ్రీ సాటులూరి గోపాల కృష్ణమాచార్యులు.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీగణేశ సహస్రం, 6-30 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 అర్చన, 7-30 శ్రీ కనకధారస్తోత్రం, 8-00 పుణ్యక్షేత్రం, 8-30 వారఫలం, 9-30 ధర్మక్షేత్రం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం.. జీవననాదం, 04-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనకధారస్తోత్రం, 5-30 శ్రీగణేశసహస్రం, 06-00 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 భక్తివిశేషాలు 7-30 వేదం..జీవననాదం, 8-00 స్వరార్చన, 9-00 వారఫలం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు 11-00 గోదామృతం.

జీ తెలుగు: **ఉదయం:** 06-30 టెలీషాపింగ్, 07-00 జీటియమ్- టెలీషాపింగ్, 07-30 ఓం కారం, 08-00 డా. సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: కందిరీగ, **మధ్యాహ్నం:** 12-30 సినిమా: లౌక్యం, 03-30 సినిమా: ఆనందోబ్రహ్మ, **సాయంత్రం:** 06-00 సినిమా: దువ్వాడ జగన్నాథం, **రాత్రి:** 09-00 సూపర్ సీరియల్ ఛాంపియన్‌షిప్ సీజన్-2 (రిపీట్), 10-00 గోల్డ్‌రష్ (రిపీట్), 11-00 పోలీస్ డైరీ.

మా: **ఉదయం:** 06-30 మ్యూజిక్ బాక్స్, 07-00 ఫిల్మ్ బేస్డ్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: మిర్చి, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: ఎటో వెళ్లిపోయింది మనసు, 03-00 సినిమా: S/o సత్యమూర్తి, **సాయంత్రం:** 06-00 సినిమా: నిన్నుకోరి, 09-00 సినిమా: జులాయి.

GEMINI: **ఉదయం:** 06-00 జెమిని కొత్త పాటలు, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 సెల్ఫీ రాజా స్వీటీ రాణి, 08-30 సినిమా: బ్లేడ్ బాబ్జి, 11-30 సినిమా: రాధా, **మధ్యాహ్నం:** 02-30 సినిమా: లెజెండ్, **సాయంత్రం:** 05-30 సినిమా: కాటమరాయుడు, **రాత్రి:** 08-30 ఫిదా మీ ఫేవరేట్ స్టార్‌తో, 09-30 బ్లాక్‌బస్టర్, 10–30 సినిమా: మురారి.

HBO: ఉదయం: 06-00 లైసెన్స్ టు వెడ్, 07-27 గ్రీన్ లాంథర్న్, 09-30 స్టోర్క్స్, 11-00 టవర్ ఆఫ్ డెత్, మధ్యాహ్నం: 12-42 300: రైజ్ ఆఫ్ యాన్ ఎంపైర్, 02-24 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్, సాయంత్రం: 05-06 సల్లీ, 06-56 వార్ డాగ్స్, **రాత్రి:** 08-59 ట్రిబుల్ ఎక్స్: రిటర్న్ ఆఫ్ జాండర్ కేజ్, 10-51 స్వాక్స్: ది గ్రేటర్ గుడ్.

STAR MOVIES: **ఉదయం:** 06-16 పిక్సెల్స్, 08-04 ది ఇన్‌క్రెడిబుల్స్, 10-23 కార్స్, **మధ్యాహ్నం:** 12-43 టర్బో, 02-36 జతుర : ఎ స్పేస్ అడ్వెంచర్, **సాయంత్రం:** 04-42 ఫ్రోజెన్, **రాత్రి:** 06-48 రైజ్ ఆఫ్ ది ప్లానెట్ ఆఫ్ ది ఏప్స్, 09-00 కుంగ్ ఫూ హాజెల్, 11-08 ప్రెడేటర్.

PIX: ఉదయం: 06-00 ది క్రానికల్ ఆఫ్ నార్నియా: ది లయన్, ది విచ్ అండ్ ది వార్డ్‌రోబ్, 08-50 మాన్‌స్టర్ హౌజ్, 10-49 ది ఇన్‌క్రెడిబుల్ హల్క్, **మధ్యాహ్నం:** 01-16 కెప్టెన్ అమెరికా: ది వింటర్ సోల్జర్, **సాయంత్రం:** 04-17 రాంబో: ఫస్ట్ బ్లడ్ పార్ట్-2, 06-21 అపోకలిప్టో, **రాత్రి:** 09-00 మిస్టర్ బీన్స్ హాలిడే, 10-55 2 ఫాస్ట్ 2 ఫ్యూరియస్.

టెట్‌కు ఉచిత శిక్షణ

నెల్లూరు(వైద్యం), న్యూస్‌టుడే: నగరంలోని వీఆర్సీ సెంటర్‌లో ఉన్న శ్రీనివాస స్టడీ సర్కిల్‌లో ప్రైవేట్ టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టెట్ పరీక్షకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు కేవీకే విశ్వమోహన్ ప్రకటనలో తెలిపారు. ఆదివారం నుంచి రెండో బ్యాచ్‌ను ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

2కే రన్‌కు విశేష స్పందన

నెల్లూరు (క్రీడా విభాగం), న్యూస్‌టుడే: ఓవెల్ పాఠశాల ఆధ్వర్యంలో శనివారం నగరంలో 2కే పరుగు నిర్వహించారు. స్థానిక ఏసీ క్రీడా మైదానం నుంచి ప్రారంభమైన ఈ పరుగు స్వర్ణాల చెరువు వరకు సాగింది. ఈ పరుగులో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం ఫుడ్‌మేళా, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్, వాలీబాల్, మ్యూజికల్ ఛైర్స్, కైట్స్ ఫ్లయింగ్, రంగోళి, అంత్యాక్షరి, జామ్, కపుల్‌వాక్, తదితర పోటీలు నిర్వహించారు.

అంగన్‌వాడీ.. ఆటపాటల బడి!

ఆహ్లాదకర వాతావరణం.. ఆటపాటలతో బోధన.. గోడలపై చిన్నారులను ఆకట్టుకునే చిత్రాలు.. పౌష్టికాహారం.. సకల వసతులతో నెల్లూరు గొల్లవీధిలోని అంగన్‌వాడీ ప్రీస్కూల్ ఆదర్శంగా నిలుస్తుంది. బడికి వెళ్లాలంటేనే పిల్లలు మారం చేస్తారు. అలాంటి వారిని ఈ పాఠశాల ఆకర్షిస్తుంది. మూడు నుంచి అయిదేళ్లలోపు చిన్నారులు ప్రీస్కూల్‌కు ఆసక్తిగా వస్తుండటం గమనార్హం. ఉత్తమ బోధనకుగాను ఈ పాఠశాలకు చెందిన టీచర్ కల్పన రాష్ట్రపతితో మాటామంతికి ఎంపిక కావడం విశేషం. పాఠశాల నిర్వహణ, బోధన విధానం, తదితరాలపై న్యూస్‌టుడే కథనం.



నెట్ ద్వారా రాష్ట్రపతి మాటామంతీకి నిరీక్షిస్తున్న కల్పన

నాణ్యమైన బోధన, పిల్లలను ఆకర్షిస్తున్న ప్రీస్కూల్

న్యూస్‌టుడే, నెల్లూరు (సంక్షేమం)

అంగన్‌వాడీ కేంద్రాల విలీనంలో భాగంగా గొల్లవీధిలోని నగరపాలక సంస్థ పాఠశాలకు చెందిన భవనంలో నాలుగు కేంద్రాలను కలిపి ఫిబ్రవరి 2, 2017న ప్రీస్కూల్‌ను ప్రారంభించారు. పాఠశాలను ఆధునికీకరించారు. వివిధ బొమ్మలు, పద్యాలు, పిల్లలను ఆకర్షించేలా గోడలపై రంగులతో చిత్రాలు వేయించారు. వివిధ రకాల గుర్తులు, చిహ్నాలు, పిల్లలకు సులువుగా అర్థమయ్యేలా చిత్రాలను వేయించారు. అంతేకాదు పిల్లలు కూర్చునేందుకు కుర్చీలు, టేబుళ్లను సమకూర్చారు. కార్పొరేట్



బోధిస్తున్న టీచరు

పాఠశాలకు ఏమాత్రం తగ్గకుండా ప్రీస్కూల్‌ను తీర్చిదిద్దారు. దాతల సహకారంతో పిల్లలకు సమవస్త్రాలు ఇప్పించారు. పెద్ద పెద్ద పాఠశాలల్లో బోధన తరహా రంగు రంగుల పుస్తకాలను పిల్లలకు అందజేశారు. దీంతో రంగనాయకులపేట, ముస్లింవీధి, పెద్దతోట ప్రాంతాల నుంచి ఎక్కువ మంది తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రీస్కూల్‌లో చేర్పించారు.

నాణ్యమైన బోధన : గొల్లవీధి అంగన్‌వాడీ కేంద్రాలు రెండు, పెద్దతోటలోని రెండు అంగన్‌వాడీ కేంద్రాలను కలిపి ప్రీస్కూల్‌ను ఏర్పాటు చేశారు. ఇక్కడ నలుగురు టీచర్లు, సహాయకులు పని చేస్తున్నారు. మూడు నుంచి ఐదేళ్ల వయస్సు వరకు మొత్తం 75 మంది విద్యార్థులున్నారు. వీరిలో బాలికలు 35, బాలురు 40 మంది ఉన్నారు. పిల్లలను వయస్సు వారీగా విభజించి నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ వరకు అంగన్‌వాడీ టీచర్లు బోధిస్తున్నారు. ఆంగ్ల బోధన, తదితర అంశాలపై టీచర్లకు నారాయణ సంస్థ కన్సల్టెన్సీల ద్వారా శిక్షణ ఇప్పించారు.





కేంద్రంలో ఫైబర్ నెట్.. బోధన కోసం వివిధ రకాల బొమ్మలు

కేంద్రంలో జిల్లాలోనే మొదటి సారి ఏపీ ఫైబర్ నెట్ ఏర్పాటు చేయడం విశేషం. పిల్లలకు ఎల్ఈడీ తెరలపై బోధన, ఆటపాటలతో విద్య అందిస్తున్నారు.

ప్రథమ పౌరుడితో మాటామంతీకి ఎంపిక

ఇక్కడ అంగన్‌వాడీ టీచర్లు అందిస్తున్న బోధనలకు గుర్తింపుగా టీచర్ కల్పన రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తో మాటామంతికి ఎంపికయ్యారు. అదేవిధంగా శనివారం కోడూరుపాడులో జన్మభూమికి హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబుతో నెట్ ద్వారా మాట్లాడేందుకు ఈ కేంద్రం టీచర్లనే ఎంపిక చేయడం విశేషం. జిల్లాలోనే అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీస్కూల్ ముందంజలో ఉందని ఐసీడీఎస్ అధికారులు ప్రకటించారు. కాగా రాష్ట్రపతితో మాట్లాడేందుకు తమ కేంద్రం ఎంపికైనా అవకాశం రాకపోవడంతో టీచర్లు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

పౌష్టికాహారం పంపిణీ

ప్రీస్కూల్‌లో నాణ్యమైన బోధనతోపాటు గర్భిణులకు, బాలింతలకు 7 నెలల నుంచి మూడేళ్ల వరకు పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నారు. ప్రీస్కూల్ పరిధిలో 25 మంది గర్భిణులు, 30 మంది బాలింతలు పౌష్టికాహారం పొందుతున్నారు. వీరికి ఎంటీఎఫ్ పాలు 200 మిల్లీలీటర్లు, మధ్యాహ్న భోజనం, గుడ్డు ఇస్తున్నారు. 7 నుంచి 3 సంవత్సరాల పిల్లలు కేంద్రం పరిధిలో 250 మంది ఉన్నారు. వీరికి బాల అమృతం, వారానికి రెండు గుడ్లు అందిస్తున్నారు. వీరితోపాటు పాఠశాలకు వచ్చే 3 నుంచి అయిదేళ్ల చిన్నారులకు మధ్యాహ్న భోజనం, వారానికి నాలుగు గుడ్లు ఇస్తున్నారు. పాఠశాలలో పిల్లలు మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత కాసేపు నిద్రపుచ్చి బోధన అందిస్తున్నారు.

నాణ్యమైన విద్యనందిస్తున్నాం

– కల్పన, అంగన్‌వాడీ కార్యకర్త

ప్రీస్కూల్‌ను పిల్లలను ఆకర్షించేలా సుందరంగా తీర్చుదిద్దాం. పిల్లలు ఎంతో ఉత్సాహంతో వస్తున్నారు. వీరికి ఆట వస్తువులు, బొమ్మలు అందించి సులువుగా అర్థమయ్యేలా బోధన చేస్తున్నాం. ఇందుకు కన్సల్టెన్సీల ద్వారా శిక్షణ పొందాం. ఎక్కువ మంది పిల్లలు క్రమం తప్పకుండా కేంద్రానికి వస్తున్నారు.

వీఎస్‌యూ అభివృద్ధి ప్రదాత చంద్రబాబు

టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు

నెల్లూరు(హరనాథపురం), న్యూస్‌టుడే : ఎలాంటి ఆదరణకు నోచుకోకుండా గత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో మరుగునపడిన విక్రమ సింహపురి యూనివర్సిటీ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చొరవతో జిల్లా విద్యార్థులకు కల్పవృక్షంగా మారిందని టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కాకర్ల తిరుమలనాయుడు తెలిపారు. వీఎస్‌యూ పరిపాలన భవనం, పూర్తిస్థాయి తరగతి గదులు, హాస్టళ్లు, ప్రహరీ నిర్మాణంలో రాజీ లేకుండా విద్యార్థులకు పూర్తిస్థాయి వసతులు అందుబాటులోకి వచ్చాయని, చంద్రబాబునాయుడు వీఎస్‌యూ అభివృద్ధి ప్రదాత అని కొనియాడారు. శనివారం వీఎస్‌యూ భవనాలను ప్రారంభించిన ముఖ్యమంత్రిని జిల్లా టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో గజమాలతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడారు. వర్సిటీ అభివృద్ధికి, స్థానికంగా ఎదురైన సమస్యలను మంత్రి సోమిరెడ్డి చొరవతో పరిష్కరించారని, విద్యార్థులతో ముఖాముఖి ఏర్పాటుచేయడం అభినందనీయమని, అలాగే వర్సిటీ అభివృద్ధికి నిధులు మంజూరు చేయించేందుకు మంత్రి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ అమ్రుల్లా, నాయకులు లింగారెడ్డి, చైతన్యరెడ్డి, నూతేటి ప్రమోద్, వంశీకృష్ణ, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ దేశాభివృద్ధికి పాటుపడాలి

స్టోన్‌హౌస్‌పేట, న్యూస్‌టుడే: స్వదేశీ వస్తువులనే వినియోగిస్తూ దేశాభివృద్ధికి ప్రతిఒక్కరూ పాటుపడాలని స్వదేశీ జాగరణ్ మంచ్ రాష్ట్ర ప్రాంత యూత్ కన్వీనర్ ఎం.కృష్ణారెడ్డి తెలిపారు. శనివారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోని యువశక్తిని పూర్తిగా వినియోగించుటకు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు అందేలా చేయాలన్నారు. ఈ సమావేశంలో ఆ మంచ్ సభ్యులు పాల్గొన్నారు.

మాకాని వెంకట్రావు కన్నుమూత

నెల్లూరు, జడ్పీ, న్యూస్‌టుడే: నిరుపేదలు.. అభాగ్యులు అందరూ పెద్దాయన అని పిలుచుకునే మాకాని వెంకట్రావు కన్నుమూశారు. శనివారం తెల్లవారుజామున గురునిలయానికి వచ్చిన భక్తులు, శిష్యులతో మాట్లాడుతూనే నేలపై ఒరిగిపోయారు. విషయం తెలుసుకున్న ఆయన కుమారుడు గోపి, శిష్యులు మురళి, బాలాజీ, శ్రీధర్, పలువురు భక్తులు 108లో జయభారత్ హాస్పిటల్‌కు తరలించారు. వైద్యులు పరీక్షలు చేసి మృతిచెందారని నిర్ధారించారు. ఆయన మరణవార్త తెలుసుకున్న భక్తులు నెల్లూరు నగరంలోని మూలపేట బ్రాహ్మణవీధిలో ఉన్న ఆయన నివాసానికి తరలి వచ్చారు. ఆదివారం అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ఇప్పటికే మహారాష్ట్ర, ఒడిశా, చెన్నై నుంచి కాక రాష్ట్రంలోని అనేక జిల్లాల నుంచి భక్తులు గురునిలయం చేరుకున్నారు. ఆయన కోరిక మేరకు గొలగమూడిలోని ఆశ్రమానికి దగ్గరగా ఆయన్ను సమాధి చేయనున్నారు.



మాకాని వెంకట్రావు

నగరంలో ఈనాడు

- ఉదయం 6.30 గంటలకు క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో బోసుబొమ్మ సెంటర్ నుంచి ఏసీ స్టేడియం వరకు 5కే రన్ ప్రారంభం.
- ఉదయం 8 గంటలకు బాలాజీనగర్ శ్రీ త్యాగరాజ కల్యాణ మండపంలో త్యాగరాజ ఆరాధనోత్సవాలలో భాగంగా స్వామివారి నగరోత్సవం. ఉదయం నుంచి సాయంత్రం వరకు సంగీత విద్వాంసులు, ఔత్సాహిక గాయకులచే త్యాగరాజ కీర్తనల కచేరీలు జరుగుతాయి.
- ఉదయం 10 గంటలకు స్టోన్‌హౌస్‌పేట తడికల బజారులోని ఆర్ఎస్ఆర్ స్కూల్‌లో చిన్మయ మిషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు.
- మధ్యాహ్నం 3 గంటలకు మద్రాసు బస్టాండు నుంచి నగర బ్రాహ్మణ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ. మధ్యాహ్నం 4 గంటలకు స్టోన్‌హౌస్‌పేట పప్పులవీధిలోని గురుదత్తాత్రేయ మఠంలో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరుగుతుంది.
- సాయంత్రం 6 గంటల నుంచి జన్మభూమి- మా ఊరు కార్యక్రమాలలో భాగంగా పాత జిల్లా పరిషత్ కార్యాలయంలో సాంస్కృతిక కార్యక్రమాలు.
- సాయంత్రం 6 గంటలకు రంగనాయకులపేటలోని శ్రీ రంగనాథస్వామి దేవస్థానంలో జరుగుతున్న రాపత్తు ఉత్సవాలలో వైకుంఠ ద్వారంలో స్వామివారి దర్శనం.
- సాయంత్రం 6 గంటలకు మూలాపేటలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానంలో ధనుర్మాస వేడుకలలో గోదాదేవికి ఊంజల్‌సేవ, దీపోత్సవం, తిరుప్పావై పాశుర ప్రవచనం. అధ్యయనోత్సవాల రాపత్తు వేడుకలలో వేణుగోపాలస్వామి ఉత్సవం.
- సాయంత్రం 6 గంటల నుంచి టౌన్‌హాల్‌లో మనం ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రముఖ సినీ దర్శకులు కేఎస్ఆర్ దాస్ జీవిత సాఫల్య పురస్కారం ప్రముఖ సినీ దర్శకుడు రేలంగి నరసింహారావుకు ప్రదానం. **- సాంస్కృతికం, న్యూస్‌టుడే**



ఎస్-2 : స్క్రీన్-I ఇన్‌సైడ్స్ ది లాస్ట్ కీ (10.10), జుమాన్‌జీ వెల్‌కమ్‌టు జంగల్ (7.10), జుమాన్‌జీ వెల్‌కమ్‌టు జంగల్ (12.25, 3.35 తెలుగు) **స్క్రీన్-2** - మిడిల్‌క్లాస్ అబ్బాయ్ (11.55, 3.10, 6.55, 10.10), **స్క్రీన్-3** - హలో (11.50, 3.00, 6.35, 9.50) **సిరి-I** టు కంట్రీస్ (11.55, 3.10, 6.55, 10.10), **సిరి-2** మిడిల్‌క్లాస్ అబ్బాయ్ (12.05, 3.05, 7.05, 10.10), **లీలామహల్** - ఇన్‌సైడ్స్ ది లాస్ట్ కీ (12.00, 3.10, 6.55, 10.00), **అర్చన-** ఒక్కక్షణం (11.50, 3.15, 6.50, 10.10), **నర్తకి** - ప్రోజెక్స్-z (11.45, 3.00, 6.45, 10.00), **ది సినిమా (ఎంజీబి) : స్క్రీన్-I** - ఇన్‌సైడ్స్ ది లాస్ట్ కీ (6.50), జుమాన్‌జీ వెల్‌కమ్‌టు జంగల్ (12.00, 3.25, 10.00) **స్క్రీన్-2** - ఒక్కక్షణం (12.00, 3.20, 10.05), పిచ్ ఫర్ పెక్ట్ -3 (ఇ॥ 6.40), **స్క్రీన్-3** - హలో (12.10, 3.10 6.40), టైగర్ జిందాహై (10.15) **స్క్రీన్- 4** అమెజాన్ అడ్వేన్చర్ (12.00, 3.25), ఇన్‌సైడ్స్ ది లాస్ట్ కీ (10.15), టైగర్ జిందాహై (6.45) **స్క్రీన్- 5** మిడిల్ క్లాస్ అబ్బాయ్ (12.05, 3.20, 6.45, 10.05)

అమ్మ ఫర్నీచర్ ఎక్స్‌పో ప్రారంభం

వ్యవసాయం, న్యూస్‌టుడే: నెల్లూరు మినీబైపాస్ రోడ్డు, జీపీఆర్ కల్యాణ మండపంలో శనివారం ఏర్పాటు చేసిన అమ్మ ఫర్నిచర్ ఇంటర్నేషనల్ ఎక్స్‌పో-2018ను ఆ సంస్థ అధినేత గడ్డం సుధాకర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్స్‌పోను ఈనెల 9వతేదీ వరకు నిర్వహిస్తున్నామన్నారు. ఈ ప్రదర్శనలో అంతర్జాతీయ స్థాయి నాణ్యతతో కూడిన వివిధ దేశాల అత్యాధునిక ఫర్నిచర్‌ను నగర వాసులకు అందుబాటులో ఉంచామన్నారు. డబుల్ కాట్ మంచాలు, ఆఫీస్ ఫర్నిచర్, సోఫాలు, డైనింగ్ టేబుళ్లు, కిడ్స్ ఫర్నిచర్‌ను 35 శాతం డిస్కౌంట్‌పై అందిస్తున్నామన్నారు. అదేవిధంగా లక్కీడిప్‌లో స్కూటరు బహుమతిగా ఇస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో గడ్డం సుమన్‌రెడ్డి, గడ్డం సుజన్‌రెడ్డి పాల్గొన్నారు.



ప్రదర్శనను ప్రారంభిస్తున్న ఆ సంస్థ అధినేత గడ్డం సుధాకర్‌రెడ్డి, తదితరులు

నేడు రక్తదాన శిబిరం

ధనలక్ష్మీపురం (నెల్లూరు గ్రామీణం), న్యూస్‌టుడే: నెల్లూరు గ్రామీణ మండలం ధనలక్ష్మీపురంలో హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ అధ్యక్షుడు విజయభాస్కర్ తెలిపారు. యువకులు, రక్తదాతలు పాల్గొనాలని కోరారు.

సీఎం సభకు భారీగా జనం





కలివెలపాళెం నుంచి బస్సులో ప్రజలను తరలిస్తున్న నాయకులు.. జనమయంగా మారిన కోడూరుపాడు మార్గం

కోడూరుపాడు (నెల్లూరు గ్రామీణం), న్యూస్‌టుడే: నెల్లూరు గ్రామీణ మండలం కోడూరుపాడులో జరిగిన జన్మభూమి- మాఊరు కార్యక్రమం విజయవంతమైంది. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాల్గొనడంతో.. భారీగా జన సమీకరణను నాయకులు చేపట్టారు. జిల్లా నలుమూలల నుంచి దాదాపు 20 వేల మంది వరకు ప్రజలు తరలివచ్చారు. జిల్లాలోని సర్వేపల్లి, కోవూరు, నెల్లూరు గ్రామీణం, నెల్లూరు నగరం, గూడూరు, సూళ్లూరుపేట తదితర నియోజకవర్గాల నుంచి బస్సులు, ట్రాక్టర్లు, పాఠశాలల వ్యాన్లలో జనాభాను తీసుకొచ్చారు. ఉదయం 10 గంటల నుంచి వాహనాల రద్దీ పెరిగిపోయింది. ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులు నెల్లూరులోని చెక్‌పోస్టు సెంటర్ నుంచి నారాయణరెడ్డిపేట వరకు దాదాపు 7 కి.మీ మేరా బందోబస్తును ఏర్పాటు చేశారు. ప్రతీ వాహనాన్ని పరిశీలించారు. సీఎం సభకు వస్తున్న వాహనాలను ప్రత్యేక రీతిలో పార్కింగ్ ప్రదేశానికి మళ్లించారు. సీఎం సభకు వస్తున్న ప్రజలకు నాలుగో మైలు మామిడిచెట్ల సెంటర్ వద్ద ఆహార పొట్లాలను, వాటర్ ప్యాకెట్లను అందజేశారు. జాతీయ రహదారి నుంచి మైపాడు రోడ్డు మీదుగా కొత్తకాలువ సెంటర్ వరకు వాహనాల రద్దీ విపరీతంగా పెరిగింది. దాదాపు 200 వరకు బస్సులు, వ్యాన్లు వచ్చాయి. ఇవికాకుండా ఆటోలలో చుట్టు పక్కల ప్రాంతాల నుంచి ప్రజలు తరలివచ్చారు. సీఎం సభ సమీపంలోని హెలీప్యాడ్ పక్కన ప్రదేశంలో పబ్లిక్ పార్కింగ్‌కు కేటాయించారు. అక్కడ్నుంచి కొత్తకాలువ సెంటర్ వరకు దాదాపు కిలోమీటరుకుపైగా వాహనాల రద్దీ నెలకొంది.

సీఎం సభ సైడ్‌లైన్స్

✤ సీఎం సభ మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో ప్రారంభమైంది.

✤ సాయంత్రం 4.30 గంటల వరకూ సుదీర్ఘంగా కొనసాగింది.

✤ మధ్యాహ్నం ప్రజలు ఆకలితో ఇబ్బంది పడ్డారు.

✤ సంక్రాంతి సంబరాల్లో భాగంగా వాలీబాల్, కబడ్డీ, ఖోఖో తదితర ఆటలు నిర్వహించారు. ఇందులో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులు ఆకలి, దప్పికతో నీరసించారు. మధ్యాహ్నం 1 గంట నుంచి సీఎం వచ్చే వరకు ఫ్లెక్సీల నీడలోనే సేద దీరాల్సి వచ్చింది. వ్యాయామ ఉపాధ్యాయులు తమ పాఠశాలకు చెందిన క్రీడాకారుల ఆకలి తీర్చేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది.

✤ సీఎం సభావేదికపైకి చేరుకోగానే ప్రజలు హర్షధ్వానాలతో స్వాగతం పలికారు.

✤ సభకు వచ్చిన వారు.. థ్యాంకూ సీఎం ప్లకార్డులను ప్రదర్శించారు.

✤ సభావేదిక పక్కనే సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ సంగీత కళాశాల విద్యార్థినులు మా తెలుగు తల్లి పాటను ఆలపించారు. ఆ సమయంలో సభికులందరూ గౌరవంగా లేచి నిలబడ్డారు.

✤ సభ ప్రారంభంలో మహిళలు, విద్యార్థులు, సభకు తరలివచ్చిన అందరితో సీఎం చంద్రబాబునాయుడు జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు.

✤ జన్మభూమి కార్యక్రమం నిర్వహణలో భాగంగా 5వ రోజు మౌలిక సదుపాయాల అంశాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు సీఎం సభలో ప్రస్తావించారు.

✤ సీఎం ప్రసంగం అనంతరం అంగన్‌వాడీ చిన్నారులు, విద్యార్థులతో మాట్లాడారు.

✤ మెప్మా, డ్వాక్రా, పొదుపు మహిళలకు రుణాల చెక్కులను అందజేశారు.

✤ సీఎం తన మానస పుత్రిక సాధికార మిత్ర వ్యవస్థ అని కొనియాడారు.

చింతారెడ్డిపాళెంలో 'మన ఎమ్మెల్యే- మన ఇంటికి'



ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, పక్కన ఆనం విజయకుమార్‌రెడ్డి

చింతారెడ్డిపాళెం, సౌత్‌రాజుపాళెం(నెల్లూరు గ్రామీణం), న్యూస్‌టుడే: నెల్లూరు గ్రామీణ మండలంలోని చింతారెడ్డిపాళెం, సౌత్‌రాజుపాళెం గ్రామాల్లో శనివారం నెల్లూరు గ్రామీణ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పర్యటించారు. మన ఎమ్మెల్యే- మన ఇంటికి కార్యక్రమంలో భాగంగా 99వ రోజు ఆయన, వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆనం విజయకుమార్‌రెడ్డితో కలిసి ప్రజాబాటను కొనసాగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. దాతల సహకారంతో రూ.4 లక్షలతో చింతారెడ్డిపాళెంలో శ్మశానవాటికను నిర్మించినట్లు గుర్తు చేశారు. ఆనం విజయకుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఎన్నో సమస్యలు ఉన్నా నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. 105 రోజుల పాటు ఇంటికి దూరంగా ఉంటూ ప్రజల సమస్యలను తెలుసుకుంటున్నారని అన్నారు.

నేడు 100వ రోజు ప్రజాబాట : మన ఎమ్మెల్యే- మన ఇంటికి కార్యక్రమం ఆదివారంతో 100వ రోజుకు చేరుకుంటుందని నెల్లూరు గ్రామీణ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. 100వ రోజు కార్యక్రమం పొదలకూరులోని మిలటరీ కాలనీలో కొనసాగుతుందని పేర్కొన్నారు. తాను చేపట్టిన ఈ ప్రజాబాటను ప్రజలు ఎంతో ఆప్యాయంగా ఆదరిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. మరో 5 రోజుల్లో తాను చేపట్టిన ప్రజాబాట పూర్తవుతుందని తెలిపారు.

నేడు శ్రీఊళ్లమ్మ జాతర

నెల్లూరు గ్రామీణం, న్యూస్‌టుడే: నెల్లూరు గ్రామీణ మండలం కోడూరుపాడు గ్రామదేవత, భక్తుల కొంగు బంగారమై విరాజిల్లుతున్న శ్రీఊళ్లమ్మ తల్లి జాతర ఆదివారం జరగనుందని నిర్వాహకులు కోడూరు కమలాకర్‌రెడ్డి తెలిపారు. సాయంత్రం 4 గంటల నుంచి పెద్ద ఎత్తున మేళతాళాలతో, మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా బయల్దేరి అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహిస్తామన్నారు. ఆలయం వద్ద సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.



త్యాగరాజస్వామి పల్లకీ ఉత్సవంలో భక్తుల సంకీర్తనలు

వేడుకగా త్యాగరాజస్వామి ఆరాధన

సాంస్కృతికం, న్యూస్‌టుడే: వేదాయపాళెంలోని శ్రీత్యాగరాజస్వామి మందిరంలో స్వామివారి ఆరాధన శనివారం వేడుకగా జరిగింది. సంగీత విద్వాంసులు, ఔత్సాహిక గాయనీ గాయకులు త్యాగరాజస్వామి కీర్తనలను ఆలపించి గానామృత నీరాజనం సమర్పించారు. ప్రముఖ సంగీత విద్వాంసులు ఆలపించిన త్యాగరాజ కృతులు అలరించాయి. విశేష అలంకారంలో కొలువుదీరిన స్వామి ఉత్సవ విగ్రహానికి మందిరంలో ఊరేగింపు నిర్వహించారు. ఉదయం నగర సంకీర్తన, విశేష అభిషేకాలు, పూజలు నిర్వహించారు. మాచవోలు సోదరుల పర్యవేక్షణలో ఆరాధన కార్యక్రమం జరిగింది. భక్తులకు మధ్యాహ్నం అన్నప్రసాదాలను పంపిణీ చేశారు. త్యాగరాజ సేవా సమితి వ్యవస్థాపకులు యనమండ్ర నాగదేవి ప్రసాద్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.

చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించాలి



కాలమానిలను ఆవిష్కరిస్తున్న నాయకులు

నెల్లూరు (సంక్షేమం), న్యూస్‌టుడే: చట్ట సభలలో బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తేనే బీసీల అభివృద్ధి సాధ్యమవుతుందని సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉల్లిపాయల శంకరయ్య అన్నారు. నెల్లూరు కరెంటాఫీసు సెంటర్‌లోని ఆ సంఘం కార్యాలయంలో శనివారం కాలమానినిలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేంద్రానితో సంప్రదింపులు జరిపి బిల్లు ఆమోదించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ కార్యాలయాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్.వి.నారాయణయాదవ్, టి.లక్ష్మయ్య, ఎ.చంద్రశేఖర్, ఎం.నాగేశ్వరరావు, సి.మధుబాబు, పి.దొరబాబు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహం ఆవిష్కరణ

నెల్లూరు(వైద్యం), న్యూస్‌టుడే: నెల్లూరు గ్రామీణ మండలం కోడూరుపాడులోని హరిజనవాడలో శనివారం అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, నెల్లూరు గ్రామీణ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని విగ్రహాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కోడూరు కమలాకర్‌రెడ్డి, కార్పొరేటర్ లేబూరు పరమేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

ప్రజాసేవతో ముందుకు



అన్నదానం చేస్తున్న మేఘనాథ్‌సింగ్

వేదాయపాళెం, న్యూస్‌టుడే: నెల్లూరు వేదాయపాళెం, నిప్పోకూడలి వద్ద ఉన్న శ్రీషిర్డిసాయిబాబా మందిరంలో శనివారం వైకాపా రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి బెజవాడ మేఘనాథ్‌సింగ్ పేదలకు అన్నదానం చేశారు. ప్రజాసేవా కార్యక్రమాలతో తాము ముందుకు సాగుతామని ఆయన అన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు రాము, సుధీర్, శ్రీను, హరిరెడ్డి, సురేంద్ర, మందిరం నిర్వాహకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు

బుజబుజ నెల్లూరు (నెల్లూరు గ్రామీణం), న్యూస్‌టుడే: నెల్లూరు గ్రామీణ మండలం బుజబుజ నెల్లూరులోని శేషు పాఠశాలలో స్వర్ణభారతి ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు శనివారం కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి సిబ్బంది విద్యార్థులకు అవసరమైన కంటి వైద్య పరీక్షలు నిర్వహించి సూచనలు చేశారు. 650 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ శేషు తెలిపారు. కార్యక్రమంలో తెదేపా నాయకుల మాతంగి కృష్ణ, రమేష్, మౌలా, టిప్పు పాల్గొన్నారు.

సభకు తరలిన సౌత్‌మోపూరు వాసులు

సౌత్‌మోపూరు(నెల్లూరు గ్రామీణం), న్యూస్‌టుడే: నెల్లూరు గ్రామీణ మండలం సౌత్‌మోపూరు నుంచి సీఎం సభకు ప్రజలు తరలివచ్చారు. కోడూరుపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన జన్మభూమి- మాఊరు కార్యక్రమానికి గ్రామం నుంచి దాదాపు 200 మందిని ట్రాక్టర్లలో తరలించినట్లు జన్మభూమి కమిటీ సభ్యుడు అన్నం సుబ్బారావు తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

సాంస్కృతికం, న్యూస్‌టుడే: తిప్పరాజు వెంకట సుబ్బయ్య సత్రం ఆధ్వర్యంలో ప్రతిభావంతులైన పేద బ్రాహ్మణ విద్యార్థులకు అందించే నగదు ప్రోత్సాహకాలకు అర్హులు దరఖాస్తులు సమర్పించాలని సత్రం మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ పీఎస్ఆర్‌కే మూర్తి తెలిపారు. 2017-18 విద్యా సంవత్సరంలో ఇంటర్ ఆపైన చదివే పేద విద్యార్థులు ఈ నెల 25లోగా దరఖాస్తులను అవసరమైన ధ్రువపత్రాలతో పంపాలన్నారు.

సర్వేపల్లి

నేడు జన్మభూమి కార్యక్రమాలు

చింతోపు, పొట్టపూడి, ఈదూరు(తోటపల్లిగూడూరు), న్యూస్‌టుడే: మండలంలోని చింతోపు, పొట్లపూడి, ఈదూరు గ్రామాల్లో ఆదివారం జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరుగుతుందని ఎంపీడీవో హేమలత శనివారం తెలిపారు. అన్ని శాఖల అధికారులు పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

పచ్చని ఆశలు ఆవిరి

✤ నీరందక ఎండుతున్న పంట

✤ లబోదిబోమంటున్న రైతులు

✤ నవంబరు 12 నుంచి కండలేరు ఎడమ కాలువ నుంచి ఎత్తిపోతల పథకం ద్వారా 36 చెరువులకు 20,700 ఎకరాలకు సాగునీరు అందించాలని మంత్రి సోమిరెడ్డి, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు చేతుల మీదుగా ప్రారంభించారు. జిల్లా సాగు నీటి సలహా మండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు ఎడమ కాలువకు టీఎంసీ నీటి కేటాయింపు జరిగింది. అప్పటి నుంచి నీటి సరఫరాలో గ్రామాల మధ్య సయోధ్య కుదరక దాడులు చేసుకొంటున్నారు. దీన్ని గుర్తించిన అధికారులు కాలువ నుంచి నీటి వేగాన్ని పెంచేందుకు ఎత్తిపోతల పథం రెండో పంపును కూడా ప్రారంభించారు. రైతులు షటర్లు ఎత్తకుండా పోలీసు పహారాను కూడా ఏర్పాటు చేశారు.

✤ వారానికి మించి ఎత్తిపోతల పథకం రెండో పంపు పని చేయలేదు. మరమ్మతులకు గురైంది. దీంతో కాలువ కింద పంటలు సాగు చేసిన రైతులు మరింత ఆందోళనకు గురవుతున్నారు. మార్చి చివర వరకు కాలువ ద్వారా నీరు మళ్లించాల్సి ఉంది. ప్రస్తుతం బిరదవోలు, పారిచర్లపాడు గ్రామాల చెరువులకు నీటిని మళ్లిస్తున్నారు.



పశువులు వరి పైరును మేస్తున్న ఈ చిత్రం పొదలకూరు మండలం కండలేరు ఎడమ కాలువకట్ట సమీపంలోని చిట్టేపల్లి గ్రామంలోనిది. రైతు బొల్లినేని హరికృష్ణమనాయుడు సుమారు మూడెకరాల్లో వరి సాగు చేయాలని పొలాన్ని సిద్ధం చేశారు. ఎకరాకు సుమారు రూ.10వేల వరకు పెట్టుబడి పెట్టి దుక్కి, దున్ని, నాట్లు వేశారు. సమయానికి నీరు అందదని తెలిసి నారును పశువులకు మేతగా వదిలేశారు.

పొదలకూరు, న్యూస్‌టుడే:

కండలేరు ఎడమకాలువ ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని పంపిణీ చేస్తుండటంతో సంగం రోడ్డు రెగ్యులేటరు వద్ద గత కొన్ని రోజులుగా రాత్రింభవళ్లు పోలీసులు పహారా కాస్తున్నారు. తెలుగుగంగ అధికారులు



కనుపర్తి వద్ద సోమశిల దక్షిణ కాలువలోకి వృథాగా పోతున్న నీరు

నీటి పంపిణీలో రైతుల మధ్య సయోధ్య కుదరక రాజకీయ రంగు పులుముకుంది. దీంతో రాష్ట్ర వ్యవసాయ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే కాకాణి గోవర్దన్‌రెడ్డి ప్రత్యేక్షంగా రంగంలోకి దిగారు. తమ ఆధిపత్య పోరాటాన్ని కొనసాగించే ప్రయత్నాలు చేస్తున్న రైతులను కట్టడి చేసేందుకు జిల్లా కలెక్టరు ముత్యాలరాజు జలనవరుల అధికారులతో మాట్లాడి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. కాలువ రెగ్యులేటరు వద్ద ఏ గ్రామానికి చెందిన రైతులు వచ్చి షటర్లు ఎత్తినా, నీటిని మళ్లించుకునే ప్రయత్నం చేసినా కేసులు నమోదు చేయాలని పోలీసులను ఆదేశించారు. గడచిన నాలుగు రోజులుగా మరుపూరు, బిరదవోలు, పార్లపల్లి, వెంకటాచలం మండలం పాలిచలర్లపాడు గ్రామాల చెరువులకు కండలేరు జలాశయం నుంచి రోజుకు 190 క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేస్తున్నారు. ఇప్పటికే మండలంలోని ఆర్.వై.పాళెం, మొగుళ్లూరు, కనుపర్తి, నరసింహకండ్రిక, చిట్టేపల్లి, నందివాయి, అమ్మవారిపాళెం, అయ్యగారిపాళెం, తోడేరు, మరుపూరు, బిరదవోలు, పార్లపల్లి, మర్రిపల్లి చెరువులతోపాటు చేజర్ల మండలంలోని గాలిపాళెం, ఏటూరు గ్రామాల చెరువులకు సైతం కొంత నీరు చేరిందని గంగ ఇంజినీర్లు తెలిపారు. ఈ నెలాఖరు వరకు కూడా నీటిని పంపిణీ చేసే అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు సాగు చేసిన పంటలకు నీరు సరిపోతుందని, కాలువలో వస్తున్న నీటిని చూసి పంటలు సాగు చేసే ఆలోచనను రైతులు మానుకోవాలని అధికారులు సూచించారు.

వృథాగా నీరు : కండలేరు ఎడమ కాలువ ఎత్తిపోతల పథకం నుంచి విడుదలవుతున్న సాగునీరు అక్కడక్కడ వృథాగా పోతున్నాయి. కాలువ ప్రారంభించిన తర్వాత ఇప్పటి వరకు 190 క్యూసెక్కులను విడుదల చేయడంతో ప్రధాన కాలువ బాగున్నప్పటికీ ఉపకాలువల కట్టల పటిష్టత దెబ్బతింది. దీంతో. కనుపర్తి పెద్ద చెరువు నుంచి సోమశిల దక్షిణ కాలువ దాటుకొని చిన్నచెరువుకు పోయే మార్గంలో నీరు వృథా అవుతున్నాయి. అదేవిధంగా కొత్తగా నిర్మించిన చాటగోట్ల, మరుపూరు గ్రామాల సమీపంలో పొదలకూరు-నెల్లూరు మార్గంలో కాలువలో నీరు లీకవుతున్నాయి. అధికారులు గుర్తించి వృథాను అరికట్టాలని రైతులు కోరుతున్నారు.

ఎకరాకు రూ.10 వేలు నష్టం


– బి.హరికృష్ణమనాయుడు, రైతు

కండలేరు ఎడమ కాలువ కింద ఉన్న మూడెకరాల్లో వరి సాగు చేయాలని నిర్ణయించా. ఎకరాకు సుమారు రూ.10 వేల వరకు ఖర్చుపెట్టి దుక్కి దున్ని నారు వేశా. ఆ సమయానికి నీరు చాలవని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికైతే రూ.10వేలా నష్టపోతా. అదే పంట సాగు చేస్తే రూ.లక్షలు నష్టపోవాల్సి వచ్చేది. నాలాగే ఇంకా చాలా మంది రైతులు ధైర్యం చేయలేక నాట్లు వేయలేదు. వేసినవారు నీరొస్తాయని ఎదురుచూస్తున్నారు.





కనుపర్తి చెరువుకు నీటిని నిలిపేస్తున్న గంగ ఇంజినీర్లు



ఎస్-2 : స్క్రీన్-1 ఇన్‌సైడ్స్ ది లాస్ట్ కీ (10.10), జుమాన్‌జీ వెల్‌కమ్‌టు జంగల్ (7.10), జుమాన్‌జీ వెల్‌కమ్‌టు జంగల్ (12.25, 3.35 తెలుగు) **స్క్రీన్-2** - మిడిల్‌క్లాస్ అబ్బాయ్ (11.55, 3.10, 6.55, 10.10), **స్క్రీన్-3** - హలో (11.50, 3.00, 6.35, 9.50) **సిరి-1** టు కంట్రీస్ (11.55, 3.10, 6.55, 10.10), **సిరి-2** మిడిల్‌క్లాస్ అబ్బాయ్ (12.05, 3.05, 7.05, 10.10), **లీలామహల్** - ఇన్‌సైడ్స్ ది లాస్ట్ కీ (12.00, 3.10, 6.55, 10.00), **అర్చన**- ఒక్కక్షణం (11.50, 3.15, 6.50, 10.10), **నర్తకి** - ప్రోజెక్స్-z (11.45, 3.00, 6.45, 10.00), **ది సినిమా (ఎంజీబి) : స్క్రీన్-1** - ఇన్‌సైడ్స్ ది లాస్ట్ కీ (6.50), జుమాన్‌జీ వెల్‌కమ్‌టు జంగల్ (12.00, 3.25, 10.00) **స్క్రీన్-2** - ఒక్కక్షణం (12.00, 3.20, 10.05), పిచ్ ఫర్ పెక్ట్ -3 (ఇ॥ 6.40), **స్క్రీన్-3** - హలో (12.10, 3.10 6.40), టైగర్ జిందాహై (10.15) **స్క్రీన్- 4** అమెజాన్ అడ్వేన్‌చర్ (12.00, 3.25), ఇన్‌సైడ్స్ ది లాస్ట్ కీ (10.15), టైగర్ జిందాహై (6.45) **స్క్రీన్- 5** మిడిల్ క్లాస్ అబ్బాయ్ (12.05, 3.20, 6.45, 10.05)

పొదలకూరు

జమున : ఎంసీఏ

ముత్తుకూరు

నవరంగ్ : ఎంసీఏ

'ఎస్సీ వర్గీకరణకు గతంలోనే కాంగ్రెస్ తీర్మానం'

నెల్లూరు (సంక్షేమం), న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణకు గతంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపిందని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటరావు యాదవ్, పీసీసీ అధికార ప్రతినిధి కనకట్ల రఘురామ్ ముదిరాజ్ పేర్కొన్నారు. నెల్లూరులో ఎమ్మార్పీఎస్ నాయకులు ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలపాలని కోరుతూ శనివారం కాంగ్రెస్ నాయకులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పట్లో ఎన్నికలు రావడం వల్ల వర్గీకరణ బిల్లు ఆగిపోయిందన్నారు. ఎస్సీ వర్గీకరణ చేస్తే మాదిగలు ఆర్థికంగా, విద్యాపరంగా, రాజకీయంగా, ఉద్యోగపరంగా అభివృద్ధి సాధిస్తారన్నారు.



ఎమ్మార్పీఎస్ నాయకుల నుంచి వినతి పత్రం తీసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

ఆటో బోల్తా.. డ్రైవర్‌కు గాయాలు

మనుబోలు, న్యూస్‌టుడే : ఆటో అదుపుతప్పి బోల్తా పడిన ఘటనలో డ్రైవర్‌కు తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటన మండలంలోని మడమనూరు సమీపంలోని ర.భ రహదారిపై శుక్రవారం రాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు మడమనూరు గ్రామానికి చెందిన బుజ్జయ్య ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో వీరంపల్లిలో ప్రయాణికులను దింపి స్వగ్రామానికి వస్తుండగా పర్లపాడు రోడ్డు వద్దకు వచ్చేసరికి ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ప్రమాదంలో బుజ్జయ్య తీవ్రంగా గాయపడటంతో నెల్లూరుకు తరలించారు.

విద్యార్థులు, వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

వెంకటాచలం, న్యూస్‌టుడే: వెంకటాచలంలోని స్వర్ణభారత్ ట్రస్టులో ట్రస్టు, ముప్పవరపు ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్రిడ్జి పాఠశాల విద్యార్థులకు, సెయింట్ జ్యూడ్స్ మానసిక వికలాంగుల పాఠశాలలోని మానసిక విద్యార్థులకు ఉప రాష్ట్రపతి సతీమణి ముప్పవరపు ఉషమ్మ శనివారం దుప్పట్లు పంపిణీ చేశారు. నూతన సంవత్సరం, సంక్రాంతిని పురస్కరించుకుని విద్యార్థులతోపాటు స్వర్ణభారత్ ట్రస్టు ఉద్యోగులు, సిబ్బందికి, వృద్ధాశ్రమంలోని వృద్ధులకు కూడా మిఠాయిలు, దుపట్లు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్టు డైరెక్టర్ కోటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.



వృద్ధులకు దుప్పట్లు అందజేస్తున్న ఉషమ్మ

మత్స్యకారుల నిరసన



ఆందోళన చేస్తున్న మత్స్యకారులు

ముత్తుకూరు, న్యూస్‌టుడే: విశాఖ జిల్లా జన్మభూమి సభలో సమస్యలను వినకుండా సీఎం అసభ్య పదజాలంతో దూషించారని మత్స్యకారులు శనివారం నిరసన వ్యక్తం చేశారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద వైకాపా మత్స్యకార కమిటీ అధ్యక్షుడు అక్కయ్యగారి శివ మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు మత్స్యకారులను దూషించడం భయాందోళనలకు దారితీస్తుందన్నారు. తీరప్రాంతంలోని ఎనిమిది జిల్లాల్లో ఉన్న మత్స్యకారులకు సీఎం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నిరసనలో ముత్తుకూరు, కృష్ణపట్నం మత్స్యకార నాయకులు పాల్గొన్నారు.

'సీఎం సభకు విద్యార్థులను ఎలా తరలిస్తారు?'

పొదలకూరు, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శనివారం నెల్లూరు జిల్లాలోని కోడూరుపాడు గ్రామంలో పాల్గొన్న జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి పొదలకూరు ప్రాంతం నుంచి పాఠశాలల విద్యార్థులను తరలించడంపై ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు అభ్యంతరం తెలిపారు. సమయానికి సిలబస్‌పూర్తి కాక అవస్థలు పడుతున్న తరుణంలో పాఠశాలలకు సెలవు ప్రకటించి విద్యార్థులను గ్రామసభలకు ఎలా తరలిస్తారని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సునీల్ ప్రశ్నించారు. విద్యార్థులను బస్సుల్లో ఎక్కించి పంపిన విద్యా సంస్థల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు మహేష్, వంశీ, జయంతు, వంశీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి కాలుపై ఎక్కిన బస్సు

నెల్లూరు (వీఆర్సీ సెంటరు), న్యూస్‌టుడే : డ్రైవరు నిర్లక్ష్యం, అతి వేగం కారణంగా బస్సు కింద పడి విద్యార్థికి తీవ్ర గాయాలైన సంఘటన నగరంలో చోటు చేసుకుంది. ట్రాఫిక్ పోలీసుల కథనం మేరకు. . కోవూరుకు చెందిన లోకేష్ నగరంలోని కృష్ణచైతన్య కళాశాలలో చదువుతున్నాడు. కళాశాల నుంచి ఇంటికెళ్లేందుకు వీఆర్సీ కూడలిలో కోమిట్ల టౌన్ బస్సు ఎక్కాడు. బస్సులో రద్దీ ఎక్కువగా ఉండటంతో ప్రవేశ ద్వారం వద్ద నిలిచాడు. బోసుబొమ్మ వద్దకు రాగా బస్సు డ్రైవరు నిర్లక్ష్యంగా, అతి వేగంగా మలుపు తిప్పడంతో ఫుట్‌పాత్‌పై నిల్చొన్న వృద్ధురాలు రోడ్డుపై పడిపోతుండగా, ఆమెను కాపాడే ప్రయత్నంలో లోకేష్ కిందపడిపోయాడు. ఈ విషయాన్ని డ్రైవరు పట్టించుకోకుండా బస్సు నడపడంతో వెనక చక్రాలు కుడికాలుపై ఎక్కాయి. దీంతో కాలు నుజ్జునుజ్జయి రక్తగాయాలయ్యాయి. స్థానికుల సాయంతో లోకేష్‌ను బొల్లినేని ఆసుపత్రిలో చేర్పించారు. కేసు నమోదు చేసిన ట్రాఫిక్ ఏఎస్సై రమణరావు దర్యాప్తు చేస్తున్నారు.

సర్వేపల్లి

నేడు 5కే రన్

పొదలకూరు, న్యూస్‌టుడే: జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆదివారం ఉదయం 6.30 గంటలకు మండల పరిషత్ కార్యాలయం నుంచి పొదలకూరు- మనుబోలు రోడ్డు మార్గంలోని పార్లపల్లి అడ్డరోడ్డు వరకు 5కే రన్ నిర్వహిస్తామని ఎంపీడీవో నాగేంద్రబాబు తెలిపారు. విజేతలకు ఈనెల 11న పొదలకూరులో వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందిస్తామన్నారు.





వెంకటాచలం: మహిళలతో మాట్లాడుతున్న రామాంజనేయులు, ముత్తుకూరు: విద్యార్థినికి బహుమతులు ఇస్తున్న అధికారులు, పొదలకూరు: మాట్లాడుతున్న ఎంపీడీవో నాగేంద్రబాబు

పథకాలు లబ్ధిదారులకు చేరడమే లక్ష్యం

కాకుటూరు (వెంకటాచలం), న్యూస్‌టుడే: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ రామాంజనేయులు అన్నారు. వెంకటాచలం మండలంలోని కాకుటూరులో శనివారం జరిగిన 'జన్మభూమి-మాఊరు' గ్రామ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. క్షేత్ర స్థాయిలో సమస్యల పరిష్కారానికి జన్మభూమి కార్యక్రమం వేదిక అన్నారు. సంక్షేమ పథకాలు క్షేత్ర స్థాయిలో లబ్ధిదారులకు అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అధికారులు కూడా ప్రభుత్వ పథకాల అమలుపై ప్రజలకు వివరించి చైతన్య పరచాలన్నారు. ఈ సందర్భంగా గర్భిణులకు చీరలు అందజేశారు. ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మధుసూదన్‌రావు, సర్పంచ్ డబ్బుగుంట అమరావతి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ శ్రీకాంత్, వ్యవసాయ అధికారి శ్రీనివాస చక్రవర్తి, వైద్యాధికారి శంకరయ్య, పలువురు అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

పంటపాలెం (ముత్తుకూరు) : అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని ఎంపీడీవో వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శనివారం పంటపాలెం పంచాయతీ ప్రాథమిక పాఠశాలలో జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జగ్జీవన్ జ్యోతి పథకం కింద ఎస్సీ, ఎస్టీలకు 75 యూనిట్లలోపు విద్యుత్ వినియోగం అయితే ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లోని విద్యార్థులకు ఉపకారవేతనాలు ఇస్తున్నట్లు చెప్పారు. అర్హులయిన 18, 21 ఏళ్లు నిండిన వధూవరులైన పేద గిరిజనులకు గిరిపుత్రిక కల్యాణ పథకం కింద రూ.50 వేల ఆర్థిక సహాయం ఉందని తెలిపారు. అనంతరం విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. పింఛన్లు, రేషనుకార్డులు, గృహనిర్మాణం, ఇళ్లస్థలాల కోసం దాదాపు 50 దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో సర్పంచి రొయ్యల రంగనాథం, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యుడు పల్లంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, తెదేపా నాయకులు రామ్మోహన్‌రెడ్డి, వ్యవసాయాధికారి కరుణాకర్‌రెడ్డి, వీఆర్వో వెంకటకృష్ణయ్య అన్ని శాఖల అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పైనంపురంలో(ముత్తుకూరు) : పైనంపురం పంచాయతీలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం జన్మభూమి గ్రామసభ జరిగింది. ఈవోపీఆర్డీ చెంచుకృష్ణయ్య ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. స్థానికులకు రేషనుకార్డులు పంపిణీ చేసి 25 దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో సర్పంచి పట్టపు రమేష్, ఎంఈవో మధుసూదన, ఉపతహసీల్దార్ శ్రీనివాసరావు, వీఆర్వో ప్రతాప్, కార్యదర్శి రాజేష్, పలుశాఖల ఏఈలు, అధికారులు పాల్గొన్నారు.

తోడేరు(పొదలకూరు): ఆత్మగౌరవం కింద పూర్తిచేసుకొన్న మరుగుదొడ్లను వాడుకోవాలని ఎంపీడీవో నాగేంద్రబాబు కోరారు. శనివారం పొదలకూరు మండలంలోని మొగుళ్లూరు, తోడేరు, డేగపూడి గ్రామాల్లో జరిగిన జన్మభూమి-మాఊరు గ్రామసభల్లో ఆయన మాట్లాడారు. వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. పాఠశాలల అభివృద్ధికి సర్వశిక్షా అభియాన్ ద్వారా జిల్లాకు రూ.315 కోట్లు మంజూరయ్యాయని ఎంఈవో బాలకృష్ణారెడ్డి తెలిపారు. అందులో పొదలకూరు మండలానికి 11.50 కోట్లు మంజూరైనట్లు పేర్కొన్నారు. ఈ నిధులతో పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్లు, సైన్సు ప్రయోగశాల, అదనపు గదులు వంటి మౌలికసదుపాయాలు కల్పిస్తారన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వసుంధరాదేవి, ఎంపీటీసీ పెంచలలక్ష్మి, మాజీ ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, జన్మభూమి కమిటీ సభ్యులు అంకిరెడ్డి, కృష్ణారెడ్డి, అధికారులు ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు. తోడేరు గ్రామంలో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో అర్హులకు రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శశిధర్‌రెడ్డి, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు. డేగపూడి గ్రామంలో తహసిల్దారు నిర్మలానంద బాబా ఆధ్వర్యంలో జన్మభూమి గ్రామసభ నిర్వహించి ప్రజల నుంచి వినతిపత్రాలు తీసుకొన్నారు.




చిన్నచెరుకూరు: లబ్ధిదారులకు రేషన్‌కార్డులు అందజేస్తున్న సర్పంచి సురేంద్రరెడ్డి, మనుబోలు: రేషన్‌కార్డులు అందజేస్తున్న తహశీల్దారు, ఎంపీటీసీ సభ్యుడు

చిన్నచెరుకూరు(తోటపల్లిగూడూరు): పేదల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని సర్పంచి సన్నపురెడ్డి సురేంద్రరెడ్డి పేర్కొన్నారు. తోటపల్లిగూడూరు మండలం చిన్నచెరుకూరు గ్రామంలో శనివారం జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలుచేస్తున్నారని తెలిపారు. అర్హులకు చంద్రన్న సంక్రాంతి కానుకలు, రేషన్‌కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రంమలో ఈవోపీఆర్డీ వసుంధరదేవి, వీఆర్వో నాగరాజు, గృహనిర్మాణశాఖ, పంచాయతీరాజ్ ఏఈలు

వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

మనుబోలు : అర్హులందరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పలువురు వక్తలు సూచించారు. శనివారం మండలంలోని బద్దెవోలు, కొలనుకుదురు గ్రామాల్లో జన్మభూమి-మాఊరు గ్రామసభలను నిర్వహించారు. సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. కొత్త రేషన్‌కార్డులను పంపిణీ చేశారు. రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను అందజేశారు. గర్భిణీలకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. కొలనుకుదురులో ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు నృత్యప్రదర్శనలతో అలరించారు. వివిధ సమస్యలపై బద్దెవోలు గ్రామసభలో 10 అర్జీలు, కొలనుకుదురులో 7 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులరెడ్డి, తహశీల్దారు లీలారాణి, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, జన్మభూమి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మనుబోలులో నేడు : మండలంలోని బండేపల్లి, చెరుకుమూడి గ్రామాల్లో ఆదివారం జన్మభూమి-మాఊరు గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసులరెడ్డి తెలిపారు. శనివారం స్థానిక మండలాభివృద్ధి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం స్థానిక మండల పరిషత్ కార్యాలయం నుంచి 5కె రన్ ప్రారంభిస్తున్నామని ప్రతిఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

మాచర్లవారిపాళెం(తోటపల్లిగూడూరు): ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని నోడల్ అధికారి నయిముల్లా పేర్కొన్నారు. తోటపల్లిగూడూరు మండలం మాచర్లవారిపాళెం గ్రామంలో శనివారం జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మరుగుదొడ్లు నిర్మించుకుని వినియోగంచుకోవాలని సూచించారు. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు సర్పంచి వినీలా రెడ్డి బహుమతులు అందజేశారు. లబ్ధిదారులకు రేషన్‌కార్డులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో హేమలత, ఉపతహశీల్దారు వెంకటేశ్వర్లు, వ్యవసాయాధికారిణి జ్యోత్స్న, ఇతర అధికారులు పాల్గొన్నారు.





మనుబోలు: నృత్యం చేస్తున్న బాలికలు, టీపీగూడూరు: ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు అందజేస్తున్న సర్పంచి వినీలారెడ్డి, టీపీగూడూరు: మాట్లాడుతున్న నోడల్ అధికారి నయుముల్లా

అనాథను కాపాడిన ఎస్ఐ

పొదలకూరు, న్యూస్‌టుడే: నా అనేవాళ్లు లేక అనారోగ్యంతో దిక్కులేక పొదలకూరు బస్టాండులో పడిఉన్న అనాథను శనివారం పొదలకూరు ఎస్ఐ జగత్‌సింగ్ చొరవ తీసుకుని నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గత రెండు రోజులుగా బస్టాండులో ఒక మూలన అనారోగ్యంతో చలికి వణుకుతూ పడి ఉన్నా ఎవరూ పట్టించుకోలేదు. మానవత్వం ఉన్న ఒక వ్యక్తి 108 అంబులెన్సుకు ఫోనుచేసినా ప్రయోజనం లేకపోయింది. దీంతో చొరవ తీసుకొన్న ఎస్ఐ జగత్‌సింగ్ అనాథను 108 వాహనంలో నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చలిగాలులకు అనాథ మృతి చెందకుండా కాపాడినందుకు ఎస్ఐను పలువురు అభినందించారు.

నేడు ముగ్గుల పోటీలు

పొదలకూరు, న్యూస్‌టుడే: వెంకటాచలం స్వర్ణభారత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం పొదలకూరు జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో మహిళలకు రంగవల్లుల పోటీలు నిర్వహిస్తామని ట్రస్టు సభ్యులు నారాయణనాయుడు, దాసరి సురేంద్రబాబు తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించే ఈ పోటీల్లో మహిళలు పాల్గొనాలని కోరారు. పోటీలను పరిశీలించేందుకు ముఖ్యఅతిథిగా ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యానాయుడు సతీమణి ఉషమ్మ హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ పోటీలో గెలుపొందిన వారికి ఈనెల 11న వెంకటాచలంలో స్వర్ణభారత్ ట్రస్టులో నిర్వహించే జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం ఉందన్నారు. విజేతలకు ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు, ప్రముఖ క్రికెటర్ మహేంద్రసింగ్ ధోని చేతుల మీదుగా బహుమతులు అందిస్తారని తెలిపారు. పోటీల్లో పాల్గొనదలచినవారు 98859 12704, 85004 99568, 94415 12501 నంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు.

క్రీడాకారులను ప్రోత్సహిస్తే మరిన్ని పతకాలు

వెంకటాచలం, న్యూస్‌టుడే: క్రీడల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని సర్వేపల్లి శాసనసభ్యుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. నియోజకవర్గ కేంద్రమైన వెంకటాచలంలో నిర్వహిస్తున్న జడ్పీటీసీ క్రికెట్ టోర్నమెంట్ మండల స్థాయి పోటీలను శనివారం కాకాణి ప్రారంభించి మాట్లాడారు. తెదేపా ప్రభుత్వం క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించటం లేదన్నారు. పథకాలు సాధించినప్పుడు మాత్రమే రూ.కోట్ల నజరానాలు ఇవ్వటం కాదని, క్షేత్రస్థాయి నుంచి క్రీడాభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో వివిధ క్రీడల్లో ప్రతిభ ఉండే అనేక మంది క్రీడాకారులున్నారని, వారిని ప్రోత్సహిస్తే మరిన్ని పతకాలు సాధిస్తారన్నారు. విద్యా, ఉద్యోగాల్లోనూ క్రీడాకారుల రిజర్వేషన్‌ను పెంచాలని, ప్రతి నియోజకవర్గంలో మినీ స్టేడియాలు ఏర్పాటు చేసి బడ్జెట్‌లో క్రీడా రంగానికి అధిక నిధులు కేటాయించాలని కోరారు. తాను జడ్పీ ఛైర్మన్‌గా ఉన్న సమయంలో క్రీడలకు పెద్దపీట వేసి క్రీడలు నిర్వహించి, యువతను ప్రోత్సహించానని వెల్లడించారు. విద్యార్థుల ఆసక్తిని బట్టి క్రీడల్లో ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని, దీంతో క్రీడల్లో మంచి ప్రతిభ చాటవచ్చున్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకటశేషయ్య, వైకాపా మండల కన్వీనర్ చెంచుకృష్ణయ్య, వైకాపా నాయకులు కనుపూరు కోదండరామిరెడ్డి, పోచారెడ్డి సుధాకర్ రెడ్డి, మందల పెంచలయ్య, చీకుర్తి నరసయ్య, వెలుబోయిన వెంకటేశ్వర్లు, హుస్సేన్, నిర్వాహకులు నరేష్, ప్రసాద్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాకాణి

సూళ్లూరుపేట

సందర్శకుల కోసం పారాచూట్ పడవలు

భీములవారిపాళెం(తడ),న్యూస్‌టుడే: పక్షుల పండుగలో భాగంగా తడ మండలం భీములవారిపాళెం రేవులో సందర్శకుల కోసం ప్రత్యేకంగా గాల్లోనూ, నీళ్లపైనా విహరించేందుకు అనువైన పారాచూట్ పడవలను సిద్ధం చేయనున్నట్లు విబ్రీ మీడియా ఈవెంట్ మేనేజరు విష్ణు శనివారం తెలిపారు. వాటితోపాటు మరికొన్ని బైక్ పడవలను కూడా తెప్పిస్తున్నామన్నారు. ఈ దఫా రేవు వద్ద వేదిక ఏర్పాట్ల బాధ్యతను ఈ సంస్థకు అప్పగించారు.



రేవు వద్ద సిద్ధమైన వేదిక

జల విహారం.. కావాలి వినోదం

నేటి నుంచి బోటు షికారు ● పాటించాలి భద్రతా చర్యలు



పులికాట్‌లో ఉరుకుతున్న తెరచాప పడవ

న్యూస్‌టుడే, భీములవారిపాళెం(తడ)

జలవిహారానికి వేళైంది. అలసిన మనసులు కాసింత సేద తీరేందుకు పులికాట్ సరస్సు వేదిక కానుంది. చదువులు, పనులతో నిత్యం క్షణం తీరిక లేకుండా గడిపే పిల్లలు, పెద్దలు సరస్సు ఒడ్డున వీచే చల్లని గాలులను ఆస్వాదిస్తే మనస్సు తేలికపడుతుంది. గాలినే ఇంధనంగా మార్చుకుంటూ దూసుకెళ్లే తెరచాప పడవల అందాలను చూస్తుంటే మరపురాని అనుభూతి మిగిలిపోతుంది. రేవు వద్ద ఆకట్టుకునే విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, జాలరన్నల చేపల వేట, వలలో దొరికే చేపలు, పక్షుల గుంపులు, ఒడ్డుకు చేరిన పడవలు.. సరస్సు మధ్యలో సుదూరాన కనిపించే ఇరకం దీవి.. ఒకటేమిటీ ఇలాంటి అందాలన్నింటినీ మీ నయనాలతో ఆస్వాదించాలనుకుంటున్నారా? ఆలస్యం ఎందుకు? బయల్దేరండి. తడ మండలం భీములవారిపాళెం పడవల రేవు మీకు స్వాగతం పలుకుతోంది. పక్షుల పండుగలో భాగంగా మూడు రోజులపాటు ఉచిత బోటు షికారు ఏర్పాటు చేయనున్నారు. దాదాపు 24 పడవలను సందర్శకులు జలవిహారం చేసేందుకు సిద్ధం చేశారు.

గత పండుగలో చోటుచేసుకున్న తప్పిదాలు ఇవీ

● సూళ్లూరుపేట నుంచి భీములవారిపాళెం పడవల రేవుకు తిరిగే ఉచిత బస్సుల నిర్వహణ చూసే అధికారులు, బోటు షికారు నిర్వహణ చూసే అధికారుల మధ్య సమన్వయం ఉండాలి. బోటు షికారు ముగిస్తున్న సమయం ముందుగా తెలియజేసి సందర్శకులు రాకుండా ఆపేయాలి. అదేవిధంగా రేవులో మిగిలిపోయిన వారిని తిరిగి సూళ్లూరుపేటకు చేర్చేలా వాహనాలను పంపేలా చూడాలి.

● గత పండుగలో బోటుషికారు ముగింపు సమయం తెలపకపోవడంతో సాయంత్రం 6 గంటల వరకు కూడా ఉచిత బస్సుల్లో సందర్శకులు చేరుకున్నారు. అప్పటికే బోటు షికారు ఆపేయడంతో దాదాపు వెయ్యి మంది నిరుత్సాహపడ్డారు. పైగా సూళ్లూరుపేట నుంచి రేవుకు వాహనాలను పంపకపోవడంతో పాఠశాలల విద్యార్థులు, మహిళలు అవస్థలు పడ్డారు. రెండు కి.మీల మేర నడిచి ప్రైవేటు వాహనాల్లో గమ్యస్థానాలకు చేరాల్సి వచ్చింది.



భీములవారిపాళెం రేవులో పడవ షికారు చేస్తున్న సందర్శకులు (దాచిన చిత్రం)

● భీములవారిపాళెం రేవులో తగినన్ని ఫుడ్‌స్టాల్స్ ఏర్పాటు చేయడంలో అధికారులు శ్రద్ధ చూపలేదు. దాంతో పలువురు సందర్శకులు ఆకలితో నకనకలాడారు. కొన్ని పరిశ్రమల యాజమాన్యాలు ఉచితంగా ఆహార పొట్లాలు అందజేసి ఆకలి తీర్చారు.

●రేవులో సందర్శకులు పడవల్లో ఎక్కేందుకు, దిగేందుకు తగినన్ని ర్యాంప్‌లు ఏర్పాటు చేయకపోవడంతో అవస్థలెదుర్కోవాల్సి వచ్చింది.



గతేడాది బోటు షికారు ఆపేయడంతో నిరుత్సాహానికి గురైన సందర్శకులు (దాచిన చిత్రం)

చిన్నపాటి జాగ్రత్తలు పాటిస్తే ఆహ్లాదమే

● బోటుషికారులో అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలి.

● పడవలో తప్పనిసరిగా ఒక కానిస్టేబుల్ ఉండాలి. అందులో లైఫ్ జాకెట్‌లు ఉండేలా చూడాలి.

● రేవు నుంచి నిర్ణీత దూరం వెళ్లి పడవలు వెనుదిరిగే ప్రదేశంలో అగ్నిమాపక దళం పహారా తప్పనిసరిగా ఉండాలి. ఒక పడవలో అక్కడే పహారా కాస్తూ తగినన్ని లైఫ్ జాకెట్లను సిద్ధంచేసుకుని అప్రమత్తంగా ఉండాలి. అదేవిధంగా రేవులో మరో బృందం అందుబాటులో ఉండాలి. ఏ విపత్తు ఎదురైనా తక్షణం సహాయక చర్యలు చేపట్టే విధంగా సిద్ధంగా ఉండాలి.

● పడవలు వెనుదిరిగే క్రమంలో మలుపు తిప్పేటప్పుడు బోటు డ్రైవర్లకు ముందస్తుగా కొన్ని సూచనలు చేయాల్సి ఉంటుంది. అక్కడికక్కడే మలుపు తిప్పితే పడవ ఒక పక్కకు ఒరిగే అవకాశం ఉంది. దాంతో సందర్శకులు ఆందోళనకు గురయ్యే ప్రమాదం ఉంది. మలుపులో వేగాన్ని పూర్తిగా తగ్గించే విధంగా చూడాలి.

● పడవలో సందర్శకులు కూర్చున్న చోటు నుంచి అటూ ఇటూ వెళ్లకుండా ఉండాలి.

● పడవలో పరిమితికి మించి ప్రయాణికులు ఎక్కకుండా అధికారులు, సిబ్బంది పర్యవేక్షిస్తూ ఉండాలి.

● ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసుశాఖ వాకీటాకీలు వినియోగించాలి. ప్రధానంగా రేవు దారి కొంత దూరం ఇరుకుగా ఉండడం వల్ల రెండు వైపులా వచ్చే వాహనాలు ఒకదానికొకటి ఎదురుపడకుండా ఒక క్రమపద్ధతిలో పంపాల్సి ఉంటుంది.



పార్కింగ్ ప్రదేశం

పూర్తయిన ఏర్పాట్లు

భీములవారిపాళెం(తడ) , న్యూస్‌టుడే : రాష్ట్ర సరిహద్దు భీములవారిపాళెం వద్ద పులికాట్ తీరం ప్రత్యేకంగా ముస్తాబైంది. పక్షుల పండుగలో భాగంగా ఆదివారం నుంచి మూడు రోజులపాటు నిర్వహించే బోటుషికారుకు రేవు వద్ద ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయి. సందర్శకులు పడవలు ఎక్కేందుకు, దిగేందుకు అనువుగా కర్రలతో ఎనిమిది చోట్ల ర్యాంప్‌లు సిద్ధం చేశారు. పులికాట్ సరస్సులో నీటి మట్టం ఎక్కువగా ఉండడంతో ఎన్నడూ లేనట్లు ఈ దఫా రేవు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. పడవ కాల్వ పూడిక మట్టిని చదును చేయడంతో రేవు మార్గం కొత్తరూపును సంతరించుకుంది. పడవలు ఎక్కే చోట ప్రత్యేకంగా క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నారు. అదేవిధంగా మట్టిని చెక్కి మెట్లు లాగా ఘాట్‌ను తయారుచేశారు. సందర్శకులు కూర్చునేందుకు చలువ పందిరి, పక్కనే వేదిక సిద్ధమైంది. స్టాల్ ఏర్పాట్లు సాగుతున్నాయి. వాహనాల పార్కింగ్ వద్ద శనివారం గ్రావెల్ చదును చేసే పనులు శరవేగంగా జరిగాయి. వన్యప్రాణి సంరక్షణ అధికారులు పర్యావరణానికి విఘాతం కలగకుండా సందర్శకులు పాటించాల్సిన పద్ధతులను తెలియజేస్తూ బోర్డు సిద్ధంచేశారు. వీఐపీలకోసం నీళ్లపై తేలాడే జెట్టీ, పడవను ఏర్పాటుచేశారు.



సందర్శకుల కోసం ఏర్పాటైన ఘాట్

ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డీవో

భీములవారిపాళెం(తడ) : తడ మండలం భీములవారిపాళెం రేవులో బోటు షికారు ఏర్పాట్లను ఆర్డీవో శీనానాయక్ శనివారం సాయంత్రం పరిశీలించారు. సందర్శకులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఈవెంట్ మేనేజరుకు సూచించారు. మంచినీరు, భోజన వసతి ఏర్పాట్లు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వేదికతోపాటు మరిన్ని స్టాల్స్ సిద్ధం చేయాలన్నారు. మరుగుదొడ్లకు నీటి వసతి, రేవు దారి పొడవునా బ్లీచింగ్‌తో మార్కింగ్ పనులు చేపట్టాలన్నారు. అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఆయన వెంట తహసీల్దారు ఏడుకొండలు, జిల్లా పర్యటక అధికారి నాగభూషణం, అగ్నిమాపక అధికారి సుధాకర్, ఆర్ఐ వెంకటేష్, ఆర్‌డబ్ల్యుఎస్, పీఆర్ ఏఈలు హరికృష్ణ, ఖాజాహుస్సేన్, ఎంపీటీసీ ఏఆర్ మనోహర్, మత్స్యకార నాయకుడు సుధాకర్ ఉన్నారు.








సూళ్లూరుపేట : విజేతలకు బహుమతి ప్రదానం చేస్తున్న నిర్వాహకులు, ఆర్మేనుపాడు: ముగ్గులు వేస్తున్న మహిళలు, తడ: రంగవల్లులను పరిశీలిస్తున్న ఉపాధ్యాయినులు

ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే : సూళ్లూరుపేటలోని రామకృష్ణ విద్యాలయంలో శనివారం విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యాన సంక్రాంతి పండగను పురస్కరించుకుని ముగ్గుల పోటీలు నిర్వహించారు. అధికసంఖ్యలో మహిళలు పాల్గొని రంగవల్లులు వేశారు. విజేతలుగా పి. విజయ (ప్రథమ), బి.స్వరూప (ద్వితీయ), డి. తులసి (తృతీయ) నిలిచారు. చాందినీ ఓదార్పు బహుమతులందుకున్నారు. కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు మురళీనాయుడు, సహ కార్యదర్శి కమ్మిరెడ్డి, సరస్వతీ విద్యా పీఠం జిల్లా అధ్యక్షుడు శేషారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్మేనుపాడు(ఓజిలి) : ఓజిలి మండలం ఆర్మేనుపాడులోని ప్రాథమిక పాఠశాలలో గ్రామంలోని మహిళలకు ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరావు శనివారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. మహిళలు ఉత్సాహంగా ముగ్గులు వేశారు. వీరిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలను ఎంపిక చేశారు. వీరికి జన్మభూమి మాఊరు కార్యక్రమంలో బహుమతులను అందిస్తామని ఆయన తెలిపారు. పోటీల్లో పాల్గొన్న మహిళలకు కూడా ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు పరిమళ తదితరులు పాల్గొన్నారు.

తడ: తడ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాలను పురస్కరించుకుని శనివారం పాఠశాల విద్యార్థుల కుటుంబ సభ్యులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఉత్తమ ముగ్గులను ఎంపిక చేసి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయునులు పాల్గొన్నారు.



సూళ్లూరుపేట
శ్రీలక్ష్మి : ఎంసీఏ,
ఎన్‌వీఆర్ : హలో
నాయుడుపేట
మురారి : ఒక్క క్షణం,
శ్రీవెంకటేశ్వర : ఎంసీఏ
సీఎస్‌తేజా: జ్యూమంజి



అధికారులకు సూచనలిస్తున్న ఆర్డీవో శీనానాయక్

సూళ్లూరుపేట

డీఎంను కలిసిన ఎస్సీ, ఎస్టీ నేతలు

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే : సూళ్లూరుపేట ఆర్టీసీ డిపో మేనేజర్‌ను శనివారం ఆ సంస్థ ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో నేతలు బి.సురేష్, ఎంఎస్‌మణ్యం, ఎం.కోటయ్య, ,ఎం.రామయ్య, ఎన్.మూర్తి, కె.మునుస్వామి పాల్గొన్నారు.

74 సీసాల మద్యం స్వాధీనం

తడకండ్రిగ(తడ), న్యూస్‌టుడే: మండలంలోని తడకండ్రిగ పంచాయతీ గుమ్మిడిపూండి ఎస్సీకాలనీ సమీపంలో అక్రమంగా నిర్వహిస్తున్న గొలుసు దుకాణంపై తడ పోలీసులు శనివారం దాడిచేశారు. ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, అక్కడున్న 74 క్వార్టరు మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై వెంకటేశ్వరరావు తెలిపారు.




సూళ్లూరుపేట: సంక్రాంతి కానుకలు అందజేస్తున్న పరసా, ముప్పాళ్ల, తిరుమూరు, గర్భిణులకు సీమంతాలు చేస్తున్న నూలేటి




నాయుడుపేటపట్టణం: సమావేశంలో పాల్గొన్న మహిళలు, పొదుపు మహిళలకు వడ్డీరాయితీ నగదు పత్రాలు అందిస్తున్న ఛైర్‌పర్సన్ శోభారాణి, తదితరులు

ప్రజా సమస్యల పరిష్కారానికి సీఎం కృషి

నాయుడుపేటపట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని సమస్యల పరిష్కారానికి సీఎం చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారని ఏఎంసీ ఛైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. నాయుడుపేట నగర పంచాయతీ అమరాగార్డెన్‌లో 9వ వార్డు పరిధిలో శనివారం జరిగిన జన్మభూమి మాఊరు గ్రామసభలో ఆయన మాట్లాడారు. పింఛనుదారులకు రూ.1000, రూ.1500చొప్పున ఇస్తున్నారని, అన్నదాతలకు రుణమాఫీ చేశారన్నారు. పొదుపు మహిళలకు పెట్టుబడి నిధి ద్వారా రూ.10 వేలు ఇస్తున్నారన్నారు. ఛైర్‌పర్సన్ మైలారి శోభారాణి మాట్లాడుతూ చంద్రన్న బీమా పథకం ద్వారా ఎన్నో కుటుంబాలు ఆర్థిక సాయం పొందుతున్నాయన్నారు. ఈ పథకం ఎన్నో కుటుంబాల్లో ఆత్మస్థైర్యం నింపిందన్నారు. ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. పొదుపు గ్రూపు మహిళలకు రూ.3.20 లక్షల నగదు పత్రాలను అందించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి కమిషనర్ ఉమామహేశ్వరరావు, ఆర్ఐ శిరీష, డిగ్రీ కళాశాల పీడీ నారాయణరాజు, కౌన్సిలర్లు లోకనాథం, మునిగోపి, వహీద, మెప్మా సమన్వయకర్త జయరాం, పొదుపు సమాఖ్య అధ్యక్షురాలు సరిత, అధికారులు, స్థానిక మహిళలు, తెదేపా నాయకుడు ఖాదర్‌బాష పాల్గొన్నారు.

జువ్వలపాళెం, మర్లపల్లి(నాయుడుపేటపట్టణం): ప్రజల సంక్షేమానికి తెదేపా ప్రభుత్వం పనిచేస్తోందని మాజీ మంత్రి పరసా వెంకటరత్నం అన్నారు. నాయుడుపేట మండలం మర్లపల్లి గ్రామంలో శనివారం జరిగిన జన్మభూమి మాఊరు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తో కలిసి పాల్గొన్నారు. ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పథకాలు అమలు చేస్తోందన్నారు. జిల్లా తెదేపా ఉపాధ్యక్షుడు గూడూరు రఘునాథరెడ్డి, జడ్పీటీసీ శ్రీరామ్‌ప్రసాద్ ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి తెలిపారు. మండల పార్టీ అధ్యక్షుడు కె.రాజారెడ్డి మాట్లాడుతూ అన్నమేడు నుంచి నరసారెడ్డికండ్రిగ, మర్లపల్లి నుంచి లింకు, తారు రోడ్లు పనులు చేస్తామన్నారు. మర్లపల్లిలో త్వరలోనే తాగునీటి ట్యాంకు నిర్మిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో దొరవారిసత్రం మండల పార్టీ అధ్యక్షుడు వేనాటి సతీష్‌రెడ్డి, ఎంపీడీవో శివయ్య, సర్పంచి విజయమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు మీనాక్షమ్మ, ఆయకట్టు అధ్యక్షుడు ఎ.ప్రసాద్, అధికారులు, తెదేపా నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.



మర్లపల్లి: మహిళలకు చంద్రన్న కానుకలు ఇస్తున్న పరసా

పెళ్లకూరు : ప్రభుత్వం నిర్వహించే జన్మభూమి గ్రామసభలను లబ్ధిదారులు సద్వినియోగించుకోవాలని మండల ప్రత్యేకాధికారి, ఈఈ నాగజ్యోతి కోరారు. మండలంలోని రోసనూరులో శనివారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. గ్రామానికి వచ్చే అధికారులతో సమస్యలు పరిష్కరించుకునే చక్కటి అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. మార్కెటింగ్ డైరెక్టర్ దొమ్మరాజు సత్యనారాయణరాజు మాట్లాడుతూ తెదేపా అధికారంలోకి వచ్చిన తర్వాత పలు సంక్షేమ పథకాలు తమ గ్రామానికి ఇచ్చిందన్నారు. తహసీల్దారు నాగరాజలక్ష్మి, ఏఈ కృష్ణారావు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



పెళ్లకూరు: చంద్రన్న కానుకలు ఇస్తున్న ఈఈ నాగజ్యోతి

జువ్వలపాలెంలో పండుగలా జన్మభూమి : నాయుడుపేట మండలం జువ్వలపాళెంలో శనివారం జన్మభూమి మాఊరు కార్యక్రమం సంక్రాంతి పండుగలా జరిగింది. ఎన్‌డీసీసీబీ డైరెక్టరు కలికి మాధవరెడ్డి మాట్లాడుతూ జువ్వలపాళెం, కారుమంచివారికండ్రిగ గ్రామాల శ్మశానవాటికలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా స్థల సమస్యల నిర్మాణం చేయలేకపోతున్నామన్నారు. కారుమంచివారికండ్రిగకు తారు రోడ్డు వేసేందుకు ప్రభుత్వం రూ.3.25 కోట్లు మంజూరు చేసిందన్నారు. తహసీల్దారు మైత్రేయ మాట్లాడుతూ శ్మశానవాటికల స్థల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. సర్పంచి నాగిరెడ్డి కల్పన, ఆయకట్టు అధ్యక్షుడు నారాయణరెడ్డి, తెదేపా నాయకులు నారాయణ, రవి మాట్లాడారు. మహిళలు గొబ్బిళ్లు తట్టి సందడి చేశారు. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. గ్రామాల్లోని మహిళలకు పోషకాహారం తయారీ చేయించి బాగా చేసిన మహిళలకు బహుమతులు ఇచ్చారు. గొబ్బిళ్లు తట్టే మహిళల్లో కళ్లు లేని మహిళ పాట పాడటం అందరినీ ఆకట్టుకుంది. చంద్రన్న కానుకలు, వడ్డీ రాయితీ పత్రాలు, రుణామాఫీ, ఇతర పత్రాలను అందిచారు. కార్యక్రమంలో భాజపా నాయకులు కె.సుబ్రమణ్యం, తెదేపా నాయకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సూళ్లూరుపేట : తెదేపా పాలనలో రాష్ట్రం అభివృద్ధి చెందిందని మాజీ మంత్రి, తెదేపా నియోజకవర్గ బాధ్యుడు డాక్టర్ పరసా రత్నం అన్నారు. సూళ్లూరుపేట పురపాలక సంఘంలోని మన్నారుపోలూరులో జరిగిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పట్టణంలో మాస్టర్ డ్రెయినేజీకి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ప్రజలకు చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేశారు. కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ నూలేటి విజయలక్ష్మి, ఎఎంసీ ఛైర్మన్ తిరుమూరు సుధాకర్‌రెడ్డి, చెంగాళమ్మఆలయ ఛైర్మన్ ముప్పాళ్ల వెంకటేశ్వరరెడ్డి, పాలక మండలి సభ్యుడు ఆకుతోట రమేష్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఛైర్‌పర్సన్ నూలేటి విజయలక్ష్మి గర్భివతులకు సీమంతాలు నిర్వహించారు.

గ్రామాభివృద్ధికి మల్లెమాల చొరవ

పెళ్లకూరు: పెళ్లకూరు మండలం పాలచ్చూరు గ్రామాభివృద్ధికి దివంగత జిల్లా పరిషత్ మాజీ ఛైర్మన్ మల్లెమాల రాఘవరెడ్డి చొరవ ఎంతో ఉందని తెదేపా మండల పార్టీ మాజీ అధ్యక్షుడు అక్కరపల్లి రాజగోపాలరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని పాలచ్చూరులో శనివారం జరిగిన జన్మభూమి కార్యక్రంలో ఆయన మాట్లాడారు. తమ గ్రామానికి రహదారి, బడి, తాగునీటి వసతి మల్లెమాల చొరవతోనే వచ్చాయన్నారు. ఈ ఏడాది రూ.38 లక్షలతో రెండు ఓహెచ్ఆర్‌లు మంజూరయ్యాయన్నారు. తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు మురళీరెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలకు తాగునీటి కోసం శాశ్వత పథకాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్వర్ణముఖి ఆనకట్ట ఛైర్మన్ పేరం రమేష్‌బాబు మాట్లాడుతూ పంటలు ఎండకుండా ఉండేందుకు తెలుగు గంగ నీటిని విడుదల చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో తెలుగు రైతు ఉపాధ్యక్షుడు కందమూడి శివకుమార్, ఏఎమ్‌సీ డైరెక్టర్ దామెర ప్రసాద్‌నాయుడు, బీసీ సెల్ మండల పార్టీ అధ్యక్షుడు సంచి కృష్ణయ్య, తెలుగుయువత నాయకుడు అక్కరపల్లి మాధవరెడ్డి, ఎంపీడీవో నాగప్రసాద్, స్థానిక సర్పంచి నాగరాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

అత్తివరం(ఓజిలి) : పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలుచేస్తోందని జడ్పీటీసీ మంజులమ్మ అన్నారు. ఓజిలి మండలంలోని అత్తివరంలో శనివారం నిర్వహించిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా అధికారులను, పాలకులను ప్రజల వద్దకు పంపి సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు ఎంతగానో అవకాశం లభిస్తుందన్నారు. లబ్ధిదారులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కుందాం సహకార సంఘం అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతీ రైతుకు రాయితీ రుణాలను అందించడమే కాకుండా రుణమాఫీ, పంటలకు బీమా చేయడం వంటి కార్యక్రమాలను తెదేపా ప్రభుత్వం చేపట్టిందన్నారు. రైతుల అభివృద్ధి కోసం నీరుచెట్టు కార్యక్రమంలో భాగంగా చెరువులకు మరమ్మతులు చేపట్టి సాగుకు అవసరమైన నీటిని అందించిందన్నారు. అనంతరం పలు సంక్షేమ పథకాల గురించి ఆయన వివరించారు. రాచపాళెంలో సర్పంచి పందేటి శ్రీలత అధ్యక్షతన జన్మభూమి మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు కవిత గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఇదే కార్యక్రమాన్ని కొత్తచెరువులో ఎంపీడీవో నారాయణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రమేష్, తహసీల్దారు సత్యవతి, అత్తివరం సర్పంచి చంద్రశేఖర్‌రెడ్డి, అన్ని శాఖల అధికారులు, తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఓజిలి: లబ్ధిదారులకు చంద్రన్న సంక్రాంతి కానుకలను అందిస్తున్న అధికారులు

ఇసుక లారీ పట్టివేత

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే : సూళ్లూరుపేట సమీపంలో జాతీయ రహదారిపై చెన్నైకు అక్రమంగా ఇసుకను తీసుకెళ్తున్న లారీని పోలీసులు శనివారం దాడి చేసి పట్టుకున్నారు. రక్షణ నిలయాధికారి ఇంద్రసేనారెడ్డి కథనం మేరకు.. కాళంగి నది ఇసుకను నేలపట్టు వద్ద నిల్వ ఉంచి, అక్కడ నుంచి లారీలో తమిళనాడుకు తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో కోటపోలూరు క్రాస్ రోడ్డు వద్ద పోలీసులు కాపుకాశారు. ఈ నేపథ్యంలో లారీ రావడంతో దాడి చేసి పట్టుకున్నారు. లారీని స్వాధీనం చేసుకుని, మల్లికార్జున, విన్నమాల రామయ్య, ప్రసాద్‌ను అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. లారీ యజమాని మునీంద్రబాబుపై కూడా కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్ర గాయాలు

రామాపురం(తడ), న్యూస్‌టుడే: మండలంలోని రామాపురం వద్ద శనివారం సాయంత్రం జాతీయ రహదారిపై ద్విచక్రవాహనాన్ని వ్యాన్ ఢీకొన్న ప్రమాదంలో తమిళనాడు పరిధిలోని ఆరంబాకం గ్రామానికి చెందిన రామన్ తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు అతన్ని ప్రైవేటు ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేయించిన అనంతరం మెరుగైన చికిత్స కోసం చెన్నై తరలించారు.

ప్రతిభావంత విద్యార్థులకు చేయూత

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే : సూళ్లూరుపేట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అమెరికాకు చెందిన కె.ప్రియతమ్ కుటుంబ సభ్యుల దాతృత్వంతో నోటు పుస్తకాలు, పెన్నులు, జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు, సామగ్రిని పురపాలక కమిషనర్ రాజగోపాల్‌రావు చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని ఫణివేణి, తదితరులు పాల్గొన్నారు.



పుస్తకాలు పంపిణీ చేస్తున్న కమిషనర్ రాజగోపాల్‌రావు

యూటీఎఫ్ ఆధ్వర్యాన సావిత్రిబాయి జయంతి

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే : సూళ్లూరుపేటలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం సాయంత్రం యూటీఎఫ్ ఆధ్వర్యాన సావిత్రిబాయి పులే



సూళ్లూరుపేట: సన్మానం అందుకున్న ఉపాధ్యాయినులు

జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా సూళ్లూరుపేట, తడ, దొరవారిసత్రం మండలాల్లోని ఉత్తమ మహిళా ఉపాధ్యాయినులను సన్మానించారు. సన్మానం అందుకున్న వారిలో సూళ్లూరుపేట మండలంలో వై. సుభాషిణి, సీహెచ్ రాజేశ్వరి, తడ మండలంలో ఎస్. మల్లీశ్వరీ, ఆర్. అనురాధ, దొరవారిసత్రం మండలంలో బి. ఉషారాణి, శాంతకుమారి ఉన్నారు. కార్యక్రమంలో జిల్లా యూటీఎఫ్ సహాధ్యక్షుడు జీజే రాజశేఖర్, జిల్లా మహిళా కన్వీనర్ కె. హైమావతి, కార్యదర్శి విజయకుమారి, ప్రధానోపాధ్యాయిని ఫణివేణి, ప్రాంతీయ యూటీఎఫ్ మహిళా కన్వీనర్ కె. అరుణకుమారి, ఎన్. జానకి, యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

నాయుడుపేటపట్టణం: నాయుడుపేట బ్రాహ్మణవీధిలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల్లో శనివారం సావిత్రిబాయి జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా



నాయుడుపేటపట్టణం: ఉపాధ్యాయినులను సన్మానిస్తున్న యూటీఎఫ్ నాయకులు

ఉపాధ్యాయినులు విజయకుమారి, ప్రియాకుమారి, వసంతమ్మ, పోలమ్మలను యూటీఎఫ్ నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌కెం కేపీ ప్రేమలత, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి చిరంజీవి, నాయుడుపేట, ఓజిలి, పెళ్లకూరు మండలాల నాయకులు సుబ్బారావు, సాయిమోహన్‌రెడ్డి, సుబ్బారావు, సురేంద్ర, వాసు, రాజ్యలక్ష్మి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పున్నేపల్లి ప్రధానోపాధ్యాయురాలికి సన్మానం

ఓజిలి : సావిత్రిబాయిపూలే జయంతి వేడుకల్లో భాగంగా ఓజిలి మండలంలోని యుటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు మండలంలోని పున్నేపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారదను శనివారం ఘనంగా సన్మానించారు. క్లస్టర్ పరిధిలో మండలంలోని యూటీఎఫ్ సంఘంలో ఉపాధ్యాయులు సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను శనివారం నాయుడుపేటలోని బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ మండలాధ్యక్షుడు రామ్మూర్తిరాజు, నాయకులు శ్రీనివాసులరెడ్డి, అపర్ణ, ప్రమీళ, విజయలక్ష్మి, శారదాదేవి, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

నెల్లూరులో జనవరి 21న బలిజ వధూవరుల వివాహ పరిచయ వేదిక

బలిజ కమ్యూనిటీలో సంబంధాలను అన్వేషించే వారి సౌకర్యార్థం ఈనాడుపెళ్లిపందిరి.నెట్ నెల్లూరులో జనవరి 21న పరిచయవేదిక నిర్వహిస్తుంది.

వేదిక : డి.ఎస్.ఆర్. కళ్యాణ మండపం, డోర్ నెం. 23-1219, శోధన్‌నగర్, ఆర్.టి.సి. బస్టాండ్ దగ్గర, నెల్లూరు.

ప్రత్యేకతలివీ.....

వధువు/వరుడు, వారి ఇష్టాఇష్టాల పరిచయం.
వధువు/వరుడు వివరాలతో కూడిన సి.డి. ఇవ్వబడును.
ఈనాడుపెళ్లిపందిరి.నెట్ వెబ్‌సైట్ ద్వారా మీకు నచ్చిన 10 'కాంటాక్ట్ నంబర్స్' 30 రోజుల కాల వ్యవధిలో పూర్తి ఉచితంగా చూసుకునే అవకాశం.
ఈనాడుపెళ్లిపందిరి.నెట్ ద్వారా వివాహం జరిగిన వారు 3 నెలల లోపు తెలియచేస్తే రూ॥ 2500/- విలువ గల గిఫ్ట్ కూపన్ అందచేయబడును.
పరిచయవేదికకు వచ్చిన వధువు/వరుడుతో కలిపి ముగ్గురు వ్యక్తులకు భోజన వసతి.
రిజిస్ట్రేషన్ల సంఖ్య పరిమితం. రుసుము రూ॥ 2100/-.
ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకొనేవారికి 10% తగ్గింపు కలదు. 10% తగ్గింపు పొందుటకు ఆఖరు తేది : 11-01-2018.

మరిన్ని వివరాలకు సంప్రదించండి : ఈనాడు ఆఫీస్, 24-384ఎ, 2వ అంతస్తు, పి.ఎస్.ఆర్.ఎన్‌క్లేవ్, సరస్వతినగర్, నెల్లూరు. ఫోన్స్ : 8897511778, 9704671294, అనంతపురం : 8008551134, కర్నూలు : 8008551140, తిరుపతి : 9121178837, కడప : 8008551141, ఒంగోలు : 9121178831.

రిజిస్ట్రేషన్ కొరకు వచ్చునపుడు వధువు/వరుడుల ID Proof (Aadhar / Passport / Driving Licence / Voter ID) & Photo వెంట తీసుకురాగలరు లేదా మా WhatsApp Number : 8008550212 కు పంపగలరు. రిజిస్ట్రేషన్స్ ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చు. www.eenadupellipandiri.net

దుగరాజపట్నం పోర్టుపై తెదేపా నిర్లక్ష్యం

నాయుడుపేటపట్టణం, న్యూస్‌టుడే: నెల్లూరు జిల్లాలో దుగరాజపట్నం పోర్టు విషయంలో తెదేపా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, దీనిపై ఉద్యమిస్తామని భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి అన్నారు. నాయుడుపేటలోని సీనియర్ భాజపా నాయకుడు రంగినేని కృష్ణయ్య నివాసంలో శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం విభజన చట్టం ప్రకారం రూ.7088 కోట్లతో పనులు మొదలు పెట్టాలని అనుమతులు ఇచ్చిందని, అయితే రాష్ట్ర ప్రభుత్వం దుగరాజపట్నం పోర్టు విషయంలో భూసేకరణ చేపట్టకుండా సమస్యలను అధిగమించే చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తోందని ధ్వజమెత్తారు. ఈ



మాట్లాడుతున్న సురేష్‌రెడ్డి

పోర్టుపై 2013లో పార్లమెంటులో చట్టం చేశారని, రాజ్యాంగపరంగా పోర్టు ఇక్కడ ఏర్పాటు చేయడం మన హక్కు అన్నారు. నిరుద్యోగులకు వరమైన పోర్టు నిర్మాణానికి కార్యాచరణ చేపట్టలేదన్నారు. ఇక్కడి అవసరాలు అభివృద్ధిని ప్రతిబింబించేలా పోర్టు నిర్మాణం జరగాలన్నారు. ముత్తుకూరులోని కృష్ణపట్నం పోర్టుకు 12 వేల ఎకరాలను కేటాయించారని, అక్కడ ఒక్క కొత్త కంపెనీ రాలేదన్నారు. రాష్ట్రంలో ఎన్ని పోర్టులు ఉన్నా దుగరాజపట్నం పోర్టుకు సంబంధం లేదన్నారు. తెదేపా అధికారంలోకి వచ్చాక ఈ జిల్లాలో ఒక్క కంపెనీ కూడా పెట్టలేదని విమర్శించారు. దీనిపై ఈనెల 10 ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతామన్నారు. తెదేపా నాయకులు కేంద్ర ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలని కోరారు. మరుగుదొడ్ల నుంచి పింఛన్లు, ఉపాధి హామీ కేంద్రం కేటాయించినవే అని, అన్నారు. పంటలు ఎండుతున్నాయని, వెంటనే తెలుగుగంగ జలాలు విడుదల చేయాలని కోరారు. సమావేశంలో భాజపా రాష్ట్ర కోపరేటివ్ సెల్ కన్వీనరు అమరావతి రామయ్య, పట్టణ ఇన్‌ఛార్జి శివప్రసాద్‌శర్మ, నాయకులు కె.సుబ్రమణ్యంరాజు, రవి, జయరాం నాగరాజు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్ని ప్రాంతాల్లో సిమెంటు రోడ్లు: ఛైర్‌పర్సన్

నాయుడుపేటపట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట నగర పంచాయతీలో అన్ని మట్టి వీధులను సిమెంటు రోడ్లుగా మార్చుతామని ఛైర్‌పర్సన్ మైలారి శోభారాణి అన్నారు. శనివారం నాయుడుపేట నగర పంచాయతీ మునిరత్నంనగర్‌లోని ఏడు సిమెంటు రోడ్లు, ఒక సైడుకాల్వలకు రూ.86 లక్షలతో ఆమె భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక్క మునిరత్నంనగర్ కాలనీలోనే ఏడు రోడ్లు బాగు చేస్తున్నామన్నారు. మిగిలిన వీధులను సిమెంటు రోడ్లుగా మార్చుతామన్నారు. అన్ని ప్రాంతాల్లో సిమెంటు రోడ్లు వేస్తామన్నారు. ఏఎంసీ ఛైర్మన్ ఎస్.విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ పురపాలక శాఖ మంత్రి నారాయణ ఈ ఏడాది రూ.5 కోట్లు మంజూరు చేశారని, వాటితో పనులు చేస్తున్నామన్నారు. ఇవి పూర్తయితే మరో ఐదు కోట్లు మంజూరు చేసుకుని నగర పంచాయతీని అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. గడియారం సెంటరు, దర్గా ప్రధాన రోడ్డు పనులను త్వరలోనే మొదలు పెడతామన్నారు. మునిరత్నంనగర్‌లోని స్థానికులు చేరుకుని తాగునీటి సమస్య, వీధిదీపాల సమస్య గురించి తెలపడంతో సిబ్బందిని పిలిచి అప్పటికప్పుడే పరిష్కరింపేజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చిట్టేటి రేవతి, కందనూరు లీలావతి, చిరువెళ్ల వెంకటలక్ష్మి, శేషం మునిగోపి, పాజర్ల లోకనాథం, తెదేపా నాయకులు బాబు, ఆయకట్టు అధ్యక్షుడు విజయశేఖర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచి కరీం, ఏఈ జానకిరాంరెడ్డి, పొదుపు మహిళలు పాల్గొన్నారు.



సిమెంటు రోడ్డుకు భూమిపూజ చేస్తున్న ఛైర్‌పర్సన్ శోభారాణి, ఏఎంసీ ఛైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి కౌన్సిలర్లు

పుచ్చపంట పరిశీలన

కల్లూరు(దొరవారిసత్రం), న్యూస్‌టుడే: మండలంలోని కల్లూరులో దెబ్బతిన్న పుచ్చపంటను శనివారం పలువురు శాస్త్రవేత్తలు పరిశీలించారు. నెల్లూరు కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్త నారాయణస్వామినాయుడు తిరుపతికి చెందిన మరో ఇద్దరు శాస్త్రవేత్తలతో కలిసి చెట్టు చచ్చిపోయి ఎండిపోతున్న పంటలను పరీక్షించారు. రైతులతో సమావేశం ఏర్పాటు చేసి సూచనలిచ్చారు. లీటరు నీటికి 3 గ్రాముల బ్లైటెక్స్‌ను కలిపి చెట్టు మొదలు వద్ద పోయాలని సూచించారు. దీనికి నివారణ కాకపోతే 50 లీటర్ల నీటికి కిలో మైనతుత్తం, మరో 50 లీటర్ల నీటికి కిలో గుల్లసున్నం కలిపి ఈ రెండింటి మిశ్రమాన్ని తగిన మోతాదులో చెట్టు మొదలు వద్ద పోయాలని వివరించారు.



పుచ్చపంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

సమస్యల పరిష్కారానికి వినతి

నాయుడుపేటపట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట ర.భ.అతిథి గృహంలో శనివారం అసంఘటిత రంగాల్లోని కార్మికులు సమావేశమై ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యకు వినతిపత్రం అందించారు. ఆయనకు తమ సమస్యల గురించి వివరించారు. ఈనెల్లో నాయుడుపేటకు రానున్న వైకాపా అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రలో ఆయన దృష్టికి సమస్యలు తీసుకెళ్లాలని కోరారు. తాము ఎన్నో ఏళ్లుగా తక్కువ జీతంతో పని చేస్తున్నామని, తమ కుటుంబాలు గడవటం కష్టంగా ఉందని, ప్రభుత్వం వెట్టి చాకిరీ చేయిస్తోందని, సమానపనికి సమాన వేతనం ఇవ్వడం లేదని వాపోయారు. కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో వైకాపా పట్టణాధ్యక్షుడు, ఫ్లోర్‌లీడరు షేక్.రఫీ, మండల కన్వీనరు తంబిరెడ్డి సుబ్రమణ్యం రెడ్డి, 108 రాష్ట్ర అధ్యక్షుడు బల్లి కిరణ్, 104 సంఘం జిల్లా కార్యదర్శి శివయ్య, ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మునీంద్ర, యూటీఎఫ్ నాయకులు వై.రాజశేఖర్‌రెడ్డి, అంగన్‌వాడీ సంఘం నాయకురాలు శ్యామలమ్మ, వీఆర్‌ఏ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్, మధ్యాహ్న భోజనం పథకం, ఆశ, కాంట్రాక్టు విద్యుత్తు కార్మికులు, ఏఎన్ఎంల సంఘం, పలు కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న అసంఘటిత కార్మిక సంఘాల నాయకులు

పోలీసులకు జీఎస్ఈ రివార్డులు

జిల్లా ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ



పోలీసులతో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ

నెల్లూరు (వీఆర్సీ సెంటరు), న్యూస్‌టుడే: రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన విజయవంతం కావడంతో పోలీసులకు జిల్లా ఎస్పీ పీహెచ్‌డీ రామకృష్ణ గుడ్ సర్వీస్ ఎంట్రీ(జీఎస్ఈ) రివార్డులు ప్రకటించారు. 'జిల్లా పోలీసులపై అపవాదు తొలగిపోయేలా.. క్రమశిక్షణ, నిబద్ధతతో పనిచేశారు.. ఇదే స్ఫూర్తితో ముమ్ముందు రాణించాలి.' అంటూ కొనియాడారు. సీఎం జిల్లా పర్యటన సందర్భంగా పోలీసులు నిర్వహించిన బందోబస్తు విషయంపై ఎస్పీ పోలీసులతో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేశారని పోలీసులకు కితాబిచ్చారు. పర్యటన ముగిసిన అనంతరం పోలీసు అధికారులు, సిబ్బందితో ఆయన ముఖాముఖి నిర్వహించారు. జిల్లా పోలీసు యంత్రాంగం పనితీరులో మార్పులు వచ్చాయని, సీఎం పర్యటన విజయవంతం చేయడంలో ఎంతో నిబద్ధతతో పనిచేశారని కొనియాడారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు, బందోబస్తు నిర్వహణపై సీఎం సంతృప్తి వ్యక్తం చేస్తూ అభినందించారని ఎస్పీ తెలిపారు. అధికారులు, సిబ్బందికి గుడ్ సర్వీస్ ఎంట్రీ (జీఎస్ఈ) రివార్డులను ప్రకటించారు.

పక్షుల పండగ విజయవంతానికి ర్యాలీ

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే : సూళ్లూరుపేట వేదికగా నేలపట్టు, అటకానితిప్ప, భీమునివారిపాళెంలో ఆదివారం నుంచి మూడురోజుల పాటు జరిగే ఫ్లెమింగో ఫెస్టివల్ విజయవంతానికి పిలుపునిస్తూ శనివారం సూళ్లూరుపేటలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల వద్ద పండగ ఛైర్మన్ డాక్టర్ పరసా రత్నం, ఛైర్‌పర్సన్ నూలేటి విజయలక్ష్మి, ఆర్డీవో శీనానాయక్, చెంగాళమ్మ ఆలయ ఛైర్మన్ ముప్పాళ్ల వెంకటేశ్వరరెడ్డి, తదితరులు జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి ఆర్టీసీ బస్టాండు మీదుగా ప్రధాన రహదారిలో వినాయకగుడి వరకు సాగింది. పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల విద్యార్థులు, ఉపాధ్యాయులు ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ తిరుమూరు పట్టాభిరెడ్డి, పర్యటక జిల్లా మేనేజర్ నాగభూషణం, చెంగాళమ్మ పాలక మండలి సభ్యుడు ఆకుతోట రమేష్, దళిత నేతలు ఆవల ప్రసాద్‌రావు, బూదూరు వెంకటేశ్వర్లు, ఏడీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రబోతు సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న పరసా, నూలేటి, ఆర్డీవో, తదితరులు

వెంకటగిరి

వేడుకగా కోనలో కల్యాణం

పెంచలకోన(రాపూరు), న్యూస్‌టుడే : రాపూరు మండలం పెంచలకోన పుణ్యక్షేత్రంలో శనివారం స్వామి, అమ్మవార్ల కల్యాణం వేడకగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు విశేష సంఖ్యలో హాజరై తిలకించారు. అనంతరం పెనుశిల లక్ష్మీనరసింహస్వామి, ఆదిలక్ష్మితోపాటు ఉపాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఎవరికి పైసా ఇవ్వొద్దు : ఎమ్మెల్యే

వెంకటగిరి, న్యూస్‌టుడే : మున్సిపాలిటీ పరిధిలో మంజూరు చేసే గృహాలకు సంబంధించి ఎవరికి పైసా ఇవ్వనక్కర్లేదని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. పట్టణంలోని ధర్మాపురం, గొల్లపాళెం ప్రాంతాల్లో జరిగిన జన్మభూమి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలో దాదాపు ఐదు వేల ఇళ్లు మంజూరు చేస్తున్నామన్నారు. ఇంటి కోసం దళారులకు, నేతలకు ఎవరికి పైసా ఇవ్వొద్దన్నారు. ప్రతి వార్డు పరిధిలో స్వయంగా పర్యటించి అర్హులైన వారికి ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. ఇంటి నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ. 2.50 లక్షలు ఇస్తున్నాయన్నారు. ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వాసుపత్రిలో అన్ని రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వెంకటగిరి పరిధిలోని ప్రజలకు శుద్ధి జలాలు అందించేందుకు పది శుద్ధిజల కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఇందుకోసం తన నిధులు రూ. 50 లక్షలు కేటాయించినట్లు చెప్పారు. రూ.2కే 20 లీటర్ల నీరు అందిస్తామన్నారు. మున్సిపాలిటీ ప్రత్యేకాధికారి ఆర్‌డీ శ్రీనివాసరావు మాట్లాడుతూ వెంకటగిరి అభివృద్ధికి అనేక నిధులు వచ్చాయన్నారు. జిల్లాలో అత్యధికంగా వెంకటగిరికే కేటాయించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతాలు చేశారు. విద్యార్థులకు ఉపకారవేతనాలు అందజేశారు. పుర అధ్యక్షురాలు దొంతు శారద, పుర ఉపాధ్యక్షుడు బీరం రాజేశ్వరరావు, ఏఎంసీ ఛైర్మన్ రాజేశ్వరరావు, జిల్లా తెలుగు యువత ప్రతినిధి ప్రసాద్, పుర కమిషనర్ నరేంద్రకుమార్, తెదేపా పట్టణాధ్యక్షుడు ఆనంద్, ఉపాధ్యక్షుడు చంద్ర, కౌన్సిలర్లు, నేతలు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినికి ఉపకారవేతనం అందిస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణ

చీకవోలు, జోగిపల్లి(సైదాపురం), న్యూస్‌టుడే : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జన్మభూమి-మావూరు గ్రామసభల ద్వారా ప్రజల సమస్యలకు పరిష్కారం లభించే అవకాశాలు మెండుగా ఉన్నాయని గూడూరు ఆర్డీవో అరుణ్‌బాబు అన్నారు. జన్మభూమి గ్రామసభల్లో భాగంగా శనివారం మండలంలోని చీకవోలు, జోగిపల్లి, గులించర్ల గ్రామాల్లో గ్రామసభల్ని ఏర్పాటు చేశారు. చీకవోలు గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆర్డీవో పాల్గొని ప్రసంగించారు. ప్రజల సమస్యల్ని పరిష్కరించేందుకు ప్రభుత్వం అధికారుల్ని నేరుగా ప్రజల వద్దకే పంపుతోందన్నారు. ప్రజల నుంచి అందిన వినతుల్ని ఎప్పటికప్పుడు అధికారులు వారి శాఖలవారీగా అంతర్జాలంలో పొందుపరుస్తారన్నారు. మండలంలోని జోగిపల్లి గ్రామంలో ఎంపీడీవో స్వరూపరాణి ఆధ్వర్యంలో అక్కడి ప్రజలకు చంద్రన్న సంక్రాంతి కానుకలను అందించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి కృష్ణంరాజు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

పెరిమిడి, చిలమనూరు, భైరవరం(బాలాయపల్లి), న్యూస్‌టుడే : ఐదో రోజు శనివారం చిలమనూరు, భైరవరం, పెరిమిడి గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పింఛన్లు, రేషన్ కార్డులకు వినతులను అందించారు. త్వరలో అర్హులకు పింఛన్లు మంజూరు చేయించనున్నట్లు చిలమనూరు సర్పంచి ముప్పాళ్ల గురువేంద్రనాయుడు సభలో వివరించారు.

నడింపల్లి, ఎం.వెల్లంపల్లి, నాగవోలు(డక్కిలి-బాలాయపల్లి), న్యూస్‌టుడే : ఎవరైనా సమస్యలపై ఇచ్చే ఫిర్యాదుల్లో సమగ్ర సమాచారం పొందుపరచాలని ఎంఈవో కిల్లా వెంకటేశ్వర్లు కోరారు. నడింపల్లి సభలో ఆయన మాట్లాడుతూ పాఠశాల సమస్యలపై అసమగ్ర ఫిర్యాదులు వచ్చాయని ఫలితంగా పరిష్కారానికి వీలుండదని అన్నారు. ఈ సభలో వ్యవసాయ అధికారిణి సుజాత వరిలో తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. నాగవోలులో వీధి రోడ్లు మెరుగుపరచాలని విన్నవించడంతో పలు వీధులకు ప్రతిపాదనలు ఉన్నాయని త్వరలో నిర్మాణాలకు నోచుకోనున్నట్లు ఎంపీడీవో విజయలక్ష్మి అన్నారు. మోపూరు వెల్లంపల్లిలోనూ నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో మండలాధ్యక్షులు పోలంరెడ్డి వెంకటరెడ్డి, జడ్పీటీసీ సభ్యులు ఏలేశ్వరం రామచంద్రయ్య నాయుడు, గొల్లపల్లి సింగిల్‌విండో అధ్యక్షులు ఆరికట్ల శ్రీరాములు నాయుడు, నేతలు దుగ్గి వెంకటేశ్వర్లు నాయుడు, తిరుపాలు నాయుడు పాల్గొన్నారు.

జోరేపల్లి, సంక్రాంతిపల్లి(రాపూరు), న్యూస్‌టుడే : రాపూరు మండలం జోరేపల్లి, సంక్రాంతిపల్లిలో శనివారం జన్మభూమి-మాఊరు సభలు నిర్వహించారు. ఇన్‌ఛార్జి ఎంపీడీవో వెంకటేశ్వర్లు బృందం జోరేపల్లి, సంక్రాంతిపల్లిలో ఇన్‌ఛార్జి తహశీల్దార్ అనురాధ బృందం ఈ సభలు నిర్వహించారు. రాపూరు ఏఎంసీ ఛైర్మన్ కండే రమణయ్య సభలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామాల్లో నూరు శాతం మరుగుదొడ్ల నిర్మాణం జరగాలన్నారు. పలువురికి రేషన్‌కార్డులు, సంక్రాంతి కానుక, చంద్రన్నబీమాను పంపిణీ చేశారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. అలాగే వైద్యశిబిరాలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. సంక్రాంతిపల్లి, జోరేపల్లి సర్పంచులు చెన్ను సంపూర్ణమ్మ, జోరేపల్లి సర్పంచి వెంకట్రామయ్య, ఛైర్మన్ చెన్ను బాలకృష్ణారెడ్డి, సహకార సంఘ అధ్యక్షుడు చెన్ను భాస్కర్‌రెడ్డి, మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు పచ్చిగర్ల రత్నం, మండల తెదేపా అధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర్లురెడ్డి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.




గ్రామసభలో మాట్లాడుతున్న ఆర్డీవో అరుణ్‌బాబు

జోగిపల్లిలో రంగవల్లులు

జోగిపల్లి(సైదాపురం), న్యూస్‌టుడే : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జన్మభూమి-మావూరు కార్యక్రమం ఒక పండుగలా నిర్వహించుకుంటున్నామని మండల తెదేపా అధ్యక్షులు కృష్ణంరాజు అన్నారు. మండలంలోని జోగిపల్లి గ్రామంలో శనివారం గ్రామంలోని మహిళలకు రంగవల్లుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతుల్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగింటి ముంగిళ్లలో ముగ్గులు లక్ష్మీకళను తెస్తాయన్నారు. అనంతరం ముగ్గులు వేయడంలో తమ ప్రతిభను ప్రదర్శించిన పలువురు మహిళలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతుల్ని అందించారు. ఎంపీడీవో స్వరూపరాణి, గ్రామంలోని మహిళలు పాల్గొన్నారు.



ముగ్గులను పరిశీలిస్తున్న ఎంపీడీవో స్వరూపరాణి



వెంకటగిరి
త్రిభువని : ఎంసీఏ
జ్యోతిమహల్ : హలో
రాపూరు
శ్రీనివాస : ఎంసీఏ
వెంకటేశ్వర : హలో

హోరాహోరీగా డక్కిలిలో 5 కి.మీ పరుగుపందెం

డక్కిలి(బాలాయపల్లి), న్యూస్‌టుడే : డక్కిలిలో జన్మభూమి కార్యక్రమాల్లో భాగంగా క్రీడలను ప్రోత్సహించే క్రమంలో శనివారం సాయంత్రం 5 కి.మీ పరుగుపందెం నిర్వహించారు. అటవీశాఖ అతిథిగృహం వద్ద మండలాధ్యక్షులు వెంకటరెడ్డి, జడ్పీటీసీ రామచంద్రయ్య నాయుడు, ఎంపీడీవో విజయలక్ష్మి, ఆసుపత్రి కమిటీ ఛైర్మన్ చెలికం భాస్కరరెడ్డి తదితరులు జెండావూపి ప్రారంభించారు. లింగసముద్రం కూడలి వరకు పరుగెత్తిన వారిలో మొదటి ముగ్గురిని గుర్తించారు. మొత్తం 35 మంది పాల్గొన్నట్లు వ్యాయామ సంచాలకులు జగదీష్ తెలిపారు. ప్రతిభావంతులకు జ్ఞాపికలను అందించారు.



5కే రన్ పరుగు ప్రారంభం

గ్రామసభలో వృద్ధురాలికి అస్వస్థత

చీకవోలు(సైదాపురం), న్యూస్‌టుడే : మండలంలోని చీకవోలు గ్రామంలో శనివారం జరిగిన గ్రామసభలో ఓ వృద్ధురాలు అస్వస్థతకు పాలైంది. ఇక్కడి గ్రామ సభలో పింఛను పొందేందుకు వచ్చిన వృద్ధురాలు ఎండతీవ్రతకు అస్వస్థత పాలవడంతో అక్కడే ఉన్న స్థానిక వైద్యాధికారి పాల్‌జాన్సన్ ఆమెకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఆహారం తీసుకోకుండా సభకు రావడం, పైగా ఎక్కువసేపు కూర్చున్నందున ఆమె అస్వస్థతకు గురైనట్లు వైద్యాధికారి తెలిపారు. రక్తపోటు పరీక్షలు చేసి ఆమెకు ఓఆర్‌ఎస్ ద్రావణం అందించారు.

కలువాయి, న్యూస్‌టుడే : మండలంలోని పర్లకొండ, పెన్నబద్దెవోలు పంచాయతీలలో ఎంపీడీవో సుగుణమ్మ, తహశీల్దార్ రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో శనివారం జన్మభూమి మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు తమ తమ శాఖల వివరాలను తెలియజేశారు. పలువురు తమ తమ సమస్యలపై అర్జీలను సమర్పించారు. సర్పంచులు సంకల రత్నయ్య, భాగ్యమ్మ, అధికారులు పాల్గొన్నారు.

సంప్రదాయాలను కాపాడేందుకే ముగ్గుల పోటీలు



బహుమతి ప్రదానం చేస్తున్న ఎస్ఎస్ఆర్ నాయుడు, పక్కన నేతలు, స్థానిక అధికారులు

బాలాయపల్లి, న్యూస్‌టుడే : పూర్వ సంప్రదాయాలను కాపాడేందుకే మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా భాజపా ఉపాధ్యక్షులు, నియోజకవర్గ పార్టీ బాధ్యులు ఎస్ఎస్ఆర్ నాయుడు అన్నారు. బాలాయపల్లి మండల సముదాయంలో శనివారం మధ్యాహ్నం మండల స్థాయిలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. సాయంత్రం ముగింపు సభలో ప్రతిభావంతులకు నగదు బహుమతులను అందించారు. ప్రథమ స్థానంలో నిలిచిన బాలాయపల్లికి చెందిన మాధురికి రూ. 2,016, ద్వితీయ స్థానంలో నిలిచిన యావచరం గ్రామస్థురాలు అన్నపూర్ణకు రూ. 1,516, మూడో స్థానం దక్కించుకున్న హస్తకావేరికి చెందిన అమరావతికి రూ. 1,016 నగదు బహూకరించారు. పాల్గొన్నవారందరికీ బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ఎస్ఎస్ఆర్ నాయుడు ప్రసంగిస్తూ వెంకటాచలం స్వర్ణభారత్ సేవాసంస్థ సంయుక్త నిర్వహణలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 8న వెంకటగిరి ఆర్టీసీ బస్టాండు దగ్గరున్న ఆర్వీఎం పాఠశాల మైదానంలో ముగ్గుల పోటీలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. పుర మహిళలు పాల్గొనాలని కోరుతూ ఇంటింటికి కరపత్రాలు చేరవేసినట్లు చెప్పారు. 9న మధ్యాహ్నం డక్కిలిలో ఈ కార్యక్రమం ఉంటుందని, మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారికి ఈ నెల 12న వెంకటాచలంలో నిర్వహించే కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఆధ్వర్యంలో బహుమతుల ప్రదానముంటుందని వివరించారు. సర్పంచి మస్తానయ్యనాయుడు, తహశీల్దారు శ్రీనివాసులు, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, పెంచలకోన ఆలయ ట్రస్టుబోర్డు సభ్యులు సాగి నరసింహులునాయుడు తదితరులు పాల్గొన్నారు.

బాలాయ'పల్లెల్లో' నేడు

బాలాయపల్లి, న్యూస్‌టుడే : ఆదివారం మండలంలోని ఊట్లపల్లి, సిద్ధాగుంట, పాకపూడి గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వెంకటేశ్వరరావు తెలిపారు. ప్రజలు విరివిగా పాల్గొని తమ సమస్యలపై వినతిపత్రాలు ఇవ్వాలని కోరారు.

వీకేపై సముద్రంలో నేడు జన్మభూమి సభ

డక్కిలి(బాలాయపల్లి), న్యూ స్‌టుడే : డక్కిలి మండలం వీకేపై సముద్రంలో ఆదివారం జన్మభూమి గ్రామసభను నిర్వహించనున్నట్లు ఎంపీడీవో విజయలక్ష్మి తెలిపారు. తొలుత ఈ గ్రామంలో చివరి రోజైన ఈ నెల 11న నిర్వహించాలని నిర్ణయించారు. డక్కిలిలో 9వ తేదీ జరపాలని ఖరారు చేశారు. అయితే మండల కేంద్రంలో ఆఖరి రోజున నిర్వహించాలనేది ఉన్నతాధికారుల నిబంధనగా పేర్కొనడంతో తేదీల్లో స్వల్ప మార్పులు చోటు చేసుకున్నాయి. డక్కిలిని 11వ తేదీకి మార్చుతూ ఆదివారం ఎక్కడా గ్రామసభలు లేవని తొలుత నిర్ణయించినా ఎంపీడీవో, తహశీల్దారు బృందాలు కలిసి వీకేపైసముద్రంలో ఆదివార నిర్వహించేటట్లు శనివారం సంబంధిత అధికారులు నిర్ణయించారు.

రుణాలు రానివారికి సూచనలు

వెంకటగిరి, న్యూస్‌టుడే : వెంకటగిరి పట్టణం, మండల పరిధిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా రుణాలు మంజూరై ఇప్పటికి గ్రౌండింగ్ కానివారు సంబంధిత అధికారులతో సంప్రదించాలని పుర కమిషనర్ నరేంద్రకుమార్ తెలిపారు. 2015 నుంచి 2018 వరకు ఎంపికైన లబ్ధిదారులు ఏమైనా అనుమానాలు ఉంటే చరవాణిలో సంప్రదించవచ్చన్నారు. ఎస్సీ కార్పొరేషన్ డీఈవోలు శ్రావణి చరవాణి 80740 19535, డీఈవో శిల్ప 90000 97330, కాపు కార్పొరేషన్ డీఈవోలు సౌజన్య 85558 56155, ఆదినారాయణ 94402 03000, బీసీ కార్పొరేషన్ ప్రతినిధి సరస్వతి 99498 81280, ఐటీడీఏ ప్రతినిధులు కిషోర్‌బాబు 70366 70251, శాంతి స్వరూప్ 98488 32817లను ఆయా నెంబర్లలో సంప్రదించాల్సిందిగా కోరారు.

నేడు చిల్లకూరులో 5కే రన్

చిల్లకూరు, న్యూస్‌టుడే: చిల్లకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి జాతీయ రహదారి కూడలి వరకు ఆదివారం 5కే రన్ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో యన్.విజయేంద్రకుమార్ తెలిపారు. కార్యక్రమం ఉదయం 6.30 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

వెంకటగిరి

8న త్యాగరాజ ఆరాధనోత్సవాలు

వెంకటగిరి, న్యూస్‌టుడే : వెంకటగిరి పట్టణంలో ఈ నెల 8న త్యాగరాజ ఆరాధనోత్సవాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం హరిహర క్షేత్రం నుంచి త్యాగరాజ చిత్రపటం ఊరేగింపు నిర్వహిస్తామన్నారు. సాయంత్రం ఆర్వీఎం ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శాక్సాఫోన్ కచేరీ, త్యాగరాజ యోగ వైభవం హరికథ, నాదస్వర కచేరీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

పోటీ ఏదైనా గెలుపు వారిదే!

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

ఒక వైపు క్రీడల్లో రాణిస్తూ మరో పక్క చదువులో సత్తా చాటుతూ తమ ప్రతిభ చాటుతున్నారు కలువాయి బీవీఎన్నార్ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు. గత నెలలో వెంకటగిరిలో జరిగిన గ్రిగ్స్ పోటీల్లో జూనియర్ కబడ్డీ, 100 మీటర్ల పరుగు పందెంలో తమదే పై చేయిగా, అలాగే జిల్లాస్థాయి క్విజ్ పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచి తమ ప్రతిభను చాటారు,

న్యూస్‌టుడే, కలువాయి

గత నెలలో దుత్తలూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో సీడ్ కంపెనీ వారు నిర్వహించిన జిల్లాస్థాయి క్విజ్ పోటీలలో కలువాయి జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రథమస్థానంలో నిలిచారు. క్విజ్ పోటీలలో పొలిచర్ల శరణ్య, బాణాల లిఖిత, శ్రావ్య, సంయుక్తరెడ్డి, మేఘన మంచి ప్రతిభను కనపరచడంతో ప్రథమ స్థానంలో నిలిచి రూ. 15 వేలు దక్కించుకొన్నారు. మండల, డివిజన్ స్థాయులలో జరిగిన క్విజ్ పోటీలలో జిల్లా స్థాయి పోటీలలో విజేతగా నిలిచి పలువురి చేత శబాష్ అనిపించుకొన్నారు.



సీడ్ కంపెనీ వారిచే బహుమతిని అందుకుంటున్న విద్యార్థులు

పరుగుల వీరుడు డానియల్



డిసెంబరు నెలలో వెంకటగిరి ఆదర్శ పాఠశాలలో జరిగిన క్రీడల్లో కలువాయి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు మంచి ప్రతిభను చూపారు. 100 మీటర్ల పరుగు పందెంలో పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న సుంకర డానియల్ అనే విద్యార్థి వివిధ దశల్లో గెలుస్తూ చివరకు బంగారు పతకాన్ని కైవసం చేసుకొన్నాడు.



క్రీడాకారులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

కబడ్డీలో అదరగొట్టారు

జూనియర్ బాలుర విభాగంలో వివిధ దశల్లో జరిగిన కబడ్డీ పోటీల్లో అదరగొట్టి విజేతలుగా నిలిచారు. డానియల్, శివభార్గవ్, మహేంద్ర, గణేష్, కృష్ణమూర్తి, తేజ, పవన్, వెంకటసాయి, పుష్పరాజ్, వాసు గ్రిగ్స్ పోటీల్లో తలపడ్డారు. పోటీల్లో చీపినాపి, బాలాయపల్లి, పిగిలాం, కమ్మవారిపల్లి పాఠశాల నుంచి వచ్చిన జట్లతో వివిధ స్థాయులలో గెలుపొంది ఫైనల్స్‌లో వెంకటగిరి ఏపీ మోడల్ పాఠశాల విద్యార్థులపై విజయం సాధించారు. ఈ క్రీడా పోటీలలో రెండింటిలో బంగారు పతకాలు, క్విజ్ పోటీల్లో ప్రథమస్థానం రావడంతో పాఠశాల ఉపాధ్యాయులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

సింగిల్‌విండో నేతకు ఎమ్మెల్యే పరామర్శ

నడింపల్లి(డక్కిలి-బాలాయపల్లి), న్యూస్‌టుడే : నడింపల్లి గ్రామానికి చెందిన అద్దంకి చెంచమ్మ(58) శనివారం అనారోగ్యంతో ప్రాణాలు కోల్పోయింది. విషయం తెలిసి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ గ్రామానికి చేరుకుని మృతదేహం వద్ద నివాళులర్పించారు. గొల్లపల్లి సింగిల్‌విండో ఉపాధ్యక్షులుగా ఉన్న ఆమె కుమారుడు ఏఎం రత్నంను ఎమ్మెల్యే పరామర్శించి సానుభూతి తెలిపారు. స్థానిక జడ్పీటీసీ సభ్యులు రామచంద్రయ్య నాయుడు, వెంకటగిరి ఏఎంసీ ఛైర్మన్ పులికల్లు రాజేశ్వరరావు, యువ నేత కేవీకే ప్రసాదు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

ఘనంగా వీడ్కోలు సభ



సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు

రాపూరు, న్యూస్‌టుడే : రాపూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం జూనియర్ ఇంటర్ విద్యార్థులు సీనియర్ ఇంటర్ చదివే విద్యార్థులకు వీడ్కోలు సభ నిర్వహించారు. మార్చిలో జరిగే ఇంటర్ పబ్లిక్ పరీక్షల్లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలని పలువురు వక్తలు అన్నారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పాటల పోటీలతోపాటు నా ఊహల్లో స్వర్ణాంధ్రప్రదేశ్ అనే పాఠ్యాంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి సుధాకర్, అధ్యాపకులు కేశవకుమార్, ప్రవీణ్, దొరబాబు, రాములు, రమాదేవి, శివకృష్ణ, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి పోటీలకు విద్యార్థినులు



జిల్లాస్థాయికి ఎంపికైన విద్యార్థినులు

వెంకటగిరి, న్యూస్‌టుడే : వెంకటగిరి మండలంలో జన్మభూమి సందర్భంగా పలు పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ చాటిన వారికి ఆదర్శ పాఠశాల ప్రాంగణంలో శనివారం పోటీలు నిర్వహించారు. మండలంలోని జడ్పీ, జడ్పీబాలికోన్నత, అమ్మపాళెం, మనులాలాపేట, కలవలపూడి, వల్లివేడు, పెట్లూరు ప్రాంతాల్లో నిర్వహించిన పోటీల్లో ఎంపికైన విద్యార్థులకు కబడ్డీ పోటీలు నిర్వహించారు. వీరిలో జిల్లాస్థాయికి బాలికల విభాగంలో జడ్పీ బాలికోన్నత పాఠశాల, బాలుర విభాగంలో జడ్పీ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. వీరికి జిల్లాలో త్వరలో పోటీలు నిర్వహించనున్నట్లు వ్యాయామ డైరెక్టర్ మణెమ్మ తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులు మనోహరం, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు పరామర్శ

విద్యానగర్(కోట), న్యూస్‌టుడే: కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బీకేఆర్ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం జరిగిన దాడిలో గాయపడి కోట ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఉద్యోగులను శనివారం ఏఐటీయూసీ నాయకులు కాలేషా, అంకయ్య పరామర్శించారు. ఉద్యోగులపై జరిగిన దాడిని వారు ఖండించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెత్తనం కోసం ఉద్యోగులపై ప్రతాపం చూపడం దారుణమన్నారు. దాడులు చేయించిన సూత్రధారులపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

మాజీ సర్పంచి కుటుంబానికి పరామర్శ



మాజీ సర్పంచి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణ

వెంకటగిరి, న్యూస్‌టుడే : వెంకటగిరి పరిధిలోని పెరియవరం పంచాయతీ మాజీ సర్పంచి సామల కృష్ణయ్య అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని ఎమ్మెల్యే రామకృష్ణ శనివారం పరిశీలించి నివాళులర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చి తెదేపా అండగా ఉంటుందన్నారు. అంత్యక్రియల కోసం రూ. పదివేల నగదును అందజేశారు. పుర అధ్యక్షురాలు దొంతు శారద సంతాపం వ్యక్తం చేసి అంత్యక్రియల కోసం రూ. 5 వేల నగదును అందజేశారు. కృష్ణయ్య మృతి తెదేపాకు తీరని లోటు అన్నారు. ఏఎంసీ ఛైర్మన్ రాజేశ్వరరావు, తెదేపా పట్టణాధ్యక్షుడు ఆనంద్, యువత జిల్లా ఉపాధ్యక్షుడు కె.వి.కె. ప్రసాద్, కౌన్సిలర్లు, నేతలు తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని కాపు సంఘం అధ్యక్షుడు శంకరదాస్ శనివారం వేకువజామున గుండెపోటుతో మృతి చెందారు. వారి కుటుంబసభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. జడ్పీ ఛైర్మన్ రాఘవేంద్రరెడ్డి, శంకరదాస్, సామల కృష్ణయ్య మృతదేహాల వద్ద నివాళులర్పించి వారి కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు. వెంట వైకాపా నేతలు ఢిల్లీబాబు, వెంకటేశ్వరరావు, హరికృష్ణ పాల్గొన్నారు.

సీఎం దృష్టికి గంగజలాల సరఫరా సమస్య

గూడూరుగ్రామీణం, న్యూస్‌టుడే : గూడూరు నియోజకవర్గంలోని సుమారు 50 వేల ఎకరాల్లో వరి పంటకు ప్రస్తుతం సాగునీరు లేక తీవ్ర ఇబ్బందుల్లో అన్నదాతలు ఉన్నారని సీఎం చంద్రబాబునాయుడుకు గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ శనివారం విన్నవించారు. నెల్లూరులో జరిగిన జన్మభూమి మావూరు కార్యక్రమానికి సీఎం రావడంతో ఎమ్మెల్యే జిల్లాకు చెందిన మంత్రులు నారాయణ, సోమిరెడ్డితో కలిసి సీఎంను కలిశారు. ప్రస్తుతం తెలుగు గంగ జలాలు గూడూరు నియోజకవర్గంలో చెరువులకు సాగునీటికి సరఫరా చేయాల్సి ఉన్నా ఇంకా సాగునీరు ఇవ్వకపోవడంతో అధికంగా పంటలు ఎండుముఖం పట్టేదశలో ఉన్నాయన్నారు.

హోరాహోరీగా కేజీబీవీ క్రీడా పోటీలు



ఉత్సాహంగా కబడ్డీ ఆడుతున్న విద్యార్థినులు

కలిగిరి, న్యూస్‌టుడే : జిల్లా స్థాయిలో ప్రప్రథమంగా నిర్వహిస్తున్న కస్తూర్బా పాఠశాలల క్రీడా పోటీల్లో రెండో రోజైన శనివారం కలిగిరి కస్తూర్బా పాఠశాల మైదానంలో క్రీడాకారిణిల మధ్య ఆటల పోటీలు హోరాహోరీగా జరిగాయి. మైదానంలో శనివారం బాలికలకు ప్రధానంగా గేమ్స్ పోటీలు జరిగాయి. అథ్లెటిక్స్ విభాగంలో శుక్రవారం మిగిలిపోయిన 3 కిలోమీటర్ల పరుగుపందెం పోటీలు కూడా శనివారం నిర్వహించారు. జిల్లా స్థాయిలో జరుగుతున్న ఈ పోటీల్లో జిల్లాలోని 10 కస్తూర్బాల విద్యార్థినులు, క్రీడాకారులు పాల్గొన్నారు. మూడు కిలోమీటర్ల పరుగుపందెం, వాలీబాల్, కబడ్డీ, టెన్నికాయిట్ సింగిల్స్, డబుల్స్ గేమ్‌లతో పాటు ఖోఖో పోటీలు జరిగాయి. ఖోఖో ఫైనల్స్ శనివారం పూర్తి కాలేదు. కబడ్డీ పోటీల్లో విన్నర్స్‌గా కొండాపురం టీము, రన్నర్స్‌గా కలిగిరి టీము విద్యార్థినులు నిలిచారు. టెన్నికాయిట్ డబుల్స్‌లో విన్నర్స్‌గా ఏ.ఎస్. పేట, రన్నర్స్‌గా తడ టీములు నిలిచాయి. టెన్నికాయిట్ డబుల్స్‌లో విన్నర్స్‌గా ఏ.ఎస్. పేట, రన్నర్స్‌గా కలిగిరి టీములు నిలిచాయి. వాలీబాల్ విన్నర్స్‌గా మర్రిపాడు, రన్నర్స్‌గా నందిపాడు విద్యార్థినులు విజయం సాధించారు. మూడు కిలోమీటర్ల పరుగుపందెంలో ప్రథమ స్థానంలో జె. అంజలి (దొరవారి సత్రం), ద్వితీయ స్థానం ఎన్. లీలావతి (వెంకటగిరి), తృతీయ స్థానంలో పి. సుజి (మర్రిపాడు)లు విజయం సాధించారు. ఈ క్రీడా పోటీలు కలిగిరి కస్తూర్బా విద్యాలయం ఎస్వో బి. శ్రీలక్ష్మి ఆధ్వర్యాన జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదివారంతో క్రీడా పోటీలు ముగుస్తాయన్నారు. చివరిరోజైన ఆదివారం ఖోఖో ఫైనల్స్‌తో పాటు షటిల్ బ్యాడ్మింటన్, రోప్ స్కిప్పింగ్ పోటీలు జరుపుతామన్నారు. క్రీడాపోటీల విజేతలకు ఆదివారం సాయంత్రం నిర్వహించే క్రీడా పోటీల ముగింపు సభలో బహుమతుల పంపిణీ జరుగుతుందన్నారు.

పాతపింఛను విధానాన్ని అమలుచేయాలని వినతి

సీతారామపురం, న్యూస్‌టుడే : కాంట్రిబ్యూటరీ పింఛను విధానాన్ని రద్దు చేసి పాతపింఛను విధానాన్ని ప్రభుత్వం అమలు చేయాలని కోరుతూ ఉపాధ్యాయ, ఉద్యోగులు శనివారం ఎంపీడీవో కిరణ్‌కుమార్, తహసీల్దారు కోటేశ్వరరావులకు వినతిపత్రం అందజేశారు. సీపీఎస్ పింఛన్ విధానం కారణంగా రాష్ట్రంలో సుమారు 1.85 లక్షల మంది ఉపాధ్యాయ, ఉద్యోగులకు ఉద్యోగ విరమణ అనంతరం ఆర్థిక భద్రత కరవైందన్నారు.

ఉదయగిరి

మాదాల సంస్మరణ సభ విజయవంతానికి పిలుపు

ఉదయగిరి, న్యూస్‌టుడే : మాజీ మంత్రి దివంగత మాదాల జానకిరాం సంస్మరణ సభ ఉదయగిరి పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో ఆదివారం జరుగనుంది. ఈమేరకు ఆయన కుటుంబ సభ్యులు మదన్‌మోహన్, మాదాల రామచంద్ర, మైనార్టీ నాయకుడు షేక్ రియాజ్ కోరారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో సంస్మరణ సభకు సంబంధించిన ఏర్పాట్లను శనివారం పర్యవేక్షించారు.

సాగునీరు, మౌలిక సదుపాయాల లోటు తీర్చాం : ఎమ్మెల్యే







కలిగిరి : పొదుపు గ్రూపులకు బాండ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే.. ఉదయగిరి : రేషన్‌కార్డులను అందజేస్తున్న సర్పంచి.. దుత్తలూరులో..

కావలిముస్తాపురం(కలిగిరి), న్యూస్‌టుడే : మూడున్నరేళ్ల కాలంలో ఉదయగిరి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేశామని ఉదయగిరి ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు పేర్కొన్నారు. మండలంలోని కావలిముస్తాపురం పంచాయతీలో శనివారం సర్పంచి ఎం.వెంకటసుబ్బయ్య అధ్యక్షతన జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. లబ్ధిదారులకు పావలా వడ్డీ బాండ్లు, స్కాలర్‌షిప్ పత్రాలు, ఉపాధిహామీ కార్డులు, చంద్రన్న సంక్రాంతి సరకులు, నూతన రేషన్‌కార్డులను ఆయన పంపిణీ చేశారు. సభలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు జన్మభూమి సభలు ఎంతో ఉపయోగం అన్నారు. తెదేపా ప్రభుత్వంలో మూడున్నరేళ్ల కాలంలో నియోజకవర్గంలో అన్నివిధాలా అభివృద్ధి జనులు జరిపించామన్నారు. కలిగిరిలో రూ.40 కోట్ల పనులు జరిపిస్తున్నామన్నారు. .రూ.11 కోట్లతో కలిగిరి నుంచి సంగం రోడ్డు పనులు పూర్తి చేయించామన్నారు. సంక్షేమ పథకాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. సర్పంచి ఎం.వెంకటసుబ్బయ్య, ఎంపీపీ ఎం.వెంకటేశ్వరరావు, తెలుగురైతు జిల్లా అధ్యక్షుడు బి.వి.రామారావు, ఎఫ్‌సీఐ డైరెక్టర్ రైతు నరేంద్ర, ఏఎంసీ ఛైర్మన్ ఎం.వెంకటరెడ్డి, తెదేపా నాయకులు ఎస్.కలిగిరయ్య, పి.సుబ్బారావు, ఎం.శ్రీనివాసులునాయుడు, సుబ్బరామానాయుడు, బి.కృష్ణారెడ్డి, సీహెచ్.తాతయ్య, ఎం.వెంకటేశ్వర్లు, పి.సుబ్బానాయుడు తదితరులతో పాటు మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

కావలిముస్తాపురం(కలిగిరి) : మండలంలోని కావలిముస్తాపురం గ్రామంలో శ్మశానానికి, పొలాల్లోకి వెళ్లే బాటను అభివృద్ధి పరచేందుకు ఎస్‌డీఎఫ్ నిధుల నుంచి రూ.5 లక్షలు కేటాయిస్తున్నట్లు ఉదయగిరి ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు తెలిపారు. మండలంలోని కావలిముస్తాపురంలో శనివారం జరిగిన జన్మభూమి సభలో ఆయన పాల్గొన్నారు. శ్మశానాకి వెళ్లే దారిలో ఉన్న సమస్యలను సర్పంచి ఎం.వెంకటసుబ్బయ్య, గ్రామస్థులు ఎమ్మెల్యేకు వివరించారు. దీంతో ఎమ్మెల్యే వెంటనే బాట అభివృద్ధికి రూ.5 లక్షలు కేటాయిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈయన వెంట ఎంపీపీ ఎం.వెంకటేశ్వరరావు, సర్పంచి ఎం.వెంకటసుబ్బయ్య, ఎఫ్‌సీఐ డైరెక్టర్ రైతు నరేంద్ర ఉన్నారు.

గన్నేపల్లి, పుల్లాయపల్లి (ఉదయగిరి) : రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసమే ప్రభుత్వం జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తుందని తహశీల్దారు టి.వెంకటసునీల్, ఇన్‌ఛార్జి ఎంపీడీవో ఫణిపవన్‌కుమార్ అన్నారు. మండలంలోని పుల్లాయపల్లి, గన్నేపల్లి పంచాయతీ మిట్టపల్లి గ్రామాల్లో శనివారం సర్పంచులు పోకల రమణమ్మ, గడ్డం పద్మావతిల అధ్యక్షతన జన్మభూమి - మాఊరు కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులకు ఉపకారవేతనాల మంజూరు పత్రాలను అందజేశారు. మిట్టపల్లిలో జరిగిన గ్రామసభలో గడ్డంవారిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగం, నీరు-చెట్టు, ఫారంపాండ్స్ ప్రయోజనంపై నిర్వహించిన నాటికలు ఆకర్షించాయి. సొసైటీ ప్రెసిడెంట్ జి.వెంకటేశ్వర్లు, పి.ప్రభాకర్, ఎంఈవో మోహన్‌రావు, వ్యవసాయాధికారి జహీర్, వెలుగు ఏపీఎం కాంతారావు, తెదేపా జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యుడు మోహన్‌రావుచౌదరి, జి.శ్రీనివాసులు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నాలుగు విడతల్లో ఇచ్చిన హామీలేమయ్యాయ్?

నాగసముద్రం(కలిగిరి) : పన్నెండేళ్లుగా వస్తున్న పింఛన్లు తెదేపా అధికారంలోకి రాగానే పోయాయి.. ఎన్నోసార్లు జిల్లా పీడీ, కలెక్టర్‌కు మా బాధలు చెప్పుకున్నా పరిష్కారం కాలేదని మండలంలోని నాగసముద్రం సర్పంచి అక్కెం రావమ్మ, ఆమె వర్గీయులు జన్మభూమి సభలో అధికారులను ప్రశ్నించారు. నాగసముద్రంలో శనివారం జన్మభూమి కార్యక్రమం సర్పంచి అక్కెం రావమ్మ అధ్యక్షతన జరిగింది. అధికారులు శాఖలవారీగా ప్రగతిని వివరించే క్రమంలో సర్పంచి వర్గీయులు ఎంపీడీవో కె.నర్మదతో వాదనకు దిగారు. 12 ఏళ్లగా పింఛన్లు అందుతున్నవారికి తెదేపా అధికారంలోకి రాగానే పోయాయన్నారు. వీరంతా అర్హులే అని విచారణలో అధికారులు ధృవీకరించినా పోయినవి రావని, కొత్త పింఛన్లలో వీరికే తొలి ప్రాధాన్యం ఇస్తామన్నారని తెలిపారు. అప్పట్నుంచి నాలుగు విడతలు జన్మభూమి జరిగిందని ప్రతి దఫా వీరికి పింఛన్ల విషయం ప్రస్తావన వస్తూనే ఉన్నా పరిష్కారం కాలేదన్నారు. ఈ విషయంపై ఎంపీడీవో కె.నర్మద మాట్లాడుతూ మరోసారి వివరాలతో అర్జీ ఇవ్వాలన్నారు. హౌసింగ్ ఏఈ జైపాల్‌సింగ్ మాట్లాడుతూ బేసిమెంట్ వేసిన ప్రతిఒక్కరికీ ఇళ్లు రాకపోతే తమను అడగాలన్నారు. ఎంపీడీవో సర్దుబాటుతో సభ కొనసాగింది. చివరగా సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సాయిరాంనాయుడు, ఇతర అధికారులు, తెదేపా నాయకులు సీహెచ్.తాతయ్య, వై.రమణారెడ్డి, సర్పంచి భర్త హజరత్‌రెడ్డి పాల్గొన్నారు.

బ్రహ్మేశ్వరం, బండకిందపల్లి(దుత్తలూరు) : గ్రామాల్లో అర్హులైన ప్రతి పేదవాడికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ రకాల సంక్షేమ పథకాలను దరిచేర్చేందుకే జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని తహసీల్దారు రామకృష్ణ, ఎంపీడీవో నరసింహారావు తెలిపారు. మండలపరిధిలోని బ్రహ్మేశ్వరం, బండకిందపల్లి గ్రామాల్లో ఆయా పంచాయతీల సర్పంచులు కృష్ణారెడ్డి, రామిరెడ్డి అధ్యక్షతన శనివారం జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. ఉదయగిరి మార్కెటింగ్ కమిటీ వైస్ ఛైర్మన్ పేలపూడి వెంకటరత్నం, భాజపా దుత్తలూరుమండల ప్రధాన కార్యదర్శి మేకపాటి మాల్యాద్రి, నాయకులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పదవి భార్యది.. దర్పం భర్తది

ఉప్పులూరు (కొండాపురం), న్యూస్‌టుడే : కొండాపురం మండలంలోని ఉప్పులూరు గ్రామంలో సర్పంచికి బదులుగా ఆమె భర్త ఓరుగంటి మస్తాన్ సభాధ్యక్ష చేపట్టారు. అధికారులు కూడా అతన్నే సర్పంచని పదేపదే సంబోధించడంపై గ్రామస్థులు అవాక్కయ్యారు. సర్పంచి ఓరుగంటి లలితకుమారి సభకు గైర్హాజరవడంతో ఆయన సభాధ్యక్షత నిర్వహించడంపై సభలో సర్వత్రా విమర్శలకు తావిచ్చింది.



సభలో మాట్లాడుతున్న సర్పంచి భర్త మస్తాన్

సమస్యల పరిష్కారం కోసమే గ్రామసభలు

అయ్యవారిపల్లి(సీతారామపురం) : సమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి - మాఊరు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కిరణ్ కుమార్, తహసీల్దారు కోటేశ్వరరావు తెలిపారు. మండలంలోని అయ్యవారిపల్లిలో సర్పంచి చింతనబోయిన దుర్గాప్రసాద్ అధ్యక్షతన శనివారం జన్మభూమి - మాఊరు గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అధికారులు శాఖలవారీగా వివరించారు. సర్పంచి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ గ్రామంలో చాలామంది మరుగుగదొడ్లు నిర్మించుకున్నా... బిల్లులు అందలేదని, పలువురికి చేతివేళ్లు పడక రేషన్ సరకులు అందడంలేదని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం విద్యార్థులకు ఉపకారవేతనాల ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. అయ్యవారిపల్లి ఉన్నతపాఠశాల విద్యార్థులు మరుగుదొడ్ల ఆవశ్యకతపై వేసిన నాటిక ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో మస్తాన్ వలీ, ఏవో వెంకటసుబ్బయ్య, పలుశాఖల అధికారులు, మాజీ సర్పంచి పి.రమణయ్య పాల్గొన్నారు.

ప్రతి అర్హుడికి రేషన్‌కార్డు అందజేత

ఉప్పులూరు, చింతలదేవి (కొండాపురం) : ప్రతి అర్హుడికి రేషన్, పక్కా గృహాలు, పింఛన్లు అందజేస్తున్నామని ఎంపీడీవో జి. పిచ్చిబాబు పేర్కొన్నారు. శనివారం మండలంలోని ఉప్పులూరు, చింతలదేవి పంచాయతీల్లో జన్మభూమి - మా ఊరు గ్రామసభలు నిర్వహించారు. చింతలదేవిలో ఎంపీడీవో, ఉప్పులూరులో తహసీల్దారు డి. ప్రమీల బృందాలు గ్రామసభలు నిర్వహించారు. ముందుగా అధికారులు ముఖ్యమంత్రి సందేశాన్ని సభలోని ప్రజలకు చదివి వినిపించారు. అనంతరం కొత్తగా వచ్చిన రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి సరకులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. చింతలదేవిలో సర్పంచి ఓరుగంటి అంకమ్మ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు బాలింతలకు సీమంతం జరిపించారు. ఉప్పులూరులో జరిగిన కార్యక్రమంలో జడ్పీటీసీ దామా మహేశ్వరరావు, తెదేపా కొండాపురం మండల అధ్యక్షుడు బొట్లగుంట హరిబాబు, ఎండీసీసీ డైరెక్టర్ యారవ కృష్ణయ్య, మండల ఉపాధ్యక్షుడు పోలినేని చంద్రబాబు, ఎంపీటీసీ సభ్యుడు ఒలేటి నరసయ్య, తెదేపా నాయకులు ఓరుగంటి కొండయ్య, పోలినేని రమేష్, గంటా నరసింహులు, జాగర్లమూడి శ్రీనివాసులు, గొరంట్ల మాలకొండయ్య, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

అధికారులను పిలిపించి సమావేశం పెట్టిస్తాం

కొండాపురం : మండలంలో శనివారం ఉప్పులూరు, చింతలదేవి పంచాయతీలో 5వ విడత జన్మభూమి గ్రామసభలు నిర్వహించారు. ఈ క్రమంలో ఉప్పులూరు సమావేశంలో రైతులు ఉత్తరకాలువ నిర్మాణం విషయమై సభావేదిపై ఉన్న ప్రజాప్రతినిధులతో ఆయా గ్రామాల రైతులు వాగ్వాదానికి దిగారు. తాము పొలాల్లోకి వెళ్లేందుకు కాలువపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని మొత్తుకుంటున్నా.. తమ గోడు ఎవరూ వినిపించుకోవడం లేదని ఉప్పులూరు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు, కాంట్రాక్టర్లు కలసి ఏవేవో మాయమాటలు చెప్పి కాలువను తవ్వుతున్నారని, తమ విన్నపాన్ని పరిష్కరించకుండా నీరు కాలువలో ప్రవహిస్తే మధ్యలో ఇబ్బందులు తప్పవని తెలిపారు. స్థానిక నాయకులకు తెలిపినా ప్రయోజనం కనిపించడం లేదన్నారు. ఇది గ్రామం మొత్తానికి సంబంధించిన సమస్యని, తాము ఏమిచేయడానికైనా సిద్ధంగా ఉన్నామన్నారు. భూములకు నష్టపరిహారం చెల్లించలేదని వాపోయారు. చింతలదేవి రైతులు కూడా తమ భూములకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. దీంతో సమావేశంలో ఉన్న తెదేపా కొండాపురం మండలాధ్యక్షుడు బొట్లగుంట హరిబాబు కలుగజేసుకుని తప్పకుండా రైతులు కోరినవిధంగా చేస్తామని, త్వరలో సోమశిల అధికారులను, గుత్తేదారులను పిలిపించి గ్రామంలో సమావేశం ఏర్పాటు చేయిస్తామన్నారు. ఇదిలా ఉండగా గ్రామానికి చెందిన బీసీ, ఎస్సీ, ఎస్టీలకు చెందిన రుణాలు గత కొంతకాలంగా గ్రామంలోని అర్హులైన వారికి రావడం లేదని, అసలు ఎటుపోతున్నాయోనని అధికారులు, ప్రజాప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు రుణాల మంజూరు విషయంలో తీవ్ర అన్యాయం జరుగుతోందని వాపోయారు. సర్పంచి ఓరుగంటి లలితకుమారి గైర్హాజరవడంతో ఆమె భర్త ఓరుగంటి మస్తాన్ బీసీ, ఎస్సీలకు మధ్య కొంత వాగ్వాదాలు జరిగాయి. అక్కడే ఉన్న ప్రజాప్రతినిధులు కలుగజేసుకోవడంతో సర్దుమణిగింది.

తెరపై ఈనాడు

ఉదయగిరి
సికిందర్ : ఎంసీఏ
వింజమూరు
లక్ష్మీప్రియ - హలో
సూర్య : ఒక్క క్షణం
దేవతమహల్: ఎంసీఏ



సీతారామపురం : ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, విద్యార్థులు, గ్రామస్థులు





కొండాపురం : రైతులతో మాట్లాడుతున్న హరిబాబు..ఉప్పులూరు గ్రామసభలో రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ఉదయగిరి

పూరిల్లు దగ్ధం

బ్రాహ్మణక్రాక(జలదంకి), న్యూస్‌టుడే : విద్యుత్తు షార్టుసర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధమైన సంఘటన మండల పరిధిలోని బ్రాహ్మణక్రాక గిరిజన కాలనీలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. రాత్రి ఇంట్లో నిద్రపోతుండగా ఒక్కసారిగా మంటలు వ్యాపించాయని బాధితురాలు గందళ్ల రంగమ్మ తెలిపారు. ఇంతలోనే ఇంటిలో ఉన్న సామానులతోపాటు పూర్తిగా పూరిల్లు దగ్ధమైందన్నారు. స్థానికులు మంటలు ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా ఆపి వేశారన్నారు.

వేధిస్తున్న ఉపాధ్యాయుల కొరత

ముందుకు సాగని పాఠ్యాంశాలు ❖ అవస్థలు పడుతున్న విద్యార్థులు

న్యూస్‌టుడే, దుత్తలూరు

రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలను అప్‌గ్రేడ్ చేస్తున్నా నియమం ప్రకారం ఉండాల్సిన ఉపాధ్యాయులను నియమించకపోవడంతో విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఏడాది ముగుస్తున్నా పాఠ్యాంశాలు ముందుకు కదలక అనేక అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం ఉన్న ఉపాధ్యాయులకు పాఠ్యాంశాలు బోధించే అవకాశం ఉండకపోవడంతో 6, 7 తరగతుల విద్యార్థులకు పాఠాలు ముందుకు కదలటంలేదు. ఈపరిస్థితి దుత్తలూరు మండలంలోని బండకిందపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో నెలకొంది. ఈ ఏడాది ప్రారంభంలో బండకిందపల్లి పాఠశాలలో విద్యార్థులు లేక 6, 7 తరగతుల తీసివేస్తారని ప్రచారం జరగటంతో పాఠశాలలో చదువుకుంటున్న సుమారు పది మంది విద్యార్థులు ఇతర పాఠశాలల్లో చేరారు. అనంతరం పాఠశాలలో 6, 7 తరగతులను కొనసాగిస్తారని విద్యాశాఖాధికారులు చెప్పడంతో ఇతర పాఠశాలల్లో చేరిన సగం మంది విద్యార్థులను తిరిగి పాఠశాలల్లో వారి తల్లిదండ్రులు చేర్పించారు. ప్రస్తుతం ఈ ప్రాథమికోన్నత పాఠశాలలో 40 మంది విద్యార్థుల వరకు చదువుకుంటున్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఆ పాఠశాలలో మొత్తం ఆరు మంది ఉపాధ్యాయులు పనిచేయాల్సి ఉంది. ప్రస్తుతం నలుగురు ఉపాధ్యాయులే పనిచేస్తుండటంతో విద్యార్థులకు సక్రమంగా పాఠ్యాంశాలు ముందుకు కదలటంలేదు.



బండకిందపల్లిలోని ప్రాథమికోన్నత పాఠశాల

అవస్థలు పడుతున్న విద్యార్థులు

ప్రస్తుతం పాఠశాలలో సోషల్, లెక్కలు బోధించే ఉపాధ్యాయులు లేరు. గత నెల వరకు ఐదుగురు ఉపాధ్యాయులు పాఠశాలలో పనిచేస్తుండగా పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న ఒకరు మద్యం తాగి విధులకు హాజరవుతుండటంతో డిసెంబరు 30న గ్రామస్థులు నిలదీసి డీఈవోకు ఫిర్యాదు చేయడంతో విచారణ అనంతరం ప్రధానోపాధ్యాయుడిని సస్పెండ్ చేశారు. దీంతో ప్రస్తుతం నలుగురు ఉపాధ్యాయులే ఉన్నారు. ప్రస్తుతం బోధించే ఉపాధ్యాయులకు సోషల్, లెక్కలు బోధించే ప్రావీణ్యం లేకపోవడంతో విద్యార్థులకు పాఠ్యాంశాలు ముందుకు కదలక ఇబ్బందులు పడుతున్నారు. దీనికితోడు ఉన్న ఉపాధ్యాయులే తీవ్ర ఇబ్బందులు పడుతూ పాఠాలు బోధిస్తున్నారు. దీనికితోడు పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేకంగా నవోదయ శిక్షణ కూడా ఇస్తుండటంతో లెక్కలు బోధించే ఉపాధ్యాయుడు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖాధికారులు స్పందించి పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను నియమించేలా తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.



పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు

పాఠాలు ముందుకు సాగటంలేదు

బ్రహ్మారెడ్డి, విద్యా కమిటీ ఛైర్మన్



పాఠశాలలో పూర్తిస్థాయిలో ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఉపాధ్యాయులు లేకపోవడం వల్ల విద్యార్థులకు సక్రమంగా పాఠాలు ముందుకు సాగటంలేదు. ఉపాధ్యాయులను నియమించకపోతే వచ్చే ఏడాది విద్యార్థుల సంఖ్య తగ్గే ప్రమాదం ఉంది. విద్యాశాఖాధికారులు డిప్యుటేషన్‌పై అయినా పాఠశాలకు ఉపాధ్యాయులను నియమించేలా తగిన చర్యలు తీసుకుంటే ఎంతో మంచిది. విద్యార్థుల భవిష్యత్తును ఆయన దృష్టిలో ఉంచుకుని పాఠశాలలో ఉపాధ్యాయులను నియమించేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి.

ఏటీఎంలో నగదు ఉంచరే...?

సీతారామపురం , న్యూస్‌టుడే : సీతారామపురంలోని సిండికేట్‌బ్యాంకు ఏటీఎంలో గతవారం రోజులుగా నగదు ఉంచకపోతుండటంతో ఖాతాదారులు అవస్థలు పడుతున్నారు. మండలకేంద్రమైనందున వివిధ పనులపై వచ్చిన వారికి ఏటీఎంలో నగదు ఉంచకపోతుండటంతో నానాఅవస్థలు పడుతున్నారు. దానికితోడు బ్యాంకులో సైతం కొంతమొత్తంలోనే నగదును ఇస్తుండటంతో ఇబ్బందులు తప్పడంలేదు. సీతారామపురంలో దుకాణదారుల వద్ద స్వైపింగ్ యంత్రాలుసైతం లేకపోవడంతో వినియోగదారులు నగదు కష్టాలు తప్పడంలేదు. సంక్రాంతి పండుగ సీజన్ ప్రారంభమైన తరుణంలో ఏటీఎంలో నగదు ఉంచకపోతుండటంతో నగదు కష్టాలు మరింతగా పెరిగే అవకాశం ఉంది. బ్యాంకు అధికారులు తగినంత నగదును ఖాతాదారులకు అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని, అలాగే ఏటీఎంలో నగదు ఏర్పాటు చేయాని కోరుతున్నారు. ఈవిషయమై సిండికేట్ బ్యాంకు మేనేజర్ సుదర్శన్‌రావు, సహాయ మేనేజర్ ఆంజనేయులును దృష్టికి 'న్యూస్‌టుడే' తీసుకెళ్లగా జిల్లాబ్యాంకు శాఖ నుంచి నగదు సరిపడనంతా ఇవ్వడంలేదన్నారు. తద్వారా నగదును ఏటీఎంలో ఉంచలేక పోతున్నామన్నారు.



సీతారామపురంలోని సిండికేట్ బ్యాంకు ఏటీఎం

హోరాహోరీగా కేజీబీవీ క్రీడా పోటీలు

కలిగిరి, న్యూస్‌టుడే : జిల్లా స్థాయిలో ప్రప్రథమంగా నిర్వహిస్తున్న కస్తూర్బా పాఠశాలల క్రీడా పోటీల్లో రెండో రోజైన శనివారం కలిగిరి కస్తూర్బా పాఠశాల మైదానంలో క్రీడాకారిణిల మధ్య ఆటల పోటీలు హోరాహోరీగా జరిగాయి. మైదానంలో శనివారం బాలికలకు ప్రధానంగా గేమ్స్ పోటీలు జరిగాయి. అథ్లెటిక్స్ విభాగంలో శుక్రవారం మిగిలిపోయిన 3 కిలోమీటర్ల పరుగుపందెం పోటీలు కూడా శనివారం నిర్వహించారు. జిల్లా స్థాయిలో జరుగుతున్న ఈ పోటీల్లో జిల్లాలోని 10 కస్తూర్బాల విద్యార్థినులు, క్రీడాకారులు పాల్గొన్నారు. మూడు కిలోమీటర్ల పరుగుపందెం, వాలీబాల్, కబడ్డీ, టెన్నికాయిట్ సింగిల్స్, డబుల్స్ గేమ్‌లతో పాటు ఖోఖో పోటీలు జరిగాయి. ఖోఖో ఫైనల్స్ శనివారం పూర్తికాలేదు. కబడ్డీ పోటీల్లో విన్నర్స్‌గా కొండాపురం టీము, రన్నర్స్‌గా కలిగిరి టీము విద్యార్థినులు నిలిచారు. టెన్నికాయిట్ డబుల్స్‌లో విన్నర్స్‌గా ఏ.ఎస్. పేట, రన్నర్స్‌గా తడ టీములు నిలిచాయి. టెన్నికాయిట్ డబుల్స్‌లో విన్నర్స్‌గా ఏ.ఎస్. పేట, రన్నర్స్‌గా కలిగిరి టీములు నిలిచాయి. వాలీబాల్ విన్నర్స్‌గా మర్రిపాడు, రన్నర్స్‌గా నందిపాడు విద్యార్థినులు విజయం సాధించారు. మూడు కిలోమీటర్ల పరుగుపందెంలో ప్రథమ స్థానంలో జె. అంజలి (దొరవారిసత్రం), ద్వితీయ స్థానం ఎన్. లీలావతి (వెంకటగిరి), తృతీయ స్థానంలో పి. సుజి (మర్రిపాడు)లు విజయం సాధించారు. ఈ క్రీడా పోటీలు కలిగిరి కస్తూర్బా విద్యాలయం ఎస్వో బి. శ్రీలక్ష్మి ఆధ్వర్యాన జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆదివారంతో క్రీడా పోటీలు ముగుస్తాయన్నారు. చివరిరోజైన ఆదివారం ఖోఖో ఫైనల్స్‌తో పాటు షటిల్ బ్యాడ్మింటన్, రోప్ స్కిప్పింగ్ పోటీలు జరుపుతామన్నారు. క్రీడాపోటీల విజేతలకు ఆదివారం సాయంత్రం నిర్వహించే క్రీడా పోటీల ముగింపు సభలో బహుమతుల పంపిణీ జరుగుతుందన్నారు.



ఉత్సాహంగా కబడ్డీ ఆడుతున్న విద్యార్థినులు

నేడు ఆ ఐదు పాఠశాలలకు సెలవులేదు

సీతారామపురం, న్యూస్‌టుడే : సీతారామపురం మండలంలో జన్మభూమి - మాఊరు గ్రామసభలు ఆదివారం నిర్వహించనున్న బాలాయపల్లి, దేవమ్మచెరువు పంచాయతీల్లోని ఐదు పాఠశాలలు యథావిధిగా పనిచేయాలని ఎంఈవో మస్తాన్‌వలీ తెలిపారు. బాలాయపల్లి, రంగనాయుడుపల్లి మెయిన్, ఉర్దూ పాఠశాలలు, దేవమ్మచెరువు, వేంపల్లితోక పాఠశాలలకు ఆదివారం సెలవు లేదని, మధ్యాహ్న భోజనం సైతం విద్యార్థులకు ఏర్పాటు చేయాలని ఎంఈవో తెలిపారు. ఆ మేరకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

అధికారులూ.. కాస్త స్పందించరూ..!

సీతారామపురం, న్యూస్‌టుడే : సీతారామపురం బస్టాండ్ కూడలి నుంచి తహసీల్దారు కార్యాలయం వెళ్లేమార్గంలోని వంతెన వరకు పైపులైన్ లీకేజీ వృథానీటి కారణంగా బురదమయంగా మారింది. ఫలితంగా ఈమార్గంలో పాదాచారులు ప్రయాణించేందుకు నానాఅవస్థలు పడుతున్నారు. రహదారి మొత్తం బురదమయం కావడంతో వాహనాలు వెళ్లినపుడు బురద ఇతరులపై పడుతోంది. లీకేజీ నీటితోపాటు, టీ దుకాణదారులు వృథానీటిని రహదారి పైనే పోస్తుండటంతో ఈపరిస్థితి నెలకొందని స్థానికులు వాపోతున్నారు. పాలకులు, అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి సుధాకర్ దృష్టికి 'న్యూస్‌టుడే' తీసుకెళ్లగా దెబ్బతిన్న పైపులైన్‌ను సరిచేశామని, ఆప్రాంతంలో మట్టితోలించేలా చర్యలు తీసుకుంటామన్నారు.



సీతారామపురం బస్టాండ్ సమీపంలోని వంతెన వద్ద బురదమయం

బడిరుణం తీర్చుకునేందుకు ముందుకురావాలి



సీతారామపురం : బీరువా అందజేస్తున్న మాజీ సర్పంచి పి.రమణయ్య

అయ్యవారిపల్లి (సీతారామపురం), న్యూస్‌టుడే : బడిరుణం తీర్చుకునేందుకు పాఠశాలల పూర్వవిద్యార్థులు ముందుకు రావాలని ఎంఈవో మస్తాన్‌వలీ, ఎంపీడీవో కిరణ్‌కుమార్ కోరారు. మండలంలోని అయ్యవారిపల్లి ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన మాజీ సర్పంచి పిన్నిబోయిన రమణయ్య బీరువాను శనివారం ప్రధానోపాధ్యాయుడు వెంకటాద్రికి అందజేశారు. సర్పంచి దుర్గాప్రసాద్ ప్రతిరోజు విద్యార్థులు తాగేందుకు 20 లీటర్ల శుద్ధినీటి క్యాన్లను అందజేస్తున్నారు. ప్రతి పాఠశాలలో పూర్వ విద్యార్థులు చేయూతనివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అయ్యవారిపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత మరుగుదొడ్డినే వినియోగించాలి



సీతారామపురం : ర్యాలీ నిర్వహిస్తున్న అయ్యవారిపల్లి విద్యార్థులు

సీతారామపురం, న్యూస్‌టుడే : ప్రతిఒక్కరు బహిరంగ మలవిసర్జన చేయరాదని, వ్యక్తిగత మరుగుదొడ్డినే వినియోగించుకోవాలని కోరుతూ సీతారామపురం మండలం అయ్యవారిపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు శనివారం పాఠశాల వద్ద నుంచి గ్రామంలోకి ర్యాలీ నిర్వహించారు. బహిరంగ మలవిసర్జన ద్వారా వ్యాధులు వ్యాప్తి చెందుతాయని నినాదాలు చేశారు. ప్రభుత్వం వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.